తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 272, పేజీలు : 10+6 వెల : 6.50







625L వరకు బూట్ స్పేస్



20.32 cm టచ్ స్క్రీన్ mediaNAV ఇవాల్యుయేషన్



ఫ్రంట్ మరియు సైడ్ ఎయిర్‌బ్యాగ్స్- డ్రైవర్ మరియు పాసెంజర్



హిల్ స్టార్ట్ అసిస్ట్ (HSA)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com
for further details, connect on renault.co.in

terms and conditions apply. *₹7 999 EMI based on a loan amount of ₹4.74 lakh for a tenure of 84 months. EMI may vary based on actual loan amount and tenure. not valid for any added loan amount and tenure. finance at the sole discretion of Renault Finance. #advantages up to ₹50 000/- for Triber includes cash benefits up to ₹20 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹10 000/- on select versions. *Triber has scored 4-star safety rating for adult occupant safety and 3-star child occupant safety in crash test conducted by Global NCAP. the same has been published by NCAP on their website. the evaluation of the tests by Global NCAP has resulted in Triber being the safest in the 7-seater mass segment in India.corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on each model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 15th November 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

**SHOWROOM: ANDHRA PRADESH: VISAKHAPATNAM:** RENAULT Visakhapatnam Mob: +91 8527240397.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు..



సామాన్యుల్లో అసామాన్యులు, పలు రంగాల్లో సమాజానికి విశిష్ట సేవలందించి తమదైన ముద్రవేసిన వారిని గుర్తించి..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

2023 సంవత్సరానికి గాను

# వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు, వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులు

A- కన్వెన్షన్ సెంటర్, విజయవాడలో నేడే ప్రదానం..



శ్రీ. ఎస్. అబ్దుల్ నజీర్
గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అత్యున్నత పురస్కారాలు

23 వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు
నగదు పురస్కారంతో పాటు మెమెంటో, మెడల్, ప్రశంసాపత్రం

4 వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డులు
నగదు పురస్కారంతో పాటు మెమెంటో, ప్రశంసాపత్రం





## వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి, విశిష్ట సేవలందించి నేడు అవార్డులు స్వీకరిస్తున్న అసామాన్యులు, సంస్థలు..

**వ్యవసాయం:**
1) శ్రీమతి. పాంగి వినీత — వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డ్
2) డా. వై.వి. మల్లారెడ్డి — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్

**కళలు, సంస్కృతి:**
1) శ్రీ. యడ్ల గోపాలరావు — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
2) శ్రీ. తలిశెట్టి మోహన్ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
3) శ్రీ. కోట సచ్చిదానంద శాస్త్రి — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
4) శ్రీ. కోన సన్యాసి — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
5) ఉప్పాడ హ్యాండ్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
6) శ్రీ. ఎస్.వి. రామారావు — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
7) శ్రీమతి. రావు బాలసరస్వతి — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
8) శ్రీ. తల్లావజ్ఝల శివాజీ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
9) డా. చిగిచెర్ల కృష్ణారెడ్డి — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
10) శ్రీమతి. కలీషాబీ మహబూబ్ & శ్రీ. షేక్. మహబూబ్ సుబానీ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్

**సాహిత్యం :**
1) డా. బేతవోలు రామబ్రహ్మం — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
2) శ్రీ. ఖదీర్ బాబు — వైఎస్సార్ అచీవ్ మెంట్ అవార్డ్
3) శ్రీమతి. మహజబీన్ — వైఎస్సార్ అచీవ్ మెంట్ అవార్డ్
4) శ్రీ. నామిని సుబ్రహ్మణ్యం నాయుడు — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
5) శ్రీ. అట్టాడ అప్పలనాయుడు — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్

**క్రీడా విభాగం :**
1) శ్రీ. పుల్లెల గోపీచంద్ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
2) శ్రీమతి. కరణం మల్లీశ్వరి — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్

**వైద్య రంగం :**
1) డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
2) డా. ఈ.సి. వినయ్ కుమార్ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్

**మీడియా రంగం :**
1) శ్రీ. గోవిందరాజు చక్రధర్ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
2) శ్రీ. కె. హనుమంతరెడ్డి (HRK) — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్

**సామాజిక సేవ :**
1) శ్రీ. బెజవాడ విల్సన్ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
2) శ్రీ. కుసుమ శ్యాంమోహన్ రావు — వైఎస్సార్ అచీవ్ మెంట్ అవార్డ్
3) నిర్మల హృదయ్ భవన్ — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్
4) డా. జి. సమరం — వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్




గమనిక: 01 నవంబర్, 2023 నాడు ఉదయం 11 గంటలకు "వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు, వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డుల" ప్రదానోత్సవ కార్యక్రమం విజయవాడలోని ఎ- కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతుంది.. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

01-11Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:21 AM Page 1





జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు కుటుంబ సభ్యులను పలుకరిస్తున్న దృశ్యం



భువనేశ్వరితో ఆనందం పంచుకుంటున్న టిడిపి కార్యకర్తలు



మంగళవారం రాజమండ్రి జైలు నుంచి బయటకు వస్తున్న చంద్రబాబు

## అంబరాన్ని తాకిన 'సిరిమాను' సంబరం

≫ నాయుడు అన్న వ్యక్తి పైకితీసారు.ఆయనే అమ్మవారికి తొలిపూజారి అయ్యాడు. అప్పటినుండి ఇప్పటివరు ఈకుటుంబబానికి చెందిన వారే పూజా రులుగా ఉంటున్నారు.బంటుపల్లి వెంకటరావు ఏడవ తరంవాడు ఈపూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహిస్తారు. పైడితల్లిఅమ్మవారు విజ యనగరం పూసపాటి రాజవంశీయిలు పెదవిజయ రామరాజు చెల్లిలు, పసిప్రాయమం నుండి ఆధ్యా త్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది.అన్న పొరు గురాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమేను కళత పెట్టింది. బుస్సీకుట్రకు లొంగిపోయిన విజయ రామరాజు, చెల్లిల యుద్ధని వారణ ప్రయత్నాలను లెక్కచేయలేదు.1757లో బొబ్బిలి యుద్ధం ప్రకటించారు. వెలమ వీరులు తమ పౌరుషప్రతాపాలు ఘనంగా పెట్టివియమో వీర స్వర్గంమోఅన్నట్లు పోరాడారు. కాని విజయం విజయరామారాజునే వరించింది. ఆరోజు రాత్రిదేవి కలలో కనిపించి అన్న ప్రాణాలకు వచ్చే ప్రమా దాన్ని ముందే హెచ్చరించింది. ఉపవాసదీక్షలో ఉన్న ఆమె పతివాడ అప్పలనాయుడు మరికొం తమంది అనుచరలను వెంటబెట్టుకొని బొబ్బిలి బయలు దేరారు.కొద్దిదూరం వెల్లగానే ఆమె ఆపస్మారక స్థితి లోకి జారుకొంది. తన ప్రతిమ పెద్ద చెరువు పశ్చిమ భాగంలో లబిస్తుందని దానిని ప్రతిష్ఠింటించి నిత్యమం పూజలు, ఉత్సవాలు చేయమని భూమిలో ఐఖ్యమైయింది .అప్పటి నుంచి ఆమెను అమ్మవారుగా కొలుస్తూ ప్రతిఏటా ఘణంగా పూజలు నిర్వహిస్తున్నారు.

**పూజారి రధారోహణ:** విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు ప్రదాన ఘట్టమైన పూజారి రధారోహణ సాయంత్రం 4.18 నిమిషాలకు శ్రీపైడితల్లి అమ్మవారి సిరమాను రథోత్సవం ప్రారంభమైయింది. దీనితో జాలరివలస ,పాలధార ,తెల్లఏనుగు అంజలిరథం ముందునడవగా , బక్తుల జయజయ ధ్వానాలు మద్య ఆఅమ్మవారు సిరి మాను రూపంలో భక్తులకు దర్శమిచ్చింది. తన పుట్టినిల్లు విజయనగరంకోట వద్దకు వెల్లి రాజకు టుంబాన్ని భక్తులను ఆశీర్వదించిన అమ్మవారు, కోటపైనుంచి సిరిమాను సంభరాన్ని తిలకించిన ఆలయ ధర్మకర్త పూసపాటి ఆశోక్ గజపతిరాజు కుటుంబీకులు, ఇటు జిల్లా కేంద్ర సహాకార బ్యాంకు ఆవరణలో ఆశీనులై సిరిమానోత్సవాన్ని తిలకించిన మంత్రి బొత్స సత్సనారాయణ,డీప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరబంద్రస్వామి ,జెడ్పీ చైర్మన్ మజ్జిశ్రీని వాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఇతర ప్రతిని ధులు ,ఎస్పీదీపక పాటిల్ ఆద్వర్యంలో ఏవిదమైన ఆవాంచనీయమైన సంఘటనలు చోటు చేసుకో కుండా పక్కా ప్రణాళికతో ముందకు సాగారు. అధికార్లు పాల్గొని సిరిమానోత్సవాన్ని తిలకించారు.

**అమ్మవారిని దర్శించుకొన్న ప్రముఖులు:** పైడితల్లి అమ్మవారిని దర్శించుకొన్న మంత్రి గుడవాడ అమర నాథ్, మంత్రి బొత్స సత్సనారాయణ, కోలగట్ల వీర బంద్ర స్వామి, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడు, శంబంగి వేణుగోపాల నాయు డు, ఎంపిపి శంబంగి లక్ష్మి, ఎమ్మెల్యే సతీమణి , పూసపాటి ఆశోక్‌గజపతిరావు,వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

# బాబుపై వెల్లువెత్తిన అభిమానం

### వేలాదిగా రోడ్లపైకి వచ్చి సంఘీభావం తెలిపిన ప్రజలు

### న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి వ్యవహారించిన చంద్రబాబు

### కారులోపల నుంచే ప్రజలకు నమస్కరిస్తూ జనసందోహం మధ్య సాగిన కాన్వాయ్

**అమరావతి, అక్టోబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి:** జైలు నుంచి విడుదలైన చంద్రబాబు ఉండవల్లి నివాసానికి కారులో బయలు దేరిన తెదేపా అధ్య క్షుడు చంద్రబాబుకు అడుగడుగునా అభిమానం వెల్లువెత్తింది. అడుగడుగునా పోలీసు ఆంక్షలను లెక్కచేయకుండా రాజమహేంద్రవరం సమీపంఓలని వేమగిరి వద్ద జాతీయ రహదారిపై వేలాది అభిమానులు చేరుకున్నారు.కనీవినీ ఎరుగని రీతిలో చంద్రదబాబుకు పార్టీశ్రేణులు, అభిమా నులు, ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. కాగా చంద్రబాబు కాన్వాయ్‌కి 3 కి.మీ వెనుక భాగాన పార్టీశ్రేణుల వాహనాలను పోలీసులు నిలిపివేశారు. కాగా ఒక సమయంలోబారికేడ్లను తోసుకుంటూ చంద్రబాబునుచూసేందుకుప్రజలురోడ్లపైకి వచ్చారు.

**జొన్నాడ సెంటర్‌లోఅపూర్వ స్వాగతం:** తూర్పు గోదావరిజిల్లా జొన్నాడ సెంటర్‌లోచంద్రబాబుకు టిడిపి,జనసేన నాయకులు ఘనస్వాగతం పలి కారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ ఆధ్వరనయంలో చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. చంద్రబాబు జొన్నాడసెం టర్‌కు రాగానే పూలవర్షం కురిపించి బాణాసంచా మోతలతో హోరెత్తించారు. చంద్రబాబును చూసేం దుకు రావులపాలెంలో రోడ్లకు ఇరువైపులా అభి మానులు, ప్రజలు వేచిచూశారు..

**రావులపాలెంలో ఉప్పొంగిన అభిమానం:** తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం చేరుకున్న చంద్రబాబు కాన్వాయ్‌కు స్వాగతం పలకటానికి కోనసీమ నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. అభిమానుల రాకతో5 కి.మీ పైగా ట్రాఫిక్ నిలిచి పోయింది. అమలాపురం, కొత్తపేట, ముమ్మడి వరం, గన్నవరం, రాజోలు నియోజకవర్గాల నుంచి వేలసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. రాజమహేంద్ర వరం నుంచి రావులపాలెంకు 30 కిమీ దూరం ప్రయాణానికి 3 గంటలకుపైగా సమ యం పట్టింది. గజమాలలు, బాణాసంచా మోత మోగిస్తూ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. టిడిపి సీనియర్ నాయకులు గంటి హారీష్‌మాధుర్, రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంతకుమారి, బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావు, దాట్ల సుబ్బరాజు, గొల్లపల్లి సూర్యారావు, మెట్ల రమణబాబు, డొకాన నాధబాబు,బోళ్ల వెంకట రమణ తదితరులున్నారు. రావులపాలెం నుంచి చంద్రబాబు కాన్వాయ్ సిద్ధాంతం సెంటర్‌కు చేరుకోగానే ఘన స్వాగతం లభించింది.. ఆచంట, నర్సాపురం నియోజకవర్గాల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ, నర్సాపురం ఇన్‌చార్జి పొత్తూరిరామరాజు, అచంట పరిశీలకులు బోళ్ల సతీష్ బాబు ఆధ్వర్యంలో చంద్రబాబును ప్రజలు స్వాగతించారు. ఒకదశలోకార్యకర్తలు సంయమనం పాటించాలని రాష్ట్ర టిడిపిఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు పార్టీశ్రేణులనుకోరారు. రాత్రి 8.30 గంటల సమయంలో చంద్రబాబు కాన్వాయ్ పెరవలి చేరుకుంది.. ఎస్‌విఆర్‌ఎం ఐటిఐ కాలేజీ మీదుగా ముందుకు సాగింది.. పెరవలిలో మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, ఉండవల్లి వద్ద టిడిపి సీనియర్ నాయకుడు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ట్రాక్టర్లు, ద్విచక్రవాహనలపై ప్రజలు చేరుకున్నారు. తణుకులో చంద్రబాబు కాన్వాయ్‌కు ఘనస్వాగతంలభించింది. దారిపొడవునా అభిమా నుల తాకిడితో నెమ్మదిగా కాన్వాయ్ సాగింది. రాజ మహేంద్రవరం నుంచి 40కిమీ దూరానికి 4 గంట లకుపైగా సమయం పట్టింది. తణుకులో ఇన్‌చార్జి అరుమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు, అభి మానులు స్వాగతం పలికారు. గ్రామగ్రామాల నుం చి ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## రాష్ట్రావతరణ దినోత్సవం నేడే

≫ యడ్లగోపాలరావు,తిరుపతికి చెందిన కలంకారీ కళాకారుడు తలిసెట్టి మోహన్, బాపట్లకు చెందిన హరికథా కళాకారుడు కోట సచ్చిదానందశాస్త్రి, శ్రీకాకుళంకు చెందిన తప్పెటగుళ్ళు కళాకారుడు కోస సన్యాసి,కాకినాడు ఉప్పాడ హ్యాండ్‌లూమ్సకు,కృష్ణా జిల్లాకు చెందిన ప్రఖ్యాత చిత్రకారుడు ఎస్వీ రామారావు, నేపథ్య గాయని రావు బాలసరస్వతి, ప్రకాశం జిల్లాకు చెందిన చిత్రకారుడు,రచయిత తల్లావర్జుల శివాజీ, అనంతపురానికి చెందిన చింగిచెర్ల కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లాకు చెందిన నాదస్వరం దంపతులు కలీసాహెబ్ మహబూబ్,షేక్ మహబూబ్ దంపతులకు జీవన సాఫ్యల పురస్కారాలు లభించాయి. తెలుగు భాష- సాహిత్యంలో ఖదీర్‌బాబు,మహెజబీన్‌లకు సాఫల్య,బేతవోలు రామబ్రహ్మం,నామిని సుబ్రహ్మణ్య నాయుడు,అట్టాడ అప్పలనాయుడులకు జీవన సాఫల్యపురస్కారాలు లభించాయి.క్రీడల్లో కరణం మల్లేశ్వరి.పుల్లె గోపీచంద్‌లకు,వైద్యరంగంలో ఇండ్ల రామసుబ్బారెడ్డి(మానసిక వైద్యం) ఈసీ వినయ్‌కుమార్‌రెడ్డి(ఈఎన్‌టీ)లకు.,మీడియా రంగంలో గోవిందరాజు చక్రధర్,హెచ్చార్కే, సమాజసేవలో బెజవాడ విల్సన్,శ్యాంమోహన్, విజయవాడ నిర్మల హృదయభవన్,గోపరాజు సమరంలకు జీవన సాఫల్య అవార్డులు లభించాయి. వీరందరికి అవార్డులను నవంబర్1న విజయవాడలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ స్వయంగా అందజేస్తారు. జీవన సాఫల్య పురస్కారంగా అవార్డికి రూ.10 లక్షలు,జ్ఞాపిక,ఇతరాలు సాఫ్యల పురస్కార గ్రహీ తకు రూ.5 లక్షలఅవార్డు, జ్ఞాపికఇతరాలు అందజేస్తారు.

## అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు

> పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం సహా మనం తీసుకుని వచ్చిన అనేక సంస్కరణలు అమలు ద్వారా పరిసి ్ధతులను మార్చాలన్న మహాయజ్ఞాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఒక ప్రక్రియ ప్రారంభమైందన్నారు.దీనిని అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు.వీటి ఫలితాలు అన్నవి మంచి భవిష్యత్తు తరాలుగా సమాజానికి అందుతాయన్నారు,ప్రగతి అంటే కేవలం అందమైన అంకెల రూపంలో చూపడం కాదన్నారు.వాస్తవంలో ఉండాలన్నారు.ప్రతి అంశంలోను సాధించాల్సిన ప్రగతిపై నిశిత పరిశీలన, పర్యవేక్షణ చేయాలన్నారు. సుస్థిరాభివృద్ధి(ఎస్డీజీ),రాష్ట్ర ప్రగతి లక్ష్యాలపై అధికారులకు సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేస్తూ ఇంటి ముంగిటనే కన్పించాలనే లక్ష్యంతోనే వార్డు/గ్రామ సచివాలయ వ్యవస్థకు పునాదులు వేపామన్నారు.ఈ వ్యవస్థ ద్వారా మంచి ఫలితాలనే సాధిస్తున్నామన్నారు.అయినప్పటికి నూటికి నూరుశాతం లక్ష్యాలు పూర్తి కావాలంటే వార్డు/ గ్రామ సచివాలయాల సిబ్బంది నిరంతర పర్యవేక్షణ కావాలన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
**DrawDate on:31/10/23**

| DAY - SINGAM SERIES Dr No:211 | DAY - KUIL SERIES Dr No:211 |
|---|---|
| 1st Prize Rs.100000/- 883935 | 1st Prize Rs.100000/- 426257 |
| 2nd Prize Rs.7000/- 58074 | 2nd Prize Rs.7000/- 32597 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 33269 39969 45712 47008 48440 | 04428 07735 39178 39527 49687 |
| 61302 61824 75219 81427 84185 | 52277 62918 72835 99400 99736 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2688 3022 3236 4721 6619 6836 8012 | 2411 2808 4609 4719 5742 6996 7970 |
| 8135 8615 9418 | 8732 8819 9154 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1697 1895 2466 2521 4279 5812 6028 | 0642 0669 3137 3508 4457 5423 6150 |
| 6398 7038 8569 | 7104 7439 8748 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1452 2577 3764 5749 6931 8908 | 0006 1138 3360 4906 6234 7537 9059 |
| 0115 1584 2640 4245 5779 7120 8925 | 0009 1182 3435 4911 6502 7646 9211 |
| 0194 1720 2736 4457 5835 7165 9045 | 0239 1266 3493 5210 6646 7750 9420 |
| 0324 1842 2806 4518 5882 7229 9121 | 0258 1330 3494 5285 6747 7867 9466 |
| 0347 1875 2992 4574 6080 7306 9422 | 0285 1383 3499 5430 6770 7882 9637 |
| 0627 1910 3000 4580 6099 7436 9529 | 0309 1632 3568 5436 6788 7953 9650 |
| 0679 1911 3058 4584 6276 7702 9869 | 0314 1787 3595 5452 6830 8081 9713 |
| 0698 1915 3066 4611 6388 7806 9930 | 0353 1806 3713 5458 6839 8121 9714 |
| 0717 1939 3193 4936 6394 7833 9940 | 0518 1945 4222 5498 6863 8238 9911 |
| 0883 1966 3231 4947 6451 7963 9966 | 0544 2547 4264 5578 6951 8273 9965 |
| 0927 2025 3249 5118 6472 8139 | 0798 2646 4282 5857 7035 8647 |
| 0974 2028 3276 5401 6516 8188 | 0882 2702 4440 5884 7131 8716 |
| 1145 2036 3366 5612 6616 8529 | 0923 2805 4573 6031 7233 8793 |
| 1179 2166 3376 5705 6701 8738 | 1050 3150 4766 6152 7359 8873 |
| 1201 2531 3718 5706 6865 8853 | 1124 3226 4856 6224 7411 8982 |

**ROSA DEAR SUPER TUESDAY**
**DrawDate on:31/10/23**

| DAY - ROSA SERIES Dr No:211 | DAY - DEAR SERIES Dr No:211 |
|---|---|
| 1st Prize Rs.100000/- 695573 | 1st Prize Rs.100000/- 466644 |
| 2nd Prize Rs.7000/- 12503 | 2nd Prize Rs.7000/- 03905 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06406 06973 11482 28085 28619 | 07564 25466 33126 52704 60574 |
| 30302 58567 69178 85492 94682 | 61139 78936 83786 86599 95957 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0505 3402 3696 3913 4327 4851 5593 | 0302 2284 3900 6961 7214 7334 7844 |
| 6733 8679 9780 | 8397 9305 9519 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1401 1645 2042 3311 3470 4660 4995 | 2342 2767 2930 4204 5973 6782 7889 |
| 5911 7157 8998 | 8592 8729 9772 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0045 1995 3101 4617 6028 7419 8774 | 0011 1020 2781 4395 5934 7196 9064 |
| 0134 2199 3125 4679 6096 7477 9244 | 0090 1061 2998 4590 6260 7207 9136 |
| 0624 2209 3133 4705 6122 7684 9315 | 0121 1170 3021 4764 6428 7216 9339 |
| 0839 2253 3250 4711 6368 7772 9334 | 0227 1219 3079 4794 6455 7338 9347 |
| 0912 2278 3321 4739 6533 7853 9344 | 0237 1239 3350 4834 6460 7339 9401 |
| 0918 2406 3403 4744 6542 7873 9540 | 0338 1300 3414 4839 6481 7400 9561 |
| 0971 2437 3406 4844 6877 7902 9739 | 0447 1358 3435 4963 6543 7419 9572 |
| 1104 2451 3710 4937 6915 8024 9771 | 0503 1450 3445 4990 6565 7464 9678 |
| 1112 2474 3746 4991 6932 8054 9775 | 0528 1510 3516 5161 6652 7872 9830 |
| 1333 2569 3903 5085 6940 8090 9994 | 0596 1620 3746 5356 6913 8275 9891 |
| 1622 2753 3997 5095 7020 8108 | 0605 2139 3956 5435 7074 8303 |
| 1637 2783 4076 5198 7088 8282 | 0654 2142 4126 5597 7085 8517 |
| 1691 2817 4165 5259 7136 8439 | 0800 2197 4150 5766 7102 8891 |
| 1757 2861 4318 5840 7324 8554 | 0805 2442 4234 5830 7135 8992 |
| 1780 3031 4376 5991 7405 8733 | 0960 2706 4243 5858 7156 9011 |

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
**DrawDate on:31/10/23**

| DAY - THANGAM SERIES Dr No:211 | DAY - VAIRAM SERIES Dr No:70 |
|---|---|
| 1st Prize Rs.100000/- 788460 | 1st Prize Rs.50000/- 357718 |
| 2nd Prize Rs.7000/- 77239 | 2nd Prize Rs.7000/- 69110 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11217 12442 17821 50128 56859 | 30541 39027 45527 53682 55904 |
| 59873 82413 87183 87738 90733 | 66138 76765 79263 82307 82406 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1109 1392 3217 3239 4018 5473 6543 | 0595 1514 2439 2636 5037 5420 7537 |
| 7234 7833 9208 | 8087 9067 9133 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0109 0865 2793 4952 5338 6493 6514 | 2014 2271 3864 4628 4885 6112 6303 |
| 7442 7772 8184 | 6714 7731 9539 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0175 2147 3308 4379 6670 8359 9720 | 0140 1322 2824 3777 4781 6370 8532 |
| 0389 2326 3313 4546 6720 8390 9746 | 0249 1574 2925 3907 4852 6509 8534 |
| 0395 2330 3450 4575 6919 8446 9752 | 0252 1596 2937 4016 4996 6592 8799 |
| 0817 2370 3585 4725 7116 8546 9840 | 0255 1622 2956 4089 5278 6797 8911 |
| 0821 2532 3624 4733 7161 8557 9918 | 0383 1644 3046 4217 5453 6886 8957 |
| 0841 2586 3630 4901 7312 8673 9957 | 0522 1675 3208 4290 5458 7089 9012 |
| 0846 2785 3656 5039 7429 8697 9963 | 0661 1863 3211 4302 5547 7182 9040 |
| 0878 2882 3727 5405 7440 8716 9966 | 0679 1912 3248 4345 5817 7198 9280 |
| 1105 3064 3759 5573 7573 8735 9977 | 0703 2116 3268 4397 5852 7345 9725 |
| 1159 3157 3837 5608 7744 8813 9987 | 0856 2272 3433 4536 5960 7368 9783 |
| 1196 3159 3872 5745 7767 9053 | 0890 2409 3567 4583 5969 7495 |
| 1290 3168 3983 5962 7790 9113 | 0974 2450 3632 4595 6046 7797 |
| 1517 3211 4045 6150 8009 9174 | 1101 2566 3700 4690 6089 7823 |
| 1551 3283 4105 6480 8158 9213 | 1129 2798 3732 4693 6192 7853 |
| 1726 3290 4285 6624 8181 9668 | 1206 2804 3748 4721 6253 8173 |

**NALLANERAM MANI CHANCE TUESDAY**
**DrawDate on:31/10/23**

| DAY - NALLANERAM SERIES Dr No:211 | DAY - MANI SERIES Dr No:70 |
|---|---|
| 1st Prize Rs.50000/- 475871 | 1st Prize Rs.50000/- 719214 |
| 2nd Prize Rs.7000/- 48933 | 2nd Prize Rs.7000/- 52626 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13339 23207 23558 71481 76345 | 21766 23124 42656 45579 49164 |
| 76712 79433 85146 87372 93389 | 62286 68269 84701 86706 90491 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1278 1740 2198 2760 2937 4302 5642 | 0442 1818 5859 8000 8053 8215 8569 |
| 8632 9952 9997 | 9508 9526 9994 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0039 0506 2430 3153 3647 4963 4974 | 0093 1485 2198 2521 4501 6258 7637 |
| 5764 9404 9890 | 7779 7991 8675 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 1245 2627 3717 5412 6893 8850 | 0158 1626 3662 4876 6208 7029 8682 |
| 0096 1270 2702 3729 5439 7332 8890 | 0326 1642 3710 4991 6348 7473 8839 |
| 0152 1316 2756 3732 5476 7530 9004 | 0338 1794 3782 5007 6367 7551 8902 |
| 0276 1378 2793 3887 5535 7535 9017 | 0488 2053 3785 5029 6415 7827 9068 |
| 0327 1437 2800 4006 5549 7628 9076 | 0679 2487 3791 5125 6454 7841 9400 |
| 0350 1448 2890 4064 5671 7774 9351 | 0711 2587 3836 5210 6475 7856 9420 |
| 0364 1511 2940 4259 5688 7903 9442 | 0722 2657 3983 5212 6476 7880 9813 |
| 0421 1633 2990 4310 5766 8015 9577 | 0731 2739 4082 5311 6479 8109 9862 |
| 0610 1748 2994 4350 5969 8252 9609 | 0815 2950 4345 5327 6620 8114 9870 |
| 0625 1847 3103 4381 6176 8395 9775 | 0905 3050 4440 5332 6737 8187 9942 |
| 0722 2192 3245 4382 6383 8533 | 0930 3117 4534 5377 6906 8266 |
| 0778 2366 3374 4492 6599 8547 | 0939 3137 4648 5649 6924 8320 |
| 0812 2385 3423 4715 6616 8564 | 0979 3158 4649 5748 6969 8466 |
| 0828 2498 3523 5035 6666 8731 | 1189 3294 4670 5906 6998 8496 |
| 1018 2541 3570 5328 6779 8741 | 1619 3447 4699 5961 7027 8605 |

**KUMARAN VISHNU MOON TUESDAY**
**DrawDate on:31/10/23**

| DAY - KUMARAN SERIES Dr No:211 | DAY - VISHNU SERIES Dr No:211 |
|---|---|
| 1st Prize Rs.50000/- 853415 | 1st Prize Rs.50000/- 934941 |
| 2nd Prize Rs.7000/- 32707 | 2nd Prize Rs.7000/- 53844 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07807 17284 36405 37717 52835 | 13187 27293 35263 35539 43756 |
| 58181 61925 79235 95438 96502 | 50076 53417 69977 88123 93361 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0034 4325 6492 8309 8424 8926 9367 | 1959 2172 4614 4800 5346 5894 8346 |
| 9501 9655 9842 | 8749 9061 9799 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1139 2518 2618 3616 5091 5962 6141 | 0468 1057 2782 2899 6102 7405 7641 |
| 7869 9054 9436 | 8295 8712 8956 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0053 1159 2958 5042 6702 7904 9324 | 0009 1278 2719 4327 6208 7418 8801 |
| 0097 1323 3171 5231 6804 8052 9351 | 0102 1304 2752 4345 6264 7555 8884 |
| 0142 1569 3186 5267 6840 8318 9389 | 0237 1438 3162 4404 6274 7627 9324 |
| 0435 1714 3233 5319 6917 8370 9505 | 0253 1504 3170 4493 6285 7652 9335 |
| 0516 1841 3338 5616 6976 8563 9722 | 0469 1829 3259 4694 6560 7682 9491 |
| 0607 1878 3354 5927 7202 8656 9751 | 0683 1881 3301 4723 6620 7695 9494 |
| 0703 1992 3649 5930 7403 8710 9793 | 0871 1980 3318 5299 6628 7981 9513 |
| 0722 2120 3652 5957 7530 8776 9807 | 0990 2114 3389 5657 6801 8036 9685 |
| 0866 2185 3703 6002 7544 8851 9829 | 0996 2243 3401 5672 6898 8090 9885 |
| 0903 2236 3749 6022 7637 8858 9897 | 1074 2285 3686 5704 6908 8138 9933 |
| 0937 2288 3911 6064 7707 8912 | 1092 2289 3897 5771 6947 8161 |
| 0981 2319 4251 6110 7770 9215 | 1120 2310 3899 5958 7009 8273 |
| 1041 2692 4329 6271 7808 9217 | 1171 2367 3933 5965 7019 8314 |
| 1067 2780 4657 6279 7817 9251 | 1206 2431 3988 6079 7098 8355 |
| 1077 2910 4854 6589 7860 9322 | 1256 2634 4186 6147 7391 8608 |

**SWARNALAXMI LION CORAL TUESDAY**
**DrawDate on:31/10/23**

| SWARNALAXMI SERIES Dr No:211 | DAY - LION SERIES Dr No:70 |
|---|---|
| 1st Prize Rs.50000/- 169623 | 1st Prize Rs.50000/- 135185 |
| 2nd Prize Rs.7000/- 93719 | 2nd Prize Rs.7000/- 81236 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14529 25621 36249 47173 47814 | 13564 24930 35874 46253 46971 |
| 58705 69122 71314 82467 93226 | 57379 68613 79682 81990 92815 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1518 2541 2788 3084 5478 6387 7072 | 0151 1414 2559 4878 5106 6600 7932 |
| 8929 8955 9500 | 8062 8771 9539 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0364 2213 2226 2314 2400 2596 3387 | 0402 0618 1807 5504 6187 7456 7696 |
| 5072 6727 7831 | 9019 9073 9706 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 0660 1914 3737 6017 7268 9371 | 0004 1325 3364 4814 6241 7683 9122 |
| 0158 0750 1928 3875 6041 7336 9505 | 0125 1438 3489 4839 6342 7690 9159 |
| 0224 0931 1991 3913 6081 7604 9607 | 0161 1443 3595 4908 6507 7753 9169 |
| 0311 0969 2572 3914 6138 7697 9686 | 0508 1563 3642 5047 6555 7762 9175 |
| 0322 1189 2648 4112 6185 7710 9693 | 0632 1704 3691 5059 6556 7795 9215 |
| 0343 1285 2656 4145 6282 8249 9738 | 0649 1906 3757 5074 6642 7865 9322 |
| 0393 1295 2679 4160 6364 8268 9861 | 0705 2041 3768 5237 6744 8048 9372 |
| 0398 1328 2756 4384 6386 8330 9880 | 0735 2136 3985 5293 6781 8267 9708 |
| 0410 1362 2796 4500 6404 8670 9881 | 0775 2329 4145 5570 7048 8326 9714 |
| 0458 1403 2801 4692 6432 8682 9906 | 0851 2484 4151 5583 7057 8412 9758 |
| 0484 1436 2839 4901 6959 8696 | 0914 2708 4429 5613 7228 8884 |
| 0540 1628 3067 5244 6965 8916 | 0981 2791 4507 5639 7272 8955 |
| 0552 1717 3092 5383 7017 9212 | 1017 3002 4624 5817 7362 8995 |
| 0578 1792 3202 5678 7079 9249 | 1188 3158 4723 5899 7430 9074 |
| 0648 1868 3453 5723 7237 9335 | 1319 3163 4742 6091 7571 9102 |

## బాబుకు మధ్యంతర బెయిలు

≫ చారు. సెప్టెంబర్9న నంద్యాలలో చంద్ర బాబును సీఐడీ అరెస్ట్ చేసింది. అనంతరం ఆయన్ను విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరు పరచగా, న్యాయస్దానం రిమాండ్ విధిం చింది.దీంతో చంద్రబాబును రాజమండ్రి జైలుకు తరలించారు.గత 52 రోజులుగా ఆయన జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. ఆరోగ్య కారణాలు,కంటి శస్త్రచికిత్స కీలకంగా ఆయనకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. చంద్రబాబుకు నవంబరు 24వ తేదీ వరకు మాత్రమే మధ్యంతర బెయిల్ కొనసాగుతుంది. కేవలం అనారోగ్య కారణాల రీత్యా ఈ బెయిల్ మంజూరు చేసారు.ఇక ఈ కేసు విచారణను కూడా నవంబరు 24కు వాయిదా వేసారు. బెయిల్ విషయంలో చంద్రబాబు హైకోర్టు కీలక షరతులనే విధించింది. బెయిల్ సమయంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడకూడదు.కేసు సంబంధించి సాక్షులను ప్రభావితం చేయకూడ దని హైకోర్టు న్యాయమూర్తిజస్టిస్ తల్లా ప్రగడ మల్లిఖార్జునరావు స్పష్టం చేసారు.ఎటువంటి రాజకీయ కార్యకలపాల్లో పాల్గొనడం,రాజకీయ చర్చలు చేయడం చేయకూడదు.ఆరోగ్య కారణా లతో ఇచ్చిన బెయిల్ కాబట్టి ,ఇల్లు,ఆసుపత్రికి మాత్రమే పరిమితం కావాలి.వైద్యులు,కుటుంబ సభ్యులే ఆయనతో మాట్లాడవచ్చు.జెడ్‌ప్లస్ సెక్యూరిటీ విషయంలో కేంద్రనిబంధనల మేరకు అమలు చేయాల్సివుంటుంది. చంద్రబాబు సెక్యూరిటీ అంశంలో హైకోర్టు జోక్యం ఉండదని తెలిపింది,చంద్రబాబుతో ఇద్దరు డీఎస్పీలు, ఎస్కార్ట్ ఉంచాలన్న ప్రభుత్వ అభ్యర్దనపై పూర్తి వివరాలతోకౌంటర్ దాఖలు చేయాలని న్యాయ మూర్తి ఆదేశించారు.

**చంద్రబాబు బెయిల్ షరతులపై సీఐడీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్:** ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్‌లో మధ్యంతర బెయిల్‌ను హైకోర్టు జారీ చేసిన సందర్భంలో కొన్ని షరతులు విధించాలని కోరుతూ ఏపీ సీఐడీ రాష్ట్ర హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేసింది. చంద్రబాబుకు బెయిల్ వచ్చిన సందర్భంగా ర్యాలీలు,రెచ్చగొట్టే ప్రసంగాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, అందుకు ఆదేశాలు ఇవ్వాలని ఈ పిటిషన్‌లో సీఐడీ కోరింది.ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాతో మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలని సీఐడీ లంచ మోషన్ పిటిషన్‌లో స్పష్టం చేసింది.దాంతో విచారణ జరిపిన హైకోర్టు,చంద్రబాబు రాజకీయ ర్యాలీలు, ప్రసంగాలు చేయకూడదని మీడియాతో మాట్లాడకుండా ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సీఐడీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులను ఉన్నత న్యాయస్దానం ఆదేశించింది.

**రోడ్డు మార్గాన ఉండవల్లికి బయలుదేరిన చంద్రబాబు:** రాజమండ్రి కేంద్ర కారాగారం నుంచి విడుదలైన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు రోడ్డు మార్గం ద్వారా ఉండవల్లిలోని నివాసానికి చేరారు.

## చంద్రబాబు మళ్లీ జైలుకు వెళ్లాల్సిందే: సజ్జల

≫ మాధ్యమాలున్నాయన్నారు.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు పాత్ర స్పష్టంగా ఉందని తెలిపారు.చంద్రబాబు మాజీ పీఎస్ పెండ్యాల శ్రీనివాస్‌ను విచారిస్తే అన్ని విషయాలు బయటికి వస్తాయని అన్నారు. మధ్యంతర బెయిల్ రాగానే నిజం గెలిచినట్టా అని ఆయన పలు పర్యాయాలు ప్రశ్నించారు.వ్యవస్దలను చంద్రబాబు మేనేజ్ చేస్తారని సజ్జల అన్నారు.స్కిల్ కేసులో డబ్బులు షెల్ కంపెనీలకు దారి మళ్ళాయా?లేదా! అని ప్రశ్నించారు.సానుభూతి కోసం బెయిల్ తెచ్చుకుని, ప్రజలకు చంద్రబాబు ఏం చెప్పాలనుకుంటున్నారని ప్రశ్నించారు.నిజంగా చంద్రబాబు అనారోగ్యంగా ఉంటే చికిత్స చేయించుకోవాలన్నారు.చికిత్స తరువాత చంద్రబాబు జైలు కెళ్ళాల్సిందేనని చెప్పారు.చంద్రబాబు నిర్దోషి అయితే ఆధారాలు బయటపెట్టాలన్నారు.ఒక అవినీతి పరున్ని సత్యవంతునిగా చూపించాలనే ప్రయత్నాలను తెలుగుదేశం పార్టీ,ఆ పార్టీకి మద్దతుగా నిలిచే సైద్ధాంతిక విలువలున్న పార్టీలు మానుకోవాలన్నారు.

### ముఖేష్ అంబానీకి ఆగని బెదరింపులు...రూ.400 కోట్లు ఇవ్వాలని డిమాండ్

**హైదరాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆసియా కుబేరుడు ముఖేష్ అంబానికి బెదిరింపులు ఆగడం లేదు. ఇంతకు ముందు ఐదు రోజుల వ్యవధిలో ముఖేష్ అంబానికి రెండు సార్లు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపులు రావడం తెలిసిందే. ఈ సందర్భంగా 20 కోట్ల రూపాయల నుంచి 200 కోట్ల రూపాయల వరకు డిమాండ్ చేయడం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా 400 కోట్ల రూపాయలు ఇవ్వాల్సిందేనని దుండగులు ఆయనకు మెయిల్ పంపి సంచలనం సృష్టించారు. ఈ నెల 27వ తేదీన ఓ వ్యక్తి ముఖేష్ అంబానికి మెయిల్ చేసి తనకు వెంటనే 20 కోట్ల రూపాయలు కావాలని లేకుంటే చంపుతానని బెదిరించాడు. దీని పై ముఖేష్ అంబాని భద్రతా అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు ముంబాయిలోని గామ్‌దేవి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు.

### వారం - వర్జ్యం

తేది : 01-11-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ఆశ్వయుజ బ.చవితి రా.9.19,
రోహిణి ఉ.8.02, వ.ఉ.9.42-11.21,
దు.ఉ.11.28-12.14
శుభసమయం ఉ.6.00-6.40, స్వాతికార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

### వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగి ఊరట చెందుతారు. వస్తు లాభం.

**వృషభం :** కొత్త మిత్రుల పరిచయమై నూతన కార్యక్రమాలకు మకారం చుడతారు. స్వల్ప ధనలాభం.

**మిథునం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది. శుభవార్తలు.

**సింహం :** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం. అరుదైన ఆహ్వానాలు.

**కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. పనులలో విజయం సాధిస్తారు.

**తుల :** క్రయవిక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**వృశ్చికం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. వస్తు కొనుగోలు.

**ధనుస్సు :** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. గృహ, వాహన యోగాలు పొందుతారు.

**మకరం :** ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి. ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**కుంభం :** సంతానం నుండి శుభవార్తలు అందుకొంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. పనులలో విజయం సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

1-11-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 272, పేజీలు : 10+6 వెల : 6.50


చైనా మ్యాప్‌లలో ఇజ్రాయెల్ పేరు మాయం 5లో

మరాఠా రిజర్వేషన్ల ఆందోళనలు ఉధృతం

# బాబుకు మధ్యంతర బెయిలు

## అనారోగ్యకారణాలపై షరతులతో నెలరోజులు బెయిలు మంజూరు చేసిన హైకోర్టు

## 52 రోజులుగా జైల్లోనే ఉన్న చంద్రబాబు

## రాజమండ్రి నుంచి నేరుగా విజయవాడ పయనం

## దారిపొడవునా పెద్దఎత్తున స్వాగతం పలికిన అభిమానులు



మంగళవారం జైలు నుంచి బయటకు వచ్చిన చంద్రబాబు

**విజయవాడ/రాజమహేంద్రవరం అక్టోబరు31, ప్రభాతవార్తప్రతినిధి:** నైపుణ్యాభివృద్ధి సంస్థ కుంభకోణం కేసులో ఎట్టకేలకు చంద్రబాబుకు న్యాయస్థానం పరంగా ఊరట లభించింది. స్కిల్ స్కామ్‌లో ఆయనకు ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు నాలుగు వారాల పాటుషరతులతో కూడిన బెయిల్‌ను మంగళవారం మంజూరు చేసారు. ఈ కేసుపై వాదోపవాదనలు నిన్న విన్న న్యాయమూర్తి తీర్పు రిజర్వు చేసి మంగళవారం ప్రకటించారు. చంద్రబాబు రూ.లక్ష చొప్పున పూచీకత్తు, ఇద్దరు ష్యూరిటీలు సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తనకు నచ్చిన ఆస్పత్రిలో సొంత ఖర్చులతో చికిత్స పొందాలని పేర్కొంది. సరెండర్ అయ్యే సమయంలో చికిత్స, ఆస్పత్రి వివరాలను సీల్డ్‌కవరులో జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని హైకోర్టు సూచించింది. అనారోగ్య కారణాల రీత్యా చికిత్స నిమిత్తం మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు అనుబంధ పిటిషన్ దాఖలు చేసారు. నవంబర్10న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టనుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఏసీబీ కోర్టుబెయిలు ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయిం ≫2



రాజమండ్రి నుంచి విజయవాడకు వస్తున్న చంద్రబాబు కాన్వాయ్‌కి దారిపొడవునా స్వాగత దృశ్యం

# రాష్ట్రావతరణ దినోత్సవం నేడే

## వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుల ప్రదానం

**విజయవాడ,అక్టోబరు 31,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని నవంబరు1 ఏపీ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. 2014 నుంచి2018వరు అప్పటి ప్రభుత్వం ఈ ఉత్సవాలను విస్మరించింది. అయితే 2019 నుంచి ఇప్పటి ప్రభుత్వం ఈ ఉత్సవాలను పునఃనిర్వహిస్తుంది. నాలుగేళ్ళగా ఏపీలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్నారు. 1956లో నవంబరు1న ఆంధ్రాలో తెలంగాణను అక్కడి ప్రజల డిమాండ్‌ను అనుసరించే కలిపేసారు. అప్పుడు ఏర్పడిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌నుంచి 2014లో తెలంగాణ వేరుపడింది. 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఏపీ రాష్ట్రవతరణ దినోత్సవాన్ని గుర్తించలేదు. నవ్యాంధ్ర ఏర్పడిన జూన్ నెల్లో ఉత్సవాలు ఆరంభించింది. ఈ క్రమంలో జగన్ ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుంచి రాష్ట్ర అవతరణ దినోత్సవాలను అమలు చేస్తోంది. నేటి ఉదయం 10.15గంటలకు సిఎం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ వేడుకలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో పోలీసుల గౌరవవందనం స్వీకరించిన అనంతరం జాతీయపతాకాన్ని సిఎం జగన్ ఆవిష్కరించనున్నారు. అనంతరం తెలుగుతల్లికి, అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించనున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా ఇచ్చే వైఎస్సార్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్, అచివ్‌మెంటు అవార్డులను విజయవాడ ఎన్‌వన్ కన్వెన్షన్ సెంటర్లో గవర్నర్ అబ్దుల్ నశీర్ అందజేస్తారు. ఈకార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా గత మూడేళ్ళగా ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న వైఎస్ రాజశేఖరరెడ్డి జీవన సాఫల్య. సాఫల్య పురస్కారాలను అందిస్తోంది. 2023 సంవత్సరానికి ఈ ఏడాది ఈ అవార్డులకు 27మందిని ఎంపికయ్యారు. వీరిలో నలుగురికి సాఫల్య అవార్డులకు, 23 మంది జీవన సాఫల్య అవార్డులకు ఎంపికయ్యారు. అన్ని రంగాల్లో లబ్దప్రతిష్టుల వ్యక్తిగత అభ్యర్దన, జిల్లా కలెక్టర్లు నామినేషన్స్ చేసిన నామినేషన్స్ ద్వారా ఎంపిక చేసారు వ్యవసాయరంగంలో పంగి వినీత(సాఫల్యపురస్కారం) వైవి మల్లారెడ్డి అనంతపురంలు కళలు, సాంస్కృతిక రంగంలో శ్రీకాకుళంకుచెందిన రంగస్దలకళాకారుడు ≫2

## రుషికొండ నిర్మాణాలపై విచారణ జరపాలి

### హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,అక్టోబరు31 ప్రభాతవార్తప్రతినిధి:** రుషికొండపై నిర్మాణాల విషయంలో ఏపీ హైకోర్టు కీలకాదేశాలు మంగళవారం జారీ చేసింది. అనుమతికి మించిన నిర్మాణాలు రుషికొండపై ఉన్నట్లు న్యాయస్థానం నియమించిన కమిటీ నివేదించింది. అనుమతికి మించిన కట్టడాలు రుషికొండపై ఉన్నాయని, వీటిపై స్పష్టత లేదని కమిటీ నివేదించింది. నివేదికపై మరో సారి కేంద్రఅటవీ పర్యావరణ శాఖ కార్యదర్శి విచారణ చేపట్టాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. రుషికొండపై నిర్మించిన కట్టడాలను మరో సారి పరిశీలించి చర్యలను తీసుకోవాలని హైకోర్టు కోరింది. దీనిపై 3 వారాల్లో నివేదిక ఇవ్వాలని అటవీ పర్యావరణ శాఖను ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు నవంబరు 28కి వాయిదా వేసింది.

## మద్యం కేసు విచారణ 21కి వాయిదా

**విజయవాడ,అక్టోబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏపీ హైకోర్టు నవంబరు21 వాయిదా వేసింది. మద్యం అక్రమంశాలపై సీఐడీ చంద్రబాబుపై ప్రాథమిక దర్యాప్తు నివేదికను నిన్న విజయవాడ ఏసీబీ కోర్టులోదాఖలు చేసింది. దీనిపై చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టులో అత్యవరస విచారణ కోరుతూ పిటిషన్ దాఖలు చేసారు. మంగళవారం కేసును హైకోర్టు విచారణకు స్వీకరించిన సందర్భంలో అడ్వోకేట్ జనరల్ ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు. అనారోగ్యకారణాలతో చంద్రబాబుకు బెయిల్ ఇచ్చినందున, ఆ గడువు ముగిసే వరకు అరెస్ట్ చేయమని ఆయన హైకోర్టు ధర్మాసనం ఎదుట స్పష్టం చేసారు. ఆ మేరకు హైకోర్టుకు లిఖిత పూర్వక హామీని అడ్వోకేట్ జనరల్ ఏజీ శ్రీరామ్ అందజేసారు. దీంతో ముందస్తు బెయిల్‌పై విచారణ అవసరం లేదన్నారు. ఈ క్రమంలో కేసు విచారణ వాయిదా పడింది.

## ఆరోగ్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు బాబు

**అమరావతి, అక్టోబర్ 31 ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పెట్టిన అక్రమ కేసుల వల్ల తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు 52 రోజులపాటు జైలులో ఉన్నా టిడిపి నాయకులు, కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా అక్రమ అరెస్టును నిరసిస్తూ వివిధ నిరసన కార్యక్రమాలు నిర్వహించారని ఎపి టిడిపిఅధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం రాత్రి ఆయన ప్రకటన విడుదల చేశారు. ఇవాళ మన నాయకుడికి బెయిల్ రావటం మనతోపాటు ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలతోపాటు వివిధ దేశాల్లోని తెలుగు పౌరులకు సంతోషకరమని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు కొనసాగిద్దామని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాలతో చంద్రబాబు ఆరోగ్య పరీక్షలు నిమిత్తం హైదరాబాద్ వెళ్తున్నారని, పార్టీ నేతలను ఎవరినీ కలవరని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు ఈ విషయం గమనించాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధిలక్ష్యాలతో ముందుకు

## సుస్థిరాభివృద్ధిలో ఎపియే నం-1

## ప్రగతి వాస్తవ రూపంలో కనిపించాలి: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులు పూర్తి జవాబుదారీతనంతో వ్యవహరించాలని సీఎం జగన్ ఆదేశించారు. సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యాలు, వాటి అమలులో కీలక బాధ్యత క్షేత్రస్థాయి నుంచి ఉండాలన్నారు. ఏ విభాగంలోనైనా లక్ష్యాలు సాధించాలంటే సంబంధిత శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు నిరంతం పర్యవేక్షణను బాధ్యతగా స్వీకరించాలన్నారు. సుస్దిరాభివృద్ధి, రాష్ట్ర అభివృద్దిలో మన లక్ష్యాలను ఎప్పటిప్పుడు పర్యవేక్షించుకుంటూ, సరిచేసుకుంటే పోతుంటే దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబరు వన్‌గా నిలుస్తోందన్నారు. ఈ విషయంలో ఆయా ప్రభుత్వ విభాగాల అధిపతులు, జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు. నెలకు రెండు పర్యాయాలు క్షేత్రస్దాయి పర్యటనలు చేయాలన్నారు,. సుస్దిర లక్ష్యాల సాధనలో గ్రామ/వార్డు సచివాలయాలు యూనిట్‌గా వ్యవహరించాలన్నారు. సచివాలయాల్లో ఆయా విభాగాలకు సంబంధించిన సిబ్బంది పనితీరుపై మండల స్దాయిలోను సమీక్ష జరగాలన్నారు. ప్రభుత్వంలో ప్రతి విభాగానికి చెందిన విభాగాధిపతి ప్రతి నెలలో రెండు సార్లు గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించాలన్నారు. ఆయా శాఖలకు చెందిన సచివాలయాలను సందర్శించాలన్నారు. ఆ శాఖకు చెందిన సచివాలయ ఉద్యోగుల ఏరకంగా పనిచేస్తున్నారనే దానిపై మనకు అవగాహన కలుగుతుందన్నారు. దీనివలన సచివాలయాల సిబ్బంది మెరుగైన పనితీరు కనిపిస్తుందన్నారు. అంతేకాదు ప్రగతి లక్ష్యాల సాధనలో మనం అడుగులు ముందుకు వేస్తామన్నారు. వ్యవసాయం. విద్య, మహిళా శిశు సంక్షేమం విషయంలో దేశంలో ఏ ప్రభుత్వం చేయనంత ఖర్చును మనం చేస్తున్నామన్నారు. పేదరిక నిర్మూలన లక్ష్యంగా మన కార్యక్రమాలను రూపొందించుకున్నామన్నారు. విద్యారంగంలో మనం తీసుకుని వచ్చిన మార్పులు ఇతరరాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. మనం ఇంత స్ఫూర్తిదాయక తీసుకుని వచ్చిన ఈ మార్పులు పేద, మధ్య తరగతి విద్యార్థులకు వరం కావాలన్నారు. పిల్లలు బడిమానేసారనే మాట రాకూడదన్నారు. డ్రాప్ అవుట్స్ ఘటనలు జరిగిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా విద్యార్థుల హాజరును పరిశీలించాలన్నారు. పిల్లలు ఎవరైనా వరుసగా 3 రోజులు స్కూల్‌కు రాకపోతే కచ్చితంగా ఇంటికి వెళ్ళి ఆరా తీయాలన్నారు. పిల్లలు స్కూల్‌కు రాకపోతే కచ్చితంగా ఎస్ఎంఎస్‌లు పంపాలన్నారు. కల్యాణమస్తు కోసం నిర్దేశించిన అర్హతలు బాల్యవివాహాల నివారణ, అక్షరాశ్యత పెంపుకోసం తోడ్పాటునందిస్తాయన్నారు. వధువువరుల కనీస విద్యార్హత పదో తరగతి నిర్ణయించామనా న్నరు. ఎస్డీజీ లక్ష్యాలల్లో పర్యావరణం, పరిశుభ్రత అంశాలపై కుడా దృష్టిపెట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్యం, వాయు కాలుష్యం నివారణ, రక్షిత మంచినీరు అంశాలపై కుడా దృష్టి పెట్టాలన్నారు. విద్యారంగంతో సహా వివిధరంగాల్లో మనం అమలు చేస్తున్న సంస్కరణలువలన రానున్న రోజుల్లో మంచి ఫలితాలను ఇస్తాయన్నారు. ప్రభుత్వ ≫2



## చంద్రబాబు మళ్లీ జైలుకు వెళ్లాల్సిందే: సజ్జల

**విజయవాడ,అక్టోబరు31.ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబుకు షరతులతో కూడిన బెయిల్, అది కూడా నవంబరు 24వరకు ఆరోగ్య పరీక్షలు, కంటి శస్త్రచికిత్స కోసం ఇచ్చిందని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇదో గొప్ప విజయంగా భావించనవసరం లేదన్నారు. టీడీపీ నిజాయితీ గెలిచిందంటూ ప్రజలు మభ్యపెట్టనవసరంలేదన్నారు. ఎటువంటి నేరస్తుడికైనా చట్టపరిమితులకు లోబడి కోర్టు బెయిల్ ఇస్తుందని, నిబంధనలు అతి క్రమిస్తే రద్దు చేస్తోందన్నారు. చంద్రబాబుకు బెయిల్ ఇస్తూ ఆయన సచ్ఛీలతపై కితాబు ఇవ్వలేదన్నారు. ఆయన నేరం చేయలేదని ఎక్కడా వ్యాఖ్యానించలేదన్నారు. న్యాయస్థానాల తీర్పులను సైతం వక్రీకరించే దుర్మార్గపుస్దితిలో టీడీపీ, దాని అనుకూల ≫2



మంగళవారం విజయనగరంలో అట్టహాసంగా సాగిన పైడితల్లి సిరిమానోత్సవం

# అంబరాన్ని తాకిన 'సిరిమాను' సంబరం

## అట్టహాసంగా పైడితల్లి అమ్మవారి ఉత్సవం

**బొబ్బిలి:అక్టోబర్31ప్రభాతవార్త:** విజయనగరంజిల్లా కేంద్రంలో వెలసిన పైడితల్లి అమ్మవారి సంబరాలు అంబరాన్ని తాకాయి. మంగళవారం స్థానిక కోట సెంటర్‌సమీపంలోఉన్న పైడితల్లి అమ్మవారి ఉత్సవం ఘనంగా జరిపారు. విజయనగరం రాజుల ఆధ్యాత్మిక వైభవం పైడితల్లిఅమ్మవారి ఉత్సవాలకు తలమానికం సిరమానోత్సవం అని అందరు గుర్తిస్తారు. ఇది రాష్ట్రపండగ రెండున్నర శతాబ్ధాలకు పైబడి నిరంతరాయంగా సిరిమానోత్సవం జరుగుతుంది. సంవత్సరానికి సంవత్సరానికి భక్తులు రెట్టింపు అవుతుందంటే ఆమెఎంత నిజమైన దేవతో నిదర్శనం. ఉత్తరాంధ్రకల్పివల్లి విజయనగరం ప్రజలఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం. విజయదశమి అనంతరం మంగళవారం సాంప్రదాయబద్దంగా ఈ ఉత్సవం నిర్వహించారు. పైడితల్లి అమ్మవారు ఉత్తరాంధ్రుల కల్పవల్లిగా పూసపాటి రాజులుల ఇలవేల్పుగా బాసిల్లుతుంది. పైడితల్లి అమ్మవారి దేవాలయం విజయనగం మూడులాంతర్లు కూడలి వద్ద 1757లో నిర్మించారు. 1758లో ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు 265సంతరాలుగా నిరాటంకంగా జరుగుతున్నాయంటే ఇక్కడ అమ్మవారి మహిమ ఎంతదో తెలియవస్తుంది. క్రీస్తుశకం 1757 ధాతనామ సంవత్సరం విజయదశమి వెళ్లిన మంగళవారం విజయనగరం పెద్దచెరువు నుంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పటస్వామి ≫2

# సాగులో సంస్కరణలు

## ప్రస్తుత నిబంధనల్లో మార్పులు

## రైతాంగానికి మరింత ఆదాయం

## సవాళ్లను అధిగమించేందుకు యత్నం

## రాష్ట్రాలతో సమన్వయం అవసరం

## కేంద్రానికి నీతి ఆయోగ్ సిఫార్సులు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు అవసరమని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. ప్రధానంగా వ్యవసాయాన్ని సులభతరం చేయాలని చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇందుకు రైతాంగానికి ప్రోత్సాహన్ని అందించాలని సూచించింది. వ్యవసాయం యొక్క భవిష్యత్తు, పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉన్న వివిధ అంశాల్లో సమన్వయం అవసరమని తెలియచేసింది. వ్యవసాయ రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ తాజాగా ఒక కీలకమైన నివేదికను సమర్పించింది. వ్యవసాయ కార్యకలాపాలు, అనుబంధ వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి రాష్ట్రాల మధ్య పోటీని పెంపొందించాలని తెలిపింది. తద్వారా అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం యొక్క ప్రయాణంలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పింది. అంతేకాకుండా సమ్మిళిత అభివృద్ధి, హరిత వృద్ధి మరియు లాభదాయక ఉపాధిని సాధించవచ్చుని పేర్కొంది. ఆధునిక, శక్తివంతమైన వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పాత నిబంధనల్లో మార్పులు తేవాలని ఆ నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో వ్యవసాయ రంగంలో సరళీకరణ కూడా అత్యవసరమని పేర్కొంది. నివేదికలో వెల్లడించిన మరిన్ని వివరాలను పరిశీలిస్తే 'ప్రస్తుతం వ్యవసాయ రంగం మూడు అతి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రధానంగా వాతావరణ మార్పు, దోపిడీ మరియు సహజ వనరుల క్షీణత. వ్యవసాయ పద్ధతులు వీటిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. అభివృద్ధి వైపు భారతదేశం చేస్తున్న ప్రయాణంలో కీలక పాత్ర పోషించడానికి వ్యవసాయానికి అవసరమైన రోడ్ మ్యాప్‌ను ఉటంకించింది. రైతుల ఆదాయంలో గణనీయమైన, స్థిరమైన పెరుగుదల, వ్యవసాయ పరివర్తనకు ఈ రంగానికి సంబంధించిన విధానంలో ఒక నమూనా మార్పు అవసరమని' నివేదిక పేర్కొంది. 'అమృత కాల్ సమయంలో ఆధునిక మరియు శక్తివంతమైన వ్యవసాయానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడానికి పాత నిబంధనల్లో మార్పులు మరియు ఈ రంగంలో సరళీకరణ అవసరం' అని నివేదిక వెల్లడించింది. అలాగే పంట కోతకు ముందుకు, అనంతర దశలలో ప్రైవేట్ రంగానికి మెరుగైన పాత్ర, సరళీకృత అవుట్‌పుట్ మార్కెట్‌లు, చుకుకైన భూమి లీజు వంటి అంశాలపై దృష్టిసారించాలని ఇవి వ్యవసాయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేస్తాయని నివేదికలో స్పష్టం చేసింది. మరోపక్క వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు, వ్యాపారాన్ని సులభతరం చేయడానికి రాష్ట్రాల మధ్య పోటీని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. వ్యవసాయ భవిష్యత్, పురోగతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉన్న అనేక అంశాల్లో చర్యలు అవసరమని తేల్చిచెప్పింది. ఇతర రంగాలతో పాటు, వ్యవసాయాభివృద్ధిలో తదుపరి దశకు వెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య చక్కటి సమన్వయం, వ్యూహం అవసరమని నొక్కి చెప్పింది. ఇవే కాకుండా వ్యవసాయంలో ఆధునీకరణ వైపు మళ్లాల్సిన అసరం ఉందని, ఇందుకు ఈ రంగంలో ప్రైవేటు, కార్పొరేట్ రంగ పెట్టుబడులు, ఉత్పత్తిదారుల కొత్త సంస్థలు, సమీకృత ఆహార వ్యవస్థ ఆధారిత యంత్రాంగాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారుల మధ్య కొత్త రకాల అనుసంధానాలను కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించింది. సులభతరమైన నియంత్రణ వాతావరణాన్ని, బాధ్యతాయుతమైన ప్రభుత్వ, ప్రవేటు పెట్టుబడులను అందించే రూపంలో వ్యవసాయంలో సరళీకరణ అవసరమని నీతి ఆయోగ్ తన నివేదికలో వెల్లడించింది.

## ముఖేష్ అంబానీకి ఆగని బెదరింపులు..

## రూ.400 కోట్లు ఇవ్వాలని డిమాండ్ 2లో

1-11Pg4 :Layout 1 1/1/02 5:57 AM Page 1



వార్త

ప్రముఖ రాజకీయ పక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి.టోక్వివిల్లి

# ఆయువు తీస్తున్న వాయువు!


కాలుష్య నివారణకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణ యోగ్యంకాని విధానాలతో ప్రయోగాలుచేస్తూ సమస్యను రోజురోజుకు జటిలం చేస్తున్నాయి. ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలు రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నాయి. వాయుకాలుష్యంతో పాటు, నీటికాలుష్యం నగర ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజురోజుకూ గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారి సంఖ్య ఎక్కువ కావడంతో సమస్య మరింత జటిలంగా మారుతున్నది. మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంతగా ప్రయత్నాలు చేస్తున్నా మరొకపక్క ఎక్కడికక్కడ ప్రణాళికా,పద్ధతి లేకుండా కొత్తకొత్తవి పుట్టుకొస్తున్నాయి. ఈ కారణంగానే నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోతున్నది. ముఖ్యంగా వాయుకాలుష్యం చలికాలంలో విజృంభిస్తుందనే చెప్పొచ్చు. దీపావళి సందర్భంగా కాలుస్తున్న టపాకాయలు, ఇతర పేలుళ్లు వాయుకాలుష్యానికి తోడై నగర ప్రజల జీవనాన్ని ప్రశ్నార్థం చేస్తున్నాయి. ప్రధానంగా దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. ఈసారి కూడా గత వారం నుండి పరిస్థితి అదుపు తప్పుతున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ యేడాదేకాదు ప్రతియేడాది చలికాలంలో ఢిల్లీ నగరంతోపాటు పరిసర శివారు ప్రాంతాలన్నీ కాలుష్య ముప్పులో మునిగితేలుతున్నాయి. ముఖ్యంగా పరిశ్రమల నుంచి వెలువడుతున్న వాయువులతోపాటు పంట వ్యర్థాలను కూడా దగ్ధం చేయడంతో పొగ దట్టంగా వ్యాపించడంతో సమస్య జటిలమవుతున్నది. ఢిల్లీ ఒక్కటే కాదు కోల్‌కతా, ముంబాయి, చెన్నై, బెంగళూరు తదితర పట్టణాల్లో వాయునాణ్యత యేడాదియేడాదికి క్షీణిస్తుండడంతో పర్యావరణ శాస్త్రవేత్తలుకూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఢిల్లీకి సమీపంలో ఉన్న ఉత్తరప్రదేశ్, హర్యానా,పంజాబ్, రాజస్థాన్, తదితర రాష్ట్రాల్లో రోగధూళి కమ్ముకుంటున్నది. ప్రపంచవాయునాణ్యత ప్రకారం కూడా వాయు కాలుష్యం అధికంగా ఉండే వందనగరాల్లో అరవైమూడు నగరాలు భారత్‌కు చెందినవేనని స్పష్టమైంది. నగరాలు, పట్టణాలు వాయుకాలుష్య కేంద్రాలుగా మారి రకరకాల వ్యాధులను విస్తరింపచేస్తున్నాయి. ముఖ్యంగా ఊపిరితిత్తుల వ్యాధులు, మధుమేహం, గుండెపోటుతోపాటు కేన్సర్ లాంటి వ్యాధులు కూడా పెచ్చరిల్లుతున్నట్లు అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిపిన ఒక సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందన్న విషయం వెలుగుచూసింది. భారత్‌లో కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉంటే మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలోఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణ రంగంవల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. వాహన కాలుష్యం అదుపుతప్పిపోతున్నది. ఇక పారిశ్రామిక వ్యర్థాలు కూడా పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి. ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటివనరులు ఇప్పుడు పూర్తిస్థాయి కాలుష్య కాసారాలుగా మారి దుర్వాసనలు వెదజల్లుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక వాహన కాలుష్యం గురించి చెప్పక్కర్లేదు. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయ త్నాలు సఫలీకృతం కావడం లేదు. వాహన కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఎన్ని చట్టాలుచేసినా, మరెన్ని సవరణలు చేసినా, ఎంత మంది అధికారులను నియమించినా లక్ష్యానికి చేరువకాలేకపోతున్నది. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. మొత్తం మీద వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్, దుమ్మూధూళి పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా పెరుగుతున్న లక్షలాది వాహనాలకు అనుగుణంగా ఈ కాలుష్యం కూడా అదుపు తప్పిపోతున్నది. గతంలో ఒక విదేశీ విశ్వవిద్యాలయంలోని పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెలుగు చూసింది. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా నాలుగైదు రెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయని వెల్లడించారు. ప్రత్యేకించి భావిభారతం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు కూడా వెల్లడయింది. ఐదేళ్లలోపు బాలబాలికల్లో దాదాపు పధ్నాలుగు శాతం శాశ్వత సంబంధిత వ్యాధులతో చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్న విషయంఆందోళన కలిగిస్తున్నది. వాయుకాలు ష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బుకు మూలమవుతుందన్న విషయంకూడా పరిశోధనల్లో వెలుగుచూసింది. ప్రజల ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్య భూతాన్ని నియం త్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అమెరికా, చైనా లాంటి దేశాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి నియంత్రించే మార్గంలో అడుగులు వేస్తున్నాయి. ముఖ్యంగా బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాన్ని నిలిపివేశారు. ఇప్పటికైనా మన పాలకులు కళ్లుతెరవాలి. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించి అమలు చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా ఈ పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు త్రికరణశుద్ధిగా కృషి జరగాలి.

రాజకీయం అనేది గొప్పకళ. పేదల నుండి ఓట్లు, సంపన్నుల నుండి నోట్లు తీసుకొని, ఒకరి నుంచి మరొకరిని రక్షిస్తామని చెప్పడమే రాజకీయం.



ఆస్కార్ అమెరింగల్

సమానుడితో పోరాడడం సందేహాస్పదమైనది, ఉన్నతునితో పోరాడడం పిచ్చితనం లాంటిది అయితే, అధమునితో పోరాడడం నీచమైనది.



సెనెకా

## ప్రజావాక్కు



### అధికారుల చేతివాటం

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అర్హులైన పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొన్ని చోట్ల నిజమైన లబ్ధిదారులకు అందడం లేదు. గృహలక్ష్మి, కళ్యాణలక్ష్మి, దళితబంధు వంటి పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకునే విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడుతున్నారు. అలాగే పదవిలో ఉన్న కొంతమంది నాయకులు వీటిని మంజూరు చేయడానికి ప్రజల నుంచి డబ్బులను వసూలు చేస్తున్నారు. వీరికి ఎంతో కొంత నగదును ముట్టచెప్పనిదే పనులు జరగడం లేదు. కావునాఏసిబి అధికారులు వారి ఫోన్‌నెంబర్లను అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోఏర్పాటుచేయాలి. అదేవిధంగా ప్రతిమండలంలో ఒక అవినీతి నిరోధక శాఖ ఆఫీసును ఏర్పాటు చేయాలి. ఎన్నికల్లో పోటీ చేసే వారు ప్రజలను ప్రలోభ పెట్టడానికి ప్రయత్నించే వారిపై ఫిర్యాదు చేయడానికిసి విజిల్ యాప్‌ను ఎన్నికల సంఘం అందుబాటులోకి తెచ్చింది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ప్రచార హోరు

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలప్రచారాలు జోరు అందుకుంటున్నాయి. ప్రతి గ్రామంలో పండగ వాతావరణం వలె తమ తమ మేనిఫెస్టోలతో, గతంలో చేసిన అభివృద్ధిపనులు చెప్పుకుంటూ ప్రచారాలు జోరుఅందుకుంటున్నాయి. ఉదయం, సాయంత్రం ఎక్కువగా ప్రచారాలు చేయడం జరుగుతుంది. మధ్యాహ్నం, ఫోన్లలో పలకరింపులు జరుగుతున్నాయి. ఇంటింటి ప్రచారంతో వివిధకరపత్రాలతో గడపగడపప్రచారాలు సాగుతున్నాయి. అభ్యర్థులను కొన్నిపార్టీలు ముందుగా ప్రకటించడంతో ప్రచారంలో కూడా వారు ముందు వరుసలో ఉన్నారు. మరికొన్ని పార్టీలు ఇప్పుడిప్పుడే అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. సరిగ్గా ఒక నెల కూడా సమయంలేదు. ప్రతి ఒక్కరూ విజయం మాదే అని ప్రచారంలో జనబలం చూపించుకుంటున్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

### భూ కబ్జాలు

ప్రభుత్వం పేదలకు పంచిన కాలనీలలోని ఇండ్ల స్థలాలు కొంత మంది పక్కింటివారు భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. అక్రమ కట్టడాలుమరుగుదొడ్లు,స్నానపు గదులు నిర్మిస్తున్నారు. అక్రమ కట్టడాలపై భూ అక్రమణాలపై ఇంటి స్థలాల భూమిని కోల్పోయిన సంబంధిత బాధితులు రెవెన్యూ అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోవడం లేదు. కావున సమస్యలను పరిష్కరించాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అర్హత ఉన్నవారికి ఉద్యోగాలివ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిఎస్సీ 98అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలివ్వాలని కోరుతూ పలువురు అభ్యర్థులు అనేకసార్లు ప్రభుత్వానికి వినతులు అందచేశారు. ఎన్నిసార్లు వినతులిచ్చినా ప్రయోజనంలేకపోయింది. గతంలో డిఎస్సీ 98లో అర్హత సాధించినవారికి 4,072 మందికి మినిమమ్ టైమ్ స్కేల్ ఉద్యోగాలు ఇచ్చారు. అయితే డిఎస్సీ 98లో అర్హత కలిగిన వారు మరో 2,363 మంది ఉన్నారు. గతంలో రిజర్వేషన్లు పాటించకుండా మెరిట్ ప్రాతిపదికన అధిక శాతం ఒసి అభ్యర్థులకు మాత్రమే కేటాయించారు. దీనివల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ అభ్యర్థులకు అన్యాయం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం డిఎస్సీ 98లో అర్హత సాధించిన వారందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ అభ్యర్థులందరికీ న్యాయం చేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఘోర తప్పిదం

విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి జరిగిన ఘోర రైలు ప్రమాదంలోపదిహేనుమంది మృత్యువాతపడి, మరో32 మంది గాయపడడం అత్యంత దిగ్భ్రాంతికరం. అంతేకాదు రెండు రైళ్లు బయలుదేరిన కొద్దినిమిషాల వ్యవధిలో రెండు రైళ్లు ఢీకొనడం తోట పెను ప్రమాదానికి కారణభూతమైనది. ఏదిఏమైనా సాంకేతికంగా మన భారతదేశం రోజురోజుకు ఎంతో అభివృద్ధి పథంలో శరవేగంగా దూసుకుపోతున్నప్పటికీ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల, ప్యాసింజర్ల రక్షణ కోసమని కేంద్ర, ఆయా రాష్ట్ర రైల్వేశాఖ వారు ఎన్నో అధునాతన సంస్కరణలు సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ గట్టి భద్రతాచర్యలు యుద్ధప్రాతిపదికన తీసుకుంటున్నప్పటికీ వ్యవస్థలో ఉన్నలోపాల మూలానఅవి బూడిదలో పోసిన పన్నీరు గానే మిగిలిపోతున్నాయి.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### శ్రుతిమించుతున్న భాష

మారుతున్న జనరేషన్‌కు అనుగుణంగా శతాబ్దాల కాలం నాటి కథలకు,కొత్త రంగులుపూసి సహజత్వం కోల్పోయిన సాహిత్యంతో పాటలు, పదాలు అల్లడం వల్ల ప్రస్తుతం యూత్‌ను బాగానే ఆకట్టుకొని, వారి జేబులు ఖాళీ చేస్తున్నాయి. సినిమా, టీవీ, మాధ్యమాలు, అందరూ ఆనందించేలా ట్రెండ్ మార్చుకొన్న కొత్త ఆవిష్కరణలను ఆహ్వానించాల్సిందే. కానీ కామెడీ కోసం లేదా విలనిజం కోసం విశృంఖలతకు అవకాశమివ్వకుండా సామాజిక బాధ్యత పాటించాల్సిన అవసరం సినిమారంగానికి ఉంది. ఇటీవల ఒటిటి ప్లాట్‌ఫామ్‌పైన భాష శృతి మించుతోంది. భాషను, భావాన్ని అర్ధంకాని కలగాపులగం చేసి డబుల్ మీనింగ్‌లతో కథ నడపాలనుకోవడం హర్షణీయం కాదు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యంలో ఎనలేని ఓటు విలువ

**ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యవ్యవస్థ బలోపేతం అవుతుంది. భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబే ద్కర్ చెప్పినట్లు భారతదేశం చారిత్రకంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, తాడితులు, పీడిత వర్గాలు రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఓటు హక్కు ముఖ్యమైన మార్గంఅని పేర్కొ న్నారు. ప్రతిఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత.**

నేదునూరి కనకయ్య

భారతదేశం బ్రిటిష్ పాలన నుండి విముక్తి పొందిన తర్వాత జాతీయ నాయకులు దేశ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంపిక చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు పునాది. ఓటు హక్కు 'ఓటు విలువ' ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన చైతన్యం కలిగించి ఓటర్లతో సదస్సులు, కళాశాల విద్యార్థులు యువతతో ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ యేడాది బలమైన ప్రజాస్వామ్యం కోసం ఎన్నికల అక్షరాస్యత అనే నినాదంతో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఎన్నికల కమిషన్ నిర్వహించింది. భారత రాజ్యాంగంలో 326 ఆర్టికల్ ప్రకారం 18 సంవత్సరాలు నిండిన జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కు కల్పించబడింది. కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద వివక్ష అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించి ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. అభివృద్ధి చెందిన దేశాల కంటె ముందే మనదేశంలో వయోజన ఓటింగ్ హక్కు కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది. ఓటు హక్కు అందరికీ వజ్రాయుధం అయింది. ప్రభుత్వాల ఏర్పాటులో ఓటర్లు క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ఓటు సామాన్యుని గొంతుకైంది. ఓటు ద్వారా ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కు ఓటర్లకు సంక్రమించింది. ఓటుహక్కు ద్వారా ఓటరు స్వేచ్ఛగా ఓటు వేసే హక్కు కలిగి ఉన్నాడు. తమకు నచ్చిన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అధికారం ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల చేతిలో సార్వభౌమాధికారం ఉంటుంది. ఓటు హక్కు ద్వారా ఐదు ఏళ్లకు ఒకసారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ సార్వభౌమాధికారాన్ని వినియోగిస్తారు. అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం 'ప్రజల చేత, ప్రజల కొరకు నిర్వహించబడే ప్రజల ప్రభుత్వం' ప్రజాస్వామ్యం అని నిర్వచించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. ప్రజాస్వామ్య మనుగడకు ఓటే పునాది. ఎన్నికల కమిషన్ స్వతంత్ర ప్రతిపత్తితో పనిచేస్తూ ఓటర్ల నమోదు, జాబితా తయారు, దేశంలో చట్టసభల స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుంది. ఎన్నికల్లో ఓటర్లు అందరూ విధిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. దేశంలో చాలా మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడం లేదు. 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల్లో 45 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించారు. 2019 నాటికి 17వ లోక్‌సభ ఎన్నికల్లో 67 శాతం మంది ఓటు వేశారు. మొత్తం ఓటర్లలో 90శాతం ఓటింగ్ జరిగితే దేశం అభివృద్ధి పథంలో పురోగమిస్తుందన్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్య ఓటర్లకు కనువిప్పు కావాలి. యువత దేశ భవిత. దేశ రాజకీయాల్లో యువత క్రియాశీలకంగా పాల్గొనాలి.



యువత రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఓటు వేయడంపై ఆసక్తి చూపడంలేదు. సాధారణ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం గ్రామీణ ప్రాంతాలకంటె పట్టణ ప్రాంతాలలో తక్కువ ఉంటుంది. పట్టణ ప్రాంతాలలో చదువుతున్న వారు ఓటింగ్‌పై ఆసక్తి చూపడం లేదు. ఓటింగ్ రోజును సెలవు దినంగా పాటిస్తూ విహార యాత్రలకు వెళ్లుతున్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు ఆయుధం. ఓటరు నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. కానీ రాజకీయ పార్టీలు ఓటును అంగడి సరుకుగా మార్చాయి. డబ్బు, మద్యం వివిధ ప్రలోభాలకు ఓటును అమ్ముకునే నోటుకు ఓటు సంస్కృతి పెరిగి ప్రజాస్వామ్యానికి చేటుగా పరిణమించింది. రాజకీయ పార్టీలు ఓటర్లకు డబ్బులు ఎరగా చూపి ఓటు వేయించుకుంటున్నారు. రాజకీయ పార్టీలు హామీల హోరులో హామ్రసుపాట పాడుతూ ఓటర్లను హైరానాకు గురిచేస్తూ ఓటు బ్యాంకుగా వాడుకొని ఎన్నికల్లో గెలిచి అధికార దాహంతో రాజకీయాలను వాణిజ్యపరంగా చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన దాని కంటే ఎన్నికల వ్యయం చేస్తున్న రాజకీయపార్టీల మీద నియంత్రణ లేదు. ఈ పరిస్థితులు ప్రజాస్వామ్యవ్యవస్థ స్ఫూర్తికి విఘాతంగా పరిణమించాయి. ఓటును అమ్ముకోవడం ద్వారా ప్రజలు ప్రజాప్రతినిధులను ప్రశ్నించే హక్కును కోల్పోతున్నారు. ప్రజాసంక్షేమం కుంటుపడుతుంది. దేశ భవిష్యత్తు నాయకుల చేతుల్లో ఉంటుంది. ఆ నాయకుల తలరాత మార్చేది ఓటు. 'కాళోజీ అన్నట్లు 'అభ్యర్థి ఏ పార్టీ వాడని కాదు ఏ పాటివాడో చూడాలి' ప్రజలకు ఇప్పటివరకు ఏమి చేశాడో గమనించి నేరచరిత లేని నిజాయితీ పరులను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకొని అవినీతి రహిత, నేరరహిత రాజకీయ వ్యవస్థకు ఓటర్లు ఉద్యమించాలి. దేశ భవిష్యత్తు అభివృద్ధి ప్రభుత్వాల మార్పుకు ఓటు వజ్రాయుధం లాంటిది. ప్రభుత్వం నిర్బంధ ఓటింగ్ విధానాన్ని అమలు చేయాలి. ప్రతి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో చూపిస్తున్న శ్రద్ధ కంటే ఎక్కువగా ఓటింగ్ హక్కు వినియోగం, ఇవిఎంల ఉపయోగం, ఎన్నికల విధానం, ఎన్నికల అక్షరాస్యత మీద దృష్టి పెట్టాలి. దొంగ ఓటర్ల గుర్తింపు కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి. ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తికి శిక్షణా తరగతులు నిర్వహించాలి. ఓటింగ్‌శాతం పెంచడానికి కృషి చేయాలి. ప్రభుత్వం నిర్బంధ ఓటు హక్కును కల్పించాలి. ప్రభుత్వం ఎన్నికల కమిషన్ పౌర సమాజం యువత, మహిళా సంఘాలు,స్వచ్ఛంద, సామాజిక సేవా సంస్థలు ఓటు హక్కు వినియోగంపై అవగాహన చైతన్యం కలిగించాలి. కళాశాలల్లో ఓటు హక్కు వినియోగం మీద సాంస్కృతిక కళాబృందాల ప్రదర్శనల ద్వారా ఓటర్లను చైతన్యపరచాలి. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా సమర్థులైన అభ్యర్థులకు ఓటువేసి ఎన్నుకుంటానని ప్రతిజ్ఞ చేయాలి. అప్పుడే ప్రజాస్వామ్యవ్యవస్థ బలోపేతం అవుతుంది. భారత రాజ్యాంగ పిత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు భారతదేశం చారిత్రకంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, తాడితులు, పీడిత వర్గాలు రాజకీయంగా అభివృద్ధి చెందడానికి ఓటు హక్కు ముఖ్యమైన మార్గంఅని పేర్కొన్నారు. ప్రతిఓటరు ఓటు విలువ తెలుసుకొని ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవించడం ప్రజల సామాజిక బాధ్యత. ●

# అమెరికా, చైనా మధ్య సయోధ్య కుదిరేనా?

కనుమ ఎల్లారెడ్డి

చైనా అధ్యక్షుడు ఎట్టకేలకు అమెరికాతో సయోధ్య పెంచుకోవాలని చూస్తున్నాడు. అగ్రరాజ్యంతో విబేధాలు సరికాదని ఆలస్యంగా గుర్తించినా, ప్రస్తుతానికి చైనాకు అమెరికా సాయం ఎంతో అవసరం. అబేధ్యమైన రక్షణ వ్యవస్థ, సాంకేతిక నైపుణ్యం అమెరికా సొత్తు. అమెరికాలో అత్యున్నత విద్యను అభ్యసిస్తూ పలు ఉద్యోగాలలో ఉన్నవారిలో భారతీయులు తర్వాత చైనా వాళ్లదే పైచేయి. రెండు దేశాలు పరస్పరం సహకరించుకోవాలని, అందుకు చైనా సిద్ధంగా ఉందని జిన్‌పింగ్ భావంగా కనిపిస్తోంది. దేశాల పురోగతి, అభివృద్ధికి మేము ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామని చెప్పారు. ఒక అగ్రదేశంతో స్నేహాన్ని, సయోధ్యను కోరుకుంటున్నామని జిన్‌పింగ్ ప్రకటించడం పలువురిని ఆశ్చర్యపరచింది. నిన్న,మొన్నటి వరకు అమెరికాపై అవాకులు, చెవాకులు పేలుతూ అగ్రరాజ్య నిరోధానికి ఉత్తర కొరియాతో చేతులు కలపడం తెలిసిందే. గౌరవంతో కూడుకున్న ప్రయోజనాలు, శాంతితో కలసి నడవడం, మనుగడ సాధించడం రెండింటికి ప్రయోజనం కలిగేలా సహకరించుకోవాలని చైనా సానుకూల దృక్పథం చూపిస్తోంది. జిన్‌పింగ్ హఠాత్తుగా అమెరికాతో సయోధ్య అని ప్రకటించడం శుభపరిణామమే. అయితే చైనా ఎంతవరకు అగ్రదేశంతో కలిసి ఉండగలదన్నది ప్రశ్న. ఇదంతా అమెరికా గమనిస్తూనే ఉంది. నవంబర్ మాసంలో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో ఆసియా, పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు ఉండటం, ఆ సదస్సుల్లో అమెరికా,చైనా విదేశాంగ మంత్రులు కలవడం శుభసూచకం. ఇందు నిమిత్తం చైనా విదేశాంగ మంత్రి అమెరికాకు వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అండలేకపోతే కష్టమనే మిషతో జిన్‌పింగ్ తెలుసుకున్నారు. రష్యాతో, ఉక్రెయిన్ ధీటుగా పోరాడుతుండటంతో అమెరికా, ఉక్రెయిన్‌కు చేస్తున్న సాయం యుద్ధం తీవ్రరూపం దాల్చడం, ఉక్రెయిన్ ధీటుగా పోరాడుతుండడం చైనా గ్రహించింది. అందుకే అపెక్ సదస్సుకు వెళ్లాలని నిర్ణయించింది. ఈ సదస్సుకు సభ్య దేశాలన్నీ హాజరుకావచ్చు. ఇక్కడ చైనా ఉద్దేశం ఏమిటంటే ఆసియా, పసిఫిక్ దేశాలతో సత్సంబంధాలు నెలకొల్పటమే. ప్రపంచంలో అన్ని దేశాలతో మేము సఖ్యతగా ఉన్నామని తెలియపరుచుకొనుటయే కావచ్చు. కాకపోతే నిన్నా, మొన్నటివరకు అమెరికాపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న చైనా, మాటమార్చి అగ్రదేశంతో సహకారం ఆశించడం, ఇరువురు కలిసి పనిచేస్తామని చెప్పడం ఉత్తరకొరియాకు సంకటంగా ఉండొచ్చు. అదేరీతిలో దక్షిణ కొరియా ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా స్నేహాన్నికాని, సహాయం కాని కోరదు. ఎందుకంటే అమెరికా అన్ని విషయాలతో దక్షిణ కొరియాకు అండగా ఉంది. అమెరికాతో సయోధ్య అనటం చూసి ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌కు పడకపోవచ్చు. చైనా, ఉత్తరకొరియా రెండు దేశాలు విశ్వంలో అమెరికా పెత్తనం నిలువరించాలనే యోచనలో ఉన్నాయి. కాని చైనా, అమెరికాతో సయోధ్యకు సిద్ధమని ప్రకటించడంతో ఉత్తర కొరియాకు పాలుపోనిపరిస్థితి ఎదురైంది. ఇప్పుడు ఆలోచనలతో ఉత్తర కొరియా ఉంది. కాని చైనా మాత్రం తన విదేశాంగ మంత్రిని అమెరికాకు పంపటంలో సిద్ధంగాఉంది. ఈ దిశలో జిన్‌పింగ్ మాట్లాడుతూ అమెరికా, చైనా సంబంధాలపై జాతీయ కమిటీ వార్షిక విందు కోసం శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశం పంపటం విశేషం. ఈ సందేశంలో మా మధ్య వైరుధ్యాలున్నా వాటిని అధిగమించి మళ్లీ దీర్ఘకాలిక సహకారాన్ని పొందుకుంటామని ప్రశంసలు అందుకున్న హెన్రీ కిస్సింగర్‌ను అభినందించారు. విశ్వంలోనే రెండు ప్రధాన దేశాలైన అమెరికా, చైనాలు కలసికట్టుగా విశ్వంలో దేశాల మధ్య శాంతి నెలకొల్పడం, ఆయా దేశాలు సుస్థిర అభివృద్ధి కోసం సరైన ప్రణాళికలు, చర్యలు తీసుకోవడం వాటికి ప్రోత్సాహం, దిశా నిర్దేశం చేయగలవు. మానవాళి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకం చేయగలరని జిన్‌పింగ్ అభిప్రాయం. అమెరికాతోపరస్పర గౌరవభావంతో కలిసి నడవడం, ఇరువురికి ప్రయోజనం ఉండేలా సహకరించుకోవడం, అమెరికాతో కలిసి పనిచేసేందుకు చైనా సానుకూలంగా ఉందని జిన్‌పింగ్ చెప్పడం గమనార్హం. ఇంకా జిన్‌పింగ్ ద్వైపాక్షిక సంబంధాలకు పిలుపునిచ్చారు. త్వరలో చైనా విదేశాంగమంత్రి వాంగ్ యూ అమెరికాను సందర్శించి సంబంధాలు మెరుగుపరుచుకుంటారని తెలిపారు. రెండు దేశాలు కలిస్తే అదో చరిత్ర అవుతుంది. ముఖ్యంగా ఈ దేశాల మధ్య ఉన్న అంశాలు ఏమిటంటే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలి. రష్యాకు ఈ మధ్యకాలంలోనే మంచి సంబంధాలు ఉన్నాయి. ఇప్పుడు చైనా, అమెరికాతో సంబంధాలు నెరపుతుండడంతో చైనా మాట రష్యా వింటుందా అనేది ప్రశ్న? రష్యాకు భారత్ ఎన్నోసార్లు టెలిఫోన్ ద్వారా సంభాషించింది. యుద్ధం వలన వినాశనం, పౌరులలో చెడ్డ పేరు వస్తుందని తెలియ చేసింది. అభివృద్ధికి దేశాలు సహకరించుకోవడం వేరు, యుద్ధంతో దేశాల మధ్యవైరి ఉండటంవేరు. విశ్వంలో ఎక్కడా యుద్ధం అనే మాట వినపడకూడదు. శాంతిని కోరుకునే దేశాలు మాతో చేయికలపండి అని ఒకశాంతి కూటమినైనాఅమెరికా ఏర్పాటు చేయాలి. భారత్ కూడా శాంతికాముక దేశం కనుక భారత్‌ను కూడా చేర్చుకోవాలి. ఎన్నో సంస్థలలోచైనా, అమెరికా సభ్యదేశాలుగాఉన్నాయి. ముఖ్యంగా ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలో రెండు దేశాలు శాశ్వత సభ్యదేశాలు. కాబట్టి విశ్వంలోని ప్రతిదేశంశాంతికి ప్రాముఖ్యత ఇస్తాయి. ఇజ్రాయెల్, గాజాపై చేస్తున్న దాడులు కూడా ఈ రెండు దేశాలు ఆపాలి. ఆ రెండుదేశాల పౌరులనుఆదుకోవాలి. ●

# భద్రత లేని మేధో బానిసలు!



డాక్టర్ బోరుగడ్డ సుబ్బయ్య

ప్రపంచంలోని ఏదేశ లేదా రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు ఆ దేశ ఉన్నత విద్య నాణ్యతను బట్టి ఉంటాయి అనేది వాస్తవ సత్యం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యను నిశితంగా పరిశీలిస్తే ఆ రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు కూడా మనకు అర్థమవుతాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తంగా 55 రాష్ట్ర, కేంద్రీయ, ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి విశ్వవిద్యాలయాలు 31 ఉన్నాయి. వీటిలో 10 సాంప్రదాయ విశ్వవిద్యాలయాలు, 19 స్పెషలైజేడ్ యూనివర్సిటీస్ రెండు పిపిపి మోడల్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల ప్రకారం అధ్యాపక విద్యార్థుల నిష్పత్తి 1:20గాను ఎఐసిటి ఈ నిబంధనల ప్రకారం 1:15వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ రాష్ట్రంలోనే అతి ప్రాచీనమైన, పెద్దయిన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రతి మూడు అధ్యాపక పోస్టులలో రెండు ఖాళీగా ఉన్నాయి. ఇదే విధంగా లేదా ఇంతకంటే తక్కువగా రాష్ట్రంలోని రాష్ట్రస్థాయి యూనివర్సిటీలో అధ్యాపక ఉద్యోగాల నియామకం జరగకపోవడం. ఈ తరుణంలో యూనివర్సిటీలు సజావుగా నడవడానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఆయా విశ్వవిద్యాలయాలు రెగ్యులర్ అధ్యాపకుల నియామకాల ప్రక్రియ మాదిరిగానే కాంట్రాక్టు అధ్యాపకులను నియమించుకున్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిలో అధ్యాపక నియామకాలు చేపట్టిన దగ్గర నుండి అంటే సుమారుగా 20 సంవత్సరాల నుండి రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యా ప్రమాణాలను కాపాడుకుంటూ కాంట్రాక్టు అధ్యాపకులు యూనివర్సిటీ బాధ్యతలను అనధికారికంగా తమ భుజస్కంధాలపై వేసుకుని పనిచేశారు. రెగ్యులర్ అధ్యాపకులు సుమారుగా నెలకు లక్షకుపైగా జీతం తీసుకుంటుంటే కాంట్రాక్టు అధ్యాపకులు 2005 నుండి 2007లో కేవలం నెలకు ఎనిమిదివేల రూపాయల జీతానికి చేరి అరకొరగా జీతాలు పెంచుతూ ఉన్నప్పటికీ ఎప్పటికైనా ప్రభుత్వాలు కాంట్రాక్టు సర్వీసులను రెగ్యులర్‌చేస్తుంది అన్న నమ్మకంతో జీవితం మొత్తాన్ని యూనివర్సిటీల కోసం రాష్ట్ర ఉన్నత విద్య కోసం ఖర్చు చేశారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాలు చేపట్టాలని 2017-18 సంవత్సరంలో దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని విశ్వవిద్యాలయాలను ఎపిపిఎస్సీతో ఎంఓయు కుదుర్చుకుంది. ఎన్నికలకు వెళ్లే ముందు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. పరీక్ష జరిగి మెరిట్‌లిస్టులను యూనివర్సిటీలకు అందించిన తరువాత యూనివర్సిటీలు అభ్యర్థులకు ఇంటర్వ్యూ కాల్ లెటర్స్‌ను పంపించారు. కానీ అప్పటి ప్రభుత్వం కోర్టులో కేసులున్నాయి అంటూ ఎలక్షన్ కోడ్ వచ్చింది అని అర్థాంతరంగా ఇంటర్వ్యూలను ఆపివేశారు. తరువాత రోస్టర్ పాయింట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదు అంటూ కొందరు కోర్టులో కేసులు వేయడం, అదేవిధంగా ఏ విశ్వవిద్యాలయాలు అయితే



పోస్టులు హేతుబద్ధీకరణ చేసి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో ఆమోదించి నోటిఫికేషన్ ప్రకటించాయో అదే విశ్వవిద్యాలయాలు ప్రభుత్వాలు మారిన తర్వాత వాటిలో అవకతవకలు ఉన్నాయంటూ వాటిని రద్దు చేయాలని తిరిగి అదే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్స్‌లో ఆమోదించడం తరువాత వన్‌మాన్ కమిటీని నియమించి ఆ కమిటీ కూడా ఈ నోటిఫికేషన్ రద్దుచేయాలి అని తెలపటంతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పాత నోటిఫికేషన్ రద్దుచేసింది. ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లో అర్హత సాధించిన ఆశావాహులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అదే నోటిఫికేషన్ ద్వారా అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ ఉద్యోగాలను పొందినటువంటి అభ్యర్థులకు అదే విశ్వవిద్యాలయంలో వారి మునుపటి ఉద్యోగం ఇవ్వడానికి యూనివర్సిటీ యాజమాన్యాలు మానవతా దృక్పథంతో ముందుకు రావడం వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవడం జరిగింది. కానీ అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాల రిక్రూట్మెంట్ మాత్రం సుప్రీంకోర్టులోనే ఉన్నది. ఇది ఇలావుండగా ప్రస్తుత రాష్ట్ర ఉన్నతవిద్యామండలి యూనివర్సిటీలో గత 15-20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కాని రెగ్యులైజేషన్ కానీ చేయకుండా మరల 3,200 ఉద్యోగాలకు నియామక ప్రకటనలు జారీ చేయడానికి సిద్ధం అవుతుంది. గత ప్రభుత్వాలు ఏరకంగా అయితే కాంట్రాక్టు అధ్యాపకులను నిర్లక్ష్యం చేసి నోటిఫికేషన్లు జారీ చేసిందో అదే విధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా కాంట్రాక్టు అధ్యాపకులకు అన్యాయం చేయడమే అవుతుంది. యూనివర్సిటీ యాజమాన్యాలు ఎలా పనిచేస్తున్నాయి అంటే రెగ్యులర్ అధ్యాపకులకు వయోపరి మితిని 62 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం జీవో నెంబర్ 20.07.2023న జారీ చేస్తే 24 గంట లు గడవకముందే రాష్ట్రంలో కొన్ని యూనివర్సిటీలు ఆ జీవోను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో ఆమోదించి అమలులోనికి తెచ్చారు. గత ప్రభుత్వం 60 సంవత్సరాలుగా ఉన్నరిటైర్మెంట్ వయస్సులో 62 సంవత్సరాలుగా పెంచితే ప్రస్తుత ప్రభుత్వం పోటీపడి 65 సంవత్సరాలు చేసింది. దీని ద్వారా వృద్ధాప్యంలో ఉన్నవారు ఉద్యోగులుగాను యుక్తవయసులో ఉన్నవారు కాంట్రాక్టు ఉద్యోగులు గానో లేదా నిరుద్యోగులుగాను ఉండిపోతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను వారివారి విద్యార్హతలు, అనుభవం ఆధారంగా ఎంతమందిని వీలైతే అంతమందిని రెగ్యులర్ చేస్తామని ఎన్నికలలో నవరత్నాలలో ఒకరత్నంగా వాగ్దానం చేసింది. దానిని అధ్యాపకులు నమ్మారు. ఎందుకంటే గత ప్రభుత్వాల పాలనలో యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు జీవో నెంబర్ 24ను 2019లో ఇవ్వడం అది అమలు కాకపోవడంతో యూనివర్సిటీ కాంట్రాక్టు ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలకు దిగి ప్రభుత్వంపై వ్యతిరేకతను తెలియచేశారు. యూనివర్సిటీలలో కొంతకాలంగా నియామకాలపై బ్యాన్ ఉంచడం, మరికొంత కాలం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో రోస్టర్లు పాయింట్‌ను యూనివర్సిటీని యూనిట్‌గా తీసుకోవాలా లేదా డిపార్ట్మెంట్‌ను యూనిట్‌గా తీసుకోవాలా అని అలాగే అగ్రకులాలకు రిజర్వేషన్ పేరుతో ఆర్థికంగా బలహీన వర్గాలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల చట్టంకోసం మరికొంత కాలం నియామకాలు ఆగిపోయాయి. ఈ విధంగా గడచిన 15 సంవత్సరాలలో ఎక్కువగా నియామకాలు లేకపోవడం వల్ల 20 సంవత్సరాల క్రితం పిహెచ్‌డి చేసిన వారు గత్యంతరం లేక కాంట్రాక్టు అధ్యాపకులుగా ఉద్యోగంలో చేరడం, చాలీచాలని జీతాలతో ఉద్యోగ భద్రత లేక ఎప్పుడు తీసివేస్తారో అన్న భయంతో బిక్కుబిక్కుమంటూ బానిసల్లాగా ఎంతపనిభారం ఉన్నప్పటికీ సక్రమంగా నిర్వహించారు. ఎపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఆసరా చేయూత, ఆదరణ ఇస్తున్నట్లు అదే క్రమంలో వివిధ విభాగాలలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నట్లే యూనివర్సిటీలో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులను కూడా క్రమబద్ధీకరిస్తే

01-11Pg5fVS:Layout 1 1/1/02 6:33 AM Page 1



# జాతీయ సమైక్యత పట్ల సర్దార్ పటేల్ నిబద్ధత ఆదర్శం

## 148వ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళులు

**కేవడియా, అక్టోబర్ 31:** రానున్న 25 యేళ్లు భారత్‌కు అత్యంత ముఖ్యమైన కాలమని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఈ దేశాన్ని సుసంపన్నదేశంగా మార్చాలని పేర్కొన్నారు. మంగళవారం గుజరాత్‌లోని కేవడియాలో పటేల్ జయంతిని పురస్కరించుకుని ఐక్యతా విగ్రహం వద్ద నివాళి అర్పించారు. వచ్చే 25 ఏళ్లలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని, అందుకోసం పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టికల్ 370 రద్దు గురించి ప్రస్తావిస్తూ కాశ్మీర్, దేశం మధ్య అడ్డుగా ఉన్న ఆర్టికల్ 370 గోడ కూలిపోయిందని, జాతీయ సమైక్యత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చూపిన నిబద్ధత పౌరులకు మార్గనిర్దేశం చేస్తూనే ఉందని ప్రధాని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున మేము ఆయన



అనిర్వచనీయమైన స్ఫూర్తిని, దూరదృష్టితో కూడిన రాజనీతిజ్ఞతను, మనదేశం విధిని రూపొందించిన అసాధారణ అంకితభావాన్ని గుర్తుచేసుకుంటున్నాం. జాతీయ సమైక్యత పట్ల ఆయన నిబద్ధత మనకు మార్గదర్శకంగా కొనసాగుతోంది. ఆయన సేవకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటాము అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు. సర్దార్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కేవడియా సమీపంలోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద సిఆర్పీఎఫ్ మహిళా సిబ్బంది ఏర్పాటు చేసిన డేర్‌డెవిల్ స్టంట్స్ ఈవెంట్‌లో ప్రధాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్, చైనా సరిహద్దులోని గ్రామాలకు చెందిన కళాకారులు కూడా ప్రదర్శన ఇచ్చారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపాధ్యక్షుడు జగదీప్‌ధన్‌కర్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తదితర ప్రముఖులు కూడా న్యూఢిల్లీలోని పటేల్ చౌక్‌లో సర్దార్‌పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరోవైపు సర్దార్ పటేల్ జయంతిని రాష్ట్రీయ ఏక్తా దివస్‌గా కూడా జరుపుకుంటారు. అలాగే మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో 'రన్ ఫర్ యూనిటీ' ర్యాలీని హోం మంత్రి అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఐక్యతా ప్రమాణ స్వీకారంతో జెండావిష్కరణ చేశారు. జాతీయ సమైక్యతకు సర్దార్ పటేల్ చేసిన కృషిని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేసుకున్నారు. దేశానికి మొదటి హోంమంత్రి అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ అఖండ భారతదేశ ఏర్పాటుకు కారణమని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు బ్రిటిష్ వారిచే విభజించబడిన అన్ని సంస్థాలను ఏకతాటిపైకి తీసుకురావడానికి సర్దార్ పటేల్‌ఎంతో కృషి చేశారని తన ప్రసంగంలో షా చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన రన్ ఫర్ యూనిటీ ర్యాలీలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. అక్కడ ప్రధాని మోడీ 'మేరా యువ భారత్'ని ప్రారంభిస్తారని ప్రకటించారు. 'మేరా యువభారత్' కార్యక్రమాన్ని ప్రధాని మోడీ ప్రారంభించబోతున్నారని, దేశ నిర్మాణంలో భాగంగా ఇందులో యువత పాల్గొనే అవకాశం లభిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కాగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించారు.



# గాజాపై ఇజ్రాయెల్ ముప్పేట దాడి- హమాస్, ఇజ్రాయెల్ యుద్ధంలో 9,800 మందికిపైగా మృతి

**జెరూసలేం, అక్టోబరు 31:** హమాస్ ఉగ్ర సంస్థ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ ముప్పేట దాడితో విరుచుకుపడుతోంది. వారం రోజులుగా గాజాపై భీకర దాడులు చేపడుతున్న ఇజ్రాయెల్ హమాస్‌ను తుదముట్టించేందుకు యుద్ధాన్ని కొనసాగిస్తోంది. ఇక ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణల్లో ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 9,800 దాటడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడుల తర్వాత మూడు వారాలుగా జరుగుతున్న దాడులు, ప్రతిదాడుల్లో వేలాది మంది మరణించారు. వీరిలో హమాస్ దాడి తర్వాత 1,400 మంది ఇజ్రాయెలీలు మరణించగా, గాజాపై గత కొద్ది రోజులుగా వైమానిక, భూతల దాడులను ఇజ్రాయెల్ తీవ్రతరం చేయడంతో పాలస్తీనాలో 8,400 మందికిపైగా మృత్యువాత పడ్డారు. కాగా, గాజాలో ఇజ్రాయెల్ దాడుల్లో హమాస్‌క గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై హమాస్‌ను మెరుపు దాడులకు ప్రేరేపించిన ఉగ్ర సంస్థ.

# చైనా మ్యాప్‌లలో..ఇజ్రాయెల్ పేరు మాయం!

**చైనా, అక్టోబరు 31:** చైనాకు చెందిన అలీబాబా, బైడు కంపెనీలు తమ ఆన్‌లైన్ డిజిటల్ ప్రపంచ పటాల్లో మార్పులు చేశాయి. అయితే కొత్తగా అందుబాటులోకి తెచ్చిన మ్యాప్‌ల్లో ఇజ్రాయెల్ పేరును వెల్లడించకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ మ్యాప్‌లలో ఇజ్రాయెల్ అంతర్జాతీయ సరిహద్దులు, పాలస్తీనా భూభాగాలను పేర్కొన్న ఈ సంస్థలు, ఇజ్రాయెల్ మ్యాప్ వద్ద ఆ దేశం పేరును మాత్రం పేర్కొనలేదు. ఈ ప్రపంచ పటాల్లో లగ్జెంబర్గ్ లాంటి చిన్న చిన్న దేశాలను కూడా స్పష్టంగా పేర్కొన్న ఈ సంస్థలు, ఇజ్రాయెల్ పేరును ప్రచురించకపోవడం విశేషం. అయితే ఇజ్రాయెల్‌కు బదులుగా మరో పేరును కూడా పేర్కొనకుండా ఆ ప్రదేశాన్ని అంతర్జాతీయ సరిహద్దులతో ఖాళీగా చూపించాయి. ఇజ్రాయెల్ పేరు లేని ఈ డిజిటల్ మ్యాప్‌ల ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ విషయాన్ని తొలుత అమెరికాకు చెందినో 'వాల్ స్ట్రీట్ జర్నల్' తన కథనంలో పేర్కొనగా, ఆ తర్వాత పలు అంతర్జాతీయ మీడియా సంస్థలు వార్తలు ప్రచురించాయి. అయితే ఇజ్రాయెల్ పేరును తీసేయడానికి గత కారణాన్ని మాత్రం అలీబాబా, బైడు కంపెనీలు వెల్లడించలేదని వాల్‌స్ట్రీల్ జర్నల్ కథనం తెలిపింది. అయితే గాజాలో దాడులను చైనా వ్యతిరేకిస్తున్న వేళ, ఈ మ్యాప్‌లు బయటకు రావడం చర్చనీయాంశంగా మారింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ మెరుపుదాడి చేసిన విషయం విదితమే. ఈ దాడిని చైనా బహిరంగంగా ఖండించలేదు. అయితే పౌరుల భద్రత కోసం ఇరు వర్గాలు శాంతిని పునరుద్ధరించాలని ఆ తర్వాత చైనా ప్రకటన చేసింది. మరోవైపు అక్టోబరు 7 నాటి దాడి తర్వాత చైనా విదేశాంగ మంత్రి ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రితో ఫోన్‌కాల్‌లో మాట్లాడారు. ఇజ్రాయెల్‌కు తమ దేశాన్ని రక్షించుకునే హక్కు ఉంది. కానీ అది అంతర్జాతీయ మానవతా చట్టాల పరిధికి లోబడి మాత్రమే ఉండాలి అని చైనా సూచించినట్లు తెలిసింది.

# నానమ్మ! నువ్వే నా శక్తి : రాహుల్ భావోద్వేగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె మనవడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగ వీడియోను షేర్ చేశారు. 1984లో ఇందిరా గాంధీ చనిపోయిన తర్వాత ఆమె పార్థివదేహం వద్ద రాహుల్ గాంధీ కన్నీటిపర్యంతమవుతున్న దృశ్యాలతో పాటు, ఇందిరాగాంధీ ప్రజలతో మమేకమైన సందర్భాలు, ఐక్యరాజ్యసమితిలో ఆమె ప్రసంగించేందుకు వెళుతుండడం వీడియోలో చూడొచ్చు. 'నానమ్మ నా శక్తి నువ్వే..భారత్ కోసం నువ్వు సర్వస్వం త్యాగం చేశావు. ఈ దేశాన్ని నేను ఎప్పటికీ కాపాడుకుంటాను. నీ జ్ఞాపకాలు నా గుండెల్లో ఎప్పటికీ నాతోనే ఉంటాయి' అని రాహుల్ ట్వీట్‌లో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు శక్తి స్థల్‌లో ఇందిరా గాంధీకి నివాళులు అర్పించారు. శక్తిమంతమైన, ప్రగతి శీల భారత దేశాన్ని నిర్మించడంలో ఇందిరా గాంధీ కీలక పాత్ర పోషించారని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. 'ఆదర్శాలను పాటిస్తూ, ధైర్యంగా జీవిస్తూ న్యాయం కోసం పోరాటం చేయాలనేందుకు మీ జీవితం నిదర్శనం' అంటూ ప్రియాంక గాంధీ ట్వీట్ చేశారు. ఇందిరా గాంధీ మరో మనవడు, బిజెపి ఎంపీ వరుణ్ గాంధీ కూడా ఆమెకు నివాళులు అర్పించారు. 'ధైర్యానికి, పోరాటానికి ప్రతీక. ఓ వైపు కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలనే సంకల్పం, మరోవైపు మాతృత్వంలో సున్నితత్వం, మీరు నిజంగా మదర్ ఆఫ్ ది నేషన్' అని వరుణ్ గాంధీ ట్వీట్ చేశారు.





# విమానంలో దివ్యాంగుడి పట్ల అమానుషం కన్నీటి పర్యంతమైన జంట

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** దివ్యాంగుడన్న కనీస కనికరం లేకుండా విమానంలో దారుణంగా వ్యవహరించిన ఘటన కలకలం రేపింది. తమకు జరిగిన అవమానాన్ని అతడు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఎంతో ఆనందంగా జరుపుకోవాలనుకున్న వివాహ వార్షికోత్సవాల్లో తీరని మానసిక వేదనకు గురయ్యామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చివరకు ఎయిర్ కెనడా క్షమాపణ చెప్పింది. బ్రిటిష్ కొలంబియాకు చెందిన హార్డ్‌వేర్ సేల్స్‌మాన్ రోడ్నీహాడ్జిన్స్ స్పాస్టిక్ సెరిబ్రల్ పాల్సీ బాధితుడు. వీల్‌చెయిర్ లేదనే కదలలేని స్థితి. అయితే ఆగస్టులో వివాహవార్షిక వేడుకల కోసం ఎయిర్ కెనడాలో భార్య దీనాతో కలిసి లాస్‌వెగాస్‌కు వెళ్లాడు. ఈ సందర్భంగా విమానం ల్యాండ్ అయినప్పుడు మోటరైజ్డ్ వీల్‌చైర్ కావాలని అడిగాడు. అయితే విమానం మళ్లీ టేకాఫ్‌కు సిద్ధం కావడానికి ముందు వీల్‌చైర్‌ను ఎక్కించుకోవడానికి సమయం లేదని ఫ్లైట్ అటెండెంట్ ఆ దంపతులకు ఖరాఖండీగా చెప్పేశారు. పైగా దిగాలంటూ తొందరపెట్టారు. దీంతో రోడ్నీ భార్య అతడిని బలవంతంగా రెండు కాళ్లు పట్టి ఈడ్చుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. ఈ విషయాన్ని దీనా, హాడ్జిన్స్ ఇటీవలే ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. అందరూ చూస్తూ ఉండగానే దాదాపు 12 లైన్లకు వరకూ భర్త వీపుమీద జరుగుతూ ఉంటే, తాను రెండు కాళ్లు పట్టుకుని ఈడ్చుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని, దీంతో అతనికి వీపుపైన, కాళ్లకు గాయాలు అయ్యాయని చెప్పుకొచ్చారు. తనకూ వెన్నులో నొప్పి వచ్చిందని దీనా తెలిపారు. ఈ ఘటనలో శారీరక బాధలతో పోలిస్తే.. తన భర్త హక్కులకు భంగం కలడగమే కాకుండా, తమకు తీరని మానసిక వ్యధను మిగిల్చిదంటూ కన్నీంటి పర్యంతమయ్యారు.

# భారతీయులకు వీసా ఫ్రీ ఎంట్రీ థాయ్‌లాండ్ కీలక నిర్ణయం

**బ్యాకాంగ్,అక్టోబరు 31:** థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లే భారతీయులు ఇకపై వీసా లేకుండా ఆ దేశంలో పర్యటించవచ్చు. ఈమేరకు థాయ్‌లాండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు థాయలాండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ తైవాన్ దేశాల నుంచి వచ్చేవారు వీసా అవసరం లేకుండానే తమ దేశంలో పర్యటించేందకు భారత్,తైవాన్ దేశాల నుంచి వచ్చేవారు వీసా అవసరంలేకుండానే తమ దేశంలో పర్యటంచేందుకు అనుమతివ్వాలని నిర్ణయంచినుట్ల థాయ్ ప్రభుత్వ అధికారులు తెలిపారు. ఈ ఏడాది నవంబర్10 నుంచి వచ్చే ఏడాది మే 10 వరకు ఈ సడలింపు అమల్లో ఉంటుంది. దీంతో ఈ మధ్యకాలంలో వచ్చే భారతీయులకు వీసాలేకుండా థాయ్ లాండ్‌లో పర్యటించవచ్చు ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించాలనే ఉద్దేశంతో థాయ్‌లాండ్ కెబినెట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్ ప్రధాని శేత్తా తవిసిన్ తెలిపారు. 'భారత్,తైవాన్‌నుంచి వచేచవారు వీసా లేకుండా 30 రోజులు పాటు థాయ్‌లండ్‌లో పర్యటించవచ్చని అధికార ప్రతినిధి చాయ్ వచరొంకే తెలిపారు. గత నెలలో చైనా నుంచి వచ్చే పర్యాటకులకు థాయ్‌లాండ్ వీసా మినహాయింపు ఇచ్చింది. మలేషియా, చైనా, దక్షిణ కొరియా తర్వాత భారత్ నుంచే ఎక్కువ మంది పర్యాటకులు థాయ్‌లాండ్‌కు వెళ్తారు. థాయ్‌లాండ్ గణాంకాల ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు వరకు సుమారు 22 మిలియన్ల మంది థాయ్‌లాండ్‌లో పర్యటించారు.

వీరివల్ల సుమారు25.67 బిలియన్ డాలర్ల ఆదాయం లభించిందని తెలిపాయి. థాయ్‌లాండ్‌లో చూడదగ్గ ప్రదేశాల్లో బ్యాంకాంగ్, క్రబి, పుకెట్, ఫిఫీ దీవులు ముందు వరుసలో ఉంటాయి. రకరకాల ఆహారపదార్థాలు ,నైట్ క్లబ్‌లు ఇక్కడి ప్రత్యేకత, కొద్దిరోజుల క్రితం శ్రీలంక కూడా భారత్ కలిపిఏడు దేశాల టూరిస్టులకు వీసాలేకుండా పర్యటనకు అనుమతినిచ్చింది. వచ్చేఏడాది మార్చి31 వరకుఉంటుందని శ్రీలకం ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



# మరాఠా రిజర్వేషన్ల ఆందోళనలు ఉధృతం జాతీయ రహదారుల దిగ్బంధం

**ముంబయి,అక్టోబరు 31:** మహారాష్ట్రలో మరాఠా రిజర్వేషన్లపై జరుగుతున్న ఆందోళనలు ఉధృధంగా మారాయి. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు కోరుతూ నిరసనకారులు రాష్ట్రమంతటా ఆందోళనలు నిర్వహించారు. రైల్వే ట్రాకులు, జాతీయ రహదారులను దిగ్బంధం చేశారు. నేడు ముంబై-బెంగళూరు హైవేను రెండు గంటల పాటు నిరసన కారులు దిగ్బంధించడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. మరాఠా క్రాంతి మోర్చా కార్యకర్తలు షోలాపూర్‌లో రైలుపట్టాలను దిగ్బంధించారు. మరాఠా కమ్యూనిటీకి రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ.. నిరసనకారులు రైలు పట్టాలపై టైర్లు తగలబెట్టారు. అటు.. జల్నా జిల్లాలో జరిగిన నిరసనల్లో కొందరు వ్యక్తులు పంచాయతీ సమితి కార్యాలయానికి నిప్పు పెట్టారని పోలీసులు మంగళవారం తెలిపారు.



రిజర్వేషన్లను డిమాండ్‌చేస్తూ జల్నా జిల్లాలో జరిగిన మరోఘటనలో షెల్గావ్ గ్రామంలోని రైల్వే గేట్ వద్ద మరాఠా వర్గానికి చెందిన కొందరు యువకులు రైళ్లను అడ్డుకునేందుకు ప్రయత్నించరాఉ. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించేందకు ఆందోళనకారులు రైలు పట్టాలపై కూర్చుని నిరసన తెలిపారు. రిజర్వేషన్ డిమాండ్‌కు మద్దతుగా మరాఠా కోటా కార్యకర్త మనోజ్ జరంగే అక్టోబర్ 25 నుండి జల్నా జిల్లాలలో నిరవధిక నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే మరాఠా రిజర్వేషన్లపై ఆందోళనలు మిన్నంటాయి. ముఖ్యమంత్రి షిండే వర్గానికి చెందిన ఇద్దరు ఎంపీలు కూడా నిరసలకు మద్దతుగా తమ పదవులకు రాజీనామా చేశారు.



# చైనా, పాక్ సరిహద్దుల్లో ఎస్-400ల మొహరింపు!

**చైనా, అక్టోబరు 31:** భారత వాయుసేన మూడు ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ రెజిమెంట్లను చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో మోహరించింది. రష్యా నుంచి అందాల్సిన మరో రెండు రెజిమెంట్లపై మాస్కోతో సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమైందని దానిలో వెల్లడించారు. భారత్ దాదాపు రూ.35 వేల కోట్లు వెచ్చించి ఈ గగనతల రక్షణ వ్యవస్థ కొనుగోలుకు 2018-19లో ఒప్పందం కుదుర్చుకొంది. ఈ డీల్ కింద ఐదు రెజిమెంట్లను మన దేశం అందుకోనుంది. ఇప్పటికే మూడు భారత్‌కు చేరుకొన్నాయి. ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా మిగిలిన రెజిమెంట్ల డెలివరీలో జాప్యం చోటు చేసుకొంది. భారత్‌కు చేరిన వాటిల్లో ఒక దానిని చైనా-పాక్ సరిహద్దులపై నిఘా వేసేలా, మిగిలిన రెండింట్లో ఒక్కో దానిని పాక్, చైనా సరిహద్దుల వద్ద వేర్వేరుగా మోహరించినట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. మిగిలిన రెండు రెజిమెంట్లకు సంబంధించి డెలివరీలపై రష్యా అధికారులతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. వాస్తవానికి ఇవి కచ్చితంగా ఎప్పుడు అందిస్తారో చెప్పలేని స్థితిలో రష్యా ఉంది. ఇప్పటికే భారత్ కోసం తయారు చేసిన ఎస్-400 వ్యవస్థలను ఉక్రెయిన్‌పై యుద్ధంలో వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్, చైనా నుంచి ముప్పును ఎదుర్కొనేందుకు భారత్ సరిహద్దులను మరింత బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్‌లోని వ్యూహాత్మక శ్రీ నగర్ ఎయిర్‌బేస్ వవద్ద అధునాతన మిగ్-29 యుద్ధ విమానాలను మోహ రించింది. గతంలో ఈ ఎయిర్‌బేస్‌లో మిగ్-21' స్క్వాడ్రన్ విధులు నిర్వహించగా, ఇప్పుడు వాటి స్థానంలో మిగ్-29 యుద్ధ విమానాలను దింపింది. 'డిఫెండర్ ఆఫ్ ది నార్త్'గా పిలిచే మిగ్-29 స్క్వాడ్రన్ చైనా, పాక్ నుంచి వచ్చే ముప్పును సమర్థంగా అడ్డుకోగలదని వాయుసేన దళాలు చెబుతున్నాయి.

BAJAJ FINSERV

## బంగారు అభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-11-23) అక్కయ్యపాలెం జిఐ; PI90GOL5317099, 5316222, 5316090, 5351665, 5475102, 5539160. అమలాపురం మైన్ రోడ్ జీఎల్; P5T2GOL5317382, 5397478, 5425195, 5502559. అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; P570GOL5464895, 5475846. అనంత్‌పూర్; P567GOL5314194, 5429420, 5429615. భీమవరం భీమవరం జీఎల్; P519GOL5315348, 5396288, 5426935, 5454430, 5475749, 5487893. చీరాల సంత బజార్ I; P6R9GOL5457661, 5495956, 5494884, 5515904. డాబాగార్డెన్స్ జీఎల్; PI55GOL5368389, 5368137, 5368265, 5368027, 5382115, 5382295, 5383115. ద్వారకానగర్ జీఎల్; PI52GOL5380734, 5387169, 5457131, 5468150, 5497103, 5516651, 5556483, 5560735. ఏలూరు వసంత్ మహల్ స్ట్రీట్ జీఎల్; P566GOL5361560, 5361495, 5390032, 5387130, 5386672, 5454423, 5465276, 5477342. (15-11-23) గుడివాడ; P563GOL5353190, 5397231, 5401116, 5401047, 5415750, 5455977, 5477811, 5519588, 5546893. గూడూర్; P5N7GOL5498224. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; P443GOL5427191. హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58GOL5341766, 5535611, 5567186. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; P4J6GOL5395162, 5433708, 5467805. జంగారెడ్డిగూడెం ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PU29GOL5381761, 5454734, 5501821, 5527118. (16-11-23) కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; P469GOL5467669, 5467531, 5519511, 5519279, 5519442, 5565740. కంచర పాలెం జీఎల్; PI54GOL5374397, 5374352, 5395266, 5453157, 5454310, 5458345. కొత్తపేట గుంటూర్; P73FGOL5399824, 5416971. కూర్మన్నపాలెం జీఎల్; PI57GOL5325141, 5349683, 5347410, 5358713, 5358764, 5358781, 5358612, 5358896, 5382303, 5417839, 5436798, 5457577, 5454284, 5457865, 5477285, 5486979, 5487090, 5540550, 5540368, 5539723, 5559604. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; P482GOL5467763, 5565517, 5565582. మదనపల్లె; P6Q8GOL5425932, 5518377. మధురవాడ జీఎల్; PI93GOL5348937, 5427806, 5427922, 5437538, 5437402, 5518600, 5555097, 5564701. (17-11-23) మార్కాపూర్; PW03GOL5484238, 5484344, 5484038, 5528860. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; P6W7GOL5476096. నెల్లూరు జిఐ; P19IGOL5357971, 5373990, 5420463, 5421039, 5420396, 5420366, 5464367, 5464306, 5488840, 5517189, 5517118, 5538897, 5536135, 5536201. కొత్త గాజువాక జీఎల్; PI53GOL5335938, 5336056, 5380100, 5388457, 5388307, 5436705, 5466342, 5478180, 5495289, 5525228, 5557276, 5566634, 5566885, 5566499. పాత గాజువాక జీఎల్; PB47GOL5315198, 5325498, 5357877, 5362249, 5362473, 5362551, 5398296, 5395285, 5395375, 5437915, 5455006, 5473610, 5475821, 5486729, 5535769, 5550548. (18-11-23) ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; P564GOL5342882, 5368016, 5443921. పెద్దవాల్తైర్ జిఎల్; PI56GOL5359895, 5397015, 5396875, 5396752, 5464596, 5477945, 5483880, 5558727. పెందుర్తి జిఎల్; PI92GOL5327045, 5327091, 5352087, 5351978, 5352042, 5351797, 5352171, 5351503, 5351511, 5351340, 5379220, 5408442, 5429679, 5447592, 5477039, 5483618, 5519455, 5528961. పీలేరు కడప రోడ్ జీఎల్; P6U9GOL5381518, 5545976, 5549658, 5557222. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PW04GOL5438548. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; P467GOL5319086, 5319478, 5323640, 5323717, 5326038, 5397938, 5398116, 5398514, 5398966, 5457206, 5456960, 5466829, 5466914, 5466688, 5529156, 5564696, 5565946, 5566027. రవీంద్ర నగర్ జీఎల్; PI95GOL5376701, 5374853, 5496539, 5568652. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; P6Y3GOL5386057, 5485718, 5515349, 5519876. (20-11-23): గుంతకల్ వెజిటేబల్ మార్కెట్ జీఎల్; P6Q1GOL5527658. వంత్రిపాలెం జీఎల్; PI94GOL5334557. వెల్లార్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL5519729, 5557359. రాజాం; PU36GOL5521001. తిరుపతి తిలక్ రోడ్ ఎల్; PMB9GOL5515849. విజయవాడ లబ్బీపేట్ జీఎల్; P409GOL5317400, 5342259, 5342171, 5360274, 5434892, 5475118, 5556374, 5559631. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3GOL5325701, 5337506, 5418569, 5463360, 5484464, 5515897. వైజాగ్; P408GOL5315092, 5375337, 5375274, 5381486, 5381192, 5381385, 5381600, 5405724, 5405583, 5415266, 5427542, 5459946, 5460019, 5453108, 5457078, 5460287, 5476104, 5473565, 5495779, 5494136, 5518757, 5518414, 5518644, 5536379, 5539634, 5545407. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91GOL5318901, 5327084, 5336876, 5349716, 5379318, 5391253, 5390614, 5391650, 5410481, 5477473, 5477613, 5478141, 5492610, 5520961, 5525044, 5530268, 5530586, 5530487, 5539368. విజియనగరం ఏ జీ రోడ్ జీఎల్; P470GOL5348032, 5367069, 5374878, 5374840, 5380335, 5388739, 5388994, 5388845, 5388582, 5387810, 5389150, 5388669, 5391361, 5390759, 5396425, 5438174, 5475742, 5474379, 5486597, 5501961, 5501945, 5517042, 5517136, 5526767. (21-11-23) శ్రీకాకుళం రామ లక్ష్మణ జీఎల్; P525GOL5457700, 5548230, 5566124, 5566274. శృంగవరపు కోట కప్పు వీధి జీఎల్; P25WGOL5341776, 5464930. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PT47GOL5336527, 5350076, 5389258, 5389468, 5418010, 5437927, 5437733, 5438355, 5557452, 5564558. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; P6F5GOL5348722, 5530288, 5530172, 5555237, 5555273, 5555300, 5555840. తణుకు; P6I4GOL5408877, 5446536. తెనాలి; P5L0GOL5425380, 5454517, 5454049, 5454182, 5453921, 5453980, 5466784, 5556197, 5569375. తిరుపతి; P442GOL5357606, 5357718, 5434721, 5525174. తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8GOL5327402, 5327435, 5327213, 5483277. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2GOL5319326, 5540202, 5540311. తుని సినిమా రోడ్ జీఎల్; P6I3GOL5351709, 5465264. విజయవాడ అజిత్ సింహ నగర్ జీఎల్; PLB9GOL5314404, 5314473, 5398379, 5398492, 5398723, 5398578, 5395638, 5419326, 5446560, 5466446, 5464228, 5496128, 5504110, 5502040. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL5446800, 5454014. విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6GOL5314298, 5388875, 5443222, 5466699, 5464740, 5493688, 5493589, 5535853.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

1-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 5:56 AM Page 1



# మాదకద్రవ్యాల నియంత్రణకు గట్టి చర్యలు



## గంజాయి పెంపక ప్రదేశాల్లో మెరుపుదాడులు
## లిక్విడ్‌గంజాయి కేంద్రాల నిర్మూలనపై దృష్టి
## యువత పెడదోవనపడకుండా కార్యక్రమాలు: సీఎం జగన్

**విజయవాడ,అక్టోబరు31 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మత్తు పదార్ధాలు,మాదక ద్రవ్యాల నియంత్రణ దిశలో ఏపీ ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటుంది.ఇందు కోసం ప్రత్యేక చట్టాలను చేపట్టేందుకు చర్యలు చేపట్టింది. గంజాయి పెంపక ప్రదేశాల్లో మెరుపుదాడులను నిర్వహించి వాటిని తొలిగిస్తోంది.అంతే కాకుండా లిక్విడ్ గంజాయి తయారీ కేంద్రాలను తొలిగించేందుకు చర్యలు చేపట్టింది.యువత మత్తుపదార్ధాలు, మాదక ద్రవ్యాలకు బారిన పడుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా వ్యవహరించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా శాఖల ఆదేశించారు.మాదక ద్రవ్యాలకు సంబంధించిన అంశాలపై పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదైనా విద్యాసంస్థలో డ్రగ్స్ వాడకం సమాచారం వస్తే స్పందించాలన్నారు.వెంటనే ఆ కాలేజి,విశ్వవిద్యాలయాన్ని మ్యాపింగ్ చేయాలన్నారు.విద్యాసంస్థల్లో మాదక ద్రవా్యల ఆనవాళ్ళు ఉండకూడదన్నారు. పోలీసులు ఈ విషయాన్ని సవాల్‌గా స్వీకరించాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏ కాలేజీలోనైనా డ్రగ్స్‌కు సంబంధించిన ఉదాంతాలు కన్పిస్తే.అక్కడ ప్రత్యేక దృష్టిపెట్టా లన్నారు.అనుమానమున్న ప్రాంతాల్లో నిఘా పెంచి అక్రమరవాణాకు అడ్డ కట్ట వేస్తోంది.ఎక్కడికక్కడ మత్తుపద్దారాలను నియంత్రించే దశలో చర్యలను చేపట్టింది. క్రమం తప్పకుండా విశ్వవిద్యాలయాలు,కాలేజీలపైన పర్యవేక్షణ ఉండాలన్నారు.కార్యచరణ తయారు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలన్నారు.ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నామో వచ్చే సమావేశంలో తెలియజేయాలన్నారు. ఆరోగ్యానికి అత్యంత హానికరంగా మారిన గుటా ్క విక్రయాలు,రవాణాపైన దృష్టి పెట్టాలన్నారు.గుట్కా అక్రమ రవాణాకు, విక్రయాలకు సంబంధించిన చర్యలు కఠినంగా ఉండాలన్నారు.ఈ విషయంలో తరచుపడుతున్న వారి విషయంలో అధికారులు కఠినంగా ఉండాలన్నారు. ప్రతి నాలుగు వారాలకు ఒక సారి ఈ అంశంపై పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు సమీక్షను నిర్వహించాలన్నారు.అక్రమంగా రవాణా అవుతున్న మద్యాన్ని.మద్యం తయారీని అడ్డుకోవాలన్నారు. బాధ్యులపై కఠినమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఇసుక విషయంలో అత్యంత పారదర్శకంగా అమ్మకాలు జరగాలన్నారు.ఇసుకను అధిక ధరలకు విక్రయిస్తే తీసుకునే చర్యలు కఠినంగా ఉండాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే మరిన్నీ ఇసుక రీచ్‌లు,డీపోలు సంఖ్యను పెంచాలన్నారు. ఎస్ఈబీ కాల్‌సెంటర్ నంబరుపై బాగా ప్రచారం చేయాలన్నారు.వైద్య,విద్యా వ్యవస్థలను పటిష్టం చేసేందుకు ఎంత ఖర్చుకైనా ప్రభుత్వం వెనుకంజవేయదనే విషయాన్ని గమనించాలన్నారు. యువత,విద్యార్ధులు ఉపాధి,ఉద్యోగవకాశాలు లేక నిర్వీర్యంగా మారకుండా వారికి చదువులు పూర్తయిన వెంటనే వ్యాపకాలు కల్పిస్తున్నామ న్నారు. ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించే క్రమంలో భాగంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలలను అందుబాటులోకి తీసుకుని రావాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఇందుకు ఒక కార్యచరణ ప్రణాళికను రూపొందించినందున ఆ దిశలో అడుగులు ముందుకు వేయాలన్నారు.ఆ మేరకు సంబంధిత అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. ఇప్పటికే ఆయా ప్రముఖ కంపెనీలు, వ్యాపార, వాణిజ్యరంగాల్లో సృజనాత్మక ంగా వ్యవహరిస్తున్న సంస్థల సహకారంతో పాఠ్యప్రణాళికలను రూపొందించే కార్యక్రమం ఆరంభమైందన్నారు.యువతకు ఉపాధికి స్కిల్ డెవలప్‌మెంట్ ఫినిషింగ్ స్కిల్ కోర్సు లు, ప్రత్యామ్నయ ఉపాధి కోరు ్సలు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.మొత్తంగా 162 కోర్సు లకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సు ల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సు లు ఉన్నట్లు తెలిపారు.పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సు లను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు.పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హాల్ లారెన్‌స్టైన్ యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సంబంధించి పురోగతిపై సమగ్ర సమాచారం అవసరమన్నారు,వారు ఏ దిశలో నైపుణ్యాభివృద్ధికి సహకరిస్తారో విద్యార్థులకు అవగాహన కల్పించాలి. మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నా మన్నారు. ఎంఓయూలకు సిద్ధమైనవాటిలో డెల్, హెచ్‌పీ,టీసీఎస్, ఐబీఎం, బియోకాన్, టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.



# 20నుండి కార్తీక దీపోత్సవాలు

## స్థానిక భక్తులకు అవకాశం

**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక మాసంలో సంప్రదాయలను పరిరక్షించేలా ప్రతి ఏటా నిర్వహించే కార్తీకదీపోత్సవాలు ఈ ఏడాది నవంబర్ 20వతేదీ నుండి డిసెంబర్ 4వరకు రాష్ట్రంలోని పలు నగరాల్లో జరుపుకొంటున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ కార్తీకదీపోత్సవాల్లో స్థానిక భక్తులు పాల్గోనేలా ఆయా స్థానిక ధర్మకర్తల మండళ్ళు, శ్రీవారి సేవకులు చొరవచూపుతారు. కార్తీకమాస దీపోత్సవాల నిర్వహణపై మంగళవారం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. ధర్మప్రచారంలో భాగంగా నవంబర్ 20వతేదీ సోమవారం తిరుపతిలో, 27వతేదీ సోమవారం కర్నూలులో, డిసెంబర్ 4వతేదీ సోమవారం విశాఖపట్నంలో దీపోత్సవాలు నిర్వహిస్తామన్నారు. దాతల సహకారంతో ఈ మూడు ప్రాంతాల్లో కార్తీక దీపోత్సవాలు భక్తితో నిర్వహించనున్నామన్నారు. ఇందుకోసం ఆయా జిల్లా యంత్రాంగ, పోలీసు యంత్రాంగం సహాయసహకారం తీసుకోవాలని సూచించారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులతో సంప్రదించి దీపోత్సవానికి అవసరమైన సామాగ్రిని సిద్దంచేసుకోవాలన్నారు. ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహాంచాలని కోరారు.

# ఏఎన్‌యులో ఆస్ట్రేలియా సాహిత్యపు పరిశోధనలు అభినందనీయం

## ఆస్ట్రేలియన్ కౌన్సెల్ జనరల్ శారా కిర్లు



ఆస్ట్రేలియా కౌన్సెల్ జనరల్ శారా కిర్లును సన్మానిస్తున్న వీసి ఆచార్య పి.రాజశేఖర్, తదితరులు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు31, ప్రభాతవార్త: విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఆస్ట్రేలియా సాహిత్యపు పరిశోధనలపై ఆస్ట్రేలియన్ కౌన్సెల్ జనరల్ శారా కిర్లు హర్షం వ్యక్తంచేశారు. మంగళవారం వర్సిటీని సందర్శించిన ఆమెకు వర్సిటీ ఘన స్వాగతం పలికింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శారా కిర్లు మాట్లాడుతూ ఏఎన్‌యుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇండియా ఆస్ట్రేలియా దేశాల మధ్య స్నేహపూరిత వాతావరణం ఉంటుందన్నారు. ఇండియా మాదిరిగానే ఆస్ట్రేలియా కూడా భిన్న సంస్కృతులు గల దేశమన్నారు. తన దేశం కూడా వలసదేశమని పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ దేశాలను ఇండియా-ఆస్ట్రేలియాలు కలుపుతున్నాయని గుర్తుచేశారు. అలాగే ఈ రెండు దేశాల మధ్య విద్య, పర్యాటకరంగాలలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వివరించారు. ఆస్ట్రేలియాకు వచ్చే ఉత్పత్తుల్లో నాణ్యతాపరమైన ప్రమాణాలు పాటిస్తుందని పేర్కొన్నారు. తమ దేశానికి వచ్చే భారతీయుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఇందులో విద్యా రంగానికి కీలకభాగమన్నారు. ప్రపంచ మొదటి 100 ఉత్తమ విశ్వవిద్యాలయాలలో 7 వర్సిటీలు తమ దేశానికి చెందినవి ఉన్నట్లు పేర్కొన్నారు. ఉన్నత విద్యకోసం సుమారు 1లక్ష మంది విద్యార్థులు ఇక్కడికి వస్తున్నారని, అటువంటి వారికి తమ దేశం ఫెలోషిప్‌లు, స్కాలర్‌షిప్‌లు అందిస్తూ ప్రోత్సహిస్తుందని శారా కిర్లు వివరించారు. మెరుగైన ఉన్నత విద్యకు ఆస్ట్రేలియా ఒక అవకాశం అని విద్యార్థులను ఆహ్వానించారు. ఛీఫ్ ప్యాట్రన్‌గా పాల్గొన్న వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ మనదేశానికి ఆస్ట్రేలియాతో మంచి సాన్నిహిత్యం ఉందని అన్నారు. ఉన్నత విద్యకు ఆస్ట్రేలియాలోపుష్కలంగాఅవకాశాలున్నా యన్నారు. 2020లో వర్సిటీలో ఆస్ట్రేలియన్ సాహిత్యంపై పరిశోధనలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే ఆదేశ సాహిత్యంపై 7పీహెచ్‌డిలు వచ్చాయని వివరించారు. రానున్న రోజుల్లో మెరుగైన పరిశోధనలకు హ్యూమానిటీస్, సోషల్‌సైన్సెస్ విభాగాలను మిళితం చేస్తామని పేర్కొన్నారు. ఆస్ట్రేలియన్ స్టడీస్‌సెంటర్ అభివృద్ధికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్యసి.హెచ్.స్వరూపరాణి, ఆచార్య కె.గంగాధరరావు, ఆచార్య పి.సిద్దయ్య, ఆచార్య పి.జాన్సన్, ఆచార్య ఈ.శ్రీనివాసరెడ్డి, ఆచార్య ఎ.ప్రమీళారాణి, ఇంటర్నేషనల్ స్టూడెంట్ సెల్ డైరెక్టర్ ఆచార్య జి.చెన్నారెడ్డి, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, ఓఎస్‌డి ఆచార్య సునీత, పలువురు కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



# చంద్రబాబుకు బెయిల్‌తో తిరుపతిలో తెలుగుయువత సంబరాలు

**తిరుపతి,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారాచంద్రబాబు నాయుడు స్కిల్‌స్కామ్ కేసులో రాజమండ్రి జైలు నుండి మంగళవారం సాయంత్రం బెయిల్‌పై విడుదలయ్యారు.

ఈసందర్భంగా తిరుపతినగరంలో తెలుగు యువత రాష్ట్ర అధికారప్రతినిధి కంకణాల రజినీకాంత్ నాయుడు, తెలుగుయువత నాయకులు ఆనంద్‌గౌడ్, పవన్, ఆర్‌పి శ్రీనివాసులు, సందీప్, హేమంత్‌రాయల్ తదితరులు బాణాసంచా పేల్చి ,జైబాబు అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబుకు దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు.



# రాజమండ్రిలో అడుగడుగునా పోలీసుల ఆంక్షలు

## అప్రకటిత కర్ఫ్యూ వాతావరణంలో అడ్డంకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరైన నేపథ్యంలో రాజమండ్రి నగరంలో పోలీసులు అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం కల్పించారు. లోకేష్ క్యాంప్ సైట్, రాజమండ్రి సెంట్రల్ జైలు వైపు మార్గాలన్నీ పోలీసులు భారీకేడ్లతో మూసివేశారు. పార్టీ శ్రేణులు లోకేష్‌ను కలవకుండా, జైలు పరిసరాలకు రాకుండా భారీగా పోలీసులు మోహరించారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను సైతం పోలీసులు జైలు వద్ద కు రాకుండా ఆంక్షలు విధించారు. పోలీసుల వ్యవహార శైలిపై రాజమం డ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత యువకుడ్ని చంపిన డోర్ డెలివరీ చేసిన అనంతబాబుకు బెయిల్ ఇచ్చిన సమయంలో వైసిపి శ్రేణులను జైలులోపలకు వరకు అనుమతించి , భారీ ఊరేగింపునకు అనుమతిచ్చిన పోలీసులు ఇప్పుడు మాత్రం రకరకాల ఆంక్షలు విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు రాక సందర్భంగా అడ్డగోలు ఆంక్షలు విధించడం జగన్ ఓటమి భయానికి నిదర్శనమన్నారు. తెలుగు రాష్ట్రాల లోని టిడిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ మేయర్‌లు తమ నేత చంద్రబాబును కలిసేందుకు పోలీసుల నిర్బంధాలను సైతం ఛేధిస్తూ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జైలు వద్దకు చేరుకున్నారు.

# అనుబంధ ఆలయాల అభివృద్ధికి శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రణాళికలు

## ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి చుట్టుపక్కల ఉన్న అనుబంధ ఆలయాలు, శివాలయాల అభివృద్ధికి



బొక్కసంపాలెంలోని ఆలయాన్ని పరిశీలిస్తున్న ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నామని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన శ్రీకాళహస్తి మండలం బొక్కసం పాళెం గ్రామంలో వెలసిన కామాక్షాంబ సమేత కోదండరామేశ్వరాలయాన్ని పరిశీలించారు.గతంలో ఈ ఆలయం పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉండేది. దానిని 1999లో శ్రీకాళహస్తీశ్వరాలయం దత్తత తీసుకుంది. అప్పటి నుంచి ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. శిధిలమైన గోపురాన్ని జీర్ణోద్ధారణ గావించారు. అలాగే గర్భగుడిని బాగు చేయించారు. ఈ ఆలయానికి మాన్యాలు కూడా ఉన్నట్లు రికార్డులున్నాయి. ఈ నేపద్యంలో గ్రామస్థుల అభ్యర్ధన మేరకు ఈ ఆలయాన్ని మంగళవారం ఇంజనీరింగ్,శిల్పితో కలసి పరిశీలించారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాటాడుతూ ఇక్కడ వెలసిన కామాక్షాంబ అమ్మవారి ఆలయం ఎదురుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని వివరించారు. ముఖ్యంగా ముఖమండపం నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. ఇక్కడి ఆలయంలో దాతలు అందించిన వినాయక విగ్రహాలు, సుబ్రమణ్యంస్వామి,పురాతన నాగశిలలు అడ్డదిడ్డంగా ఉన్నాయని వాటిని సంప్రదాయ పద్దతిలో ఆలయ అర్చకులతో చర్చించిన మీదట శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో ఏర్పాటు చేస్తామని వివరించారు. ఇక ఆలయం చుట్టూ ప్రాకారం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఆలయాన్ని గతంలో పర్యాటకశాఖ టూరిజం లో ఏర్పాటు చేస్తామని చెప్పి ఉన్నారని ఈ మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను కలుపుతూ చర్యలు తీసుకొనుటకు పర్యాటకశాఖ మంత్రి రోజాతో చర్చిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే దేవాలయం చుట్టూ సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత కల్పిస్తామని వివరించారు. ఇది బ్రాహ్మణ అగ్రహారంగా ఉండేదని శ్రీనివాసులు వివరించారు. అప్పటిలో ఇక్కడ అధిక సంఖ్యలో బ్రహ్మణులు ఉండేవారన్నారు. ఇక్కడ 2009లో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అతిధి గృహాలు ఉపయోగం లేకుండా ఉందని వీటిని కళ్యాణ మండపాలుగా మార్చి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడేటట్లు చర్యలు తీసుకుంటామని శ్రీనివాసులు తెలిపారు.ఆయనతో పాటు ఇంజనీరింగ్ శాఖకు చెందిన ఎఇఇ వేణుగోపాల్‌రెడ్డి, స్థపతి కుమార్, ఆలయాధికారులు సుదర్శనరెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, గ్రామ సర్పంచ్ రేఖ, ఎంపిటిసి గోవిందరెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం, మోదుగుల రవరి, వినోద్ కుమార్,శంకర్‌రెడ్డి,అర్చకులు సుబ్రమణ్యం శర్మ తదితరులు పాల్గొన్నారు.

# చెంగల్వరాయ స్వామికి ప్రత్యేకాభిషేకాలు

## సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో ప్రత్యేక రద్దీ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు.పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు ఆలయంలో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వళ్ళి దేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయం ఉంది. ఇక్కడ మంగళవారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరుని మూల విరాట్టు దర్శనానికి వెళ్ళటానికి కంచుగడప నుంచి ప్రవేశించిన తరువాత మొదట ఆకాశ వినాయకుని దర్శించుకుంటాము.తరువాత మూక తీర్థం ఎదురుగా వెలసిన వల్లి దేవ సేన సమేత 'చెంగల్వరాయ స్వామి' నిలువెత్తు విగ్రహాలు భక్తులకు దర్శనమిస్తుంది. సాధారణ క్యూలో వెళ్ళే భక్తులు తప్పని సరిగా దర్శించుకుంటారు.ఇక్కడ మంగళవారం ప్రత్యేక అభిషేకాలు అలంకారాలు నిర్వహించారు. బిక్షాల గాలిగోపురం నుంచి ప్రవేశించిన వెంటనే రంగుల గోపురం వద్ద వళ్ళి దేవ సేన సమేత సుబ్రమణ్యం స్వామి ఆలయం ఉంది. అలాగే ప్రత్యేకంగా కుమారస్వామి తిప్పపై సుబ్రమణ్యం స్వామి వెలసి ఉన్నారు.ఈ ఆలయానికి సంబంధించి ప్రస్తుత ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. కుంభా భిషేకం జరిపించారు. ఇక్కడ ధ్వజస్థంభం ఏర్పాటు చేసారు. ఆలయాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు.

**తేరువీధి స్వామి సన్నిధిలో భక్తుల కిట కిట:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని పలు చోట్ల సుబ్రమణ్యం స్వామి ఆలయాలు ఉన్నాయి. ఈనేపధ్యంలో తేరువీధిలో షణ్ముఖస్వామి ఆలయం వెలసి ఉంది.ఇక్కడ ప్రతి మంగళవారం స్వామికి విశేష అభిషేకాలు నిర్వహిస్తారు. షోడషాభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో వందలాది లీటర్ల పాలతో అభిషేకం జరపటం జరుగుతుంది. పట్టణంలోని నలుమూలల నుంచి భక్తులు మంగళవారం వేకువ జాము నుంచి భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకుంటున్నారు.ఈ నేపధ్యంలో మంగళవారం స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.కొందరు భక్తులు ఆలయానికి వచ్చే భక్తులకు ఉచిత ప్రసాదాలను అందించారు. సాయంత్రం స్వామికి కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు అలంకారాలు నిర్వహించారు. ఉదయం నిర్వహించిన చందనాలంకారం భక్తులకు ఇట్టే ఆకట్టుకుంది.



షణ్ముఖ స్వామికి ప్రత్యేకాలంకారం

**శివయ్య సేవకు తరలిన భక్తులు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. అభిషేకాలు, రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.స్వామిఅమ్మవార్ల అభిషేకాల్లో70 మంది పాల్గొనగా మహన్యాసపూర్వక ఏకాదశరుద్రా భిషేకాల్లో 27మంది పాల్గొన్నారు. కాగా రాహుకేతు దోష నివారణపూజలు 3783మంది జరిపించుకున్నారు. ప్రత్యేకదర్శన టిక్కెట్లుకొనుగోలుచేసి 1583 మంది పాల్గొన్నారు. 20వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు వివరించారు.

# రైలు ప్రమాద బాధితులకు నష్టపరిహారం పంపిణీ

**బొబ్బిలి: అక్టోబర్31ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా రైలు ప్రమాద బాధితులకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని మంగళవారం జిల్లా పరిషత్ ఛైర్మన్ పంపిణీ చేసారు.గాయపడిన వారికి కోటీ రెండులక్ష రూపాయిలు విలువైన చెక్కులను అందించారు. గాయపడి డిచార్జ్ అయిన వారికి 2లక్షలు, మృతి చెందిన వారికి 10లక్షలు చెప్పున అందజేసారు. నెలరోజులుపై ఆసుపత్రిలో ఉంచి వైద్యం అందించవలసిన వారికి 5లక్షలు పరిహారం అందించారు. మరో 30లక్షలు వేరు వేరు ఆసుపత్రిలో ఉన్న బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో సర్వజనాసుపత్రి పర్యవేక్షుడు ఆనీలా సునందిని, డిసిహెచ్ఎస్ గౌరీ శంకర్, మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ పద్మలీలా ,డిఎం అండ్‌హెచ్ఒ భాస్కరరావు పాల్గొన్నారు.



# వెంకన్న ఆశీస్సులతోనే చంద్రబాబుకు బెయిల్

## తిరుమలలో అభిమానుల మొక్కులు

**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం స్కిల్‌స్కామ్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబును అరెస్టుచేసి జైల్లో ఉంచిన విషయం విదితమే. ఈ కేసులో మంగళవారం న్యాయస్థానం కండిషన్ బెయిల్ ఇవ్వడం, అనారోగ్యంకారణంగా ఆయన పూర్తిస్థాయిలో ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తిరుమలలో అఖిలాండం వద్ద చంద్రబాబు అభిమానులు వెంకటస్వామి,పాండు కొందరు కార్యకర్తలు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.


ఆయనకు ఏడుకొండలవాడి ఆశీస్సు లు కలగాలని వేడుకున్నారు.

# నేటిరాత్రికి తిరుమలకు చంద్రబాబు

## రేపు వెంకన్న దర్శనం



**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం అధినేత, మాజీ సిఎం నారా చంద్ర బాబు నాయుడు ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటే శ్వర స్వామి దర్శనార్థమ్ బుధవారం(నేటి)రాత్రికి తిరుమలకు వస్తున్నారు. కుటుంబ సమేతంగా వస్తున్న ఆయన గురువారం ఉదయం కులదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. స్కిల్‌స్కామ్ కేసులో సెప్టెంబర్ 9వతేదీ ప్రభుత్వం చంద్రబాబును అరెస్టుచేసి రాజమండ్రి జైల్లో ఉంచిన విషయం తెలిసిందే. దాదాపు 52 రోజుల తరు వాత మంగళవారం న్యాయస్థానం కండిషన్ బెయిల్ ఇవ్వడంతో విడుదలయ్యారు. ఈ నేపధ్యంలో తమ మొక్కు బడులు తీర్చుకునేందుకు బుధవారం రాత్రికి కుటుంబంతో కలసి తిరుమలకు రానున్న ఆయన ఇక్కడే బసచేయ నున్నారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో దేవదేవుడిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కానున్నారు.



# బర్డ్‌ట్రస్ట్‌కు రూ.70లక్షలు విరాళం

**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు ట్రస్టులలో బర్డ్‌ట్రస్ట్‌కు ఓ దాత భారీ విరాళం అందజేశారు. కర్నాటక హారోహల్లికి చెందిన ఆర్కిడ్ లామినేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరపున ప్రతినిధి టి.బాలసుదర్శన్‌రెడ్డి 70,07,700 రూపాయలు విరాళంగా డిడిని టిటిడి ఇఒ ధర్మారెడ్డికి అందజేశారు.ఏడుకొండలకు సూచికగా బర్డ్ ప్రత్యేకఅధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.



రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబునాయుడుకి అభివాదం తెలియజేస్తున్న విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జి శ్రీభరత్
-విశాఖపట్న, ప్రభాతవార్త

## ఉచిత చాట్ జిపిటి వెబినార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొ.నాగేంద్రప్రసాద్**



విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ ఆధ్వర్యంలో నవంబర్ 4న నిర్వహిస్తున్న ఉచిత ఆన్లైన్ వెబినార్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్ పేర్కొన్నారు. చాట్ జిపిటి ద ఫ్యూర్ ఆఫ్ కోలాబిరేషన్) బ్రోచర్ ను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని అందిపుచ్చుకునేందుకు ఏర్పాటు చేసిన ఉచిత వెబినార్ కార్యక్రమంలో అందరూ -మిగతా 11లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



## కొత్తవలస రైలు ప్రమాదంపై సమగ్ర విచారణ జరగాలి



**- రైల్వేబోర్డు చైర్‌పర్సన్‌కు ఎంపీ జీవిఎల్ నరసింహారావు విజ్ఞప్తి**

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం జిల్లా కొత్తవలస రైలు ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని రైల్వే బోర్డు చైర్‌పర్సన్ జయవర్మ సిన్హాను రాజ్యసభ సభ్యులు జీవిఎస్ నరసింహా రావు కోరారు. ఈస్టు కోస్టు రైల్వే జోన్‌లో రైలు భద్రత సమీక్షకోసం జీవిఎస్ చేసిన డిమాండ్‌కు ఆమె అంగీకరించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో చైర్‌పర్సన్‌తో సమావేశమ య్యారు. గత అయిదు నెలలో రెండు పెద్ద ప్రమాదాలు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లో జరిగాయని, రైలు భద్రతపై సమగ్ర సమీక్ష జరిపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్‌లో రైల్వే భద్రతను పటిష్ఠం చేసేందుకు అన్ని చర్యలు త్వరిగతిన తీసుకుంటామని చైర్‌పర్సన్ జయవర్మ సిన్హా, ఎపీ జీవిఎల్‌కు హామీ ఇచ్చారు.

## లిక్కర్ స్కాంలో ఏ3గా చంద్రబాబు

**-కావాల్సిన డిస్టలరీలకు అడ్డగోలు అనుమతులు**

**- బాబు నిర్వాకంతో రాష్ట్రానికి ఏటా రూ.1300 కోట్లు నష్టం -ఎంపి విజయసాయిరెడ్డి**



జగదాంబ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చంద్రబాబు అవినీతి స్కాంలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని, ఆయన హయాంలో తనకు కావాల్సిన డిస్టలరీలకు అడ్డగోలుగా అనుమతులు మంజూరు చేయించారని, ఫలితంగా రాష్ట్ర ప్రభు త్వానికి ఏటా రూ.1300 కోట్లు నష్టం వాటిల్లుతుందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి చెప్పారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారం పలు ఈ అంశంపై ఆయన స్పందించారు. క్విడ్‌ప్రోకోలో భాగంగా నాటి చంద్రబాబు ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీనే మార్చేసిం దన్నారు. ఈ మేరకు నమోదు చేసిన లిక్కర్ స్కాం కేసులో చంద్రబాబు ఎ3గా ఉన్నారన్నారు.

**రైలు ప్రమాద బాధితులకు భరోసా**

విజయనగరం రైలు ప్రమాద బాధితులకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పరామర్శించి, ఓదార్చి ఉదారంగా పరిహారం ప్రకటించి, బాధితులకు భరోసా కల్పించారని విజయసాయిరెడ్డి అన్నారు. బా ధితులు పూర్తిగా కోలుకునేంత వరకు ప్రభుత్వమే వైద్యఖర్చులు భరిస్తుందని, అత్యవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ -మిగతా 11లో

## 5 వరకు దేశ వ్యాప్తంగా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్




11లో

## చంద్రబాబుకి బెయిల్ రావడం ఆనందదాయకం

**-టిడిపి, జనసేన నేతల సమన్వయ కమిటీ సమావేశం**




11లో

## నేడు వైయస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీకి సర్వం సిద్ధం

**-65.54 లక్షల మందికి రూ. 1806.91 కోట్లు విడుదల -డిప్యూటీ సిఎం బూడి**



విశాఖపట్నం అక్టోబర్ 31, ప్రభాతవార్త

వైయస్ఆర్ పెన్షన్ కానుక కింద 65.54 లక్షల మంది లబ్దిదారులకు పెన్షన్ల పంపిణీకి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి పంచాయితీరాజ్ శాఖ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వెల్లడి ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ నెల పెన్షన్ మొత్తాలను నవంబర్ 1వ తేదీన నేరుగా లబ్దిదారులు ఇంటి వద్దే వారి చేతికి అందించాలన్న సీఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పంలో భాగంగా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. బుధవారం తెల్లవారు జాము నుంచి వాలంటీర్లు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ మేరకు పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ. 1806.91కోట్ల రూపాయలను ఇప్పటికే విడుదల చేసిందని తెలిపారు. ఈ మొత్తాలను గ్రామ వార్డు సచివాలయాలకు పంపిణీ చేశామని సచివాలయాల ద్వారా వాలంటీర్లు పెన్షనర్లకు వారి ఇంటి వద్ద నేరుగా పెన్షనర్ల చేతికే పెన్షన్ మొత్తాలను -మిగతా 11లో

## వైయస్సార్ బీమా .. పేదలకు వరం

**- వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి**



11లో







విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైలు ప్రమాద బాధితులను మంగళవారం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి వచ్చి పరామర్శించారు. దీనిలో భాగంగా డాక్టర్లను వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
విశాఖపట్నం, ప్రభాతవార్త

## బైపాస్ రోడ్డు వద్ద భువనేశ్వరికి ఘన స్వాగతం



11లో

## చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై హర్షం



11లో

## ఘనంగా జాతీయ సమైఖ్యత దినోత్సవం




11లో



## జగనన్న కాలనీలు వేగవంతం చేయాలి

**-కలెక్టర్ డా.మల్లికార్జున**



విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

జిల్లాలో జగనన్న కాలనీ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున సంబంధిత శాఖల అధికారులు గుత్తేదారులని ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం జిల్లాలోని జగనన్న కాలనీ లేఅవుట్ ఇళ్ల నిర్మాణంపై వెబెక్స్ ద్వారా జిల్లాలోని ఎస ఈలు, డీఈలు ఏఈలు జివిఎంసీ అన్ని మం డలాల ఎంపిడిఓలు, గుత్తేదారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జగనన్న లేఅవుట్లలో త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. జియో ట్యాగింగ్ విషయంలో పెండింగ్ -మిగతా 11లో

## బాబుతో మేము అంటూ ప్లకార్డులతో మద్దతు

**మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో..**

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

అనకాపల్లి పట్టణం గవరపాలెం పార్కు సెంటర్లో గౌరీ మాత విగ్రహం వద్ద మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర ఇంచార్జి మల్ల సురేంద్ర ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాలధారణలో ఉన్న భక్తులు బాబుతో మేము అంటూ ప్లకార్డులు పట్టుకొని చంద్రబాబుకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ ఈ జగన్‌రెడ్డి ప్రభుత్వం అధికార దుర్వినియోగం రాజకీయ కుట్రలో డైవర్షన్ రాజకీయాలు, పైశాచిక ఆనందం పరాకాష్టకు చేరి చంద్రబాబునాయుడు పై -మిగతా 11లో



## సౌత్‌జోన్ టైక్వాండో పోటీలకు ఎంపికైన శ్రీప్రకాష్ విద్యార్థిని శ్వేత



నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

ఆంధ్రాయూనివర్శిటీలో ఈనెల 21వతేదీన జరిగిన టైక్వాండో అండర్-62 వెయిట్ కేటగిరిలో జరిగిన పోటీలనందు శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుభందసంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థిని తుంపాల శ్వేత అత్యుత్తమ ప్రతిభకనపరచి సౌత్ జోన్ పోటీలకు ఎంపికైనట్లు అలాగే విద్యార్థిని శ్వేత నవంబర్ 5నుండి 9వరకూ రాజస్థాన్ రాష్ట్రంలో జుంజునో నందు శ్రీజేజేటి యూనివర్శిటీలో జరిగే సౌత్‌జోన్‌పోటీల్లో పాల్గొంటున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవీర్రాజు తెలిపారు. ప్రతిభకనపరచిన విద్యార్థిని శ్వేతను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వివి ఎనరసింహారావు, సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## చంద్రబాబు విడుదలపట్ల సంతోషంతో మిఠాయిలు పంచిన బాబ్జిరాజు



నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు బెయిల్‌మంజూరు అవ్వడంతో సంతోషంతో టిడిపి మండల పరిషత్ ఉపాధ్యక్షులు మాజీజిల్లాపార్టీ ఉపాధ్యక్షు లు కల్లేపల్లిచినఅప్పలరాజు (బాబ్జిరాజు) తన ఉద్యానవ నంలో మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. మండలంలో వేంపాడు సమీపంలో ఉన్న తన ఉద్యానవనంలో మంగళవారం ఈకార్యక్రమం నిర్వహించి నిజం ఎప్పుడు జీవించేఉంటుందని అందుకే చంద్రబాబుకు బెయిల్ మంజూరు అయ్యిందని నిజాయితీకి మారుపేరని మరోసారి న్యాయానికి రోజులు ఉన్నాయని నిరూపించారని అన్నారు. ఆయనతో పాటు ఆయన భార్య చంద్రావతి, వేంపాడు మాజీ ఉపసర్పంచ్ అయినంపూడిలత, అయినంపూడి వర్మ, టిడిపి కార్యకర్త ఆవాలు బాబ్జి ఉన్నారు.

## రవీంద్రనాద్ టాగూర్ ఇంగ్లీషుక్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలు



నక్కపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త

సర్దార్‌వల్లభాయ్‌పటేల్ జయంతి సంధర్భంగా రవీంద్రనాద్ టాగూర్ ఇంగ్లీషుక్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం వేడుకలు మంగళ వారం నక్కపల్లి మండలం చినదొడ్డి గల్లు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించారు. స్కూలు హెచ్‌ఎం కవిత సర్దార్‌వల్లభాయ్ పటేల్ గొప్పతనం పట్ల విద్యార్థులకు వివరించారు. రవీంద్రనాద్ టాగూర్ ఇంగ్లీషుక్లబ్ వ్యవస్థాపకులు అలాగే స్కూల ఇంగ్లీషుక్లబ్ ఉపాధ్యాయులు యేడద వెంకటరమణ మాష్టారు విద్యార్థులు అందరిచేత జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. స్కూల్ విద్యార్థులచే రన్‌ఫర్‌యూనిటీ ర్యాలీని నిర్వహించి విద్యార్థులచే ఐక్యత దినోత్సవం గొప్పతనం గ్రామంలో అందరికీ తెలిసేలా నినాదాలు చెప్పించారు. గ్రామకూడలిలో విద్యా ర్థులచే మానవహారం చేయించారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సంధర్భంగా విద్యార్థులకు సర్దార్ వల్ల బాయ్ పటేల్ జీవితచరిత్రపై వ్యాసరచన వకృత్వపోటీలు నిర్వహించి బహుమతులు తన సొంతనిదు లతో అందచేసారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌ఎంసి ఛైర్మన్ సభ్యులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్యనారాయణ, సాంభశివరావు, వెంకటేశ్వరరావు పద్మక్రాంతి పాల్గొన్నారు.

## పాడేరు బస్సుయాత్ర, బహిరంగ సభ 'సూపర్ సెక్సెస్'

### సత్తాచాటిన పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి





పాడేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

వైఎస్‌ఆర్‌కాంగ్రెస్ పార్టీ అధిష్టాణం ప్రతిష్టాత్మకంగా తీసుకుని గత నాలుగున్నర ఏళ్లల్లో వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి చేపట్టిన వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర ఉత్తరాం ధ్ర జిల్లా గిరిజన ప్రాంతం పాడేరులో సోమవారం నిర్వహించిన బస్సు యాత్ర ఊహించని విధంగా సూపర్ సెక్సెస్ అయింది. ఈ సెక్సెస్ కు పాడేరు ఎమ్మెల్యే, అల్లూరి సీతారామరాజు జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పాడేరులో నిర్వహించిన బహిరంగ సభ, బస్సుయాత్రకు వేలాది మందిని జన సమీకరణ చేసి సభకు రప్పిచడంతో సఫలీకృతం అవ్వడమే కారణం చెప్పవచ్చు. పాడేరులో బస్సుయాత్ర ఖరారు అయిన నాటి నుంచి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి యాత్ర విజయవంతం కావడానికి తనదైన శైలీలో వ్యూహంతో ముందుకు వెల్లడం. సబ విజయవంతానికి ప్రతీ మండలం నుంచి, పంచాయితీ నుంచి గ్రామాల నుంచి భారీ ఎత్తున జన సమీకరణ కోసం పార్టీ శ్రేణులనంతా ఏకతాటిపైకి తీసుకు వచ్చి జనాలను తరలించడానికి వాహనా లను ఏర్పాటు చేయడం అలాగే ఆయా మండలాల, పంచాయితీల నుంచి జనాలను తీసుకు రావడానికి ముందు నుంచే యాత్రపై జనాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ వచ్చారు. ఈ యాత్ర విజయవంతానికై పార్టీ శ్రేణులందరినీ సమన్వయం చేస్తూ ఆయా మండలాల కమిటీలను వేసి బాధ్యతలను అప్పగించి వారికి ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ యాత్రకు అనుకున్నదాని కంటే నియోజకవర్గం నుంచి జనాలు వైసిపి శ్రేణులు వేలాదిగా వచ్చేలా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సెక్సెస్ అయ్యారు. బస్సు యాత్ర ఖరారు నుంచి 10 వేల మందికి పైగా బహిరంగ సభకు జనసమీకరణలో నిమగ్నమయ్యారు. పాడేరు నియోజకవర్గంలో తనకు ఉన్న సత్తాను పార్టీలో.. ప్రజల్లో తనకు ఉన్న పట్టును పార్టీ అధిష్టాణం వద్ద ఎమ్మెల్యే భాగ్యల్మో నిరూపించుకోగలిగారు. పట్టుదలతో అహర్నిశలూ సభ ముగించే వరకూ ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ఎంతో శ్రమించారు. దీంతో బస్సు యాత్ర ప్రారంభం నుంచి పాడేరు మెడికల్‌కాలేజీ వద్దకు వేలాది మంది పార్టీ శ్రేణులు వచ్చేలా ముందుగా అనుకున్న దాని ప్రకారం బైకులతో ర్యాలీ నిర్వహిస్తూ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. బస్సు యాత్రతో పాడేరు పట్ట రహదారులన్నీ సందడిగా మారాయి. అంతేకాకుండా బహిరంగ సభావేధిక మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేయడంతో వేలాదిమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హాజరుకావడంతో మెయిన్‌రోడ్డు అంతా జనాలతో కిక్కిరిసిపోయింది. దీంతో జనసంద్రంగా పాడేరు మెయిన్ రోడ్డు కిటకిటలాడింది. అంతేకాకుండా పాడేరు తలారిసింగి నుంచి పాతబస్టాండ్, మెయిన్ రోడ్డు ఇరువైపులా పార్టీ జెండాలు, ప్లెక్సీ బోర్డులతో నింపివేయడంతో పార్టీ జెండాలతో రోడ్లన్నీ కళకళాడింది. పాడేరులో జరగిన బహిరంగ సభకు వేలాది మంది తరలిరావడంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తన సత్తా చటాతూ నియోజకవర్గంలో తనకు ఉన్నపట్టును నిరూపించుకున్నారు. యాత్రకు బహిరంగ సభకు వచ్చిన ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి రీజనల్‌కోఆర్డీనేటర్ వైవి సుబ్బారెడ్డి, మంత్రులు పీడిక రాజన్నదొరబూడి ముత్యాలనాయుడు సైతం ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి ని బస్సు యాత్ర, బహిరంగ సభ సూపర్ సెక్సెస్ గా ఏర్పాటు చేయడంతో జరగడంతో భాగ్యలక్ష్మిని అభినందించారు. పాడేరులో నిర్వహించిన బస్సుయాత్ర, భహిరంగ సభతో ఎన్నికల వాతావరణం వచ్చినట్టుయింది. ఏదిఏమైనా పాడేరు ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అందరినీ సమన్వయం చేస్తూ యాత్ర విజయవంతం అయ్యేలా కృషి చేయడంతో అందరూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి చరిస్మాపై చర్చించుకుంటున్నారు.

## రాజవొమ్మంగిలో జాతీయ ఐక్యతా దినోత్సవ 3కే రన్



రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవ సందర్బంగా త్రికే రన్ కార్యక్రమాన్ని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు జెండాను ఊపి ప్రారంబించారు. మండలం రిషత్ నుండి అల్లూరి జంక్షన్ వరకూ కార్యక్రమం సాగింది. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి ఆకుల మల్లేశ్వరరావు, సిఆర్పీలు విష్ణు, ఆదినారాయణరెడ్డి, మంగరాజు, శ్రీనివాస్, సతీష్, సచివాలయ ఉద్యోగులు, యంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి



రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో మంగళవారం సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం సర్ధార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలను వేసారు. ఈసందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్ధార్‌వల్లబాయ్ పటేల్ జవేరిభాయ్, లాడ్‌బాయి దంపతులను 1875సం. అక్టోబరు 31 తేదీన గుజరాత్‌లోని నాడియార్‌లో జన్మించారన్నారు,. బారతదేశ ఉక్కు మనిషిగా సర్ధార్ వల్లబాయ్ పటేల్ పేరు పొందరన్నారు. జాతీయ సమైఖ్యతకు వల్లబాయ్ పటేల్ ఎంతో కృషి చేసారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం దేశప్రజలందరినీ ఏకతాటిపై తీసుకుని వచ్చి బ్రిటిషువారిపై పోరాటం కొరకు కీలకపాత్ర వల్లబాయ్ పటేల్ పోషించారన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం, రాజేష్‌బాబు, వీరబాబు, సత్తిబాబు, విజయకుమార్, రవికుమార్, అచ్చియ్యమ్మ, అరుణకాంతి, శివరామలక్ష్మి, రమణ, లోవకుమారి, విద్యార్ధినులు పాల్గొన్నారు.

## 61 మంది బడిబయట విద్యార్థులకు పాఠశాలలో చేర్పించాలి

### ( 1238 మంది విద్యార్థులు రీసర్వే ) : యంపిడిఓ యల్ .యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, అక్టోబరు 31, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో మంగళవారం వెల్ఫేర్ అసిస్టెంట్లు, సిఆర్పీలతో యంపిడిఓ యల్. యాదగిరేశ్వరరావు సమావే శాన్ని నిర్వహించారు. మండలంలో 61 మంది బడిబయట విద్యార్థులు ఉన్నారని, వారిని తిరిగి పాఠశాలలో చేర్పించాలన్నారు. మండలంలో అన్ని పాఠశాలలు, కళాశాలలు కలిపి 6,700 మంది విద్యార్ధినీ, విద్యార్థులు ఈఏడాది విద్యాభ్యాసం చేయాల్సి ఉండగా, 4,729 మంది మాత్రమే కొనసాగు తున్నారన్నారు. మిగతా విద్యార్థులుపై వలంటీర్లుతో సర్వే చేయించాలని వెల్ఫేర్ అసిస్టెంట్లకు సూచిం చారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, యంఇఓ.2 తూము సూరయ్యరెడ్డి, సిఆర్పీలు విష్ణు, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాస్, సిబ్బంది ఉష, 16 సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## యోగా పోటీల్లో శ్రీరవి కాన్వెంట్ విద్యార్థులు ప్రతిభ




చోడవరం, అక్టోబరు 31, ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ యోగా విలేజ్‌లో జరిగిన ఏపీ నార్త్ కోస్టల్ డిస్ట్రిక్స్ యోగా పోగీల్లో శ్రీరవి కాన్వెంట్ స్కూలులో చదువుతున్న పందిరి వెన్నెలశ్రీ ప్రథమ స్థానం, వేపాడ పూర్ణచంద్రరావు ద్వితీయ స్థానం సాధిం చినట్టు ఆ కాన్వెంట్ కరస్పాండెంట్ బంటు మురళి తెలిపారు. వెన్నలశ్రీ సలాభాసనం పూర్ణ నటరాజ్ వంటి అతి కష్టమైన ఆసనాలు వేసి విజయవం సాధించింది. ఈ విద్యార్థులకు ఆదాయ పన్నుల శాఖ కమిషనర్ శంకర్ పాండే మరియు ఆంధ్రా యూనివర్సిటీ యోగా విభాగం డైరెక్టర్ భాను కుమార్ చేతుల మీదుగా బహుమతులు తీసుకున్నట్టుగా తెలియజేశారు. వచ్చే నెలలో నవంబర్‌లో పశ్చిమబెం గాల్‌లో జరగబోయే జాతీయస్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని యోగా గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ విద్యార్థులను రవి కాన్వెంట్ ఏవో బంటు శేఖర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## అంబరాన్నంటిన టిడిపి సంబరాలు..!

### 'బాస్ ఈజ్ బ్యాక్'అంటూ బాణాసంచాతో సందడి



కొయ్యూరు, అక్టోబర్31, ప్రభాతవార్త

గతకొన్నిరోజులుగా స్కిల్‌స్కాం ఆరోప ణలతో రాజమండ్రి సెంట్రల్‌జైలు లో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుకు హైకోర్టు ఎట్టకేలకు షరతులతో కూడా బెయిల్‌మంజూరు చేయడంతో మంగళవారం మధ్యాహ్నాం మండలం లోని నలుమూలల టిడిపినేతలు సంబరాలు చేసు కున్నారు. మండలకేంద్రంలో టిడిపినేత, జిసిసిమాజీఛైర్మన్ ఎంవివిప్రసాద్ నేతృత్వంలో స్థానికనేతలు మేడిబోయినచిన్నా, సర్పంచ్ మాకాడబాలరాజు, మొట్టడంచిన్నా, ఉబ్బలరాజేష్ తదితరులు రోడ్లమీదకువచ్చి కొయ్యూరు నుండి రాజేంద్రపాలెంవరకు బైక్‌ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. బాస్ ఈజ్ బ్యాక్ అంటూ

## 'సమగ్రసస్యరక్షణ'పై క్షేత్రస్థాయి పరిశీలన!

### వరిపంట తెగుళ్లపై రైతులకు వ్యవసాయశాఖ సూచనలు



కొయ్యూరు, అక్టోబర్31, ప్రభాతవార్త

మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖాధికారిణి ఉమాదేవి నేతృత్వం లో క్షేత్రస్థాయిలో పంటల సమగ్ర సస్య రక్షణ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ మేరకు మండలంలోని శరభన్న పాలెం, రావణాపల్లి, వెలగలపాలెం పంచాయితీలపరిధిలోని వరిరైతులు పంటల సస్యరక్షణకు తీసుకోవా ల్సిప జాగ్రత్తలపై వివరించారు. వరిసాగు అధికంగా సాగున్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వరి లో ఎక్కువగా ఆకుముడత తెగులు ఉన్నట్టు గుర్తించారు. దీని నివారణకు తీసుకోవాల్సిన చర్యలను క్షేత్రస్థాయి సిబ్బందికి వివరించి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. వరి పొ లంలో విత్తిన 15రోజుల నుండి ఈ తెగులు ఆశిస్తుందని, వరి ఆకులపై గోధుమరంగు మచ్చలు ఏర్ప డతా యని, వాటిలోపల ఆకుపచ్చరంగులో నల్లటితల కలిగిన పిల్లపురుగులు ఉంటాయని వివరిం చారు. ఇవి 2,3 ఆకులను కలిపి వాటిలో ఉంటూ పత్రహరితాన్ని తినేయడంవల్ల ఆకులన్ని ఎండి, కాలిపోయి నట్టు కన బడతాయన్నారు. వరిలోని ఈ ఆకుముడత తెగులు నివారణకు కాట్రాఫ్ హైడ్రోక్లోరైడ్ 400 మి.లీ. ద్రావణాన్ని ఎక ఎకరాకు పిచికారి చేసినటకటయితే నివారించవచ్చునన్నారు. అలాగే రైతులు స్థానిక రైతు భరోసా కేంద్రాలను సందర్శించి తెగుళ్లకు సంభంధించిన మందులను, తగుసూ చనలను పొం దా లని సూచించారు. కార్యక్రమంలో రైతుభరోసాకేంద్రసిబ్బంది, పలువురురైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## స్వీట్లు తినిపించుకుంటూ..ఆనందం పంచుకుంటూ..!

### చంద్రబాబుకు బెయిల్‌పై టిడిపినేతలహర్షం

కొయ్యూరు, అక్టోబర్31, ప్రభాతవార్త



టిడిపిఅధినేత చంద్రబాబుకు ఎట్టకేలకు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరవడంతో పాడేరు మాజీఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి నేతృత్వంలో మండలకేంద్రంలో టిడిపినేతలు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈమేరకు టిడిపి మండల ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, నేతలు మేడిబో యిన సత్తిబాబు, జిలకర్రశ్రీను, వజ్రపురాము, ఇంద్రమేస్త్రీ, చీడిపాలెం బూత్‌కన్వీనర్ మువ్వల రాజు, అనిశెట్టిరాజా, ముప్పిడినాగదొర తదితర కార్యకర్తలు అభిమానులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుని ఆనందం వ్యక్తంచేసారు. ఎట్టకేలకు నిజం నెగ్గిదంటూ ట్వీట్‌లు చేసుకున్నారు.

## రూ॥7.2కోట్లతో మూడు పోలీసు స్టేషన్ భవనాలు

### యస్.పి.చేతుల మీదుగా భూమి పూజ



చింతూరు అక్టోబర్ 27 ప్రభాతవార్త

చింతూరు పోలీసు సబ్‌డివిజన్‌లోని మూడు పోలీసు స్టేషన్ల నూతన భవనాల నిర్మాణం కోసం రూ॥7.2 కోట్లు మంజూరు అయ్యాయి. దాంతో శుక్రవారం జిల్లా యస్.పి. శ్రీతుహిన్ సిన్హా చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎటపాక సర్కిల్ పరిధిలో ఎటపాక పోలీసు స్టేషన్ భవనానికి రూ॥2.4కోట్లు, కూనవరం మండలంలోని కోతుల గుట్టలో పోలీసే స్టేషన్ నిర్మాణానికి రూ॥కోట్లు, వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లిలో పోలీసు స్టేషన్ భవన నిర్మాణానికి రూ॥కోట్లు మంజూరు అయ్యాయి. దాంతో జిల్లా యస్.పి. చేతుల మీదుగా శుక్రవారం ఎటపాకలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమములో యస్.పి.తో పాటు రంపచోడవరం ఒయస్‌డి, చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి, ఎటపాక సిఐ గజేంద్రకుమార్, యస్.ఐ. పార్ధసారధి ఎటపాక, యస్.ఐ. వెంకటేష్ వి.ఆర్.పురం మరియు కూనవరం పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనులను పరిశీలించిన ఐటిడిఎ పిపీ



చింతూరు అక్టోబర్ 27 ప్రభాతవార్త

చింతూరు ఐటిడిఎ ప్రా జెక్టు అధికారి కె.చైతన్య శుక్రవారం మండం లోని వీరా పురం గ్రామ ములో నిర్వహిస్తున్న ఉపాధిహా పనులను పరిశీలిం చారు. అక్కడ పనిచేస్తు న్న ఉపాధి కూలీలతో మాట్లాడిన పివో కూలీలకు వేతనాలు అందుతున్న తీరు, 100 రోజుల పనిదినాలు కల్పిస్తున్నారా లేదా, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదేని పనిమీద వెళ్ళినప్పుడు అక్కడ అధికారులు స్పందిస్తున్న తీరు వంటి అంశాలను అడిగితెల్సుకున్నారు. ఆర్ఒయఫ్ఆర్ పట్టాలు ఉన్న వారికి 150 పనిదినాలు కల్పించేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పివో వెంట ఎపిడి యన్ఆర్ఇజియస్ నరేగా, యంపిడివో రవి, ఎపివో శ్యామ్‌రాజు తదితరులు ఉన్నారు.

## దిగజారుడు రాజకీయాలతో జగన్‌మోహన్‌రెడ్డి

### బండారు సత్యనారాయణమూర్తి



విశాఖసిటీ అక్టోబర్ 31, ప్రభాతవార్త

దిగజారుడు రాజకీయాలు జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని మాజీ మంత్రి టీడీపీ నాయ కులు బండారు సత్యన్నా రాయణమూర్తి అన్నారు. మంగళవారం ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మద్యం షాపుల వద్దకూడా జగన్‌మోహన్‌రెడ్డిని దూషిస్తూన్నారని కల్తీ మద్యం అమ్మి ప్రజల ఆరోగ్యములతో ఆటలాడుకుంటున్నారని ఆయన తెలిపారు. మద్యం ముసుగులో సంత్సరానికి వేలాది కోట్లరూపాయలు వెనుకవేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నారా చంద్రబాబునాయుడికి బెయిల్ వస్తుందని తెలిసి తిరిగి మద్యం పై ఒక పీడీ కేసును పెట్టారని కనీసం ఐపిఎస్‌లకి కూడా చట్టం తెలియదా అని ఆయన ప్రశ్నించారు. అసలు ఈ కేసులో ఏ1,ఏ2 ఎవరిని పెట్టాలి అని కూడా కనీస అవగాహన లేకుండా పోయారా అని ఆయన ప్రశ్నించారు. అందుకే న్యాయస్థానాలు చెప్పుతో కొట్టినట్లు తీర్పులు ఇస్తూన్నారని ఆయన తెలిపారు. తాము న్యాయస్థానాలను నమ్ముతామని ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని ఆయన తెలిపారు. ఇటువంటి కుయుక్త కేసులు పెట్టి చంద్రబాబు విడుదలను అడ్డుకోవాలని చూస్తూన్నారని చెప్పారు. ఇంకా 90 రోజులు మాత్రమే జగన్ పాలన సాగుతుందని తరువాత జైలు పాలు అవడం ఖాయమని ఆయన జ్యోష్యం చెప్పారు. జగన్‌తో పాటుగా సజ్జల, అధికారులు అజయ్‌కల్లాం తోపాటు మరికొంత మంది అధికారులు కూడా జైలులోకి వెళ్ళతారని ఆయన చెప్పారు. భూకుంభకోణం, మైనింగ్‌లు, విశాఖపట్నంలో 40 వేల కోట్లు స్కామ్‌లు తోపాటు చివరికి టీడీఆర్‌లు పై కూడా దర్యాప్తు చేయిస్తామని ఆయన హెచ్చరించారు. ఇంకా చంద్రబాబు నాయుడువి 4 తీర్పులు రావలసి ఉందని అవికూడా జగన్‌మోమన్ రెడ్డికి పిచ్చిఎక్కుతుందని ఆయన ఎద్దేవా చేసారు. ఈ 54 రోజుల పాటు మద్దతు ఇచ్చిన అందరికి ఆయన ధన్యావాదాలు తెలిపారు. జనసేన పార్టీ నాయకులు కోన తాతారావు మాట్లాడుతూ తెలుగు ప్రజలు న్యాయస్థానాలకు శుభఅభినం దనలు తెలుపుతున్నారని ఆయన చెప్పారు. చివరికి న్యాయమే గెలిచిందని తెలుగుప్రజలు ప్రపంచం అంతా దీనికి స్వాగతించిందని అన్నారు. రాష్ట్రం నుండి వైసీపీని వెళ్ళగొట్టి రాష్ట్రానికి విముక్తి కలిగించాలని ఆయన తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు , రేపు తరం భవిష్యత్తు పై చంద్రబాబుకి అనుభవం ఉందని పవన్ కళ్యాణ్‌కి ఉత్సహం ఉందని ఇవి రెండూ కలిస్తే విజయం తప్పక వరిస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విజయసాయిరెడ్డి విశాఖపట్నంలో భూదందాలు ఎంతచేసారో నగర ప్రజలకు తెలుసని వాటిని బయటకు తీసుకొని వస్తామని అన్నారు. తమకు అధికారం ముఖ్యం కాదని ప్రజల బాగోగులు ముఖ్యమని ఆయన స్పష్టం చేసారు. చంచలగూడ జైలుకి జగన్ దత్తపుత్రుడని ఆయన ఎద్దేవా చేసారు. ప్రశ్నించేవారికి ఊరికే అరెస్టు చేయడం 10 రోజుల తరువాత కేసు వివరాలు తెలుపుతామని చెప్పాడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబునాయుడికి బెయిల్ రావడం శుభపరిణామని సుప్రీం కోర్టులో కూడా అనుకూల తీర్పు వస్తుందని అన్నారు. ఆయన రాజకీయ నేపథ్యంలో ప్రజా స్వామ్య విలువలు గౌరవించే వ్యక్తి చంద్రబాబునాయుడని ఆయనకు తెలిసి ఎటువంటి తప్పు చేయ్యరని రాజకీయ కుట్రలో భాగంగా చంద్రబాబును జైలుకు పంచించారని ఆయన తెలిపారు. 2024 లో జనసేన, టీడీపీ కలసి ముందు వెళ్ళతాయని విజయం సాధిస్తామని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

## ఒబిసిలను విస్మరిస్తే పార్టీలకు చెక్ పెడతాం

### ఎపి బిసి సంఘం అధ్యక్షుడు కేశవరావు

జగదాంబ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడ కేశవ శంకర రావు రాష్ట్ర పర్యట నలో భాగంగా మంగళవారం విశాఖ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒబిసిలను విస్మరిస్తే పార్టీలకు చెక్ పెడతామ న్నారు. కేంద్ర ప్రభుత్వ అధిపతి ఒబిసి వర్గాలకు చెందిన వ్యక్తి గత 9 సంవత్సరాలకు పైగా అధికారంలో ఉందని, ఒబిసి వర్గాల చిరకాల డిమాండ్ అయిన కుల జనగణన చేపట్టకపోవడం విచారకరం. దీనికి ప్రధానకారణం బిజెపి మూలం ఆర్‌యస్ యస్. ఈ ఆర్‌యస్‌యస్ ప్రదానలక్ష్యం జాతీయత, జాతీయసమైఖ్యత హిందూ మత సంస్కృతిని కాపాడుట తప్ప ఎవరికి ప్రత్యేక ఎజెండా ఏమి ఉండవు, ఈ లక్ష్యసాధనలో బిజెపి నిమగ్నమైందే తప్పా సమాజంలో ఒబిసి వర్గాల 52శాతం మాత్రమే ఉన్నారు. దామాసా ప్రకారం సంస్థ రంగాలలో వారికి దక్కాల్సిన వాటాని గురించి ఎప్పుడైనా ఆలోచించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం అంటే మెజార్టీ ప్రజలయొక్క లక్ష్యాలను, అవసరాలను, ఆశయాలను తీర్చే ప్రభుత్వం. ఈ ప్రభుత్వం ఒబిసి ప్రజల యొక్క ఆశయం ఒక్కటి కూడా నెరవేర్చకపోవడం దురదృష్టకరం సామాజిక అసమానతలను తొలగించాలంటే ఒబిసిలకు రాజకీయ (శాసన వ్యవస్థల్లో) రిజర్వేషన్స్ కల్పించబడాలి. దీనికి ప్రధాన అడ్డంకి కులజనగణన చేపట్టకపోవడం. ఎన్నికల సమయంలో ఒబిసిలను ముఖ్యమంత్రిగా చేస్తామని ఎన్ని ఎన్నికల వాగ్ధానాలు గుప్పించినప్పటికి ఫలితం శూన్యం అవుతుందే తప్ప మారొకటికాదన్నారు. ఒకవేళ ఒబిసి అభ్యర్థి గెలిచి సిఎం అయితే, కూడా ఆర్‌యస్‌యస్ నిబంధనలకు లోబడి పని చేయాలి కదా;ఈ ఆర్‌యస్‌యస్ ఆధిపత్యకులాల చేతుల్లో ఉంటుంది కదా? ఒబిసిలను గురించి ఆలోచించే తీరిక ఉందా అని ప్రశ్నించారు. కాలచక్రం ఎప్పుడు తిరుగుతూ ఉంటుంది మార్పుల ప్రకృతి ధర్మం. ఒబిసిలకు రాజ్యాధికారం అనివార్యం. ఒబిసి సోదరులారా, కుల సంఘాలు వేరు, వాలంటరీ వ్యవస్థలు, ఏరు, జకీయ పారిటలు వేరు, మహాత్మాజ్యోతిరావ్‌పూలే, డా.బిఆర్.అంబేడ్కర్ కలలులుకన్న బహుజనుల రాజ్యాదికారం రావాలంటే ఒబిసి, యస్సీ, యస్టీ , మైనార్టీస్ సమైఖ్యత ఒక రాజకీయపార్టీ ఆవిర్భవించి ఎన్నికల్లో విజయం సాధించినప్పుడే ఆ మహానుభావులకు నిజమైన ఘన నివాళి. ఒబిసిల సమస్యలు, లక్ష్యాలు ఆధిపత్య కులాల వారికి తెలియవన్నారు. ఆలోచనలను కార్యరూపం దాల్చవలెనంటే అది మనము ఏర్పాటు చేసే రాజకీయపార్టీ వల్లే సాధ్యమౌతాదన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు, జెఎసి కన్వీనర్ గొర్లె శ్రీనివాసనాయుడు, విశాఖ అధ్యక్షులు పల్లారమణయాదవ్, పల్లా యుగంధర్, కెవి సుబ్బారావు, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్ టిడిపి శ్రేణుల సంబరాలు

జగదాంబ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు నారా చం ద్రబాబు నాయు డికి మధ్యంతర బెయిల్ వచ్చిన సంద ర్భంను పురస్కరించుకుని విశాఖ పార్లమెంట్ పార్టీ ఉపాధ్య క్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి జివిఎంసి 33వ వార్డు టిడిపి కార్యాలయం బయట టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి , స్వీట్లు తినిపించుకుని నిజం గెలిచిందని పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు మహిళా నాయకులు గందాసత్య, సింగంపల్లి మాధవి, రాణి, దుర్గా, సాయి, వెంకటలక్ష్మి, ఉద య్, లక్ష్మి, ఉపలక్ష్మి, రోహిణి, సల్మా, కె.ఆచారి, సూరిశెట్టి శంకర్, ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి.

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా చూడాలన్నదే జగనన్న లక్ష్యం

## -మాజీమంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సింహాచలం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 528 ,529 సచివాలయ పరిధిలో మంగళవారము జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన జగనన్న ఆరోగ్య శ్రీ కేంద్రాలు ద్వారా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకే నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. ఉచితంగా వైద్యంతో పాటు ఈసిజీ, రక్తపరీక్షలు, కంటి పరీక్షలు చేస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో వార్డు అద్యక్షులు కోలుసు ఈశ్వరరావు ,వార్డు ఇన్‌చార్జ్ ఎర్ర వరహ నరసింహం, లంక సత్తిబాబు, కోఆపరేటివ్ అద్యక్షులు క్రరి స్వామి క్రరి.సత్తిబాబు ,దాసరి కనక రాజు,రామరాజు, దొంతల సంతోష్ ,శిడగం సత్తిబాబు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మధ్యంతర బెయిలుపై తెలుగు తమ్ముళ్ల సంఘీభావం



సింహాచలం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మధ్యంతర బెయిలు మంజూరు కావడంతో 98వార్డు తెలుగు తమ్ముళ్ళు తొలిపావంచా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. 52రోజులు కట్టడి తరువాత మధ్యంతర బెయిలు రావడంతో 98వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం పార్లమెంటరి ప్రధాన కార్యదర్శి పాశర్ల. ప్రసాద్ ,వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తొలిపావంచా ప్రత్యేక పూజలు నిర్వహించి ,చంద్రబాబునాయుడుకు సంపూర్ణ బెయిలు రావాలి అని, మంచి ఆరోగ్యం కలగచేయలని స్వామివారిని ప్రార్ధించారు. అనంతరం టిడిపి తమ్ముళ్ళు మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ జగన్ పతనానికి నాంది అని, బాబు జైలు నుంచి బయటికి అడుగుపెట్టిన క్షణం నుండి వైసిపి పతనం ప్రారంభం అవుతుందన్నారు. ఎ.పి.హైకోర్టు మధ్యంతర బెయిలు మంజూరు చేయడంతో టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ,రౌతు రాంబాబు, గుసిడి. అవినాష్ ,తాళ్ళ వరహనరసింహం,నాగరాజు, జి.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐక్యతా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం అక్టోబర్ 31, ప్రభాతవార్త



భారత దేశ మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతిని కేంద్ర ప్రభు త్వం ఐక్యతా దినోత్స వంగా ప్రకటించిన నేపధ్యంలో మం గళవారం విశాఖలోని రామ్‌నగర్ వద్ద ఉన్న హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఐక్యతా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా హ్యూమన్ రైట్స కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ సర్ధార్ పట్టేల్ చేసిన కృషి అమోఘమని ఆయన అవినీతికి పాల్పడలేదని న్యాయం కోసం తన పోరాటాన్ని సుదీర్ఘంగా కొనసాగించారన్నారు. దేశ ఉప ప్రధానిగా హోం మంత్రిగా భారతదేశానికి ఆయన అందించిన సేవలు మరవలేనివన్నారు. ప్రత్యేక చిహ్నంగా గుజరాత్ లో ఆయన భారీ విగ్రహాన్ని నెలకొల్పారని ఆయన ఆశ యాల సాదనకు మానవహక్కుల సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. వక్రమార్గాలకు వ్యతిరేకంగా హక్కుల కోసం అందరికీ అవగహన కల్పించడం ఆయన చేసిన సేవలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు ఎస్ వి రమణ, ఎం ఎ సత్తార్, షేక్ ఇస్మాయిల్ మాధవి గణపతి, గుండు అప్పలరాజు, మార్టిన్ పెరైరా ఎన్ అప్పారావు, కామేశ్వరరావు సూర్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విరాట్‌కి డ్యూరోప్లెక్స్ బ్యాక్‌మ్యాజిక్ బెడ్స్

జగదాంబ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ప్రపంవ్యాప్తంగా గుర్తింపు సాధించిన క్రికెట్ ఐకాన్ విరాట్‌కి డ్యూరో ప్లస్ భాగస్వామ్యంలో భాగంగా విరాట్ కోహ్లీకి అతను మ్యచ్ కోసం లేదా సాధన కోసం బసచేసే ప్రతి రంలో బ్యా క్ మ్యాజిక్ పరుపులను అందించడం ద్వారా మద్దతు అందిస్తున్నట్టుబ్యూరోప్లెక్స్ అధినేత మోహన్‌రాజ్ జగన్నివాసన్ చెప్పారు. డ్యూరోప్లెక్స్, భారతదేశంలోని ప్రముఖ స్లీప్ పొల్యూషన్ ప్రొవైడర్‌గా ఉందన్నారు. ప్రపంచకప్‌లో భాగంగా అధిక ప్రయాణాలు మారుతున్న భౌగోళిక పరిస్థితులుంటాయని, ఇవి నాణ్యమైన నిద్రకు భంగం కల్గిస్తాయన్నారు. అందువల్ల అన్ని విభిన్న వేదికలలో తనకు ప్రాణికమైన నిద్రను అందించే విషయంగా విరాట్‌కి డ్యూరోప్లెక్స్ సహాయం అందిస్తుందన్నారు. ఫిట్నెస్ ఆరోగ్యంపట్ల విరాట్‌కు గల నిబద్ధత విషయంగా పేరుగాంచిన విరాట్, తన అత్యుత్తమ ప్రదర్శనకోసం అతను అనుసరించే ముఖ్యమైన సాధన 8 గంటలపాటు నిద్రకి తమ ఉత్పత్తులు ఉపకరిస్తున్నాయన్నారు.

# అలరించిన స్వరగీతిక సినీ గీతాలు



జగదాంబ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

స్వరగీతిక సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహిం చిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ప్రేక్షకుల ను అలరించింది.ఈ కార్యక్రమాన్ని సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌వర్తి విశాఖ గాయనీ గాయకుఉ సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు భయ్యాశ్రీనివాస్, సంస్థవ్యవసా ్థపకులు పట్నాల రాజారావు, కెఎల్‌రావు తదితరులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సినీ సంగీత విభావరిలో భక్తి, సినీ పాటలను పాడి స్థానిక కళాకారులు ఆద్యంతం అలరించాయరు. బహు త్ప్యా ర్‌కర్‌హై శీర్షికన హిందీ గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో గాయకుడు లోకేష్, శ్యాంసుందర్ పట్నాయక్, బొమ్మిడి సత్యనారాయణ, రాంబాబు, ఆదిలక్ష్మిరాజారావు, జిలాని, ఎమ్మెస్ మాధవ్, లావణ్య, రేణుక, కందర్పరాధ,సుజాత,గౌరీ,శ్రీదేవి తదితరులు పాల్గొని పలు చిత్రాల్లోని గీతాలను ఆలపించారు.

# చంద్రబాబు బెయిల్‌పై టీడీపీ శ్రేణులు ఆనందం



ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

సిల్క్ కేసులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు అయిన నేపధ్యంలో తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 12వ వార్డులో విశాఖ పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులందరూ కలిసి కేక్‌కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. తమ నాయకుడు విజయాన్ని ఎవరూ ఆపలేరని, చివరికి న్యాయమే గెలిచిందని, చంద్రబాబుకు బెయిల్ రావడం మంచి పరిణామమని తెలిపారు.


## వార్త రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# గీతంలో జాతీయ సమైఖ్యతా దినోత్సవం

## -వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళి



విశాఖపట్నం అక్టోబర్ 31, ప్రభాతవార్త

సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గీతం డీమ్డ విశ్వవిద్యాల యం ఆధ్వర్యంలో జాతీయ సమైఖ్య తా దినోత్స వాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో పాల్గొన్న గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ జాతీ సమైఖ్యతకు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. భిన్న మతాలు ఆచార్యవ్యహారాలు కులంతో ఉన్న భారతీయలందరూ ఒక్కటే అన్న సమైఖ్య భావన అవసరమన్నారు. గీతంలో వివిధ రాష్ట్రాల విద్యార్థులు దూరప్రాంతాలు నుంచి వచ్చి విద్యాభ్యాసం చేయడం ద్వారా మినీఇండియా లాంటి వాతావరణం కనిసిస్తోందన్నారు. జాతి సమైఖ్యంగా ఉండాలంటే కులమత విభేధాలు లేకుండా భారతీయులం అనే ఐక్యభావనతో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం కేంపస్ సెక్యూరిటీ హెడ్ ఆంజనేయులు సీనియర్ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని జాతీయ సమైఖ్యతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. గీతం జాతీయ సేవా పథకం వల ంటీర్ల ఆధ్వర్యంలో జాతీయ సమైఖ్యత ప్రతిజ్ఞ నిర్వహించారు. గీతం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్ట ర్ ఎ శ్రీనివాస్ ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలోని ప్రనతి ఒక్కరు కుల మత బేధాలు లేకుండా సామరస్యంగా కలిసి ముందుకు నడవడం జాతీ ఐక్యతకు అవసరం అన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డ్రైవర్ల సొసైటీ సభ్యులకు వినతి

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

పరదేశిపాలెం సర్వేనెంబర్ 168లోని ఇళ్ల స్థలాల కోసం 2008 లో పేర్లు రిజిస్ట్రేసన్ చేసుకున్న ప్రభుత్వ డ్రైవర్లు తమ పూర్తి వివరాలను కలెక్ట ర్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కార్యాలయానికి తెలియజేయాలని ది విశాఖపట్నం డిస్ట్రిక్ట్ ఏపీ స్టేట్ గవర్నమెంట్ డ్రైవర్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు జె సత్యనారాయణ కార్యదర్శులు కె త్రినాధరావు, వై సత్యనారాయణలు ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే వివరాలు తెలియపర్చిన సొసైటీ సభ్యులు మళ్ళీ వాటిని ఇవ్వాల్సి న పనిలేదని ఇతర సభ్యులు మాత్రం సాధ్యమైనంత తొందరలో తమ వివరాలు సంఘంకు తెలియజేయాలని కోరారు. ఇతర వివరాల కోసం 9849762397, 7386007998 నెంబర్లకు సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు.

# ఏక్తా దివాస్ పరుగును రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురష్క రించుకొని మంగళ వారం ఉదయం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివాస్ లోభాగంగా రన్ ఫర్ యూనిటీ (ఐక్యత కొరకు పరిగెడ దాం) కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ భారతదేశపు ఉక్కు మనిషి గా పిలువబడే సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి గురించి అవగాహన కల్పించడం ఈ వేడుక ప్రధాన లక్ష్యం అనేక రాచరిక రాష్ట్రాలను భారత యూనియన్ లో చేరేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన భారతదేశ మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి గురించి అవగాహన కల్పించడం ఈ వేడుక ప్రదాన లక్ష ్యం అనేక రాజరిక రాష్ట్రాలను భారత యూనియన్ చేరేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన భారతదేశ మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దివస్ ను జరుపుకుంటామన్నారు. రాష్ట్రీయ ఏక్తా దివస్ పరుగు అనకాపల్లి జిల్లా పోలీసులు వివిధ కళాశాల విద్యార్థులు ప్రజలు రింగ్ రోడ్ జంక్షన్ లో జిల్లా ఎస్పీ ఐక్యత పరుగును జెండా ఊపి ప్రారంభించారు. అనకాపల్లి రింగ్ రోడ్డు జంక్షన్ నుంచి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు అనకాపల్లి జిల్లా పోలీసులు వివిధ కళాశాల విద్యార్థులతో పరుగు తీసి నాలుగు రోడ్ల జంక్షన్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్, అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి సత్యనారాయణరావు అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ వి సుబ్బరాజు, దిశా డీఎస్పీ మళ్ల మహేశ్వరరావు, ఏ ఆర్ డి ఎస్పీ పి నాగేశ్వరరావు అనకాపల్లి రూరల్ సర్కిల్ సిఐ రవికుమార్, అనకాపల్లి టౌన్ ఎస్సై సింహాచలం ఏ ఆర్ ఎసై ఆదినారాయణ, ఇతర పోలీసు సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిగ్నలే ప్రమాదానికి కారణమా...

విశాఖసిటీ అక్టోబర్ 31, ప్రభాతవార్త



విశాఖ నుంచి పలాస రైలు సాయంత్రం 5.45 గంట లకు విజయ నగరం వైపు బయలుదేరింది. అదే ట్రాక్‌పై వెనుకనే విశాఖ నుంచి రాయగడ ప్యాసింజర్ 6 గంట లకు బయలుదేరింది. ఈ గంట వ్యవధి లోనే ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ముందు వెళ్లిన పలాస రైలుకు సిగ్నల్ సమస్య ఎదురవ్వ డంతోనే కంటకాపల్లి నుంచి చాలా నెమ్మదిగా రైలు ట్రాక్‌పై వెళ్లిందని అందులోనే ప్రయాణికులు చెబుతున్నారు. ఈలోగా వెనుకనుంచి వచ్చిన రైలు ఢీకొన్నట్లు వివరిస్తున్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న రైలు ప్రమాదాల కారణాలు చూస్తే ఆ శాఖ అధికారులు సిబ్బంది మొద్దునిద్రరోతున్నట్లు పరిస్థితి కనబడుతుంది. రైలు ప్రమాదానికి గురైనతీరు రైల్వే శాఖ నిర్లక్ష్యానికి అద్ద ం పడుతుంది. ఆగి ఉన్న ప్యాసింజర్ రైలును మరో రైలు వెనుక నుంచి ఢీ కొనగడమా ఆశ్చర్యం కలిస్తూంది.

# ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా కె కె రాజు గ్రీవెన్స్



విశాఖపట్నం అక్టోబర్ 31, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం ప్రజల సమస్య లు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజక వర్గం సమన్వ యకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పార్టీ కార్యాల యంలో గ్రీవెన్స్ నిర్వహిం చారు. ఈసందర్భంగా నియో జకవర్గం నుంచి పలువురు కారా ్యలయంకు విచ్చేసి తమ సమస్యలను కె కె రాజు కి స్వయంగా వచ్చి విన్నవిం చారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికారులతో మాట్లాడి కొన్ని వెం టనే పరిష్కరించారు మరికొన్ని సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



# రైతాంగంపై ఇంటర్‌న్‌షిప్ చేసిన వారికి సర్టిఫికేట్స్ పంపిణీ



విశాఖపట్నం అక్టోబర్ 31, ప్రభాతవార్త

రైతాం గంపై ఇంట ర్‌న్‌షిప్ చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ను ను పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. సహాయత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విశాఖ ద్వారకానగర్ లోని పౌర గ్రంధాల యంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు ఈసందర్భంగా ముఖ్య అతిధిగా మిషన్ కర్షక దేవోభవ ఛైర్మన్ ఆడారి కిషోర్‌కుమార్ పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నంపెట్టే కర్షకులకు ప్రత్యేక స్థానం రైల్లులోను , బస్సులలోను, బ్యాంక్‌లలోను కల్పించాలని కోరారు. అన్నంపెట్టే అన్నధాతను యావత్తు దేశం గౌరవించాలని కోరారు. ఈనేపధ్యంలో రైతాంగంపై ఇంటర్‌న్‌షిప్ కర్షక దేవోభవ అనే సర్టిఫికేట్స్‌ను ఆయన చేతులు మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీ క్యాసప్ కాలేజీ విద్యార్థులు, సహాయత సంస్థ సభ్యులు , ఛైర్మన్ శ్రీవిద్యా తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి బాడ్మింటన్ పోటీలకు అరుకు స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు

అరకులోయ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

విజయవాడ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా అండర్ 15, 17 పోటీలలో అరకు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల తేడా పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నట్లు స్పోర్ట్స్ స్కూల్ ప్రిన్సిపల్ పిఎస్ఎన్ మూర్తి తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ విజయవాడలో జాతీయస్థాయిలో జరిగే బాడ్మింటన్ పోటీలలో తమ పాఠశాలకు చెందిన అర్హత సాధించినట్లు తెలిపారు. అండర్ 17 విభాగంలో 10వ తరగతి చదువుతున్న వి అజిత్ కుమార్, అండర్ 15 విభాగంలో 10వ తరగతి చదువుతున్న కే ఆదిత్య తో పాటు 9వ తరగతి చదువుతున్న పి చంద్రశేఖర్ పాల్గొంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో బాడ్మింటన్ కోచ్ కె రాజబాబు పాల్గొన్నారు.

# జిఓ నెం.3 రద్దు ఆదివాసీ నిరుద్యోగ యువత మెడకు గొడ్డలి పెట్టు

## 5వ షెడ్యూల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులదే - దండకారణ్య విద్యార్థి సమితి రాష్ట్ర నాయకులు నన్ని జాన్, సీదరి అంజలిరావు

అరకులోయ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

భారత దేశ ఆదివాసులపై ఇటీవల భారత పాలకులు అవలంబిస్తున్న తీరుపై దండకారణ్య విద్యార్థి సమితి రాష్ట్ర ఇంచార్జ్ నన్ని జాన్, దండకారణ్య విద్యార్థి సమితి అధ్యక్షులు సీదరి అంజిల్ రావు లు మండి పడ్డారు. మంగళవారం విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సంపన్న వర్గమైన బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్పించుటకు ప్రయత్నం చేయడం దూర్మార్గమైన చర్య ని, ఇది పుండు మీద కారం జల్లినట్లని అన్నారు. ఆదివాసుల రక్షణ కవచ మైనటువంటి జీవో నెంబర్ 3ను రద్దు చేయడంతో నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న ఆదివాసీ నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఇటువంటి విధానాలతో ఆదివాసులను ఆందోళనకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. బోయ వాల్మీకిలతో పాటు ఏ ఇతర ఆదివాసేతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి వీల్లేదని, అలాంటి ఆలోచనలు, ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. ఆదివాసేతరా కులాలను ఎస్టీ జాబితాలో చేర్పించడ మంటే ఇది కేవలం రిజర్వేషన్ పరంగా మాత్రమే ఆదివాసులకు నష్టం జరుగుతున్నట్టు కాదని, 5వ షెడ్యూల్ భూబాగ ప్రాంతం నుండి ఆదివాసులను దూరం చేసే కుట్రలో బాగమని అన్నారు. ఆదివాసేతర పాలకుల ఆగడాలను, స్వయంపాలన అధికార పోరాటంతో ఎండగడదామని, ఆ దిశగా విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలు పోరాటం ఉదృతం చేయాలని దండకారణ్య విద్యార్థి సమితి రాష్ట్ర ఇంచార్జ్ నన్ని జాన్, అల్లూరి సీతారామరాజు దండకారణ్య విద్యార్థి సమితి అధ్యక్షులు సీదరి అంజిల్ రావు పిలుపునిచ్చారు.

# చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం....

## జగన్ దుర్మార్గం తలవంచింది...నీతి నిజాయితీలదే..అంతిమ విజయం.... జీవీఎంసీ 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత...

మాధవధార,అక్టోబర్ 31, ప్రభాతవార్త

బాబు ఏ తప్పు చేయలేదని ముందుచేప్పాం... న్యాయస్థానాలు సైతం విశ్వసించాయి. వైకాపా ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసు నుంచి చంద్రబాబు త్వరలోనే నిర్ధోషిగా కడిగిన ముత్యంలా విడుదలవుతారని ప్రజాన్యాయస్థానంలో వైకాపాకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత స్పష్టం చేసారు.మంగళవారం మధురవాడ, బొట్టవానిపాలెం టిడిపి 5వ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ మొల్లి హేమలత, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు ఆధ్వర్యంలో... టీడీపీ, జనసేన శ్రేణులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మిఠాయిలు పంచుతూ... బాణసంచాకాల్చి చంద్రబాబు నాయుడు విడుదల సందర్భంగా సందడి చేసారు.కార్పొరేటర్ మొల్లి హేమలత, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, వార్డ్ టిడిపి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు నాగోతి వెంకట సత్యనారాయణ, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, బోయి శ్రీనివాస్ రమాదేవి, టీడీపీ భీమిలీ నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను... మాట్లాడుతూ న్యాయం గెలిచిందని ధర్మం నిలిచిందని జగన్ దుర్మార్గం నిజాయితీ ముందు తలవచ్చిందన్నారు. 5వ వార్డ్ టిడిపి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు నాగోతి వెంకట సత్యనారాయణ, ఈగల రవికుమార్, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాసి అప్పలరాజు, బోయి వెంకట రమణ(శ్రీను), టీడీపీ భీమిలీ నియోజవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీను, టీడీపీ భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు బోయి రమాదేవి, వార్డ్ టీడీపీ ఉపాధ్యక్షులు వియ్యపు నాయుడు, కంబపు కామరాజు, జనసేన నాయకులు ఎడ్ల గణేష్, దేవర శివ,శ్రీకాంత్, ఇమంది శ్రీనివాస్, బొర వెంకటేష్, జి సతీష్, ఆర్ ఈశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు ఆనందరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు లంక ప్రసాద్(పొట్టి ప్రసాద్), మహిళా నాయకురాలు సరస్వతి, కృష్ణవేణి, వనిత, నాగోతి అనిత, కనక, సీనియర్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు దాలెందొర, జోగేశ్వరరావు పాత్రో, బోరాఅప్పల సూరిబాబురెడ్డి, ద్వారపురెడ్డి కృష్ణ, ఎర్రమనాయుడు, చక్రి, నమ్మి సూర్య అప్పారావు, మొల్లి అప్పల స్వామి, బొట్ట సురేష్, ఈగల కిరణ్, ఇల్లిపిల్లి అప్పారావు, బొట్టకనకరాజు, దాసరి గోవిందరావు, దాసరి రమణ,నమ్మి చిన్న రమణ, బొట్ట రామస్వామి, సబ్బి మురళి, బొట్ట పెంటయ్య, వియ్యపు రమణ, లక్ష్మణరావు, సతీష్, బిర్లంగి నారాయణ రావు, విశ్వనాథ్, యశోద కృష్ణ, బంక శివ, బంక వెంకట్ రమణ,బంక అప్పలరాజు, సూరిబాబు, వానరాశి చెన్నారావు, ఇల్లిపిల్లి శివ, రాయన చిరంజీవి, బంగారప్పడు, సత్యాల అనిల్, తేజ, నాగోతి అప్పలరాజు, హరికృష్ణ, అప్పలనాయుడు, రామకృష్ణ, ఆనంద్,అనిల్ కుమార్, అప్పలరాజు, సన్యాసిరావు, సూర్యనారాయణ, గుర్రయ, రామకృష్ణ, రంగా, గణేష్, పెంటయ్య, వాసు, రమణ, సన్యాసిరావు, ఈశ్వర్ రావు, శ్రీను, షణ్ముఖరావు, జీవన్, ఓమ్మి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభం దశలోనే రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించాలి

## అపోలో వైద్యులు

ఆరిలోవ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



రొమ్ము క్యాన్సర్ అనేది మహిళల ఆరోగ్యానికి సంబంధిం చిన సమస్య, సకాలంలో రోగ నిర్ధారణ అనేది సమర్ధవం తమైన జోక్యానికి మూలస్తం భమని, రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించినట్లేయితే మెరుగైన చికిత్స అందించ వచ్చునని అపోలో వైద్యనిపు ణులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం అపోలో ఆసుపత్రి ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సీనియర్ కన్సల్టెంట్ - మెడికల్ అండ్ హేమట్ ఆంకాలజీ డా॥ రాకేష్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ - రేడియేషన్ అంకాలజీ డా॥ సుమన్‌దాస్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా అపోలో క్యాన్సర్ సెంటర్‌లో రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ మరియు చికిత్స యొక్క క్లిష్టమైన ప్రాముఖ్యతను వేగవంతంగా గుర్తించి సకాలంలో రోగ నిర్ధానణలు మరియు వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందించడానికి అధునాతన రోగనిర్ధారణ సాధనాలతో మా నైపుణ్యాన్ని మిళితం చేయడానికి అనుమతిస్తుందని, అలా చేయడం ద్వారా మేము రొమ్ము క్యాన్సర్కు చికిత్స చేయడమే కాదు, రోగులకు ఆశ, మద్దతు, మెరుగైన జీవన నాణ్యతను కూడా అందిస్తున్నామన్నారు. ప్రస్తుత కాలంలో 40 సంవత్సరాలు దాటిన మహిళలు ఖచ్చితంగా ప్రతి ఆరు నెలలకు వైద్యపరీక్షలు చేయించుకోవాలని అదే విధంగా రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. అపోలో క్యాన్సర్ సెంటర్లు ఎర్లీస్ట్ ఈజ్ ది బెస్ట్ అనే సామెతను గట్టిగా విశ్వసిస్తున్నామని డా॥ రమేష్ అలమురి, డా॥ అదిత్య నారా యణ్, డా॥ జయశ్రీకునా, డా॥ ప్రదీప్, డా॥ వర్మ, డా॥ సునీత, డా॥ వాణి ప్రసన్న పాల్గొన్నారు.

# రేపు శివసాయి 18వ సినీ సంగీత విభావరి

జగదాంబ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

శ్రీశివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో నవంబర్ 2వ తేదీ సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సాయంత్రం 5.30 గంటలకు 'ఓహో మేఘమాల నీలాల మేఘమాల' శీర్షికన 18వ సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవసా ్థపకుడు, గాయకుడు శివసాయి గోపాలరావు తెలిపారు. ఈ సినీ సంగీత విభావరిలో చిరంజీవి ట్రాక్స్ పై బి.బంగా ర్రాజు, ఎ.శ్వేత, మహమ్మద్‌ఖాన్, లక్ష్మి సాత్వికం, విఎం గోపాలరావు, అంబిక, బొమ్మిడి సత్యనా రాయణ, సావిత్రి, ఎమ్మెస్ మూర్తి, దుర్గాప్రసన్న, కె.నారాయణరావు, దుర్గ, వికెవి రత్నం, డి.అప్పా రావు, కె.రమేష్, టివి.శివనారాయణ తదితరులు సినీ గీతాలను ఆలపించనున్నారని గోపాలరావు తెలిపారు.


**IN THE COURT OF HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS COMPLEX AT: SECUNDERABAD**
**I.A. No. 1 Of 2022 in O.S. No. 792 Of 2022**

BETWEEN:
**M/s. Labelle Body Care Pvt. Ltd., ...Petitioner/Plaintiff**
AND
**Kallakuri Lakshmi Gowthami ....Respondent/Defendant**

To,
**KALLAKURI LAKSHMI GOWTHAMI**
D/o. Kallakuri Durga Rao, R/o. 10-1-29, CVSV Chambers, 2nd Floor, Above SBI Bank Sampayath Vinayaka Temple Road, Asilmetta, Visakhapatnam- 530002.
**And also resident of**
H.No.23A-8-7/1, Sarkaramattam Street, Ramachandrao Peta, Eluru, Vargayagudam -534002.

**PLEASE TAKE NOTICE** that the Petitioner/ Plaintiff filed the above case against you for recovery and the said case is posted to **23-11-2023** for your appearance **by 10-30** am before the said Hon'ble Court. Therefore, you are hereby informed/noticed to appear either in person or through your Advocate/ pleader with written statement on **23-11-2023 by 10.30 am** failing which the said case will be heard exparte and case will be determined as per law in your absence.

**Sd/- G. GIRIDHAR**
**Advocate**
**Mob No.8374957938**
Place: Secunderabad
Date: 25.10.2023

**IN THE COURT OF HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS COMPLEX AT: SECUNDERABAD**
**O.S. No. 792 Of 2022**

BETWEEN:
**M/s. Labelle Body Care Pvt. Ltd., ...Plaintiff**
AND
**Kallakuri Lakshmi Gowthami ....Defendant**

To,
**KALLAKURI LAKSHMI GOWTHAMI**
D/o. Kallakuri Durga Rao, R/o. 10-1-29, CVSV Chambers, 2nd Floor, Above SBI Bank Sampayath Vinayaka Temple Road, Asilmetta, Visakhapatnam- 530002.
**And also resident of**
H.No.23A-8-7/1, Sarkaramattam Street, Ramachandrao Peta, Eluru, Vargayagudam -534002.

**PLEASE TAKE NOTICE** that the Plaintiff filed the above case against you for recovery and the said case is posted to **23-11-2023** for your appearance **by 10-30** am before the said Hon'ble Court. Therefore, you are hereby informed/ noticed to appear either in person or through your Advocate/ pleader with written statement on **23-11-2023 by 10.30 am** failing which the said case will be heard exparte and case will be determined as per law in your absence.

**Sd/- G. GIRIDHAR**
**Advocate**
**Mob No.8374957938**
Place: Secunderabad
Date: 25.10.2023

## అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో మాలలు అందజేత



అడ్డతీగల,అక్టోబర్ 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండల కేంద్రంలో గల పవనగిరి దేవస్థానానికి అన్నవరం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు ఆదేశాల మేరకు నవంబర్ 7వ తేదీ నుండి సత్యదేవా దీక్ష తీసుకొనే గిరిజన భక్తులకు దీక్షా వస్త్రముల వితరణ కార్యక్రమాన్ని పవన గిరి దేవస్థానం స్వామీజీ తణుకు వెంకటరామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నవరం దేవస్థానం ధర్మకర్తల మండల సభ్యులు కారుకోడి పోచమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజవర్గంలో 11 మండలాలకు చెందిన సత్య దీక్ష తీసుకున్న గిరిజన భక్తులకు ఉచితంగా దీక్ష వస్త్రములు తులసిమాల వితరణ చేయుటకు స్త్రీలకు 400 మందికి పురుషులకు 300 మందికి వస్త్రములను, తులసి మాలలను పవనగిరి దేవస్థానం స్వామీజీ తణుకు వెంకట్రామయ్యకు అందజేశారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని తణుకు వెంకటరామయ్య కోరారు. అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐవి. రోహిత్, కార్య నిర్వహణ అధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పవన్ గిరి దేవస్థానం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పైప్ లైన్ పనులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆందోళన



ఎటపాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో గత పదిహేను రోజులుగా పైప్ లైన్ ద్వారా వచ్చే నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో బీసీ కాలని వాసులు ఆందోళనకు దిగినారు. గత సంవత్సరం జలజీవన్ మిషన్ ద్వారా మెయిన్ రోడ్ వారికి పైప్ లైన్ల నిర్మాణం చేపట్టారు.దాని కోసం పలు చోట్ల బోర్లు వేసిన నీరు పడలేదు. అయినప్పటికీ గ్రామ పంచాయతీ వారు బోరు వేసి మోటార్ అమర్చారు. దీంతో వారికి నీటి సమస్య కొంత తీరింది. పైప్‌లైన్ నిర్మాణం అంతా అండర్ గ్రౌండ్‌లోనే చేసారు. ఒకచోట మాత్రం ఆర్ అండ్ బి రోడ్డు దాటి పైప్‌లైన్ వెళ్ళాల్సి ఉండడంతో రోడ్డు తవ్వకాలు వీలుపడక వంతెన క్రింద నుండి పైప్ లైన్ ఇచ్చారన్నారు. గన్నవరంలో గత ఏడాది ఓ రైతు బాండ్ మొక్కజొన్న కౌలుకు తీసుకుని సాగు చేశారు. ఈ ఏడాది కూడా అనేక ఎకరాలు కౌలుకు తీసుకుని మొక్కజొన్న వేసి వారి సంబందీకుల ద్వారా జేసీబీ తీసుకుని వచ్చి పంటకాలవ సరిచేస్తూ ఉండగా వంతెన దగ్గరకు వచ్చేసరికి గ్రామస్తులు వెళ్లి పైపులైన్ వుంది అక్కడజేసీబీ తవ్వకాలు వద్దని, వాటిని కూలిలా ద్వారా తవ్వకాలు చేపట్టాలన్నారు. కానీ వారు పట్టించు కోకుండా జేసిబి మిషన్ తో పైపులైన్ పనులు చేపట్టారు. దింతో పైప్ లైన్ పగిలి పోయినవి. గ్రామస్థులు మిషన్ ని ఆ పడానికి ప్రయత్నించాగా సంబంధించి రైతుతాలూకు వారు పైప్ లైన్ మరమ్మత్తు చేపిస్తానని చెప్పి కాలవ పనులు పూర్తి చేశారు. కానీ రోజుల గడుస్తున్నా మరమ్మత్తు చేయకపోవడంతో నీటికోసం నానా ఇబ్బందులు పడుతూన్నారు. రైతును అడగడంతో అది చాలా ఖర్చు అవుతుందని నా వల్ల కాదనీ చెప్పడంతో దింతో కాలనీ వాసులు ఆందోళనకు దిగారు.

## ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి

### జాతీయ ఆదివాసి సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ



ఎటపాక, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో భగవాన్ బెరసముండా 149వ జయంతి సందర్భంగా నవంబర్ 14,15న, రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఆదివాసి సదస్సు సాంస్కృతిక సమ్మేళనం సంబంధించిన గోడప్రతిని కరపత్రాలను ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కార్యాలయం ఎటపాక దిమ్మకగూడెంలో ఆదివాసీ జేఏసీ మండల కన్వీనర్ కాకరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ జెఏసీ కేంద్ర కమిటీ సభ్యులు మడివి నెహ్రూ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న వివిధ జాతీయ ఆదివాసి సంఘాల ప్రతినిధులు, ఆదిమ జాతుల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని, అలానే ముఖ్యఅతిథిగా ఐక్యరాజ్యసమితి, ఆదివాసి సమస్యల శాశ్వత ఫోరం సభ్యులు ఫూల్మన్ చౌదరి -నేపాల్ నుండి, గౌరవ అయిథిగా మహారాష్ట్ర చందాగాడ్ (చంద్రపూర్) గోండ్ రాజా వీరేంద్రషా ఆత్రం హాజరుకానున్నారని, అవునా రెండు తెలుగు రాష్ట్రాల నుండి ఆదివాసీ సంఘాల మరియు ఆదిమ జాతుల ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెఏసీ రాష్ట్ర నాయకులు మానే ప్రవీణ్, ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఏ పి మహిళా ఉపాధ్యక్షులు గుజ్జా సీతమ్మ, పురుషోత్తపట్నం వార్డు మెంబర్ బుటారి రుక్మిణి, మాజీ వార్డ్ మెంబెర్ సోడె, జెఏసీ మండల కో కన్వీనర్ గుంది చిన్నారావు నాగమణి, సూత్రు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు.. టీడీపీ శ్రేణుల్లో ఆనందం



నర్సీపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఏపీ హైకోర్టులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఊరట లభించింది. ఎట్టకేలకు దాదాపు 53 రోజుల తర్వాత చంద్రబాబుకు బెయిల్ మంజూరు అయ్యింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అనారోగ్య కారణాల రీత్యా బెయిల్ కోరడంతో ఏపీ హైకోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. నాలుగు వారాలపాటు నవంబర్ 24 వరకు అనుమతి ఇచ్చింది. చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో టీడీపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నారా చంద్రబాబు నాయుడు జైలు నుంచి విడుదలైన సందర్భంగా నర్సీపట్నం నియోజకవర్గంలో అయ్యన్న పాత్రుడు నివాసం వద్ద భారీ బాణసంచా వెలిగించి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నరు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి చింతకాయల పద్మావతి, వార్డు కౌన్సిలర్లు ధనిమిరెడ్డి మధు, డబ్బీరు శ్రీకాంత్, గుడివాడ రాజులనాయుడు, మాజీ కౌన్సిలరు రుతల కృప, పైల గోవింద్, తెలుగు యువత లాలం మురళీ, టిడిపి నేతలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారా తయారీ దారులపై పోలీసులు ఉక్కుపాదం



నర్సీపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నర్సీపట్నం జిల్లావ్యాప్తంగా నాటుసారా తయారు చేసే ప్రాంతాలను గుర్తించి, అనువనువున శోధించి, నిఘావర్గాల సమాచారాన్ని మరింత పెంచి, నాటుసారా ఆనవాళ్లను కూకటివేళ్లతో సహా పెకలించేలా నర్సీపట్నం రూరల్ ఎస్ఐ ధనుంజయ్ నాయుడు కార్యచరణ ప్రారంభించారు. ఎక్కడికక్కడ మెరుపుదాడులు నిర్వహించి బెల్లం ఊటలను ధ్వంసం చేయడమే కాక, సారా తయారీ దారులపై కేసులు నమోదు చేసి నాటుసారా నిర్మూలనకు నడుంబిగించారు.నాటు సారాను సమూలంగా నిర్మూలించే విధంగా, మిగిలిన నాటుసారా తయారీ కేంద్రాలపై అడపాదడపా దాడులు నిర్వహిస్తూ, వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. నర్సీపట్నం రూరల్ ఎస్ఐ ధనుంజయ్ నాయుడు ఆధ్వర్యంలో వేములపూడి గ్రామంలో 20 లీటర్లు నాటు సారాతో ఇద్దరు వ్యక్తులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారు చేయడం, అమ్మకాలు నిర్వహించడం ఇకపై మానుకోవాలని, ఆయన తెలిపారు. నాటుసారా కట్టడికి అన్ని శాఖల సమన్వయంతో ఎంతో విజయవంతంగా కట్టడి చేయడం సాధ్యమవుతుందని, రిపీటెడ్ నేరస్తులు ఎవరైతే ఉన్నారో వారిపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను కాదని నాటు సారా తయారీకి పాల్పడితే వారిపై మరింత కఠినంగా శిక్షించడమే కాక, వారిపై పీడీ యాక్ట్‌ను కూడా అమలు పరుస్తామని తెలిపారు.

## చంద్రబాబుకు బెయిలు మంజూరుపై మాడుగుల్లో సంబరాలు



మాడుగుల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

స్కిల్ స్కామ్ కేసులో 23 రోజులగా జైలు జీవితం అనుభవిస్తున్న దేశము అధినేత చంద్రబాబు నాయుడుకు బెయిలు మంజూరు పట్ల మాడుగులలో దేశం శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు ఆధ్వర్యంలో దేశం శ్రేణులు మంగళవారం సాయంత్రం మాడుగుల బస్టాండ్ ఆవరణలో బాణసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందని తేటతెల్లమైందని అన్నారు. చేయని తప్పుకు ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని వారు మండిపడ్డారు. ఇక తెలుగుదేశం పార్టీకి వరుస విజయాలని అన్నారు. ఆ పార్టీ నాయకులు రెక్కల కాశి బాబు పుప్పాల రమేష్, వి రంజిత్ వర్మ, మార్పాడి ఈశ్వరరావు, పి ఎస్ ఎన్ రాజు, ఎస్సి కొండలరావు, కే నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విడుదలపై పార్టీ శ్రేణుల సంబరాలు



ఎస్.రాయవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు బెయిలుపై విడుదల కావడంతో పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని కొరుప్రోలు గ్రామంలో తెదేపా సీనియర్ నాయకులు ప్రత్తిపాటి సత్యనారాయణ (పెద సత్తిబాబు ) ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ జెండాలతో చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద సత్తిబాబు మాట్లాడుతూ దేశానికే విజన్ నిచ్చిన వ్యక్తి చంద్రబాబు అని,రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన చంద్రబాబు లాంటి వ్యక్తిపై తప్పుడు కేసులు బనాయించి ఈ వైకాపా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని, ఇప్పుడు బెయిల్‌పై బయటకు వచ్చిన చంద్రబాబు త్వరలో నిర్దోషిగా బయటికి వస్తారని, ఎప్పటికైనా సత్యమే గెలుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంపటి గోపాలం, పార్టీ సీనియర్ నాయకులు కోరా రామారావు, ప్రత్తిపాటి దుర్గా ప్రసాద్, దుర్గ, నల్లబాబు, బాసయ్య, శ్రీను, యర్రా రమణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేడు రేపు అందుబాటులో ఉండని డిప్యూటీ సీఎం

మాడుగుల అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణఅభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు నవంబర్ 01,02 తేదీలలో ప్రజలకు తారువ క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉండరు. కాబట్టి మాడుగుల నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలందరూ గమనించాలని మంగళవారం క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## బస్సుయాత్ర పేరుతో బెదిరింపులు అన్యాయం

### మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు



మాడుగుల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాడుగులలో బస్సు యాత్ర కోసం ప్రజలను తరలించేందుకు, వైకాపా నేతలు బెదిరింపులకు పాల్పడడం సబబు కాదని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. ఎన్నికల సమయం దగ్గరవుతున్న సందర్భంగా ప్రజలకు మళ్లీ మరో మారు మాయమాటలు చెప్పేందుకు వైసిపి బస్సు యాత్ర లంటూ కార్యక్రమాలను చేయించడం విడ్డూరంగా వుందని అన్నారు. మాడుగుల మండలంలో రెండో తేదీన జరిగే వైసిపి బస్సు యాత్రను విజయవంతం చేసి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు పరువు దక్కించుకోవాలని ప్రతీ గ్రామం నుంచి ఉపాధి హామీ పని వారు, మహిళా సంఘాల ప్రతినిధులను పంపించాలని వత్తిడి తీసుకొస్తున్నట్టు తెలిసిందని అన్నారు .ప్రతి డ్వాక్రా సంఘము నుంచి ప్రతి ఒక్కరూ రావాలని సమావేశం అయిన అనంతరం అందరి బయోమెట్రిక్ సేకరణ జరుగుతుందని ఇంటింటికి వలంటరీలను పంపించి భయభ్రాంతులకు గురిచేయడంపై మహిళలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పథకాలు పొందిన ఏ ఒక్క డ్వాక్రా సభ్యులు కూడా ఇష్టం లేకపోతే వైసీపీ నాయకుల సమావేశానికి వెళ్ళనవసరం లేదని వెళ్ళిన వెళ్లకపోయినా మీకు రావాల్సిన పథకాలు మీకు నేరుగా అందుతాయన్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని అన్నారు.ప్రజా వ్యతిరేకత దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఇబ్బంది పెడుతున్న పరిస్థితి విచారకరమని అన్నారు. మాడుగుల ప్రాంతంలో రహదార్లు అధ్వాన్నంగా వున్నాయని, బస్సు పై వచ్చే మంత్రులు ఈ దారిలో టైర్లు పంచర్ కాకుండా చూసుకోవాలని అన్నారు పైలా ప్రసాదరావు విమర్శించారు.

## ఘనంగా ఇందిరా గాంధీకి నివాళులు...



నక్కపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడేటి శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ ప్రాంగణంలో క్రీడాకారుల మధ్య ఇందిరాగాంధీ చిత్రపటానికి మేడేటి శంకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీమతి ఇందిరా గాంధీ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన అనేకమైన కార్యక్రమాలను భారతదేశాన్ని ప్రపంచంలోనే గుర్తింపు తెచ్చిన మహనీయురాలుగా కొనియాడారు. అనంతరం హాకీ క్రీడాకారులకు క్రీడా పరికరాల కోసం పదివేల రూపాయలు శంకర్ బలిరెడ్డి హాకీ క్లబ్ కార్యదర్శి కోల్నాటి తాతాజీ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నీలి అశోక్, గంగిసెట్టి గణేష్..తదితరులు పాల్గొన్నారు.

## నాగులాపల్లిలో ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం



మునగపాక అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలో నాగులాపల్లి గ్రామంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం నాయుడు మల్లికార్జునరావు, వరాహాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయుసీ పతాకాన్ని మల్లికార్జున రావు ఎగురవేసి కార్మిక హక్కులు సాధించడంలో ఏఐటీయుసీ పాత్రను సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు శివ, జగదీష్, ప్రసాద్, నూకరాజు, లక్ష్మి, నూక రత్నం తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో నాగులాపల్లి పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో యార్డులో ఏఐటీయూసీ పతాకాన్ని ఆ సంఘం నాయకుడు పరదేశి ఎగురవేశారు. అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన ఏఐటీయూసికి తామంతా రుణపడి ఉంటామన్నారు.ఏఐటీయూసీ సాధించిన ఫలితాలనే తాము అనుభవిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డొక్కా పరదేశి,ముమ్మిడి ఈశ్వరరావు,నూక అప్పారావు, డొక్కా సూరప్పారావు, కామరాజు, ఎం రామచంద్రరావు, గాంధీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లిలో టిడిపి సంబరాలు...



నక్కపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు కావడం పట్ల నక్కపల్లిలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మిఠాయిలు పంచుకొని న్యాయం గెలిచిందంటూ సంబరాలు చేశారు. మంగళవారం బాణాసంచి స్వీట్స్ పంచి సంబరాలు చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, సిహెచ్ ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు) నానేపల్లి రాఘవులు దేవరపు కొండలరావు, కక్కిరాల అప్పారావు, నున్న కాశీ విశ్వనాథ్, గోనగాల రామకృష్ణ, అద్దూరి లోవరాజు కక్కిరాల సురేష్. దేవవరపు నూకరాజు, లోవరాజు పుణ్య మంతులబాబ్జి, రాజు, మీసాల ఉమా మహేశ్వరావు, కొప్పిశెట్టి శ్రీను. జగదీష్, అల్లాడ తాతారావు, అల్లాడ రాము, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన విద్యార్థినులకు సన్మానం



ఎస్.రాయవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినులు క్రీడల్లో ప్రతిభ చాటారు. అండర్ 17 విభాగంలో బి.హంస గాయత్రి, పి.మాధురి, అండర్ 14 విభాగంలో కె. హరిణి, ఆర్. కీర్తిలు వాలీబాల్ హై జంప్ విభాగాల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు యేజర్ల నవీన్ రాజు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని ఇస్తాయని, విద్యార్థిని విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యమని, గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించడం ఆనందకరమని ఆయన అన్నారు.రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినులను, సన్మానించి, వారికి నగదు ప్రోత్సాహకం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ మంజూరు టీడీపీ శ్రేణులు సంబరాలు

### అయ్యప్ప స్వామిలకు టిడిపి నేతలు పాదాభివందనం



మునగపాక అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండల కేంద్రమైన మునగపాక అయ్యప్ప స్వామి కోవెల వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మధ్యంతర బెయిల్ మంజూరు సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాదాభివందనం చేసి స్వాములకు స్వీట్స్ తినిపించి కార్యకర్తలతో సంతోషాన్ని పంచుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ, డొక్కా నాగభూషణం, శరగడం యోగి నాగేశ్వర రావు, ఉల్లింగ్ల సంతోష్, పొలమరశెట్టి మురళి, పొలమర శెట్టి నాగు,పుసర్ల సత్యనారాయణ, పారు నాయుడు, పొలమర శెట్టి నూకాలయ్య,మళ్ళ అప్పలనాయుడు, పెంటకోట శ్రీనివాసరావు, పొన్నాడ కిరణ్, ముప్పిడ రాజేష్, పెంటకోట సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.


## చంద్రబాబునాయుడు చిత్ర పటానికి క్షిరాభిషేకం



గాజువాక అక్టోబర్ 31, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా పాత గాజువాక తెలుగుదేశం పార్టీ నిరసన దీక్ష శిబిరం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షరాభిషేకం చేసి,మందు గుండు కాల్చి, మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో సైకో పోవాలి-సైకిల్ రావాలి,రాజారెడ్డి రాజ్యాంగ వద్దు-అంబేద్కర్ రాజ్యాంగ ముద్దు న్యాయమే కలవాలి-ధర్మమే గెలవాలి ఏలే వాడికి బుద్దే లేదా-అక్రమ కేసులు హద్దు లేదా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిపిఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, 67 వ వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు,63వ వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, గాజువాక నియోజవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమిరే శివప్రసాద్, వార్డ్ అధ్యక్షులు రట్టి వాసు,కొవిరి హరికృష్ణ, కొల్లి నాగేశ్వరరావు,నాయకులు పరిటాల శ్రీనివాస్, ఆరుగులు మణికుమార్, గుమ్మడి నరేంద్ర, సింధూరి ఆనంద్, మహిళా నాయకులు, కె.సన్యాసమ్మ, ఎస్ రాంబాయి, నమ్మి పుష్ప, సరోజిని, సమ్మిడి ఉమా, పోలవరం జ్యోతి, పి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య, వ్యర్థాల నియంత్రణకు సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



పాడేరు,అక్టోబర్31, ప్రభాతవార్త

జిల్లాలో కాలుష్య నియంత్రణ, వ్యర్థాల నియంత్రణకు సంబంధిత శాఖలన్నీ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం పర్యావరణ పర్యవేక్షక జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో అటవీ, వైద్య, పంచాయతి రాజ్, గనులు, గ్రామీణ నీటి సరఫరా, కాలుష్య నియంత్రణ, పోలీసు, రవాణా శాఖలు కీలకమని, కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు ఆయా శాఖలు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేక్ హోల్డర్స్‌తో సమావేశాలు నిర్వహించి గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, తరచూ సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని సూచించారు. జిల్లా ఎన్విరాన్మెంటల్ ప్లాన్ సిద్ధం చేసుకుని తద్వారా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందులో పంచాయతి రాజ్ శాఖ కీలకమని, ఎప్పటి చెత్తను అప్పుడే తొలగించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ నిర్వహణ, రి సైక్లింగ్, పారిశుధ్య నిర్వహణ, కాలుష్య నియంత్రణలపై పాడేరు, రంపచోడవరంలలో వర్క్ షాప్లు నిర్వహించి అవసరమైన శిక్షణలు ఇవ్వాలని ఆదేశించారు. అదృష్ట వశాత్తు మన జిల్లాలో అడవులు ఎక్కువగా ఉన్నందున, వాయు నాణ్యత బాగుందని, ఐనప్పటికీ వాయు, జల, ధ్వని, వాతావరణ కాలుష్యాలు క్రమేపీ తగ్గించాలని కోరారు. లారీ ఓనర్ల సంఘంతో సమావేశమై ధ్వని కాలుష్యం తగ్గించటానికి సూచనలు చేయాలని ఆర్‌టిఓ లీలాప్రసాద్‌ను ఆదేశించారు. నీటి కాలుష్యం తగ్గించటానికి తగు చర్యలు తీసుకోవాలని, ప్రకృతిసిద్ధంగా ప్రవహిస్తున్న వాగులు కాలుష్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఆర్ డబ్ల్యు ఎస్ ఇ.ఇ లీలాకృష్ణను ఆదేశించారు. రసాయినిక కాలుష్యం తగ్గే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సరైన అనుమతులు లేకుండా ఇసుక, గనుల తవ్వకాలపై దృష్టి సారించాలని మైన్స్ ఎడి జాన్ ను ఆదేశించారు. పర్యాటక సీజన్ ప్రారంభమైనందున ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పర్యాటక ప్రదేశాలలో వదిలేయకుండా పర్యాటకులకు అవగాహన కల్పించాలన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరూ భాద్యత వహించాలని సూచించారు. మెడికల్ వ్యర్థాలను ప్రత్యేక రీతిలో సైక్లింగ్ చేసి ఎటువంటి కాలుష్యం లేకుండా, హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య అధికారులను ఆదేశించారు. మెడికల్ వ్యర్థాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్న మరిడి, ఇవిబి సంస్థల ప్రతినిధులతో మాట్లాడిన కలెక్టర్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ వ్యర్థాలను నాలుగు కేటగిరీలలో సేకరించి వాటిని కాలుష్య నియంత్రణ మండలి మార్గ దర్శకాల ప్రకారం రి సైక్లింగ్ చేస్తున్నామని వారు వివరించారు. ఐతే సేకరణ స్థాయిలో సంబంధిత ఆసుపత్రుల సిబ్బంది ఆయా కేటగిరీల ప్రకారం వేరు చేయటం లేదని తద్వారా ఇబ్బందులు ఎదురవుతున్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. దానిపై స్పందించిన కలెక్టర్ ఆసుపత్రులు, లేబరేటరీల సిబ్బందికి తగు సూచనలు జారీ చేయాలని డిఎంహెచ్ఓ డా. జామల్ బాషాను ఆదేశించారు. ఆసుపత్రిలో చెత్త తరలించే ట్రాక్టర్ రాక ఆహార వ్యర్థాలు రోజుల తరబడి నిల్వ ఉండటం వల్ల ఇబ్బంది పడుతున్నామని డిసిహెచ్ డా.కృష్ణారావు కలెక్టర్ దృష్టికి ఆసుపత్రిలో ఆహార వ్యర్థాలు తొలగించటానికి ఒక ట్రాక్టర్ కేటాయించాలని డిపిఓ కొండల రావును కలెక్టర్ ఆదేశించారు. ఈ జూమ్ సమావేశంలో ఆయా శాఖల అధికారులు వారి వారి కార్యాలయాల నుండి పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు ఘన నివాళులు



పాడేరు అక్టోబర్ 31,ప్రభాతవార్త

భారత రత్న సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి వేడుకలను ఐటిడి ఏలో ఘనంగా నిర్వహించారు. వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో సాహసోపేతమైన పోరాటం ఆయనకు ఉక్కు మనిషి అనే బిరుదు తెచ్చిపెట్టిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలు విలీనానికి కృషి చేసారని అన్నారు. భారత దేశానికి డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని అందిస్తే రాజ్యాంగానికి సమర్దవంతంగా అమలు చేసి భారత ప్రధమ హెూంమంత్రిగా పటేల్ దేశానికి ఒక రూపం ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఎఎఓ కుమార్, ఐటిడి ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగ పోటీలలో శ్రీ రవి కాన్వెంట్ విద్యార్థుల ప్రతిభ



చోడవరం, అక్టోబరు 31, ప్రభాతవార్త

ఈనెల 29న ఆంధ్ర యూనివర్సిటీ యోగ విలేజ్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ నార్త్ కోస్టల్ డిస్ట్రిక్ట్స్ యోగ పోటీల్లో శ్రీ రవి కాన్వెంట్ స్కూలులో చదువుతున్న పందిరి వెన్నెల శ్రీ ప్రథమ స్థానం, వేపాడ పూర్ణచంద్రరావు ద్వితీయ స్థానం సాధించినట్లు రవి కాన్వెంట్ కరస్పాండెంట్ బంటు మురళి మంగళవారం తెలిపారు. ఈ విద్యార్థులకు ఆదాయ పన్నుల శాఖ కమిషనర్ శంకర్ పాండే మరియు ఆంధ్ర యూనివర్సిటీ యోగ విభాగం డైరెక్టర్ భాను కుమార్ చేతుల మీదుగా బహుమతులు తీసుకున్నట్లు తెలియజేస్తూ వచ్చే నెలలో నవంబర్‌లో పశ్చిమ బెంగాల్‌లో జరగబోయిన జాతీయస్థాయి యోగ పోటీల్లో పాల్గొంటారని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ విద్యార్థులను రవి కామెంట్ ఏవో బంటు శేఖర్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## కళ్ళేపల్లితో సమావేశమైన టిడిపి రాష్ట్ర మహిళా నేత అనిత...

### పార్టీలో చురుగ్గా పాల్గొనండి... గంటాతో మాట్లాడి ముందడుగు వేస్తా...



నక్కపల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు)తో సమావేశం అయ్యారు వేంపాడు శివారులో ఉన్న బాబ్జి రాజు వ్యవసాయ క్షేత్రంలో సోమవారం ఆమె బాబ్జి రాజుతో మాట్లాడారు. బాబ్జి రాజు సంవత్సర కాలం నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ మహిళ నేత అనిత నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు ఘంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసినదే..! అప్పట్నుంచి బాబ్జి రాజు గంటాతో కలిసి టిడిపి కార్యక్రమాల్లో పాల్గొంటూ పాయకరావుపేట నియోజకవర్గంలో అనిత ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలను బహిష్కరిస్తూ ముందుకు సాగారు ఆ నేపథ్యంలో అనితకు బాబ్జి రాజుకు మధ్య రాజకీయ దూరం పెరుగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పలుమార్లు అనిత బాబ్జి రాజు తో కలిసి చర్చించి పార్టీలో అందరితో కలిసి పనిచేసేటట్లు సిద్ధమైన సందర్భాలు ఉన్నప్పటికీ వేంపాడు గ్రామంలో రాజకీయ పరిణామాలు మండలంలో ఉన్న పరిస్థితులు మరింతగా దూరాన్ని పెంచింది మండల స్థాయి నాయకత్వం బాబ్జి రాజును దూరం చేసుకోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర మహిళా నేత అనిత బాబ్జి రాజును ఒకటి చేయా లనే ఉద్దేశంతో పలుమార్లు ప్రయత్నాలు చేశారు. ఈ ప్రయత్నాలు నేపథ్యంలో బాబ్జి రాజును అనిత వదులుకోకూడదనే ఉద్దేశంతో స్థానిక పార్టీ నాయకులతో మండల పార్టీ నాయకులతో చర్చించి బాబ్జి రాజు ఇంటికి వెళ్లి కలసి ఇరువురు మధ్య ఉన్న దూరం విషయమై మాట్లాడారు .పార్టీలో కార్యక్రమాల్లో మీలాంటి సీనియర్ నాయకులు ఉండాలని ఆమె బాబ్జి రాజుకు సూచించారు. ఇన్ని రోజులు ఎందుకు పార్టీకి దూరం చేశారంటూ అనితను ప్రశ్నించారు. అదే సమయంలో పార్టీ నాయకులు కురం దాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, సిహెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు (పెంకుల రాజు), గోసల చినతాతరావు, శ్రీకాంత్, వెలగ శ్రీను, గింజల లక్ష్మణరావు, అయినంపూడి అప్పలరాజులతో సహా పలువురు పార్టీ నాయకులు బాబ్జి రాజుతో సమావేశం అయ్యారు. గత పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా పార్టీని అనితమ్మను దృష్టిలో ఉంచుకొని సహకరించాలని కోరారు. నాకు ఎవరి మీద దేషం లేదని పార్టీ అంటే ఇష్టమని కానీ పార్టీకి మీరు దూరంగా ఉంచిన అన్నాలు అన్ని విధాలుగా ఆదరించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుతో చర్చించి పార్టీ కార్యక్రమాల్లో అనితమ్మతో కలిసి పని చేసేందుకు వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని భాగ్యరాజు చెప్పారు. గంటా శ్రీనివాసరావుతో తను కూడా మాట్లాడుతానని అందరం కలిసి ఒక నిర్ణయం మేరకు ముందడుగు వేద్దామని అని చెప్పడంతో బాబ్జి రాజు సంతోషం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల్లో బాబ్జి రాజు యధావిధిగా కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు తెలిసింది!

## బోట్లు తయారు చేసే ప్రక్రియను నిలుపుదల చేయండి : తహాశీల్దార్‌కు వినతి



నక్కపల్లి, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలోని చిన్న తీనార్ల గ్రామంలో చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగించే విధంగా తయారు చేస్తున్న బోట్లు తయారీని నిలుపుదల చేయాలని సర్పంచ్ ఎరుపల్లి ముసలయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో తాసిల్దార్ అంబేద్కర్‌కు సోమవారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు. బొంది కొర్లయ్య ముడి రమణమ్మలు తహశీల్దారుకు గ్రామానికి చెందిన వారు పూర్వం నుంచి గ్రామంలో ప్రశాంతంగా జీవిస్తున్నామని, మేము నివసించే ఇళ్ల మధ్యన బోట్లు తయారు చేసే పరిశ్రమను గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తయారు చేస్తున్నాడని, దాని వల్ల ఇబ్బంది పడుతున్నామని దుర్వాసన దుమ్ము రేగడం వల్ల ఆరోగ్యాలు పాడవుతున్నాయని తక్షణమే దాన్ని నిలుపుదల చేయాలని కోరారు. తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసిన వారిలో ముడి రాజు, చిట్టమ్మ, మసేనమ్మ, బొందు సత్య, కారే ఆశమా, కొండమ్మ తదితరులు విన్నవించుకున్నారు. విచారణ చేసి న్యాయం చేస్తానని తహశీల్దార్ హామీ ఇచ్చారు



సంఘ సేవకులు నక్కపల్లికి చెందిన నవర నూకరాజు శర్మను కామాక్షమ్మ దేవాలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆ సంఘ సభ్యులు సత్కరించిన దృశ్యం -నక్కపల్లి, ప్రభాతవార్త

## ఉచిత చాట్ జిపిటి వెబినార్‌ను సద్వినియోగం చేసుకోవాలి

7వ పేజీ తరువాయి..

పాల్గొనాలని తెలిపారు. అనంతరం ప్రొఫెసర్ జివిఎస్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ రంగంలో అగ్రగామి సంస్థగా పేరొందిన మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ నిర్వహిస్తున్న ఆన్లైన్ వెబినార్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు వెబినార్లో పాల్గొనే వారు అక్టోబర్ 31నుంచి నవంబర్ 4 సాయంత్రం 5.30 లోపు హెచ్‌టిటిపిఎస్:// డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. మిలీనియమ్‌సాఫ్ట్వేర్‌సొల్.కమ్ వెబ్ సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్ సెంట్రల్ మేనేజర్ పి రవికుమార్ వెల్లడించారు. ఉచితంగా నిర్వహించే వెబినార్‌కి ముఖ్య అతిథిగా గీతం యూనివర్సిటీ నుంచి సిఎస్ ఈ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర శిరీష రోడ్డా, స్పీకర్‌గా మలిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ట్రైనీ అనలిస్ట్ అనురాధ విన్నకోట హాజరవుతారన్నారు. ఇతర వివరాలకు 9248753099, 9154084157 నంబర్లలో సంప్రదించాలని రవికుమార్ కోరారు. ఈకార్యక్రమంలో ఎడ్యుకేషనల్ కౌన్సిలర్ ప్రవళిక, బిడిఈ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి బెయిల్ రావడం ఆనందదాయకం

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చంద్రబాబుకి బెయిల్ రావడం ఆనందదాయమని టిడిపి, జనసేన నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జనసేన సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈసమావేశం అనంతరం విలేకరుల సమావేశం జరిగింది. ఈసమావేశం అనంతరం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబును అత్యంత అన్యాయంగా అరెస్ట్ చేశారు. చంద్రబాబు ను అత్యంత అన్యాయంగా అరెస్ట్ చేశారు. చంద్రబాబు బయటికి వస్తే వైసీపీ నాయకులకు భవిష్యత్తు లేదని భయపడుతున్నారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. కేవలం రాజకీయ కక్షతోనే చంద్రబాబునాయుడు ను అరెస్ట్ చేశారు. తెలుగు ప్రజలందరు స్పందించారని చెప్పారు. రాజమండ్రి వెళ్ళి చంద్రబాబుకు స్వాగతం పలుకుతాము చివరికి న్యాయమే గెలిచిందన్నారు. పరిశీలకులు నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేసి 53రోజులపాటు జైల్లో పెట్టారు. మధ్యంతర బయెల్ రావడంతో తెలుగు ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ప్రతిపక్ష నాయకులను జైల్లో ఉంచి ఎన్నికలకు వెళ్లాలనేది జగన్ ఉద్దేశ్యం స్కిల్ లోస్కామ్ లేకుండా అక్రమ కేసు పెట్టారు ఫైబర్ గ్రిడ్ విషయంలో కూడా అక్రమ కేసు పెట్టారు. అని అన్నారు. కల్తీ నాసిరకం జగన్ బ్రాండ్స్ అమ్మి 30వేల మంది చావుకు జగన్ కారణమయ్యాడు ఇసుక, భూమిని దోపిడీ చేశాడు అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అక్రమ కేసులు టీడీపీ జనసేన కూటమి విజయం ఖాయం అని అన్నారు. జనసేన పరిశీలకురాలు పడాల అరుణ మాట్లాడుతూ చంద్రబాబుకి బయెఇల్ రావడం ఆనందంగా ఉంది రాష్ట్రంలో జగణాసుర పాలన కొనసాగుతుంది రెండు పార్టీల కలయికతో జగన్ ఓడిపోవడం ఖాయం ఆ విషయం వైసీపీ వాళ్ళందరికీ తెలుసు అని అన్నారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ జగన్ బంధువులతో కల్తీ మద్యం తయారు చేస్తున్నారు. మధ్యంతర బయెల్ జగన్‌కి చెంపపెట్టు ఇక వరుస పరాజయాలకు జగన్ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. మాకు న్యాయస్థానంపై అపార నమ్మకం ఉంది చంద్రబాబుకు కోర్టులంటే గౌరవం కుయుక్తి దొంగ కేసులు పెట్టినా న్యాయదేవత చంద్రబాబు వైపే వుంది న్యాయదేవత చంద్రబాబు వైపే ఉంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఐ ఎ ఎస్ ఐ పి యస్‌లు జైలుకి వెళ్లేదుంకు సిద్ధంగా వుండండి అన్నారు. ఇసుక దోపిడీ భూ కుంభకోణాలకు మంత్రులు కూడా రెడీ గా ఉండండి అని చెప్పారు. ఓ స్పెషల్ కోర్టు ను ఏర్పాటు చేయించి జగన్ అండ్ కో ని జైలుకు పంపిస్తాం అని అన్నారు. చంద్రబాబు పవన్‌కళ్యాణ్ కూటమి విజయం ఖాయం అని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పిఎసి సభ్యుడు కోన తాతారావు మాట్లాడుతూ చంచలగూడ జైలుకు సీబీఐ కి జగన్ దత్తపుత్రుడు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయమే గెలుస్తుందనడానికి చంద్రబాబుకు బెయిల్ ఉదాహరణ అని చెప్పారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగజదీశ్వరరావు శాసనసభ్యుల వెలగపూడి రామకృష్ణ బాబు పీజీవీఆర్ నాయుడు, దువ్వారపు రామారావు, పప్పల చలపతిరావు, జనసేన పంచకర్ల రమేస్‌బాబు, కోన తాతారావు, టి శివశంకర్, సుందరపు విజయ్‌కుమార్, పసుపులేటి ఉషా కిరణ్, పీవీసన్ రాజు పరుచూరి భాస్కరరావు, గెద్దం బుజ్జి వసంతలక్ష్మీ, కందుల నాగరాజు , గోవింద్‌రెడ్డి, మాజీ మంత్రివి మణికుమారి, గవిరెడ్డి రామానాయడు కెఎస్ ఎన్ఎస్ రాజు పీలా గోవిందసత్యనారాయణ, గిడ్డి ఈశ్వరి నియోజకవర్గం ఇన్చార్జిలు కోరాడ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ బీమా .. పేదలకు వరం

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 90వ వార్డు గవర వీధి ప్రాంతానికి చెందిన మజ్జి మధుసూధన్ (45) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయనకు వైయస్సార్ బీమా కింద లక్ష రూపాయలు మంజూరు అవ్వగా తక్షణ సాయం కింద మంగళవారం పదివేల రూపాయలను వైసిపి పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని తన క్యాంపు కార్యాలయంలో మృతుని తమ్ముడు మజ్జి జనార్ధనకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పధకాలు అమలు విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజీ పడేదే లేదని అన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పధకాలు అందుతాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పథకం ప్రజలకు వరమన్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పధకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో 90వ వార్డు అధ్యక్షులు నమ్మి శ్రీను ఇన్చార్జ్ చుక్కా ప్రసాదరెడ్డి, అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

## 5 వరకు దేశ వ్యాప్తంగా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త:

ఈ సంవత్సరం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ దేశవ్యాప్తంగా అక్టోబర్ 30 నుంచి నవంబర్ 5 2023వరకు అవినీతికి నో చెప్పండి దేశానికి కట్టుబడి, సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టిన రోజు (అక్టోబర్ 31) వచ్చే వారంలో ప్రతి సంవత్సరం విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ గా పాటిస్తారు. పౌరుల మధ్య సమగ్రతను పెంపొందించడానికి , విజిలెన్స్ అవగాహన వ్యాప్తి చేయడానికి ఇది ఒక సాధనంగా జరుపుకుంటారు. విజిలెన్స్ అవేర్‌నెట్ వీక్-2023 వరకు పాటించిన సందర్భంగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ రీజనల్ ఆఫీస్ విజయవాడ మంగళవారం 31వ తారీఖు ఉదయం 9.45 నుంచి 10.15వరకు బెంజ్‌లో మానవ హారాన్ని నిర్వహించింది. సర్కిల్ రోడ్డులో పక్కన నిలబడి ప్లకార్డులు బ్యానర్లు ప్రదర్శిస్తూ కార్యక్రమానికి సంబందించిన నినాదాలు చేశారు. ముఖ్య అతిధులుగా సుబోధ్‌కుమార్, ఐఓబి విజయవాడ ప్రాంతీయ మేనేజర్ ,ఏజీఎం వి శ్రీకాంత్, ఏజీఎం నవీన్ కుమార్ చౌదరి లు పాల్గొన్న బ్యాంక్ అధికారులు బెంజ్ సర్కిల్ రోడ్డు చుట్టూ ప్రతిష్టత్మకంగా విజిలెన్స్ వాక్ నిర్వహించారు. ఐఓబి రీజనల్ ఆఫీస్ ,ఐఓబి రింగ్ రోడ్ బ్రాంచ్ నుంచి దాదాపు 50మంది అధికారులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కాంలో ఏ3గా చంద్రబాబు

7వ పేజీ తరువాయి..

ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తుందని, బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు ముఖ్య మంత్రి భరోసా కల్పించాలన్నారు. అలాగే రైలు ప్రమాదం కారణంగా వైకల్యం ఏర్పడి ఉపాధి పొందలేని వారికి రూ.5 లక్షలు, శాశ్వత వైకల్యం పొందిన వారికి రూ.10 లక్షలు పరిహారం ప్రకటించారు.

**రైలు ప్రమాదాలు అరికట్టేందుకు రైల్వే మంత్రిత్వశాఖ తక్షణ చర్యలు చేపట్టాలి**

ఇటీవల జరుగుతున్న రైలు ప్రమాదాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని, రైలు ప్రాదాలకుమానవ తప్పిందం లేదా సాంకేతికలోపం కారణమైనప్పటికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని , రైల్వే మంత్రిత్వ శాఖ ఈ అంశాన్ని సీరియస్‌గా పరిగణించి తక్షణమే రైలు ప్రమాదాలు అరికట్టే , పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేసారు. రైల్వేకు ప్రయాణికుల భద్రత అత్యత ప్రాధాన్యం కావాలని, ప్రతి ప్రయాణికుడి సురక్షిత ప్రయాణం రైల్వే మంత్రిత్వశాఖ బాధ్యత అన్నారు.

## నేడు వైయస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీకి సర్వం సిద్ధం

7వ పేజీ తరువాయి..

అందజేస్తారని అన్నారు. ఇందుకోసం 2.66లక్షల మంది వాలంటీర్లు సిద్ధంగా వున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు పెన్షన్ అందజేసే సందర్భంలో గుర్తింపు కోసం ఆధార్ నిర్ధారిత బయోమెట్రిక్ ఐరిస్ ముఖ ప్రమాణీకరణ విధానాలను అమలు చేస్తున్నామని అలాగే ఆర్‌బిఐఎస్ విధానంను కూడా అందుబాటులోకి తీసకువచ్చామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్కరికీ పెన్షన్ అందలేదనే ఫిర్యాదు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పెన్షన్ మొత్తాలను ఐదు రోజుల్లో నూరుశాతం పంపిణీ పూర్తి అయ్యేలా వాలంటీర్లును ఆదేశించామని అన్నారు. పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో 15వేల మంది వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీలు భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26జిల్లాల డిఆర్‌డిఎ కార్యాలయంల్లో ని కాల్ సెంటర్ల ద్వారా పెన్షన్ పంపిణీని పర్యవేక్షిస్తామని తెలిపారు.

## బైపాస్ రోడ్డు వద్ద భువనేశ్వరికి ఘన స్వాగతం

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నారా చంద్దబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అనకాపల్లి మీద నుంచి రాజమండ్రి వెళుతుండగా బైపాస్ రోడ్డు నూకాంబిక ఆర్చ్ వద్ద అనకాపల్లి, పెందుర్తి, ఎలమంచిలి, నియోజకవరం నాయకలు పీలా గోవింద్ సత్యనారాయణ, బండారు సత్యనారాయణమూర్తి, బుద్ధ నాగజగదీష్,మల్ల సురేంద్ర, నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలుకుతూ నారా భువనేశ్వరి కి నూకాంబిక అమ్మవారు గురించి వివరిస్తూ చంద్రబాబునాయుడు గురించి అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవాలయంలో అనేకసార్లు ప్రత్యేక పూజలు నిర్వహించామని నూకాంబిక అమ్మవారిని దర్శించుకోమనికోరగా సెక్యూరిటీ కారణాల వల్ల బైపాస్ రోడ్డు దగ్గరకు వచ్చి ఆర్చ్ దగ్గర నారా భువనేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం రాజమండ్రి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## వరహాపురంలో పశు విజ్ఞాన బడి

మాడుగుల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చీడికాడ మండలం వరహాపురం గ్రామంలో మంగళవారం చీడికాడ పశు వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి ఆధ్వర్యంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాడుగుల ఏరియా పశు వైద్య సహాయ సంచాలకులు డా.చిట్టి నాయుడు ఆకస్మికంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో 130 పశువులకు వైద్య సేవలు అందించారు. అందులో 35 గర్భ కోశ వ్యాధులకు సంబందించి, 65 పశువులకు సాదారణ చికిత్స, 30 దూడ లకు నట్టల నివారణ మందులు అందించి నట్లు, 70 మంది పాడి రైతులకు లబ్ధి చేకూరినట్లు చీడికాడ పశు వైద్యాధికారి తెలియజేశారు. గ్రామం లోని పశువులకు మాడుగులలోని నియోజక వర్గ స్థాయి లేబోరేటరీ సిబ్బంది సహకారంతో రక్త, పేడ పరీక్షలు నిర్వహించారు. పాడి రైతులకు శీతాకాలంలో పశువుల సంరక్షణ, దూడపెయ్యలలో మరణాలు నివారణ, 75 శాతం సబ్సిడీపై కాకి జొన్న, అలసంద గడ్డి విత్తనాల లభ్యత, 500 రూపాయలకి లింగ నిర్ధారిత వీర్యం, డా.వై యస్ ఆర్ సంచార పశు ఆరోగ్య సేవల గురించి పాడి రైతులందరికీ అవగాహన కల్పించారు. పాడి పశువులు తీవ్ర అనారోగ్యానికి గురైనపుడు టోల్ ఫ్రీ నెంబర్ 1962 కి ఫోన్ చేసిన వెంటనే పశువుల అంబులెన్స్ పశువు ఉన్న ప్రాంతానికి వెళ్ళి వైద్య సేవలు అందించే సౌకర్యాన్ని పాడి రైతులందరు వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లవెల్లి రాజబాబు, డా.గణేష్, డా.రాఘవమ్మ, డా.శైలేంద్ర, అంబులెన్స్ సిబ్బంది, లాబ్ టెక్నీషియన్ కుమారి, కిషోర్, పశు వైద్య సహాయకులు శేషు, రాజేష్, అప్పలనాయుడు, దేముడు నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాబు బెయిలుపై వాడవాడల దేశం శ్రేణులు సంబరాలు

మాడుగుల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిలు మంజూరు చేసిన సందర్భంగా నిజం గెలుస్తుంది న్యాయం గెలుస్తుంది ధర్మం గెలుస్తుంది అనే విధానాలను నమ్మినటువంటి చంద్రబాబునాయుడు నమ్మిన సిద్ధాంతం నిజమైందని మాదిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం పలు గ్రామాల్లో దేశం శ్రేణులు సంబరాలు ఈ సందర్భంగా బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. బాబు తప్పు చేయరు తప్పు చేయనివ్వరు ఆయన విధానం ఒక్కటే నా రాష్ట్రం నా ప్రజలు అభివృద్ధి అనే విధానమే ఆయన జెండా తాత్కాలికంగా జైలు గోడల మధ్య పెట్టిన ఇది ఎంతో కాలం శాశ్వతం కాదు అని నిరూపణ జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా శాశ్వత పరిష్కారం జరుగుతుంది అనేది అందరి నమ్మకం అది ప్రజా దీవెన. ఇప్పటికైనా వైయస్సార్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని తప్పుడు కేసులు పెట్టకుండా అన్యాయంగా అక్రమంగా ఏ ఒక్కరిని ఇబ్బందులు కలిగించకుండా వ్యవస్థల్ని మేనేజ్మెంట్ చేయకుండా నడుచుకుంటే కనీసం మీ పార్టీ భవిష్యత్తు అయినా ఉంటుంది లేకపోతే ఆంధ్ర రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ఇది ప్రజల మనసుల నుంచి న్యాయస్థానాల మనుషులకి అందించినటువంటి విజయం వారిద్వారా జరిగిన తీర్పు అన్నారు. అందుచే వైయస్సార్ పార్టీకి నూకల చెల్లె రోజులు దగ్గరలోనే ఉన్నాయి. రానున్నది రామరాజ్యం చంద్రన్న రాజ్యం న్యాయమైన రాజ్యం...... చంద్రబాబు నాయుడు అరెస్టు నుంచి 53 రోజులుగా ప్రతి ఒక్కరూ మానసికంగా శారీరకంగా భౌతికంగా సామాజికంగా చైతన్యం తీసుకొచ్చి సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, ప్రధాని కార్యదర్శి ఉండూరు దేవుడు బాబు, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, గొల్లవెల్లి శ్రీరామ్మూర్తి, పెంటకోట జగన్నాథరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ సేవా పథకము ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం

చోడవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఒకటి రెండు మూడు యూనిట్ల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ సమైక్యత దినోత్సవాన్ని సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాధాకృష్ణ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని అక్టోబర్ 31న కేంద్ర ప్రభుత్వం 2014న జాతీయ ఏక్తా దివాస్ ప్రకటించారని జాతీయ యువత ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థి వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని చరిత్రని ఒక్కసారైనా చదవాలని విద్యార్థులకు సూచించారు. సీనియర్ అద్యాపకులు జి సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్య అనంతరం 185 పైగా ఉన్న సంస్థానాలను భారతదేశంలో కల్పించడంలో పటేల్ ఉక్కు సంకల్పం గొప్పదని అందుకే ఉక్కుమనిషి అనే పేరు సార్థకమైనదని తెలిపారు. మాట్లాడుతూ దేశం సామెతగా ఉన్నప్పుడే ఇతర దేశాలకు భయం కలుగుతుందని పటేల్ సార్థకత చేశారని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

## సామాజిక సాధికార యాత్రకు చురుకుగా ఏర్పాట్లు

మాడుగుల, అక్టోబరు 31, ప్రభాతవార్త

నవంబర్ రెండవ తేదీన మాడుగుల ఘాటి రోడ్డు జంక్షన్లో నిర్వహించనున్న సామాజిక సాధికార యాత్రకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మంత్రి బూడి ముత్యాల నాయుడు ఎప్పటికప్పుడు సభ స్తలిని సందర్శించి ఏర్పాట్లు పరిశీలిస్తూ మండల నాయకులకు సూచనలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం కూడా ఆయన సభాస్థలిని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి రానున్న రోజుల్లో మరింత చేదోడికి ఉండే విధంగా సహకారం అందించాలని ప్రజలను కోరుతూ వారందరినీ కార్యక్రమం ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామధర్మజ, మండల పార్టీ అధ్యక్షుడు టివి రాజారాం, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఎస్ కొండలరావు, పార్టీ నాయకులు బి శ్రీనివాసరావు, ఎస్ గంగాధర్, కే శ్రీరామ్ మూర్తి, ఎస్ జగ్గారావు, కే శ్రీధర్, కరణం రాము తదితరులు పాల్గొన్నారు

## కేఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో చోడవరంలో దేశం శ్రేణులు సంబరాలు

చోడవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిలు మంజూరు చేసిన సందర్భంగా నిజం గెలుస్తుంది న్యాయం గెలుస్తుంది ధర్మం గెలుస్తుంది అనే విధానాలను నమ్మినటువంటి చంద్రబాబునాయుడు నమ్మిన సిద్ధాంతం నిజమైందని మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎంఎస్ రాజు అన్నారు. మంగళవారం చోడవరంలో దేశం శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. ఈ సందర్భంగా శివాలయం ప్రాంతంలో మాజీ ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. బాబు తప్పు చేయరు తప్పు చేయనివ్వరు ఆయన విధానం ఒక్కటే నా రాష్ట్రం నా ప్రజలు అభివృద్ధి అనే విధానమే ఆయన జెండా తాత్కాలికంగా జైలు గోడల మధ్య పెట్టిన ఇది ఎంతో కాలం శాశ్వతం కాదు అని నిరూపణ జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా శాశ్వత పరిష్కారం జరుగుతుంది అనేది అందరి నమ్మకం అది ప్రజా దీవెన. ఇప్పటికైనా వైయస్సార్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని తప్పుడు కేసులు పెట్టకుండా అన్యాయంగా అక్రమంగా ఏ ఒక్కరిని ఇబ్బందులు కలిగించకుండా వ్యవస్థల్ని మేనేజ్మెంట్ చేయకుండా నడుచుకుంటే కనీసం మీ పార్టీ భవిష్యత్తు అయినా ఉంటుంది లేకపోతే ఆంధ్ర రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందన్నారు. ఇది ప్రజల మనసుల నుంచి న్యాయస్థానాల మనుషులకి అందించినటువంటి విజయం వారిద్వారా జరిగిన తీర్పు అన్నారు. అందుచే వైయస్సార్ పార్టీకి నూకల చెల్లె రోజులు దగ్గరలోనే ఉన్నాయి. రానున్నది రామరాజ్యం చంద్రన్న రాజ్యం న్యాయమైన రాజ్యం...... చంద్రబాబు నాయుడు గారి అరెస్టు నుంచి 53 రోజులు గా ప్రతి ఒక్కరూ మానసికంగా శారీరకంగా భౌతికంగా సామాజికంగా చైతన్యం తీసుకొచ్చి సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ బత్తుల తాతయ్య బాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ వెంకట సత్యనారాయణ (పెదబాబు), చోడవరం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మజ్జి గౌరీ శంకర్, పెదపూడి కోటేశ్వరరావు, బాలి బోయిన దేవుళ్ళు, పట్నాల సంతోష్, దారా నూకరాజు, వరప్రసాద్, జోగి నాయుడు, పొట్నూరు అప్పలరాజు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## సివిల్స్ ఉచిత శిక్షణకు 65 మంది ఎంపిక: ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్

పాడేరు అక్టోబర్ 31,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఏ ఆధ్వర్యంలో ప్రాజెక్టు లక్ష్య పేరుతో గిరిజన యువతకు అందిస్తున్న సివిల్స్ ఉచిత శిక్షణకు 65 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని పాడేరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో సివిల్స్ ఉచిత శిక్షణ ఫలితాలను వెల్లడించారు. ఈ సందర్భంగా పీ ఓ అభిషేక్ మాట్లాడుతూ 156 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ నెల 29 ,30 తేదీల నిర్వహించిన ఇంటర్వ్యూకు 150 మంది హాజరయ్యారని చెప్పారు. రెండవ దశ రాత పరీక్ష 100 మార్కులు, ఇంటర్వ్యూ 50 మార్కులకు నిర్వహించామన్నారు. రెండింటికి కలిసి 70 మార్కులు కటాఫ్ మార్కులు పెట్టామని అయన చెప్పారు. 70 మార్కులు సాధించిన అభ్యర్థులను శిక్షణకు ఎంపిక చేసామని చెప్పారు. నవంబరు 1 వతేదీ నుండి విశాఖపట్నం యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఆరు నుండి తొమ్మిది నెలలు శిక్షణ అందిస్తామన్నారు. గిరిజన యువతీ, యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ అందిస్తామన్నారు. పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఎటిడబ్ల్యూఓ ఎల్.రజని తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణను అడ్డుకునే ప్రయత్నాలు మానుకోవాలి

### నర్సీపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ

నర్సీపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణను టిడిపి పార్టీ అడ్డుకునే ప్రయత్నాలు మానుకోవాలని నర్సీపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడులు అన్నారు. మంగళవారం నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నో ఏళ్ళుగా నర్సీపట్నం ప్రజలు మెయిన్ రోడ్ విస్తరణ కోరుకుంటున్నారని, దీంతో ఎమ్మెల్యే గణేష్ రోడ్డు విస్తరణ పనులు చేస్తుంటే కోర్టులో కేసులు వేయించడం, రోడ్డు విస్తరణకు ఆటంకంగా ఉన్న గుడిలో కొంత భాగాన్ని తొలగించాల్సి వచ్చిన అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. అదనంగా చేపట్టే పనులకు మున్సిపాలిటీ నిధులు వినియోగించుకోవచ్చని గతంలోనే పాలకవర్గం తీర్మానించడం జరిగిందన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా గుర్తించాలి

పాడేరు,అక్టోబర్31,ప్రభాతవార్త

కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను ఆశాలుగా గుర్తించాలని ఐటీడీఏకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందర్రావు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను, ఆశాలుగా గుర్తించాలని, గతంలో ఇచ్చిన హామీ అమలు చేయాలని, ఏదైతే కొత్తగా ఇచ్చిన నోటిఫికేషన్‌లో కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేయాలని, గతంలో అధికారులకు ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు విన్నవించుకున్నప్పటికీ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ లను ఆశలుగా గుర్తించడానికి ప్రభుత్వ అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని చర్యలు చేపట్టకపోవడం దారుణం అన్నారు. గతంలో అధికారులకు కలిసినప్పుడు కొత్తగా వచ్చిన నోటిఫికేషన్ లో గత ఏడు సంవత్సరాల నుంచి వారికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పి నోటిఫికేషన్‌లో కేవలం 55 ఖాళీలు వరకు మాత్రమే చూపించడం జరిగినది. 36ల పరిధిలో సుమారుగా 750 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా మారుమూల గ్రామాలలో పని చేస్తున్నారు. వీళ్లకు సమాన పనికి సమాన వేతన ఇవ్వకపోగా, యూనిఫామ్, సెల్ ఫోన్, తదితర ఇతర రాయితీలు ఇవ్వకపోవడంతో, తమ సొంత ఖర్చుతో సెల్ ఫోను, సొంత ఖర్చుతో యూనిఫామ్ కొనుక్కొని పి హెచ్ సి పరిధిలో జరుగుతున్నటువంటి వివిధ కార్యక్రమాల్లో ఆశాలతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ వేతనంలో 6000 రూపాయలు వ్యత్యాసం ఉన్నాయి అన్నారు. కావున ఆశాలుగా అయిన గుర్తించండి లేదా 10 వేళ్ళు రూపాయిలు అయిన చెల్లించండి అని అన్నారు. లేని పక్షన నవంబర్ చివరి వారంలో ఐటీడీఏ ముందు సమస్య పరిష్కరం అయింతవరకు దీక్ష చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మంగమ్మ, బేబీ రాణి,కొండమ్మ, రాజీ,సుందరమ్మ, సీత,దలిమ్మ, రాధమ్మ,బీమాలమ్మ, వివిధల నుండి కార్మికులు పాల్గొన్నారు.

## పాడేరు ఆర్టీసి ఖాళీగా ఉన్న స్థలం టెండర్‌ను రద్దు చేయండి

### ఆదివాసీ చిరువ్యాపారుల సంఘం డిమాండ్

పాడేరు,అక్టోబర్31,ప్రభాతవార్త

పాడేరు ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి యాజమాన్యం జారీ చేసిన టెండర్లను తక్షణమే రద్దు చేసి అక్రమంగా నిర్మిస్తున్న పనులను నిలుపుదల చేయాలని ఆదివాసీ చిరువ్యాపారుల సంఘం కన్వీనర్ ఎల్.లింగమూర్తి, ఉబ్బెటి మాణిక్యం, టి.వాసుదేముడు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశారు. పాడేరు, అరకువేలి, చింతపల్లితో పాటు అల్లురిజిల్లా జిల్లాలో 1/70 చట్టానికి విరుద్ధంగా ఆర్టీసి యాజమాన్యం టెండర్లు నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. యామాన్యం టెండర్లు పిలవడంపై తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజా ప్రయోజనులు కోసం ఆర్టీసి గిరిజన ప్రాంతంలో స్థలం కేటాయిస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాప్రయోజన స్థలంపై వ్యపారం చేయడానికి లీజుకు ఇవ్వడం దారుణం ఆదివాసీ చిరువ్యాపారుల సంఘం కన్వీనర్ ఎల్.లింగమూర్తి, ఉబ్బెటి మాణిక్యం, టి.వాసుదేముడు ఆరోపించారు. ఆర్టీసి యాజమాన్యం చర్యలను గిరిజన ప్రాంత ప్రజా సంఘాలు తీవ్రంగా వ్యిరేకిస్తున్నాయన్నారు. పాడేరు ఆర్టీసి ఖాళీ స్థలంలో అక్రమ నిర్మాణాలను ఆర్టీసి యాజమాన్యం ప్రోత్సాయించడం గిరిజన హక్కుల చట్టాలను దాడి చేయడం లేదా నిర్వీర్యం చేయడం కోసం రాత్ర ప్రభుత్వం ఆర్టీసి యాజమాన్యాన్ని ఉసుగొలుపు తుందన్నారు. తక్షణమే అక్రమ నిర్మాణ పనులను ఆపకపోతే అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ ప్రదేశంలో ఆదివాసీ చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి పాడేరు పట్టణ పరిసర రోడ్డుకు ఇరువైపులా తొలగించిన చిరు వ్యాపార దుకాణదారులు ఐటీడిఏ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఇవ్వాలని ఆదివాసీ చిరువ్యాపారుల సంఘం కన్వీనర్ ఎల్.లింగమూర్తి,ఉబ్బెటి మాణిక్యం, టి.వాసుదేముడు డిమాండ్ చేశారు.

## రసాబాసాగా మున్సిపల్ కౌన్సిలర్ సమావేశం

నర్సీపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా జరిగింది. నర్సీపట్నం. ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా మెయిన్ రోడ్డులో ఉన్న బాలికల హాస్టల్, ఆర్డీవో కార్యాలయాల ప్రహరీ గోడలు తొలగించాల్సి వచ్చింది. అయితే రోడ్డు విస్తరణకు కేటాయించిన నిధులు కాకుండా మున్సిపాలిటీ సాధారణ నిధులు నుంచి ప్రహరీ గోడలు పునర్నిర్మించడానికి కేటాయించడం పట్ల టిడిపి కౌన్సిలర్ పద్మావతి తీవ్రంగా తప్పుబట్టారు. దీనికి నిరసనగా టిడిపి వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించారు. వాకర్ చేసి వెళ్లిపోతున్న టిడిపి కౌన్సిలర్లపై మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు సిగ్గుపడాలంటూ వ్యాఖ్యలు చేయడంతో కౌన్సిలర్ పద్మావతి, మరో టిడిపి కౌన్సిలర్ మధు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనక్కి వచ్చారు. ఈ సమయంలో టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర స్థాయిలో వివాదం జరిగింది. ఆ తర్వాత జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ మున్సిపాలిటీ సాధారణ నిధులు మౌలిక వసతులుకు ఉ పయోగించకుండా, ప్రహరీ గోడల కట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఈదశలో జనసేన కౌన్సిలర్ సౌజన్యకు మున్సిపల్ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మీకి మధ్య వివాదం జరిగింది. అనంతరం టిడిపి, జనసేన కౌన్సిలర్లు సమావేశాన్ని వాకౌట్ చేసి వెళ్లిపోయారు.

## ఘనంగా జాతీయ సమైఖ్యత దినోత్సవం

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ (టిసిఆర్ అండ్ టిఎం), గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో రుషికొండ నందు జాతీయ సమైఖ్యత దినోత్స వమును ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిజీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ పాల్గొని శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 3కె రన్ ప్రారంభించారు. జి.చిన్నబాబు ఎక్టిక్యూటివ్ డైరెక్టర్ ముఖ్య అతిథిని ఆహ్వానించి టిసిఆర్ అండ్ టీమ్ సిబ్బందిని పరిచయం చేశారు. అనంతరం టిసిఆర్ అండ టీమ్ కార్యాలయ వార్షిక కార్యక్ర మాలు , ప్రగతిని వివరించారు కమిషనర్ టిసిఆర్ అండ్ టీఎం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. టిసిఆర్ అండ్ టిఎం లైబ్రరీ , మ్యూజియం ను సందర్శించారు. కార్యక్రమంలో టిసిఆర్ అండ్ టీఎం , గిరిజన సంక్షేమ శాఖ అధికారులు జివిఎంసీ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ గురుకులు ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గాయిత్రి విద్యా పరిషత్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఎన్‌సిసి అండ్ ఎన్ఎస్ఎస్) పోలీసు శాఖ పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ మంజూరుపై హర్షం

విశాఖపట్నం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం రాజమండ్రి జైలు నుంచి విడుదలైన సందర్భంగా రాజమండ్రి లో మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఉమ్మడి విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తూర్పు నియోజకవర్గం ఎమ్మెలేయ వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్యే గణబాబు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్‌రావు, ఆళ్ల శ్రీనువాసు ఇతర నాయకులతో స్వీట్లు పంచకుని ఈ సందర్భంగా చంద్రబాబు విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఒకరికి ఒకరు శుభాభినందనలు తెలుపుకున్నారు.

## జగనన్న కాలనీలు వేగవంతం చేయాలి

7వ పేజీ తరువాయి..

ఉంటే ఈ వారాంతానికి పూర్తి చేయాలన్నారు. జగన్నాధపురం పాపయ్యపాలెం లలో లబ్దిదారులను పిలిపించి ఐరిస్ త్వరితంగా పూర్తి చేయాలన్నారు. పద్మనాభం మండలం తునివలస దగ్గర బోరు లేక పని జరగకపోవడంతో విఎంఆర్డిఏ రెవెన్యూ అధికారులు కలిసి సమస్యపరిష్కరించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సిమెంటు లేఔట్లకు త్వరితంగా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. మ్యాన్ పవర్ సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ సమయంలో కరెంటు కొరత లేకుండా చూడాలని ఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిరా ్మణ సమయంలో కరెంటు కొరత లేకుండా చూడాలని ఈసీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. పూర్తి అయిన ఇళ్లకు మంచినీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. పని ప్రారంభించిన ప్రతి ఇంటికి బ్యాంకు ఖాతాలను ఓపెన్ చేయాలన్నారు. ఈవెబ్స్ సమావేశంలో విఎంఆర్డిఏ అధికారులు ఈపీడీసీఎల్ అధికారులు మండల పరిధిలోని ఎంపీడీవోలు ఏఈలు, డీఈలు, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాబుతో మేము అంటూ ప్లకార్డులతో మద్దతు

7వ పేజీ తరువాయి..

మరొక అక్రమ కేసు పెట్టారని తెలుగుదేశం పార్టీ హయాంలో ఎక్సైజ్ శాఖలో అక్రమాలు జరిగితే నాలుగున్నర ఏళ్ళ పాటు ఎందుకు మౌనంగా ఉన్నారని ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇప్పుడే కనిపిస్తుందా చంద్రబాబు నాయుడకి మద్యంతర బెయిల్‌పై తీర్పు ఇచ్చే ముందే రోజా కనబడిందా? ఇది పక్క రాజకీయ కుట్ర, జగన్‌రెడ్డి నాలుగున్నరల పాలనలో లక్ష కోట్ల మద్యం కుంభకోణం జరిగింది. నాసిరకం మద్యం పోసి ప్రజల ప్రాణాలు తీస్తున్నారని కనుక దీనిపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వానికి బిజెపి రాష్ట్ర నాయకులు ఫిర్యాదులు చేశారని, ఈ కుంభకోణంనుంచి ప్రజలు దృష్టి మళ్లించడానికి చంద్రబాబుపై మాజీ మంత్రి కొల్లు రవీంద్ర పై మరో అక్రమ కేసు పెట్టారని చంద్రబాబునాయుడు కి హైకోర్టు బెయిల్ ఇస్తే తిరిగి వేధించడానికి ఈ కేసు పెట్టారని విజ్ఞుత గల ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరికీ అర్థమవుతుందని రానున్న రోజుల్లో ఈ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని మల్ల సురేంద్ర తెలియజేశారు. కార్యక్రమంలో బొండా రాజు, మల్ల సూరిబాబు, పొలమురుశెట్టి రాముడు, ఆళ్ల జగదీ, పిల్ల తారకేస్ , పెంటకోట సతీష్, గోపాల్ కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం గెలిచింది

### బాబుకి బెయిల్ రావడంతో శివాలయంలో ప్రత్యేక పూజలు, బాబుకి పాలాభిషేకం : టిడిపి నేత పాంగి పాండు రంగ స్వామి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 31, ప్రభాతవార్త



టిడిపి అధినేత చంద్రబాబుకి బెయిల్ రావడంతో టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అయితే చంద్ర బాబు బెయిల్ వార్త వినగానే శివాలయంలో ప్రత్యక పూజలు నిర్వహించి బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు ఒకరినొకరు తినిపించుకొన్నరు న్యాయమే గెలిచింది, జై బాబు జై జై బాబు అంటు నినాదాలు చేశారు అనంతరం టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామీ మాట్లాడుతూ చంద్ర బాబు నీ అక్రమ అరెస్టు చేశారని కోర్టులో ఏటువంటి ఆధారాలు చూపలేకపోతున్నారని నిజాయితీ గల నాయకుడుపై అక్రమ కేసు పెట్టడం వల్ల ఏపీలోనే కాకుండ ఇతర రాష్ట్రాల్లో, విదేశాల్లో కూడా చంద్ర బాబుకి మద్దతుగా ప్రజలు చంద్ర బాబుకి అండగా హ నిజాయితీ యే చంద్ర బాబుకి కాపాడుతుందని చంద్ర బాబుకి ఇబ్బంది పెట్టే వారిని రాబోయే ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్య క్రమంలో టిడిపి మండల నాయకుడు సామల బాబుజ్జి, టిడిపి నాయకులు మధు, గోపాల్, సిద్దు, తదితరలు పాల్గోన్నారు.

## నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చేది ఎప్పుడూ వైసిపికి సూటి ప్రశ్న

### ఖాళీ పోస్టులు భర్తీ చెయ్యండి : టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ముంచింగిపుట్ మండలము బంగారుమెట్ట పంచాయితీ మలగుమ్మి గ్రామంలో మాజీ మంత్రి శ్రావన్ కుమార్ పిలుపు మేరకు ప్రజా చైతన్య కార్య క్రమం క్లస్టర్ ఇంఛార్జి సమాల బాబుజ్జి ఆధ్వర్యంలో జరి గింది. ఈ కార్య క్రమానికి టిడిపి డివిజన్ నాయకుడు పాండు రంగస్వామీ మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లో చైతన్యం తేవాలని ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని చదువుకొన్న వారికి ఉద్యోగ అవ కాశాలు లేవని స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలని ప్రభు త్వానికి చిత్త శుద్ధి ఉంటే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, జీఓ నెంబర్ 3నీ వెంటనే పునరుద్ధరణ చేసి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కీలగడ సర్పంచ్ కొడ శివశంకర్, టిడిపి తెలుగు యువతా నాయకులు కామేశ్వర రావు, టిడిపి నాయకులు కిల్లో మత్యారాజు, కిల్లో సుందరరావు, వంతాల రామన్న, అచిబాబు, చంద్రయ్య, బొజ్జన్న, బాబూరావు కే.జాంబ్రి, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

పెదబయలు, అక్టోబర్ 31, ప్రభాతవార్త



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహిస్తున్న గ్రంధాలయాధికారి ఒ.శ్రీనివాసరావు, స్థానిక మండల శాఖ గ్రంధాలయంలో మంగళ వారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఘనంగా నిర్వహించారు. సర్దార్ దేశానికి చేసిన సేవలు కొనియాడారు. అనంతరం జయంతి వేడుకలకు హాజరైన జీటిడబ్ల్యు పాఠశాల చిన్నారి విద్యార్థులకు విలువైన బహుమతులు అందజేశారు.

## గ్రావెల్ రోడ్డుకు శంకుస్థాపన



పెదబయలు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

పెదబయలు మండలం గులేలు పంచాయితీలో గ్రావెల్ రోడ్డు శంకుస్థాపన చేసిన పెదబయలు ఎంపీపీ బోండా వరహాలమ్మ గులేలు పంచాయతీ జంగాంపుట్ గ్రామం నుండి కించురు గ్రామం వరకు గ్రావెల్ రోడ్డు సుమారు కోటి ఇరువై లక్షలు ముదున్నర కిలోమీటర్లు పొడవు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ జడ్పీటీసీ సభ్యులు కూడా బొంజుబాబు మాజీ ఎంపీపీ సలాంగి ఉమామహేశ్వరావు రుడాకోట్ట సర్పంచ్ కాతారి సురేస్ కుమార్ మాజీ జడ్పీటీసీ కొంటా సూర్యనారాయణ ఎంపీటీసీ సభ్యులు పురసకారి. రాములమ్మ కొంటా నవీన, సీనియర్ నాయకులు రామారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఎం సీనియర్ కార్యకర్త సోయం రామ్మూర్తి మృతి

వి.ఆర్.పురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



సిపిఎం సీనియర్ కార్యకర్త, భద్రాచలం మాజీ ఎం.ఎల్.ఎ సున్నం రాజయ్య సమీప బంధువు, సున్నంవారిగూడెం గ్రామానికి చెందిన సోయం రామ్మూర్తి(60) మంగళవారం తన స్వగ్రామంలో మరణించారు. రామ్మూర్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. రామ్మూర్తి మరణ వార్త తెలుసుకున్న ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబులు, రామ్మూర్తి పార్థివ దేహాన్ని సందర్శించి, పార్టీ జండా కప్పి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి లక్ష్మి, సిపిఎం మండల కార్యద్శి చిన్నబాబు మాట్లాడారు. రామ్మూర్తి సిపిఎం పార్టీ కోసం చేసిన సేవలను గుర్తుచేశారు. రామ్మూర్తి మరణం బాధిత కుటుంబానికేకాక, సిపిఎంకు తీరాని లోటన్నారు. క్రమశిక్షణ కల్గిన కార్యాకర్తను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సున్నం నాగమ్మ. మాజీ ఎంపిటిసి సున్నం పార్వతి, సున్నం రంగమ్మ సిపిఎం సీనియర్ నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ సమస్యలపై సిపిఎం జాతీయ కార్యదర్శిని కలిసిన నేతలు

వి.ఆర్.పురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



పోలవరం ప్రాజెక్ట్ ముంపు ప్రాంతాల సమస్యలపై, సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం ఢిల్లీలో సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఎచూరి, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బ్రందాకారత్‌లను కలిశారు. ముంపు గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, నిర్వాసితుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను వారు ఎచూరి, బ్రందాకారత్ లకు వివరించారు. సితరామ్ ఎచూరి, బ్రందాకారత్‌లను కలిసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, విఆర్ పురం మండలం చిన్నమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రదీప్ కుమార్, మహిళ నాయాకులు టి నాగమణి, డి రమేష్, తదితరులు ఉన్నారు.

## దూరదృష్టి... నిజాయతీ పరుడు... సమర్థవంతమైన నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్



గాజువాక, అక్టోబర్ 31,ప్రభాతవార్త

భారతదేశంలోని 562 స్వదేశీ సంస్థలను భారతదేశం లో విలీనం చేసి, అఖండ భారతావనిని సృష్టించిన సర్దార్ పటేల్ చిరస్మరణీయుడని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కా పురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ– పటేల్ దూరదృష్టి గల, నిజాయితీపరుడైన, సమర్థవంతమైన నాయకుడని, భారత మొదటి ఉప ప్రధానిగా విశేష సేవలు ఆయన దేశానికి అందించారని, యువత ఆయనను గురించి పూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రపై జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి క్విజ్ పోటీని నిర్వహించారు. ఇతర ప్రోగ్రాం అధికారులు వి.అంజలీ దేవి, ఏ సంధ్యారాణి, నదియా క్విజ్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం అంతా ఐక్యతా దినోత్సవం సందర్భంగా దేశ ఐక్యతను, సమగ్రతను పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఎస్.రాయవరం తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నేడు 220 కెవి బ్రాండెడ్ సబ్‌స్టేషన్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు నిమిత్తం యలమంచిలి మండలం ఎస్.రాయవరం మండలంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరాను ఉదయం 8గం.ల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్స్ డివిజన్ కె.రాజశేఖర్ తెలిపారు. అవకాశం ఉన్నచోట ఉదయం 6గం.ల నుండి 9గం.ల వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6వరకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని కావున వినియోదారులందరూ సహకరించవలసిందిగా కోరారు.

## జాతీయ సమైక్యత దినోత్సవం

యలమంచిలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పేట బయ్యవరం ఎంపియుపి పాఠశాలలో జాతీయ సమైక్యత దినోత్సవం మంగళవారం నిర్వహించారు. భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పటేల్ జీవిత చరిత్ర గురించి సమైక్యత కోసం ప్రభుత్వం ఏకరూప దుస్తులు నవోదయ పాఠశాలలు స్థాపన జాతీయ క్రీడలు నిర్వహించడం జరుగుతున్నదని విద్యార్థులకు వివరించారు. ర్యాలీ జరిపి ప్రతిజ్ఞ చేయించారు. ఇందిరా గాంధీ జీవిత చరిత్ర గురించి వివరించారు. హెచ్ఎమ్ వరలక్ష్మి ఉపాధ్యాయులు బొడ్డేడ సత్యనారాయణ పి రవీంద్ర కె వీరభద్రరావు ధనలక్ష్మి కృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం



చింతూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం చల్లా చెదురుగా ఉన్న రాష్ట్రాలన్నిటినీ మన దేశంలోకి తీసుకురావడానికి ఎంతగానో కృషి చేశారన్నారు. స్వాతంత్ర భారత తొలి హోంమంత్రి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వదేశ సంస్థానాల విలీనంలో విశేష కృషి చేశారన్నారు. ఇండియన్ బిస్మార్క్ గా భారతదేశ ఉక్కు మనిషిగా పేరుగాంచారన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి హారతి జాతీయ ఐక్యత దినోత్సవం విశిష్టతను వివరించారు. విద్యార్థిని విద్యార్థులు మనవహారం నిర్మించి జాతీయ ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ముల్లిశేఖర్ జి వెంకట్రావు, డాక్టర్ వై పద్మ ఎస్ అప్పనమ్మ, కె శకుంతల కె శైలజ, ఎం నాగ మోహన్ రావు, సిహెచ్ రాజబాబు కె శ్రీదేవి కె శ్రీలక్ష్మి, నూనె రమేష్ ఆర్ మౌనిక పి ఏడుకొండలు జి సాయి కుమార్ శినయ్య సంగం నాయుడు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవ వేడుక

మోతుగూడెం (సీలేరు) అక్టోబరు31, ప్రభాతవార్త



సీలేరులో జాతీయ ఐక్యత దివాస్ కార్యక్రమం) సీలేరు జి కే విధం మండలం సీలేరులో సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినం సందర్భంగా సిఆర్పిఎఫ్ 42 బెటాలియన్ అసిస్టెంట్ కమెండెంట్ పి.సురేష్ . సీలేరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సబ్ జే.రామకృష్ణ, సీలేరు ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారులు డాక్టర్ ఎస్కె. ఖాదర్ మస్తాన్ వలిచ, డాక్టర్.కె సౌమ్య ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దివాస్ అనే కార్యక్రమం జరిగింది. విద్యార్థులు అందరూ ఐక్యంగా ఉండాలంటూ సీలేరు పురవీధుల్లో మూడు కిలోమీటర్లు రన్ కార్యక్రమం కూడా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనమందరం ఐక్యంగా ఉండాలని ప్రతిజ్ఞ కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ యన్.త్రినాథ్ డిఏఈ స్కూల్ పిఈటి జి.కమాలకర్, విద్యార్థులు సిఆర్పిఎఫ్ 42 బెటాలియన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగులాపల్లిలో ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవం

మునగపాక అక్టోబర్ 31, ప్రభాతవార్త



మండలంలో నాగులాపల్లి గ్రామంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం నాయుడు మల్లికార్జునరావు, వరాహల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయుసీ పతాకాన్ని మల్లికార్జున రావు ఎగురవేసి కార్మిక హక్కులు సాధించడంలో ఏఐటీయుసీ పాత్రను సోదాహరణంగా వివరించారు. భవన నిర్మాణ కార్మికులు శివ, జగదీష్, ప్రసాద్, నూకరాజు, లక్ష్మి, నూకరత్నం పాల్గొన్నారు. పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో నాగులాపల్లి పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో యార్డులో ఏఐటీయూసీ పతాకాన్ని ఆ సంఘం నాయకుడు పరదేశి ఎగురవేశారు. అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన ఏఐటీయూసికి తామంతా రుణపడి ఉంటామన్నారు. ఏఐటీయూసీ సాధించిన ఫలితాలనే తాము అనుభవిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డొక్కా పరదేశి, ముమ్మిడి ఈశ్వరరావు, నూక అప్పారావు, డొక్కా సూరప్పారావు, కామరాజు, ఎం.రామచంద్రరావు, గాంధీ అప్పారావు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

### బొడ్డేడ ప్రసాద్‌కు చెక్ అందజేస్తున్న దానకర్ణ

మునగపాక అక్టోబర్ 31 ప్రభాతవార్త



మండల కేంద్రమైన మునగపాకలో నూతనంగా నిర్మాణం కాబోతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మునగపాక గ్రామానికి చెందిన ఆడారి దానకర్ణ రూ.3 లక్షల 7వేలు ఆర్థిక సహాయంగా ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్‌కు చెక్కును అందజేశారు. మాజీ ఎంపీపీ దాసరి అప్పారావు,సూరిశెట్టి కన్నారావు, పెంటకోట ఆదినారాయణ, పెంటకోట అప్పలనాయుడు, నరాల శెట్టి సూర్యనారాయణ, అరబుపాలెం సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు టెక్కలి వీరకొండల రావు, వెలగా శ్రీనివాసరావు, పెంటకోట శ్రీనివాసరావు, ఆడారి లక్ష్మణరావు పాల్గొన్నారు.



## వాకర్స్ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆళ్వార్‌దాస్

మాధవధార, అక్టోబర్ 31, ప్రభాతవార్త

వాకర్స్ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆళ్వార్ దాస్ అని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా.ఎస్‌పి రవీంద్ర పేర్కొన్నారు. ఎంవిపి కాలనీలోని ఐఐఎం క్యాంపస్ ఆడిటోరియంలో మంగళవారం స్వర్గీయ సుంకరి ఆళ్వార్ దాస్ 93వ జయంతి వేడుకలను ఘనంగా జరిగాయి. నడవండి– నడిపించండి నినాదంతో 1986 సం.లో ఆళ్వార్‌దాస్ స్థాపించిన వాకర్స్ ఇంటర్నేషనల్ నేడు దేశ విదేశాలలో1600 శాఖలతో రెండు లక్షల 25 వేలమందికి పైగా వాకర్ సభ్యులతో విశ్వవ్యాప్తంగా విస్తరించిందని, వ్యక్తిగత ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను వాకర్స్ నిర్వహించడం ఆనందనీయమని డా.ఎస్ పి.రవీంద్ర అన్నారు. జిల్లాలోని వాకర్ సభ్యులకు నడక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులందజేశారు. మెడికవర్ హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంపుకి విశేష స్పందన లభించింది. పోతినమల్లయ్యపాలెంలో బ్లైండ్ స్కూల్ పిల్లలకు పళ్ళు, స్వీట్స్ అందించారు. ఈ వేడుకలలో ఆళ్వార్ దాస్ విద్యా సంస్థల అధినేత డా.సుంకరి రాజేంద్ర, వాకర్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి కె.ద్వారకానాథ్, డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఉప్పలపాటి శుభ,ఏరియా వైస్ ప్రెసిడెంట్ డా.డిడి నాయుడు, పి ఆర్ఓ కమల్ బైద్,ఎలెక్ట్ గవర్నర్ రంగారావు, చైర్‌పర్సన్ సి చింతలపాటి, కేబినెట్ టీం జ్యోతి, మహాలక్ష్మి, పద్మావతి, వాకర్స్ క్లబ్స్ అధినేతలు పాల్గొని ఆళ్వార్‌దాస్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళి అర్పించారు.

## మాజీ సీఎం విడుదలైన సందర్భంగా పాలాభిషేకం

మాధవధార, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి తెలుగు దేశ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గత 52 రోజుల నుంచి అక్రమ బంధి నుంచి ఈరోజు విడుదలైన సందర్భంగా నారా భువనేశ్వరి అమ్మ పెట్టిన నిజమే గెలవాలి అనే నినాదంతో నిజమే గెలిచిందని 51వ వార్డులో సనపల కీర్తి ఆధ్వర్యంలో బాబుకి పాలాభిషేకం బాణాసంచెర్న మిఠాయిలు పంచుకొని ముందుగా దీపావళి కార్యక్రమాన్ని చేసుకున్నామని తెలిపారు.

## గేదె మృతి చెందడంతో రైతుకు ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



గొలుగొండ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో పాడి రైతులకు అన్ని విధాల విశాఖ డైరీ ఆదుకుంటుందని డైరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి అన్నారు. శ్రీరాంపురం పాల సేకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఇటీవలే కొత్త జోగంపేట గ్రామానికి చెందిన రాయపురెడ్డి బుజ్జి పాడి గేదె మృతి చెందడంతో ఇన్సూరెన్స్ చెక్కును రైతుకు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## జిఓ నెం.3 రద్దు ఆదివాసీ నిరుద్యోగ యువత మెడకు గొడ్డలి పెట్టు

### 5వ షెడ్యూల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులదే -దండకారణ్య విద్యార్థి సమితి రాష్ట్ర నాయకులు నన్నిజాన్, సీదరి అంజలిరావు



అరకులోయ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

భారత దేశ ఆదివాసులపై ఇటీవల భారత పాలకులు అవలంబిస్తున్న తీరు పై దండకారణ్య విద్యార్థి సమితి రాష్ట్ర ఇంచార్జ్ నన్ని జాన్, దండకారణ్య విద్యార్థి సమితి అధ్యక్షులు సీదరి అంజిల్‌రావులు మండి పడ్డారు. మంగళవారం విలేక రులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సంపన్న వర్గమైన బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్పించుటకు ప్రయత్నం చేయడం దూర్మార్గమైన చర్యని, ఇది పుండు మీద కారం జల్లినట్టని అన్నారు. ఆదివాసుల రక్షణ కవచ మైనటువంటి జీవో నెంబర్ 3 ను రద్దు చేయడంతో నిరుద్యోగంతో కొట్టుమిట్టాడుతున్న ఆదివాసీ నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందన్నారు. ఇటువంటి విధానాలతో ఆదివాసులను ఆందోళనకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. బోయ వాల్మీకిలతో పాటు ఏ ఇతర ఆదివాసేతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి వీల్లేదని, అలాంటి ఆలోచనలు, ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరించారు. ఆదివాసేతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్పించడ మంటే ఇది కేవలం రిజర్వేషన్ పరంగా మాత్రమే ఆదివాసులకు నష్టం జరుగుతున్నట్టు కాదని, 5వ షెడ్యూల్ భూభాగ ప్రాంతం నుండి ఆదివాసులను దూరం చేసే కుట్రలో బాగమని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర విభజన పేరుతో దండకారణ్య భూబాగాన్ని 1958లో ఆంధ్ర, ఒడిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌గా నాలుగు ముక్కలు చేస్తే ఇప్పుడవి ఝూర?ండ్, ఛత్తిస్ ఘర్, తెలంగాణలుగా మరో మూడు ముక్కలు తోడై ఏడు ముక్కలుగా విచ్చిన్నమై ఆదివాసీ తెగలను, కుటుంబాలను సహితం ముక్క చెక్కలుగా విభజించి అనేక ఆశమానతలు సృష్టించి పాలకులు ఆదివాసీ సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఆదివాసేతర పాలకుల ఆగడాలను, స్వయంపాలన అధికార పోరాటంతో ఎండగడదామని, ఆ దిశగా విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలు పోరాటం ఉధృతం చేయాలని దండకారణ్య విద్యార్థి సమితి రాష్ట్ర ఇంచార్జ్ నన్ని జాన్, అల్లూరి సీతారామరాజు దండకారణ్య విద్యార్థి సమితి అధ్యక్షులు సీదరి అంజిల్ రావు పిలుపునిచ్చారు.

## రోడ్లు నిర్మాణానికి 6కోట్ల 55 లక్షలు మంజూరు



### పార్టీ బూత్ కన్వీనర్ల సమావేశంలో... ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ, అక్టోబర్ 27, ప్రభాతవార్త

మండలంలో ఆరు కోట్ల 55లక్షలతో మూడు రోడ్ల నిర్మాణా నికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని నర్సీ పట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ వెల్లడించారు. మండలంలో మంగళవారం ఏఎల్ పురం, పాత మల్లం పేట, చీడిగుమ్మలలో పార్టీ బూత్ కన్వీనర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రోడ్ల వివరాలు తెలియజేశారు. నియోజకవర్గ పరిధిలో అత్యంత ప్రాముఖ్య కలిగిన పనులను తెలియజేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కోరగా ఐదు పనులను ప్రతిపాదన చేసామని. అన్నారు. ఐదింటిలో మూడు మంజూరు కాగా.. మూడు గొలుగొండ మండలానికే మంజూరయ్యాయని వాటి వివరాలను తెలిపారు. వీటిలో పాత మల్లంపేట పంచాయతీ ఎన్ గదపాలెం నుండి నిమ్మగడ్డ వరకు 1.80 కిలోమీటర్లకు 60 లక్షలు, కొత్త ఎల్లవరంలో కారక వెళ్లే రోడ్డు నుండి డెంకాడ వరకు1.50 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి కోటి 35 లక్షలు మంజూర అయింది అన్నారు. అలాగే పుత్తడిగైరంపేట పంచాయితీ, కొత్తగా ఏర్పడిన కంటవరం పంచాయతీలో శివారు గ్రామాలను గ్రామాలను కలుపుతూ 6:30 కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 4.60 లక్షలు మంజూర అయింది అన్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసుకుని పనులు ప్రారంభిస్తారని ఎమ్మెల్యే అన్నారు. అలాగే బూత్ కన్వీనర్లతో సమావేశంలో నవంబర్ 9 నుంచి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. నవంబర్ 3,4 తేదీల్లో బస్సుయాత్ర నర్సీపట్నం నియో జకవర్గంలో ఉంటుందన్నారు. ఓటర్ల జాబితా విడుదల అయిందని, అలాగే ఓటర్ల నమోదు 40 రోజులు పాటు ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుందని కన్వీనర్లు అందరూ సమన్వయంతో పనిచేసి కొత్త ఓట్లను చేపట్టాలన్నారు. అనంతరం పార్టీ నాయకులకు బూత్ కన్వీనర్లకు దిశా నిర్దేశం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జడ్పిటిసి సుర్ల వెంకట గిరిబాబు, ఎంపీపీ గజ్జల మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, యూత్ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు, వైస్ ఎంపీపీ ఆదినారాయణ, ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కన్వీనర్లు, పాల్గొన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడం పట్ల టిడిపి ఆధ్వర్యంలో విజయోత్సవం

కూనవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత 52 రోజులుగా జైలు శిక్ష అనుభవిస్తున్నారు. అనంతరం కోర్టులో బెయిల్ మంజూరు కావడం పట్ల మండల కేంద్రమైన కూనవరంలో టిడిపి శ్రేణులు విజయోత్సవ సభ నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఈ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ సైకో పాలన పోవాలని, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయ దంకా మోగిస్తుందని వారన్నారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టడం పట్ల వారు తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా వస్తారన్నది యదార్థమని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎడవల్లి భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి ఎడవల్లి కన్యకా పరమేశ్వరి, పోడియం అప్పారావు, చెలకాని ఉమా, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభం

పీఎం పాలెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



విశాఖపట్నంలో జరుగుతున్న పలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు సందర్శించి పేషెంట్‌లతో సంభాషించి, ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారు లకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇవి పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 22 సచివాలయాలలో నిర్వహించారు. పట్టణ ప్రాంతంలో 10431 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావుతెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రైన్ ప్రమాద బాధితులకి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు



పీఎం పాలెం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

విజయనగరం జిల్లాలో మొన్న జరిగిన ట్రైన్ ప్రమాదం లో గాయపడి విశాఖపట్నం జిల్లాలో కెజిహెచ్ ఆసుపత్రి, అపోలో ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న క్షతగాత్రులను డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యం, వైద్య సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అపోలో ఆసుపత్రి యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. తదుపరి కెజిహెచ్ సూపరింటెండెంట్ వారితో ట్రైన్ ప్రమాద బాదితుల గురించి చర్చించారు. తదుపరి కొత్తగా నిర్మిస్తున్న ఎస్ఎన్‌సియు భవనాన్ని పిల్లల వైద్య నిపుణుడి, నోడల్ అధికారితో కలసి సందర్శించారు. తదుపరి ప్రాంతీయ కంటి ఆసుపత్రి నందు వైఎస్సార్ కంటివెలుగు ప్రణాళిక నిమిత్తం డిసిహెచ్ఎస్ డా.రమేష్ కిషోర్ వారు, డా.విశ్వామిత్ర, డా.బి.ఉమావతి, వారితో కలిసి కేటరాక్ట్ శస్త్ర చికిత్సల గురించి చర్చించారు. తదుపరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో డా.పి.జగదీశ్వర రావు వారి అధ్యక్షతన గైనకాలజిస్టు, ఏనాస్తీసియా, డా.ఎస్.జీవన రాణి, డా.బి. ఉమావతి, విమెన్ హెల్త్ ఆఫీసర్, మనోరమ, పలువురు గైనకాలజిస్టుతో విశాఖపట్నం జిల్లాలో జరిగిన 5 మాతృ మరణాలపై సమీక్ష చేశారు. డా.పి.జగదీశ్వరరావు వారు ఇకముందు మాతృ మరణాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఎన్ని కుట్రలు చేసిన చివరికి న్యాయమే గెలిచింది : కిడారి

అరకులోయ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



అరకు నియోజకవర్గం అరకులోయ మండల కేంద్రంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కు స్కిల్ స్కామ్ కేసులో హైకోర్టులో బెయిల్ మంజూరు చేయడంతో ఆ పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు బాణా సంచాలు కాల్సి, మిఠాయిలు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఎప్పటికి న్యాయమే గెలుస్తుందని, అన్యాయంగా అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేసి జైలో పెట్టారని, కానీ అంతిమంగా న్యాయమే గెలిచిందని అన్నారు. కావాలని వైసీపీ జగన్ రెడ్డి ప్రభుత్వం అనేక కేసులు పెట్టడానికి చూస్తుందని, రాబోయే 2024 ఎన్నికలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు. ప్రస్తుత రాజకీయ పరిణామాలు అన్నిటిని ప్రజలందరూ గమనిస్తున్నారని, ఎన్ని కుట్రలు చేసిన అంతిమంగా న్యాయమే గెలిచిందని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సివేరి సురేష్, ఇచ్చావతి, కూన రమేష్, పొద్దు అమ్మన్న, కిల్లో సాయిరాం, రమేష్, ద్రౌపతి, కళావతి, అప్పలరాజు, డేవిడ్, నూక రత్నం, ప్రేమ్, కామేష్, సునీల్,నగేష్, సుబ్బారావు, కిరణ్, విజయ్, సాగర్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న సివేరి అబ్రహం

అరకులోయ, అక్టోబర్ 31, ప్రభాతవార్త



అన్నవరంలో కొలువై ఉన్న శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామిని మంగళవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు, అరకు నియోజకవర్గ టీడీపీ యువనేత సివేరి అబ్రహం దర్శించుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డవలప్ మెంట్ కేసులో మధ్యంతర బెయిల్ రావడంతో ఆయనను రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద కలిసి, తిరుగు ప్రయాణంలో అన్నవరంలో కొలువై ఉన్న సత్యనారాయణ స్వామి వారిని సివేరి అబ్రహం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో ఫోన్లో ఆయన మాట్లాడుతూ నిజం గెలిచింది, న్యాయం నిలిచిందన్నారు. వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వేసిన సంకేళ్లు బద్ధలయ్యాయని తెలిపారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో మరింత ఉత్సహంతో రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా గెలిచి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించాలని స్వామి వారిని కోరినట్టు అబ్రహం తెలిపారు. ఈ కార్యక్రమంలో హుకుంపేట మండల తెలుగు యువత అధ్యక్షుడు కామేశ్వరరావు, మాజీ సర్పంచ్, ఐటీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు వేంకట్ రావు, సీనియర్ నేత స్వామి, ధయానిధి, తెలుగు యువత నవీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సమైక్య దినోత్సవం



అరకులోయ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ సమైక్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రెండు కళాశాల ప్రిన్సిపాల్స్ చేతుల మీదుగా ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశం మొదట ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారిలు మాట్లాడుతూ పటేల్ చిరస్మరణీయులు అన్నారు. కళాశాలల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సిరులొలికించే చల్లనితల్లి సంబరాలు అంబరాన్ని తాకాయి

## - అట్టహాసంగా పైడి తల్లి అమ్మవారి సిరిమానోత్సవం



బొబ్బిలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

విజయనగరంజిల్లా కేంద్రంలో వెలసిన పైడితల్లి అమ్మవారి సంబరాలు అంబరాన్ని తాకాయి. మంగళవారం స్థానాక కోట సెంటర్‌సమీపంలో ఉన్న పైడితల్లి అమ్మవారి ఉత్సవం ఘనంగా జరిపారు. విజయనగరం రాజుల ఆద్యాత్మిక వైభవం పైడితల్లిఅమ్మవారి ఉత్సవాలకు తలమానికం సిరమానోత్సవం అని అందరు గుర్తిస్తారు. ఇది రాంష్ట్రపండగ రెండున్నర శతాబ్ధాలకు పైబడి నిరంతరాయింగా సిరిమానోత్సవం జరుగుతుంది. సంవత్సరానికి సంవత్సరానికి భక్తులు రెట్టింపు అవుతుందంటే ఆమే ఎంత నిజమైన దేవతో నిదర్శినం. ఉత్తరాధ్ర కల్పివల్లి విజయనగరం ప్రజల ఇలవేల్పు శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం విజయదశమి అనంతరం మంగళవారం సాంప్రధాయబద్ధంగా ఈఉత్సవం నిర్వహించారు. పైడితల్లి అమ్మవారు ఉత్తరాంద్రుల కల్పవల్లిగా పూసపాటి రాజులుల ఇలవేప్పుగా బాసిల్లుతుంది.పైడితల్లి అమ్మవారి దేవాలయం విజయనగం మూడు లాంతర్లు కూడలి వద్ద 1757లో నిర్మాంచారు.1758లో ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు 265సంతరాలు గా నిరాటంకంగా ఈఉత్సవాలు జరుగుతున్నాయంటే ఇక్కడ అమ్మవారి మహిమ ఎంతదో తెలియవస్తుంది .క్రీస్తు శకం 1757 ధాతనామ సంవత్సరం విజయదశమి వెళ్ళిన మంగళవారం నాడు విజయగనం పెద్దచెరువు నుంచి అమ్మవారి విగ్రహాన్ని పతివాడ అప్పటస్వామి నాయుడు అన్న వ్యక్తి పైకితీసారు.ఆయనే అమ్మవారికి తొలిపూజారి అయ్యాడు. అప్పటినుండి ఇప్పటివరు ఈకుటుంభానికి చెందిన వారేపూజారులగా ఉంటున్నారు.బంటుపల్లి వెంకటరావు ఏడవ తరం వాడు ఈపూజారే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహిస్థారు. పైడితల్లిఅమ్మవారు విజయనగం పూసపాటి రాజవంశీయిలు పెదవిజయరామరాజు చెల్లిలు, పసిప్రాయమం నుండి ఆధ్యాత్మిక భావాలతో దేవీ ఉపాసన చేసేది .అన్న పొరుగురాజ్యమైన బొబ్బిలిపై యుద్ధ సన్నాహాలు చేయడం ఆమేను కళత పెట్టింది. బుస్సీ కుట్రకు లొంగిపోయిన విజయ రామరాజు, చెల్లిల యుద్ధనివారణ ప్రయత్నాలను లెక్కచేయలేదు.1757లో బొబ్బిలి యుద్ధం ప్రకటించారు. వెలమ వీరులు తమ పౌరుషప్రతాపాలు ఫనంగా పెట్టివియమో వీర స్వర్గంమోఅన్నట్లు పోరాడారు. కాని విజయం విజయరామారాజునే వరించింది. ఆరోజు రాత్రిదేవి కలలో కనిపించి అన్న ప్రాణాలకు వచ్చే ప్రమాదాన్ని ముందే హెచ్చరించింది. ఉపవాసధీక్షలో ఉన్న ఆమె పతివాడ అప్పలనాయుడు మరికొంతమంది అనుచరలను వెంటబెట్టుకొని బొబ్బిలి బయలు దేరారు.కొద్దిదూరం వెల్లగానే ఆమె ఆపస్మారక స్థితి లోకి జారుకొంది. తన ప్రతిమ పెద్ద చెరువు పశ్చిమ భాగంలో లబిస్తుందని దానిని ప్రతిష్ఠంటించి నిత్యమం పూజలు, ఉత్సవాలు చేయమని భూమిలో ఐఖ్యమైయింది .అప్పటి నుంచి ఆమెను అమ్మవారుగా కొలుస్తూ ప్రతిఏటా ఘణంగా పూజలు నిర్వహిస్తున్నారు.

**పూజారి రధారోహన.............**

విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు ప్రదాన ఘట్టమైన పూజారి రధారోహణ సాయంత్రం 4.18 నిమిషాలకు శ్రీపైడితల్లి అమ్మవారి సిరమాను రథోత్సవం ప్రారంభమైయింది. దీనితో జాలరివలస, పాలధార, తెల్లఏనుగు అంజలిరథం ముందునడవగా , బక్తుల జయజయ ధ్వానాలు మధ్య ఆఅమ్మవారు సిరిమాను రూపంలో భక్తులకు ధర్శినం ఇ,ఇ ,ంది.తన పుట్టినిల్లు విజయనగరం కోట వద్దకు వెల్లి రాజకుటుంభాన్ని భక్తులను ఆశీర్వదించిన అమ్మవారు,కోటపైనుంచి సిరిమాను సంభరాన్ని తిలకించిన ఆలయ ధర్మకర్త పూసపాటి ఆశోక్ గజపతిరాజు కుటుంబీకులు, ఇటు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో ఆశీనులై సిరిమానోత్సవాన్ని తిలకించిన మంత్రి బొత్స సత్యనారాయణ,డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరబంద్రస్వామి,జెడ్పీ చైర్మన్ మజ్జిశ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఇతర ప్రతినిధులు ,ఎస్పీదీపక పాటిల్ ఆద్వర్యంలో ఏవిదమైన ఆవాంచనీయమైన సంఘటనలు చోటు చేసుకొకుండా పక్కా ప్రణాళికతో ముందకు సాగారు. అధికార్లు పాల్గొని సిరిమానోత్సవాన్ని తిలకించారు. అమ్మవారిని ధర్శించు కొన్నా ప్రముఖులు, పైడితల్లి అమ్మవారిని ధర్శించు కొన్న మంత్రి గుడవాడ అమర్‌నాథ్, మంత్రి బొత్స సత్యనారాయణ, కోలగట్ల వీర బంద్ర స్వామి, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు, శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపిపి శంబంగి లక్ష్మి, ఎమ్మెల్యే సతీమణి , పూసపాటి ఆశోక్‌గజపతిరావు ,వారి కుటుంబ సబ్యులు, పాల్గొన్నారు.

# అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం



విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ సంప్రదాయాలు ఆధారాలకు అనుగుణంగా ఉత్సవాన్ని మంగళవారం జిల్లా యంత్రాంగం ప్రశాంతంగా నిర్వహించింది. ఎప్పలిగే పాలదార, అంజలి రథం, తెల్లఏనుగు, బెస్తవాని వల ముందు నడవగా, శ్రీ పైడితల్లి అమ్మవారు మూడుసార్లు విజయనగరం పురవీధుల్లో సిరిమాను రూపంలో ఊరేగి, భక్తులకు దర్శనమిచ్చారు. తన పుట్టినిల్లు విజయనగరం కోటవద్దకు వెళ్ళి రాజ కుటుంబాన్ని ఆశీర్వదించారు. ఈ అపూర్వ ఘటాన్ని ప్రత్యేకంగా తిలకించిన భక్తులు పరవశించి పోయారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాల మరకు అనుగుణంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనల మేరకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మార్గదర్శకత్వంలో వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కలిసికట్టుగా కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడాది అమ్మవారి సిరిమానోత్సవాన్ని సకాలంలో పూర్తి చేశారు. మంత్రి బొత్స ఆధ్వర్యంలో మొదట్లోనే రాజకీయ పార్టీలు స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు పుర ప్రముఖులతో సమావేశాన్ని నిర్వహించి ఉత్సవాలపై వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని దాని అనుగుణంగా అమ్మవారి సిరిమాను పండుగను నిర్వహించారు. ఉత్సవానికి అమ్మవారి సిరిమాను ఇతర రధాలను ముందుగా ఆలయం వద్దకు తీసుకురావడంతో సాయంత్రం 4.37 గంటలకు సిరిమాను రథోత్సవం ప్రారంభమైంది. తొపులాటలు జరగకుండా ఉత్సవానికి అంతరాయం కలుగకుండా పటిష్ఠమైన బాందోబస్తు ఆర్అండ్‌బి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా పలు చోట్ల తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. తాగునీటి సదుపాయం కల్పించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా తాగునీరు, ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, రథాన్ని సిద్ధం చేసి సిరిమానోత్సవం త్వరగా ప్రారంభించేందుకు కృషి చేయడమే కాకుండా ముందుండి సిరిమాను నడిపించారు. ఉత్సవం పూర్తి అయ్యేవరకు పర్యవేక్షించారు. కలెక్టర్ ఆదేశాలు అనుగుణంగా ఆర్జేడీ. ఎం.వి సూర్యకళ పైడిల్లి ఆలయ ఈఓ సుధారాణి మున్సిపల్ కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు, ఇతర అధికారులు రెవెన్యూ పోలీసు మున్సిపల్ ఆర్.అండ్.బి పైడిమాంబ దేవస్థానం వైద్యారోగ్యశాఖ, సమాచార పౌరసంబంధాలశాఖ ట్రాన్స్ కో తదితర సుమారు 215 ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బంది సమన్వయంతో కృషి చేసి ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. వీరిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. సిరిమానోత్సవం విజయనగరం జిల్లా యంత్రాంగం ప్రశాంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగానికి, సహకరించిన భక్తులకు ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ ఆధ్వర్యంలో పోలీసుశాఖ అందించిన సేవలు ప్రశంసలను అందుకున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవాన్ని ప్రశాంతంగా పూర్తి చేయడంలో పోలీసులు కీలకపాత్ర వహించారు. అత్యంత ఘనంగా జరిగిన అమ్మవారి సిరిమానోత్సవం సాయంత్రం 6 గంటలకు ముగిసింది.

**సిరిమానోత్సవాన్ని తిలకించిన ప్రముఖులు ...**

కన్నుల కింపైన శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవాన్ని పలువురు ప్రముఖులు ప్రత్యక్షంగా తిలకించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబీలు ఆశీనులై ఉత్సవాన్ని తిలకించారు. ఆనవాయితీగా రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీ డాక్టర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, కంబాల జోగులు, ఇతర ప్రముఖులు అధికారులు సైతం ఇక్కడి నుండే ఉత్సవాన్ని తిలకించారు. మాన్సాస్ చైర్మన్ పైడితల్లి ఆలయ ధర్మకర్త పూసపాటి అశోకగజపతిరావు, వారి కుటుంబ సభ్యులు కోట బురుజుపై నుంచి సిరిమాను ఉత్సవాన్ని తిలకించారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



పార్వతీపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి పురస్కరించుకుని మంగళవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు సిబ్బంది సర్దార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేశ సమైక్యత, సమగ్రతలకు అంకితభావంతో పాటుపడతామని రిజర్వ్ ఇన్స్పెక్టర్ కుమార్ అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణ నుండి రన్‌ఫర్ యూనిటీ (టూకేరన్) ను ప్రారంభించారు. ఈ టూకే రన్ పోలీస్ కార్యాలయం నుంచి వైకెఎం జంక్షన్, కోర్టు రోడ్డు మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం పట్టణ సి.ఐ కృష్ణారావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కుమార్, శ్రీనివాస్‌రావు, పట్టణ ఎస్.ఐ దినకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బెయిల్ పట్ల హర్షం : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప



శృంగవరపుకోట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చంద్రబాబు నిజాయితీ పరుడని అందువల్ల హైకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతో చంద్రబాబు అరెస్టు చేశారని రాజకీయంగా ఆయనను నేరుగా ఎదుర్కోలేక వైసిపి ప్రభుత్వం దారుణానికి పాల్పడిందన్నారు. చంద్రబాబు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నామని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరమమని గొంపకృష్ణ తెలిపారు. అలాగే ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఒబ్బిన సన్యాసినాయుడు, విశాఖ టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, టీడీపీ పార్టీ శ్రేణులు కూడా చంద్రబాబు బెయిల్ పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆరోగ్య సురక్షతో ప్రజలను ఆరోగ్యవంతులుగా తయారు చేస్తాం



దత్తిరాజేరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా తయారు చేస్తామని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. మండలంలోని పోరలి గ్రామంలో వైస్ ఎంపిపి మిత్తిరెడ్డిర మేష్‌నాయుడు సర్పంచ్ దనలక్ష్మి ఆధ్వర్యంలో జగనన్న సురక్షా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి పాల్గొని ముందుగా సురక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి టేబుల్ వద్దకు వెళ్లి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఇంటి సమస్య ఉన్నవారికి కంటి ఆపరేషణ్, కళ్లద్దాలను ఉచితంగా అందజేశారు. తర్వాత సభలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో ప్రజలు సమస్యలు వారి కష్టాలు తెలుసుకుని ఎన్నికల్లో గెలిచిన తరువాత ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రతి పేదవారికి వైద్యం అందించాలని ఆలోచనతో సురక్షా కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. దీని ద్వారా ఎంతో మంది పేద ప్రజల కార్పొరేట్ వైద్యం అందించి దేశానికి ఆదర్శవంతంఆ సీఎం జగన్మోహన్‌రెడ్డి నిలిచారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, జె.సి ఎస్ కన్వీనర్ మహదేవ్ ఫణీంద్ర వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వైసిపి నాయకులు శంకరరావు పాపారావు, ఉప సర్పంచ్ గంగరాజు, వైద్యులు ఎంపిడివో సుబ్రహ్మణ్యం సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర వాలీబాల్ పోటీల విజేత తూర్పుగోదావరి

## ద్వితీయ స్థానంలో నిలిచిన కొత్తవలస - ఘనంగా ముగిసిన వాలీబాల్ పోటీలు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త

పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని వైసిపి నాయకుడు , జిల్లా వాలీబాల్ అసోసియేషన్ చీఫ్ పా ట్రన్ అయిన కనకల కృష్ణ తన తండ్రి స్వర్గీయ కనకల యర్రయ్య స్మారకంగా నగరంలోని రాజీవ్ స్టేడియంలో రెండు రోజులు పాటు వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి ఆహ్వానపు ఫ్లడ్ లైట్ వాలీబాల్ పోటీల్లో తూర్పు గోదావరి జట్టు ప్రధమ స్థానాన్ని కైవశం చేసుకుంది.ఈ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని ఎస్.కె.అకాడమీ (కొత్తవలస) జట్టు దకి ౦్కచుకుంది. శ్రీకాకుళం జట్టుకు తృతీయ స్థానం, భోగాపురం జట్టుకు నాలుగో స్థానం లభించాయి. వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టి.వి.భగవాన్‌దాస్ అధ్యక్షతన జరిగిన పోటీల ముగింపు కార్యక్రమంలో వైసిపి నాయకుడు కనకల కృష్ణ, ప్రముఖ ఫైనాన్సర్ రాఘవరెడ్డి చేతుల మీదుగా విజేతలకు శాశ్వత షీల్డులతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ప్రధమ విజేతకు 20 వేలు, ద్వితీయ విజేతకు 15 వేల రూపాయిలను కృష్ణ, రాఘవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అలాగే తృతీయ విజేతకు 10 వేలు రూపాయిలు, చతుర్ధ విజేతకు 5 వేలురూపాయిలను నగదు ప్రోత్సాహకాలుగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, సెట్విజ్ సిఇఓ అయిన రామ్‌గోపాల్, వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టివి భగవాన్ దాస్ చేతుల మీదుగా అందజేశారు.అలాగే ఇటీవల అండర్ 17 రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయనగరం జిల్లా బాలికల జట్టు ప్రధమ స్థానంలో నిలిచి బంగారు పతకం కైవశం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఆ జట్టు కు కోచ్‌గా వ్యవహరించి శిక్షణ ఇచ్చిన భోగాపురం ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి కెవిఎన్ రాజు (చిన్నారి)ని సెట్విజ్ సిఇఓ రామ్‌గోపాల్ ఘనంగా సత్కరించారు. అలాగే జ్ఞాపికను అందజేశారు.ఈ ఉత్తరాంధ్ర స్థాయి వాలీబాల్ పోటీల నిర్వహణకు సంబంధించి వైసిపి నాయకుడు కనకల కృష్ణ సుమారు లక్షన్నర రూపాయిలకు పైగా స్వంత సొమ్మును వెచ్చించి ఏకైక దాతగా వ్యవహరించి పలువురి నుంచి ప్రశంసలు అందుకున్నారు. కాగా విజేతలకు అందజేసిన శాశ్వత షీల్డులను అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు గవర సూరిబాబు, కెవిఎన్ రాజు (చిన్నారి) సమకూర్చారు. పోటీల నిర్వహణ బాధ్యతలను అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టివిభగవాన్‌దాస్ పర్యవేక్షణలో అసోసియేషన్ ప్రతినిధులు విజయవంతంగా నిర్వహించి అభినందనలు అందుకున్నారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో కనకల కృష్ణ, రాఘవరెడ్డితో పాటు సిఇఓ రామ్‌గోపాల్, వాలీబాల్ అసోసియేషన్ ప్రతినిధులు గవర సూరిబాబు, చిన్నారి, కొంచాడ సన్యాసినాయుడు,అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు కృష్ణంరాజు, సర్కిల్ ఇనస్పెక్టర్ కెవి బాలకృష్ణ, అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బుచ్చియ్యపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్,ఫిజికల్ డైరెక్టర్‌లు గౌరి, దేవమణి, రాజాం రిటైర్డు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సింహాచలం రెడ్డి,బుజ్జి,జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు వెంకటనాయుడు, రఘు ఇంజినీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శ్రీనివాసు, ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు. పోటీలకు రిఫరీలుగా గిరి, కుమార్ తదితరులు వ్యవహరించారు.

# వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



నెల్లిమర్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండల కేంద్రం నెల్లిమర్లలోని కన్యకపరమేశ్వరి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మండలంలోని పారసాం గ్రామానికి చెందిన 'రియల్ హెల్ప్ రియల్ సర్వీస్' అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దుప్పట్లను వితరణగా అందజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు జి.రవీంద్రతో పాటు టి.సత్తిబాబు, బి.సన్యాసిరావు, ఎం.పవన్‌కుమార్, ఎస్.నారాయణరావు ,జి.ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సారిపల్లిలో ఘనంగా పైడితల్లమ్మ వారి జాతర



నెల్లిమర్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని సారిపల్లి గ్రామంలో వెలసిన పైడితల్లి అమ్మవారి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో ఘటాలతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లి అమ్మవారికి మొక్కులుచెల్లించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పూజారి కిలారి సతీష్ ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఏటా విజయనగరం పైడితల్లి అమ్మవారి జాతర నాడు ఈ గ్రామంలో కూడా జాతరనిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డయోరియా నియంత్రించేందుకు చర్యలు



నెల్లిమర్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని ఎటి అగ్రహారంలో ప్రబలిన డయేరియాను నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు వైద్యులకు సూచించారు. ఆయన మంగళశారం ఆ గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శి సంతోష్‌కుమార్‌తో మాట్లాడారు. పరిస్థితిపై ఆరా తీశారు. అలాగే సతివాడ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సాయి నందిని తో మాట్లాడి డయేరియా తీవ్రత పెరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.అలాగే పారిశుద్యపరిస్థితులను మెరుగుపరచాలని, గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# తారు రోడ్డుకు 20 కోట్లు మంజూరు



రామభద్రపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

స్థానిక వైఎస్సార్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అధ్యక్షతన మండల సమీక్ష జరిగింది. చిన్న అప్పలనాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో అవసరమైన గ్రామాల్లో 20 కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ప్రతి గ్రామంలో గడప గడప కార్యక్రమంలో తాగునీటి సమస్య సిమెంటు రోడ్డులు కాలువలు నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, చింతల సింహచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో ఆరోగ్య సేవలు అందించాలి



కురుపాం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలో శివన్నపేటలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహన రావు మంగళవారం తనిఖీ చేశారు. ప్రతీ కౌంటర్ వద్ద ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి అక్కడ నమోదు చేసిన ఆరోగ్య వివరాలు రికార్డుల్లో తనిఖీ చేశారు. పలు ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి సరైన దిశానిర్దేశం పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా శ్రద్ధ కనబరచాలన్నారు. వచ్చిన వారికి సరైన దిశానిర్దేశం పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందేలా శ్రద్ధ కనబరచాలన్నారు. ల్యాబ్ పరీక్షలు తనిఖీ చేసి ఆదేశించారు. 104 వాహనంలో ఈసిజి పరీక్షలను తనిఖీ చేసి ఎంతమందికి చేశారు రికార్డులో పరిశీలించారు. అదేవిధంగా జెఎఎస్‌లో ఆరోగ్య తనిఖీల్లో పలు ఆరోగ్య సమస్యలతో కొత్తగా గుర్తించిన వారిని ముఖ్యంగా బిపి సుగర్ రక్తహీనత గల కిశోర్ బాలికలు, కఫం పరీక్షలు ద్వారా కొత్తగా నమోదు అయిన క్షయ వ్యాధిగ్రస్తులు, కళ్ల తనిఖీలకు వచ్చినవారిలో కొత్త కేటారాక్స్ ఆపరేషన్, కళ్ల జోలు అవసరమైన వారు దృష్టి సమస్యలతో ఉన్నవారికి పూర్తిస్థాయిలో వైద్యం అందజేసి పర్యవేక్షణ చేయాలన్నారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో ఉన్నవారిని పర్యవేక్షణ చేయాలన్నారు. అక్కడ ప్రజలతో డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడి పలువురి ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మందులు వినియోగించే విధానాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ రిఫరల్ పొందిన వారికి చికిత్స పూర్తయ్యే వరకు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం అంగన్వాడీ స్టాల్‌ను పరిశీలించి, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించి, బరువు తక్కువ, రక్తహీనత ఉన్నవారికి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, సర్పంచ్ సుజాత, వైద్యాధికారులు కె.సుప్రియ, డాక్టర్ శంకర్, డాక్టర్ శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

# భావోద్వేగానికి గురై దేశం కార్యకర్త ఆకస్మిక మరణం



పాచిపెంట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని మిర్తివలస గ్రామానికి చెందిన దేశం కార్యకర్త పాసిల శ్రీనివాసరావు (35) చంద్రబాబునాయుడుని అరెస్టు చేసి ఇంకా విడుదల చేయలేదని బావోద్వేనికి గురై సోమవారం పి.శ్రీనివాసరావు ఆకస్మికంగా మరణించారని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పి.ప్రసాద్‌బాబు తెలిపారు. మరణించిన శ్రీనివాసరావు ఆకస్మిక మరణంతో తన కుటుంబ సభ్యుడు అనాధలుగా మిగలరని ఆయన అన్నారు. శ్రీనివాసరావు దేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడుకి 52 రోజులుగా జైల్లో బెయిల్ రాకపోవడంతో ఆయన మనస్థాపానికి గురయ్యారని తెలిపారు. ఈ మరణం పట్ల గ్రామస్తులంతా విచారం వ్యక్తం చేశారు.

# పెదమేడపల్లిలో జగనన్న సురక్ష



మెంటాడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని పెదమేడపల్లి గ్రామ పంచాయతీలో పోరుగురెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీలో కంటి డాక్టర్లు స్పెషలిస్టు డాక్టర్లు ఇద్దరూ పెదమేడపల్లి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. ఎంపిడిఓ పాండ్రంకి త్రివిక్రమ్ జనార్ధన్ ప్రజలందరూ తమకున్న సమస్యలను డాక్టర్లకు నేరుగా చూపించుకుని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. వైఎస్సార్ పార్టీ మండల ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు ప్రతి టేబుల్ వద్దకు వెళ్ళి పరిశీలన చేసి జగనన్న సురక్ష ఈ కార్యక్రమంలో మెరుగైన వద్యం ప్రజలందరికీ ఉచితంగా అందుబాటుల ఉంటుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వెస్సాఎర్ ఎంపిపిలు సారిక ఈశ్వరరావు, పొట్టంగి దుర్గ, మెంటాడల సచివాలయ కన్వీనర్ కె.మెరక తిరునాద్, నాయకులు వైద్య సిబ్బంది రెవెన్యూ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాభావ పరిస్థితుల్లో కర్షకులకు కన్నీరు



గరుగుబిల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

అరుగాలాలు ఎంతో శ్రమించి వరిపంటలు పండిస్తున్న అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. వర్షాభావ పరిస్థితులు నేపథ్యంలో వరిపంటలు ఎండిపోతుండటం తో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంటలు పండించేందకు దాదాపు పెట్టుబడులు పూర్తయ్యాయని అయితే గడచిన నెల రోజుల నుంచి వరుణుడు కరుణ లేకపోవడంతో ప్రస్తుతం పంటలు ఎండిపోయాయి. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి రైతులు పండిస్తున్న పంటలు చేతికందేవరకూ నమ్మకం లేక పోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వర్షబారంతో వరిపంటలను రైతులు పండిస్తున్నారు. అయితే వర్షాలు కురవని కారణంగా ప్రస్తుతం వరి పంటలు ఎండిపోయాయని గరుగుబిల్లి, పెద్దూరు, గొట్టివలస, గొల్లవానివలస, తులసిరామినాయుడువలస తదితర గ్రామాలకు చెందిన రైతులు తెలిపారు. అయిల్ ఇంజన్లతో నీరు పెట్టి వరి పంటలను కాపాడుకుందామనుకున్నా చెరువుల్లో నీరు లేని కారణంగా వరి పంటలకు నీరు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అదేవిధంగా కొంకడివరం, పెద్దూరు, తదితర గ్రామాల్లో చెరువుల్లో ఉన్న కొద్దిపాటి నీరును ఆయిల్ ఇంజన్‌లతో వరిపంటలకు నీరు పెడుతున్నారు. ప్రస్తుతం చెరువులో ఉన్న నీరు చాలదని రైతులు తెలిపారు. ఇప్పటికైనా చాలా వరకు వరి పంటలు ఎండిపోయాయని ప్రస్తుతం వర్షాలు కురిసిన ఎందుకు పనికిరావని కొంకడివరం గ్రామానికి చెంఇన రైతులు అప్పలనాయుడు, అల్లు సింహచలం తెలిపారు. ఇప్పటికైనా వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు పట్టించుకుని వరి పంటలు ఎండిపోయిన పంట పొలాలకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకుని వరిపంటలు ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించి నష్టాలకు గురైన రైతులను ఆదుకోవాలని ఆయాన గ్రామాల రైతులు కోరుతున్నారు.

# అంగన్వాడీలు మానవహారంతో ఐక్యత చాటిచెప్పాలి



సాలూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

సాలూరు పట్టణ బోసుబొమ్మ సెంటర్‌లో మంగళవారం ఉదయం అర్బన్ ఐసిడిఎస్ అంగన్వాడీ అద్యక్షురాలు బలగరాధ, సూపర్‌వైజర్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో కార్య కర్తలు అల్ ఇండియా ఐక్యత దినోత్సవం సందర్భంగా తమ ఐక్యతను మానహారవం చేపట్టి చాటుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవతా దృక్పంతో స్నేహ స్వభావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. అలాగే జాతి, కులు, మత బేదం లేకుండా మనుసులంతా ఒక్కటిగా ఉంటూ సమానత్వం చాటి ఐకమత్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్లు శ్యామల, వరలక్ష్మి, రమణమ్మ, సత్య సూర్యకళ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూటికాడ కాషాయంతో దోమపోటు నివారణ



వేపాడ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

వరి పంటలో ఉధృతంగా వ్యాపిస్తున్న దోమపోటు నివారణకు రైతులు తూటికాడ కషాయాన్ని స్ప్రే చేయాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె.సన్యాసమ్మ కోరారు. మంగళవారం నీలకంతరాజపురం గ్రామంలోని రైతులతో తూటికాడ కషాయాన్ని తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట కోత దశకు వస్తున్న తరుణంలో దోమపోటు ఎక్కువగా వచ్చిందని తద్వారా వరి పంట మొత్తం మాడిపోతున్నందున దిగుబడి తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతులందరూ తమ సిబ్బంది సూచనలు సలహాలు పాటించి సకాలంలో కషాయాలతోనే వరి పంటపై, వచ్చే తెగులు, పురుగులు నివారణకు రైతులు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి వెంకటరావు, రైతులు పాల్గొన్నారు.



విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో రైలు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన నారా భువనేశ్వరి, డాక్టర్లను అడిగి బాధితుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. (విశాఖపట్నం - ప్రభాతవార్త)

# రెండోసారి టీ వేడి చేయొద్దు..




పొద్దున లేవగానే ఓ కప్పు గరం చాయ్ గొంతు దిగందే పనిలో దిగరు చాలామంది. అది గ్రీన్ టీ అయినా లెమన్ టీ అయినా సరే ఏదో ఒక టీ గొంతులో పడాల్సిందే. పనిలో అలసిపోయినా, కాస్త సేదతీరలాన్న టీ తాగొద్దాం పద అంటారు స్నేహితులు. ఇలా టీ అనేది దినచర్యలో భాగమైపోయింది.

టీని ఫ్రెష్‌గా కాచి తాగితేనే మంచిది. పైగా ఫ్రెష్ టీ ఫ్లేవరు, రుచే వేరు. చాలామంది ఒకేసారి టీ పెట్టేసుకుని ఫ్లాస్కులో పోసుకుని ఆరారగా తాగుతుంటారు. ఇంకొంతమంది టీ కాచి దాన్ని అలాగే ఉంచి వేడి చేసుకుని తాగుతుంటారు. కానీ అలా టీని మళ్లీ మళ్లీ వేడిచేసుకుని తాగటం మంచిది కాదట. నాలుగు గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తర్వాత టీని మళ్లీ వేడిచేయడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని చెబుతున్నారు నిపుణులు.

- కాచి అలా ఉంచేసిన టీలో ఫంగస్ ఏర్పడుతుంది. బ్యాక్టీరియా కూడా డెవలప్ అవుతుంది. దీంతో రుచి కూడా మారిపోతుంది. కానీ టేస్ట్ మారింది ఏంటో అనుకుంటాం గానీ కారణం మాత్రం ఇదే. కాబట్టి టీని వేడి చేసి తాగటం మంచిది కాదు. అదే హెర్బల్ టీని అయితే మరోసారి వేడి ఏసి తాగకూడదు. అలా వేడి చేయడం వల్ల దాంట్లో ఉండే పోషకాలు, ఖనిజాలు నశించిపోతాయి. అది తాగిన తాగకపోయినా ఒక్కటే.
- గ్రీన్ టీ అయితే వేడి చేసి తాగటం ఏ మాత్రం మంచిది కాదు. టీని ఎక్కువసేపు నిల్వ ఉంచితే టానిన్ అధికంగా విడుదల అవుతుంది. ఇది టీని చేదుగా మార్చేస్తుంది. దీంతో అలా వేడి చేసిన టీ తాగితే కడుపు నొప్పి వచ్చే అవకాశాలున్నాయి. అంతేకాదు అతిసారానికి దాని తీయవచ్చు. కడుపు ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. అంతేకాదు ఇలా టీని మళ్లీ మళ్లీ వేడి చేసి తాగితే మనకు తెలయకుండానే అనారోగ్య సమస్యలు వస్తాయి.
- కాబట్టి టీ తాగాలనుకుంటే ఎప్పటికప్పుడు తయారు చేసుకుని తాగితే మంచిది. రుచికి రుచి ఉంటుంది.

ఆరోగ్యానికి ఆరోగ్యమూ బాగుంటుంది. ఆరోగ్యం కోసమో ఉల్లాసం కోసమో టీ తాగాలనుకున్నప్పుడు మరిగిపోయి ఉన్న టీ తాగడం వల్ల ఉత్సాహం మాటెలా ఉన్నా, ఉన్న ఆరోగ్యం దెబ్బతినడం ఖాయం. అటువంటి చెడు ఫలితాలు పడకుండా ఉండాలంటే ఫ్రెష్ టీ తాగడం మేలు. ❑

# మేలు చేసే వంగడాలెన్నో ఆవిష్కరిస్తూ..



**పరిశోధనలూ, శాస్త్ర సాంకేతిక ప్రయోగాలు.. ల్యాబుల్లో కాదు.. క్షేత్రస్థాయిలో జరగాలంటారామె. అప్పుడే ప్రజల ఆహార అవసరాలు తీరతాయి. కర్షకుల కష్టాలు దూరమవుతాయి అంటూ.. మేలు చేసే వంగడాలెన్నో ఆవిష్కరించారు. ఆధునిక సాగు పద్ధతులనూ అన్నదాతలకు పరిచయం చేశారు. ఆ కృషే అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఆర్ఆర్ఐ)కు చెందిన డాక్టర్ స్వాతి నాయక్‌కు 2023 సంవత్సరానికిగానూ 'నార్మన్ బోర్లాగ్' అవార్డుని తెచ్చి పెట్టింది.**

స్వాతి నాయక్‌ది ఒడిశా. ఐఆర్ఆర్‌లో శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. 'సాగు లాభాలు సామాన్యులకు అందాలనే ఆలోచనే తనను వ్యవసాయ విద్య చదివేందుకు ప్రోత్సమించింది' అంటారామె. 2007లో హైదరాబాద్‌లోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బిఎస్‌సి, ఆపై ఆనంద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్ మెంట్ నుంచి పిజి పట్టా అందుకున్నారు.

ఆపై ఆంధ్ర ప్రదేశ్‌లోని ఓ ఐటిడిఎలో అడ్మినిస్ట్రేటర్‌గా కెరియర్ ప్రారంభించారు. జీవితంబాగానే సాగిపోతోంది కానీ, శాస్త్రీయ పరిజ్ఞానం రైతులకు అందాలనీ, శాస్త్రవేత్తలకూ కర్షకులకూ మధ్య అంతరం తగ్గి పరిశోధనా ఫలితాలు సామాన్యులకు చేరువ కావాలనేది తన ఆశయం. అందుకోసమే చేస్తున్న ఉద్యోగాన్ని వదిలి రైతు సంఘాలతో కలిసి క్షేత్ర స్థాయిలో పని చేయడం ప్రారంభించారు. ఈ అనుభవం ఆమెకు 'మహిళా కిసాన్ సశక్తికరణ్ పరియోజన' పథకం రూపకల్పనలో భాగమయ్యే అవకాశం కల్పించింది. ఆ తర్వాత స్వాతి 2013లో అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఆర్ఆర్)లో చేరారు. అక్కడ పరిశోధకురాలిగా పనిచేయడం వల్లనే తన ప్రయత్నాలను, వాదనను బలంగా వ్యక్తీకరించే అవకాశం దక్కిందంటారు స్వాతి. ఈ క్రమంలోనే మెరుగైన వరి రకాలు, విత్తన వ్యవస్థల నిర్వహణలో నూతన ఆవిష్కరణ లెన్నో తీసుకొచ్చారు. ఇలా ఇప్పటివరూ 500కు పైగా వరి వంగడాలు సృష్టించేందుకు 10,000కు పైగా రకాలను తీసుకురావడంలో ఈమె కృషి ఎక్కువే ఇక, ఒడిశాలోని మయూర్ భంజ్ జిల్లాలో కరవుని తట్టుకోగల 'సహభాగి ధన్' పేరుతో కొత్త వరి వంగడాన్ని అక్కడి వారికి పరిచయం చేశారు. ఇప్పుడిది దేశవ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఉన్న రకంగా నిలిచింది. ఇది మాత్రమే కాదు సాగు ధాన్యం, దాని ఆధారిత ఆహార వ్యవస్థల్ని బలోపేతం చేసే కార్యక్రమాల్లో భాగమయ్యారు. ప్రస్తుతం సిజిఐఎఆర్ ఇనిషియేటివ్ 'సీడ్ ఈక్వెల్' ప్రాజెక్టుకి నాయకత్వం వహిస్తున్నారు.

**వేల ప్రయోగాలు ..**

క్షేత్రస్థాయి పరిశోధనల్లో మహిళల ప్రాధాన్యం పెంచేందుకు వారి నేతృత్వంలో అనేక విత్తన సంస్థలను ప్రారంభించారు. దక్షిణ, ఆగ్నేయా సియా అంతటా ఆధునిక వరి రకాల వ్యాప్తిని వేగవంతం చేసే (సీడ్ వితౌట్ బోర్డర్స్) విధాన ఒప్పందం ద్వారా ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. రైతులంతా బిహేనా దీదీగా పిలిచే స్వాతి కృషికి గుర్తింపుగానే నార్మన్ బోర్లాగ్ పురస్కారం ఆమెను వరించింది. ఈ మధ్య అక్టోబరు 26 నార్మన్ ఇ బోర్లాగ్ అంతర్జాతీయ సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్వాతి ఈ అవార్డుని తీసుకోన్నారు. ఈ ఘనత అందుకున్న మూడో భారతీయ వ్యక్తి స్వాతి. ❑

# ఇంట్లో దొరికే వస్తువులతో నలుపు దూరం



సాధారణంగా మనలో చాలామందికి కొన్నిసార్లు మోకాళ్లు, మోచేతుల వద్ద నల్లగా మారుతుంటుంది. దీంతో నలుగురిలోకి వెళ్లినప్పుడు ఆయా భాగాలు కనబడకుండా కవర్ చేసుకుంటూ ఉంటారు. ఇంకొంత మందికి ఎన్ని జాగ్రత్తలు పాటించినా నల్లటి వలయాలు బాధిస్తుంటాయి. ఈ సమస్యకు సింపుల్ చిట్కాలతో చెక్ పెట్టవచ్చు. అదెలా చూసేద్దాం.



- టీ స్పూన్ నిమ్మరసంలో స్పూన్ నీళ్ల వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో దూది ఉండను ముంచి చర్మం మీద రాయాలి. ఆరిన తర్వాత కడిగేయాలి. రోజూ ఈ విధంగా చేయడం వల్ల నలుపు తగ్గుతుంది.
- రోజ్‌వాటర్‌లో దూది ఉండను ముంచి, నలుపు ఉన్న చోట రాయాలి. అలాగే శనగపిండిలో కొన్ని చుక్కల రోజ్‌వాటర్ పోసి, పేస్ట్ చేసి రాయాలి. ఈ విధంగా రోజూ చేయాలి.
- అవకాడో పండును గుజ్జు చేయాలి. ఈ గుజ్జును కళ్లకింద ముఖమంతా రాసి, ఆరిన తర్వాత శుభ్రపరుచుకోవచ్చు. అవకాడోలో ఉన్న సహజ ఔషధ గుణం చర్మం సిగ్మెంటేషన్‌ను తగ్గిస్తుంది.
- ఒక ఆలుగడ్డను తీసుకుని చిన్న ముక్కలుగా కట్ చేయాలి. వాటిని నేరుగా మోచేతులు, మోకాళ్లపై రుద్దవచ్చు. లేదా వాటి రసం తీసి ఆయా భాగాలపై రాయాలి. తరువాత 30 నిమిషాలు ఆగి గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా వారం రోజుల పాటు చేస్తు తప్పక ఫలితం కనిపిస్తుంది.
- ఒక టీస్పూన్ బొప్పాయిరసం, అంతే మొత్తంలో తేనె తీసుకుని బాగా కలిపి మిశ్రమంలా చేయాలి. దీన్ని రాస్తుంటే మోచేతులు, మోకాళ్లపై ఉండే నలుపుదనం పోతుంది. ❑

**చెలి చిట్కా..**



పావు కప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# దంత సమస్య తగ్గించుకోవాలంటే..



నోటిని ఎంత శుభ్రంగా ఉంచుకున్నా సరే.. కొన్నిసార్లు వివిధ దంత సంబంధిత సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, వీటిని తగ్గించుకోవాలంటే ఇంట్లో లభించే కొన్ని పదార్థలను ఉపయోగిస్తే సరి.

**ఉసిరి :** దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి నోటిలోని హానికరక బ్యాక్టీరియా, ఇన్ఫెక్షన్లతో పోరాడి చిగుళ్లను కాపాడతాయి. ఉసిరి సహజ క్లెన్సర్‌లా పనిచేసి నోటి దుర్వాసనను పోగొడుతుంది. కాబట్టి రోజూ ఓ ఉసిరిని తినేయండి. లేదా పావు చెంచి ఉసిరి పొడిని అకరప్పునీటిలో కలిపి తాగినా ఫలితం ఉంటుంది.



**వేపాకు...** వేపలో ఎన్నో ఔషధ గుణాలుంటాయి. దీనిలో ఉండే యాంటీ బ్యాక్టీరియాల్ గుణాలు చిగుళ్ల సమస్యలకు కారణమయ్యే బ్యాక్టీరియాను అంతమొందిస్తాయి. అంతేకాదు.. దంతాలకు, చిగుళ్లకు బలాన్ని, ఆరోగ్యాన్ని చూకూరుస్తాయి. కొన్ని చుక్కల వేపరసాన్ని మీ పళ్లు, చిగుళ్లపై మృదువుగా రాయాలి. కాసేపాగి గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. ప్రతిరోజూ ఇలా చేయడం వల్ల దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.



**లవంగం...** ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు పంటి నొప్పిని తగ్గించి ఉపశమనం కలిగిస్తాయి. చిగుళ్ల సమస్యలు పెరగకుండా నియంత్రిస్తాయి. పావు చెంచా నువ్వుల నూనెలో కొన్ని చుక్కల లవంగం నూనె కలిపి, అందులో దూది ఉండను ముంచి పంటినొప్పి ఉన్న ప్రాంతంలో పెట్టాలి. బుగ్గన రెండు లవంగ మొగ్గలు పెట్టుకున్నా ఉపశమనం లభిస్తుంది.

**వంటసోడా....** దీనిలోని ఆల్కలైన్ సమ్మేళనాలు నోటిలో ఎక్కువైన ఆమ్లాలను పీల్చుకుంటాయి. దంత క్షయానికి, చిగుళ్ల సమస్యలకు కారణమయ్యే ఆమ్లాలను వంటసోడాలోని ఆల్కలైన్ సమ్మేళనాలు నియంత్రిస్తాయి. దాంతో నోటిలో ఆమ్లాల తీవ్రత తగ్గుతుంది. అయితే ఇది తరచూ వాడడం వల్ల పంటి ఎనా మిల్‌కు హాని జరగొచ్చని మరకూడదు. ఇలాంటి చిట్కాలు

# క్యారట్ చికెన్ మఫిన్స్..

వీటిని చిన్న పిల్లలు ఇష్టం తింటారు...




**కావల్సినవి :**
క్యారట్ తురుము-కప్పు, వెల్లుల్లి తురుము-పావు కప్పు, బాదం పప్పు పొడి-ముప్పావు కప్పు, చీజ్ తురుము-ముప్పావు కప్పు, కొతివ్తమీర తరుగు టేబుల్ స్పూను, గుడ్డు ఒకటి, చికెన్ ఖీమా అరకప్పు, ఉప్పు, మిరియాల పొడి రుచికి సరిపడా..

**తయారీ విదానం...**
పెద్ద గిన్నెలో క్యారట్, వెల్లుల్లి, చీజ్ తురుములు, కొత్తిమీర చికెన్ ఖీమా, రుచికిసరిపడా ఉప్పు, మిరియాల పొడి వేసి కలపాలి. చివరిగా గుడ్డుసొనను కూడా వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని మఫిన్ ట్రేలో వేసి ఇరవై నిమిషాల పాటు బేక్ చేయాలి. గోల్డెన్ బ్రౌన్ కలర్‌లో మారితే చికెన్ క్యారట్ కప్స్ రెండీ. ❑

# వాళ్లతో స్నేహం, విరోధం రెండూ వద్దు ..

నమ్మకం అనేది గాజు పాత్ర లాంటిది. గాజు పాత్ర ఒక్కసారి చేతి నుండి కింద పడితే దాన్ని అతికించడం ఆ అసాధ్యమో, ఒకసారి మనం, ఒక వ్యక్తి దగ్గర నమ్మకాన్ని కోల్పోతే మళ్లీ తిరి ఆ నమ్మకాన్ని సంపాదించడం అలా అసాధ్యం. అసంభవం. కాబట్టి కలుషితమైన ఈ రోజుల్లో కల్మషం లేకుండా నిన్ను ఎవరైనా నమ్మితే ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం నీ



ప్రాణాన్ని అయినా పణంగా పెట్టు తప్పులేదు కానీ నమ్మకాన్ని కోల్పోకు. ❑

**దుర్మార్గులతో స్నేహం చేయకూడదు. వాళ్లతో విరోధం కూడా కూడదు. వారిని పట్టించుకోకుండా ఉండడమే మేలు.** నిప్పును పట్టుకుంటే కాలుతుంది. చల్లారిన తర్వాత పట్టుకున్నా మసి అవుతుంది. కనుక దాని జోలికి పోకపోవడమే మేలు. విలువలేని దుమ్ము కూడా ఒక్కోసారి నీ కంట్లో పడి విలవిలాడేలా చేస్తుంది. విలువ లేని కొందరు మనుషులు కూడా చాలాసార్లు తమ మాటలతో బాధపెడతారు. విని ఉరికే ముందుకు వెళ్లడమే ఉత్తముల లక్షణం.

# అమృతయోగం



లోకంలో సంతృప్తిగా జీవించాలంటే మనం సుఖంగా, సౌఖ్యంగా ఉంటే సరిపోదు. నలుగురికీ సాయం చేయాలి. త్యాగబుద్ధితోనే అమృతసిద్ధి కలుగుతుంది. సత్యానికి హరిశ్చంద్రుడు, ధర్మానికి ధర్మరాజు, తపోబలానికి మహర్షి విశ్వామిత్రుడు, దానానికి కర్ణుడు ప్రతీకలు. త్యాగజీవుల కోసం అమృతయోగం ఎదురు చూస్తుంటుంది. అది సిద్ధిస్తే భూలోకం స్వర్గమవుతుంది. శివుడు విషం తాను సేవించి దేవతలకు అమృతమిచ్చాడు. బలిచక్రవర్తి వామనమూర్తికి సర్వస్వం దానం చేశాడు. శిబి తన మాంసాన్ని దేగకు సమర్పించి పావురాన్ని రక్షించాడు. దేవ, దానవ, మానవ గణాలకు వాళ్ల ఆదర్శ ప్రాయులు, అమృత మూర్తులు. ఇహపరాల నడుమ జీవనం సాగిస్తూ కష్టసుఖాలు చవిచూస్తూ దేని మీదా అనురక్తి, అయిష్టత లేకుండా తామరాకు మీద నీటి బిందువులా జీవించడమే జీవన్ముక్తి. అదే జీవిత పరమార్థం. నిష్కామకర్మ మార్గమే గమ్యానికి గమకం. భోగ జీవితం నుంచి యోగ జీవితం వైపు దృష్టి సారించమని రుగ్వేదంలోని ప్రథమ మండలం 164వది. అయిన 'సుపర్ణ సూక్తం' సూచిస్తోంది. సృష్టి రహస్యాలు అందులో ఉన్నాయి. సుపర్ణుడంటే గరుత్మంతుడు. సూక్తం అంటే మంచి మాట. శబ్దం నుంచి వాక్కు, వాక్కు ద్వారా కాంతి వచ్చాయన్నారు పెద్దలు. కాంతి జ్ఞానానికి సంకేతం కదా. ❑

ఆధ్యాత్మికం

# స్కూల్ నుంచి ఫిర్యాదులొస్తే..



కొంత మంది పిల్లలు స్కూల్‌లో నిద్రపోతున్నారని తల్లిదండ్రులకు ఫిర్యాదులొస్తుంటాయి. కొందరు ఎవరితోనూ కలవరని, ఒంటరిగా ఉంటారని డ్రిల్ మాస్టారు ఇంటికి కంప్లెయింట్ పంపుతుంటారు. ఇటువంటి ఫిర్యాదులనెలా పరిష్కరించాలో చూద్దాం. వారంలో ఒకట్రెండు రోజులు స్కూల్‌కెళ్లనని పిల్లల మారాం చేస్తుంటారు. ఈ ప్రవర్తన రోజూ కనబడతే మాత్రం ఆలోచించాల్సిందే. తరగతిలో పాఠ్యాంశాలు అర్థంకాకపోయనా, తన సందేహాలను ఉపాధ్యాయులు పట్టించుకోకపోయినా, హేళన చేసిన లేదా ఇతరులతో పోల్చినా.. పిల్లలు భరించలేదు. తరగతిలో కూర్చోవాలనే ఆసక్తి వారిలో తగ్గుతుంది. హోంవర్క్ పూర్తిచేయకపోయినా స్కూల్‌కెళ్లడానికి ఇష్టపడరు. అది ఏ సమస్య అయినా.. గుర్తించే బాధ్యత పెద్దవాళ్లదే. వారానికొకసారి ఉపాధ్యాయులను కలిసి పిల్లల చదువు, ప్రవర్తన గురించి ఆరా తీయాలి. ఆ చిన్నారులెదుర్కొంటున్న సమస్యలను టీచర్‌కి వివరించాలి. దీంతోపాటు ఇంట్లో కూడా వారి సందేమాలు తీరుస్తూ... హోంవర్క్ చేసేటప్పుడు సాయం చేస్తే చాలు. క్రమేపీ పిల్లల్లో స్కూల్‌కెల్లడంపై ఆసక్తి పెరుగుతుంది.

**నిద్రపోతుంటే...** టీచర్ పాఠం చెబుతున్నప్పుడు నిద్రలోకి జారుతున్న పిల్లల్లో ఆ పాఠ్యాంశంపై ఆసక్తి లేకపోవడం లేదా నిద్రలేమి సమస్యకు గురవడం కావొచ్చు. చిన్నారులకు రోజూ ఎనిమిది గంటల నిద్ర అవసరమవుతుంది. దానికన్నా తక్కువగా నిద్రపోతే ఆ అలసట వారి మెదడుపై ప్రభావం చూపిస్తుంది. తరగతిలో బయటపడుతుందది. ఇలాకాకుండా ఉండాలంటే రాత్రి త్వరగా నిద్రపోయేలా చేయాలి. క్లాస్‌లో నిద్రపోతున్నాడనే ఫిర్యాదొస్తే, పిల్లాడితో మాట్లాడిత వారికి అర్థంకాని పాఠాలున్నాయంటే వాటిని తేలిగ్గా ఎలా అర్థం చేసుకోవచ్చనేది నేర్పాలి. దాంతో పాఠాలను ఆసక్తిగా వింటారు.

**కలవకుండా...** స్కూల్‌లో స్నేహితుల్లేకపోవడం లేదా ఏదైనా వ్యక్తిగత సమస్యకు గురికావడం వంటి కారణాలే వారిని ఇతరులకు దూరంగా ఉంచుతాయి. సహ విద్యార్థులతో స్నేహమెలా చేయాలి. తమకేదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు దాన్నెలా ఎదుర్కోవాలి. ఇతరులతో ఎలా పంచుకోవాలి. వంటివి పిల్లలకు నేర్పాలి. ఇవన్నీ వారిలో పలురకాల నైపుణ్యాలను పెంపొందించేలా చేస్తాయి. అందరితో కలివిడిగా ఉంటే ఎంత సంతోసంగా ఉండొచ్చో తెలుసుకుంటారు. ❑

## ఉత్సాహాన్ని నింపిన ప్రజా రక్షణ భేరి బస్సుయాత్ర



మక్కువ, అక్టోబర్ 31, ప్రభాతవార్త

రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం చేపట్టిన ప్రజారక్షణ బేరి బస్సు యాత్ర మంగళవారం మక్కువలో నిర్వహించారు. సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని తరగతులను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒకటి కూడా పూర్తిగా అమలు కాలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి చుట్టూ వైసిసి టీడీపీ జనసేన పార్టీల ప్రదక్షిణలు చేస్తున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రాన్ని మోసం చేసిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగ యువత రోడ్డును పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధిని విస్మరించాయన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీ సీపీఎం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. పుణ్యవతిసిపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డి.సుబ్బారావమ్మ, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు మర్రాపు సూర్యనారాయణ, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షుడు మంగరాజు, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎస్.సురేంద్ర, ఎ. అశోక్, మండల పార్టీ కార్యదర్శి తాడంజి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్‌సి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్‌కు జ్ఞానభారతి విద్యార్థులు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నెల్లూరు జిల్లా కృష్ణపట్నం అధాని వరల్డ్ స్కూల్‌లో ఈ నెల 26 నుంచి 29 వరకు జరిగిన క్లస్టర్ 7 అథ్లెటిక్ పోటీల్లో జ్ఞానభారతి సీనియర్ సెకండరీ గ్రేడ్ టీచర్లు పాల్గొన్నారు. 6 నుంచి 10 తరగతులు చదువుతున్న ఏడుగురు విద్యార్థులు పోటీలో పాల్గొన్న డి.అశ్వార్థమ హైజంప్‌లో 3వ స్థానం కైవసం చేసుకున్నారు. బి.సునీల్ ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ స్థానం పొంది సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. నవంబర్ 5 నుంచి 7 వరకు చాంపియన్ షిప్ పోటీలు జరగనున్నాయి. సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్ఎం రషీదా సుల్తానా, ఏఓ ప్రేమ్‌సత్తాజ్‌ఖాన్, మేనేజర్ ప్రమోద్‌కుమార్, పిఇటీలు కైలాస్‌పండా, రామచంద్రారెడ్డిలు పాల్గొన్నారు.

## చంద్రబాబు మధ్యంతర బెయిల్ పట్ల తెలుగుదేశం సంబరాలు



ఇచ్ఛాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 52 రోజులు అనంతరం మధ్యంతర బెయిల్ మంజూరు కావడం పట్ల సంబరాలు చేసుకున్నాయి. బస్టాండ్‌లో ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆశి లీలారాణి, నందికి జాని, కాళ్ల జయదేవ్ యాదవ్, సాడి సహదేవరెడ్డి, నందిగాం కోటి, బదకల లోహిదాసు, బోరుబద్ర గణపతి, కొర్రాయి ధర్మరాజు, జన్నెల సంతోష్, రెయ్యి జాని, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల వేలం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న నీటి ట్యాంకర్, జీపును నవంబర్ 7న బహిరంగ వేలం వేస్తున్నట్లు ఎంపీడీఓ ఈశ్వరరావు చెప్పారు. 2వేలు రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## పర్యాటక అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్



గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని సవరకోటపాడు వన ఉద్యాన నర్సరీ శిక్షణ కేంద్రంను పర్యాటక పర్కుగా చేపడుతున్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మన్యం జిల్లా జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఆయన మంగళవారం ఎస్కేపాడులో జరుగుతున్న పర్యాటక కేంద్రం అభివృద్ధి పనుల తీరును పరిశీలించారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా ఒక్కొక్క పది లక్షల రూపాయల అంచనాలతో జరుగుతున్న క్యాంటీన్ షాపింగ్ కాంప్లెక్స్ టాయిల్స్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే పర్యాటక కేంద్రంలో 15,20 లక్షల రూపా యలతో చేపడుతున్న చెరువు అభివృద్ధి పనులను డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశం చారు. అలాగే పర్యటక కేంద్రంలోని సందర్శకులకు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని కలెక్టర్ ఇంజనీ రింగ్ అధికారులు ఆదేశించారు. కలెక్టర్ వెంట ఐటిడిఎ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

## నేడు గుజ్జింగివలస సచివాలయం ప్రారంభోత్సవం.. మంత్రి రాక

గుర్ల, అక్టోబర్ 31, ప్రభాతవార్త



నేడు గుజ్జింగివలస గ్రామంలో సచివాలయాలు, రైతుభరోసా కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ, అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ చిన్నశ్రీను, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ రానున్నారని ఎంపిపి పొట్నూరు ప్రమీల, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు వెల్లడించారు. నేడు మద్యాహ్నం నాలుగు గంటలకు జరుగుతున్న ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న ముఖ్య నాయకులు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ వార్డు గృహ సారథులు, మండల పరిధిలో సోషల్ మీడియా ప్రతినిదులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని విజయంతం చేయాలని పలుపునిచ్చారు.

## చంద్రబాబు ఐటీ, సైబరాబాద్ అభివృద్ధి బూటకమే

### వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్



ఆముదాలవలస, అక్టోబర్ 31, ప్రభాతవార్త

చంద్రబాబు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని అభివృద్ధి చేశారు అనటం, సైబరాబాద్ నగర నిర్మాణం చేశారనటం వట్టి బూటకమేనని అదంతా ఎల్లో మీడియా సృష్టేనని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో గల జనగన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ మొన్న గచ్చిబౌలిలో జరిగిన సిబిఎన్ గ్రాటిట్యూట్ సభ ఒక సామాజికవర్గం, వాళ్ల మనుగడ కోసం జరుపుకున్న ఆత్మీయ కలయిక లాంటిదని దానిలో పాల్గొని ప్రసంగించిన వారందరూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధం లేని వారని రవికుమార్ అన్నారు. 1995–2004 మధ్య సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, సైబరాబాద్ నిర్మాణం చంద్రబాబు చేశారని బాకాలు ఊదుతున్న వారందరూ 2014–19 మధ్య చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు సాఫ్ట్‌వేర్ కంపెనీ కూడా పెట్టించలేకపోయారో చెప్పాలని అలాగే 2014–19 మధ్యన ఎందుకు సైబరాబాద్ లాంటి నగరాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించలేదో ప్రజలకు తెలపాలని రవికుమార్ అన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ తనకు స్నేహితుడు అని గొప్పలు చెప్పే చంద్రబాబు మరి మైక్రోసాఫ్ట్ 2014–19 మధ్యన ఎందుకు ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పలేదో చెప్పగలరా అని ప్రశ్నించారు. హైటెక్ సిటి అనే చిన్న భవనాన్ని నిర్మించి లక్షల కోట్లు రియల్ ఎస్టేట్ చేసుకున్న వ్యక్తి చంద్రబాబు అని ఇప్పటికీ హైటెక్ సిటీ చుట్టుప్రక్కల వందల ఎకరాలు చంద్రబాబు బినామీలవేనని, అలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారమే అమరావతిలో చేయాలని చంద్రబాబు ప్రయత్నించారని ప్రజలందరూ వాస్తవాలు గ్రహించారని చింతాడ రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ పైడి రామారావు, కొప్పల ఈశ్వరరావు, అన్నెపు కృష్ణ, రాఘవేంద్ర, రామ్మోహన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



ఆముదాలవలస, అక్టోబర్ 31, ప్రభాతవార్త

ఇందిరాగాంధీ వర్ధంతి మరియు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆమదాలవలసలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఆమదాలవలస నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరాగాంధీ చేసిన సంస్కరణలు, తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు వలన దేశం అభివృద్ధి చెంది అగ్రరాజ్యాల సరసన నిలబడిందని ప్రపంచ దేశాలచే ఉక్కు మహిళగా కీర్తింపబడిన మహనీయురాలు భారతరత్న గ్రహీత ఇందిరాగాంధీ అని కొనియాడారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొడ్డేపల్లి గోవిందగోపాల్, బస్వ షణ్ముఖరావు, లఖినేని సాయిరాం, పప్పల వెంకటరమణ, కూన సుందరరావు, గురుగుబెల్లి కృష్ణమూర్తి, ఊస రమణ, లఖినేని సునీల్‌కుమార్ దాలయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన అభివృద్ధికి తోడ్పాటు అందించండి : ఎంపీకి వినతి



నరసన్నపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

నరసన్నపేట పట్టణంలోని స్థానిక సంతతోట వద్ద ఉన్న స్మశానవాటిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు సీనియర్ సిటిజన్ సభ్యులు విన్నవించారు. మంగళవారం శ్రీకాకుళంలోని ఆయన స్వగృహంలో సంఘ అధ్యక్షులు పుచ్చల విశ్వేశ్వర రావు ఆధ్వర్యంలో చింతాడ ధర్మారావు, ఉత్తర మాస్టారు, పృధ్వీ, జామి కామేశ్వరరావు, పలువురు గాంధీనగర్ ప్రశాంతినగర్, ఇందిరా నగర్ వాసులు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ స్మశాన వాటికకు ప్రహారీతో పాటు నిరు పేదలకు అందుబాటులో డీఫ్రీజర్ మృతదేహాల తరలింపునకు వాహనాన్ని సమకూర్చాలని కోరారు.

## మారుమూల గిరిజన ప్రాంతం అల్తి ఏరియాలో ఎన్‌పిఎం షాప్ ప్రారంభం



కొత్తూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతం అల్తి పంచాయతీకి చెందిన తామరగూడలో ఉపసర్పంచ్ సవర ఆఫీసురావు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం (ఎన్‌పిఎం) షాపును ప్రారంభించినట్లు మంగళవారం మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా ఎన్‌పిఎం షాప్ ద్వారా రైతులకు కావల్సిన ఘన, ద్రవ, జీవామృతాలు, కషాయాలు, పెరటి తోటల విత్తనాలు, జిగురు పూసిన పసుపు రంగు అట్టలు, లింగాకర్షక బుట్టలు, కొనోవీడర్లు, సైకిల్ విడర్లు, డ్రమ్ములు అందుబాటులోకి తెచ్చి రైతులకు తక్కువ ధరలో లభిస్తాయని ఎంటి సూర్యనారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రకృతి వ్యవసాయ రైతులందరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అలాగే రైతులు రెండో పంటకు సంబంధించిన రాగి, కొర్ర, పెసలు మినుములు, తట్టిలు వంటి ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు పలు సూచనలు అందించారు. ఈ ప్రక్రియ ద్వారా భూమికి కావల్సిన నీటి వసతి ఖర్చు తగ్గించుకోవచ్చుని మాస్టర్ శిక్షకులు వివరించారు. అలాగే చిరు ధాన్యాలు వల్ల కలిగే లాభాలు, ప్రస్తుత కాలంలో వాటి ప్రభావం ప్రాముఖ్యతల గురించి తెలియజేశారు. రానున్న కాలమంతా ప్రకృతి వ్యవసాయందేనని రైతులకు గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ ముందుకు రావాలని కోరారు. మన గ్రామాన్ని జిల్లాలో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని ఎంటి సూర్యనారాయణ రైతులకు దిశా నిర్దేశం చేయడం విశేషం. కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ జగన్, చిన్నమ్మి వైస్ సర్పంచ్ సవర ఆఫీసురావు, విఓఎ భీమరాజు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ భీముడు, ఐసిఆర్‌పి సవర వెంకటరావులతో సహా ప్రకృతి రైతులు గోపి, పెంటయ్యరాజు, మహిళా రైతులు పాల్గొన్నారు.




## 75 అడుగుల జాతీయ జెండాతో సమైక్యత ర్యాలీ

సంతబొమ్మాళి, అక్టోబర్ 31, ప్రభాతవార్త



జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా దండుగోపా లపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో 75 అడుగుల జాతీయ జెండాతో పురవీధుల్లో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట చైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో జాతీయ సమగ్రత ప్రతిజ్ఞ నిర్వహించారు. అనంతరం భారత మాతాకీ జై అంటూ పెద్దఎత్తున నినాదాలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రధానోపాధ్యాయులు సమైక్యత దినోత్సవ ప్రాధాన్యతను వివరిస్తూ స్వాతంత్ర భారతదేశ తొలి హోంశాఖ మంత్రి, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వదేశీ సంస్థానాలు భారత్‌లో కలిసేలా కృషి చేశారు. ఈయన చొరవతో సుమారు 562 స్వదేశీ సంస్థానాలు మనదేశంలో విలీనమయ్యాయని, ఆయన చేసిన కృషికి గాను పటేల్ జన్మదినమును సమైక్యత దినంగా ప్రకటించారని ఇటువంటి కార్యక్రమాలు వలన ప్రజలలో దేశభక్తి కలిగి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, కృష్ణవేణి, సీఆర్‌పి గిరి, రోజా, దయాసాగర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి



సంతబొమ్మాళి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

భారతరత్న, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 148వ జయంతి సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి రామకృష్ణ, భవిత స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్, అచ్యుతరావు పూలమాల వేసి అంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాల భారతదేశ నిర్మాణానికి కృషి చేసి విజయం సాధించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కొనియాడారు. స్వాతంత్ర్య భారతదేశానికి తొలి ఉపప్రధానిగా, హోంమంత్రిగా సమర్ధవంతమైన పాలన నిర్వహించారు. 1991లో ఆయనకు భారతరత్న బిరుదుతో ఆయనకు సముచితంగా గౌరవించరన్నారు. గ్రంథాలయ, రీడర్స్ పాపారావు, నారాయణ, ఉమామహేష్ సహాయకులు బాబూరావు, ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



బాల్య వివాహాలను నిర్మూలించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అన్నారు. బెల్లుపడ 12, 13 మరియు 14 వార్డులలో బాల్య వివాహాల నిర్మూలనపై వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యత దినోత్సవం

ఇచ్ఛాపురం అక్టోబర్ 31, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల పరిధిలో జాతీయ సమైక్యత దినోత్సవం నిర్వహించారు. కస్పా జాలారీవీధి, మహంతివీధి, తురకవీధి అంగన్వాడీ కేంద్రాల్లో మానవ హారం, ప్రభాతభేరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి పట్నాయక్, స్మిత దాస్, శ్రీదేవి, పాల్గొన్నారు

## శ్రీ పైడితల్లమ్మ పండుగ

విజయనగరం అర్బన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ పండుగ సందర్భంగా విజయనగరం పోర్ట్‌సిటీ స్కూల్ ఆధ్వర్యంలో సుమారు రెండు వేల మందికి అన్నదాన ప్రసాదం వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుకి బెయిల్ మంజూరుపై నేతలు సంబరాలు

గరివిడి, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఆరోగ్య పరీక్షల నిమిత్తం నాలుగు వారాల బెయిల్ మంజూరు కావడంతో చీపురుపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోనూ దేశీయులు బాణసంచా కల్పించి ఆనందోత్సహాలతో ఒకరిని ఒకరు అలింగనం చేసుకుని మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకి జేజేలు పలికి, జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేక నినాదాలు చేశారు. గరివిడి ఎన్టీఆర్ బృందావనం వద్ద దేశీయులు వద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు పైల బలరాం, సారిపాక సురేష్, తూల శ్రీను, రెడ్డి గోవింద, గొట్టిముక్కల సత్తిరాజు, సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకి మధ్యంతర బెయిల్ రావడంతో టీడీపీ సంబరాలు

లక్కవరపుకోట, అక్టోబర్ 31, ప్రభాతవార్త

టీడీపీ అధినేత నారా చంద్రబాబుకు ఎసిబి కోర్టు నాలుగు వారాలకు గాను మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో మండలలోని టీడీపీ శ్రేణులు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రామప్రసాద్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఎల్.కోట హాస్టల్ జంక్షన్ వద్ద టపాసులు కాఞ్చ చంద్రబాబుకి జేజేలు పలుకుతూ జై తెలుగుదేశం అంటూ గట్టిగా నినాదాలు చేశారు. నిజం గెలిచింది అంటూ నాయకులు కార్యకర్తలు నినదించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికైనా నిజం గెలుస్తుందని చంద్రబాబు ఎదుర్కొలేక కుట్రలు చేసి తప్పుడు కేసులు పెట్టి ఇన్నాళ్లు జైల్లో ఉంచారని ఇది వైసిసి ప్రభుత్వ పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఇప్పుడు మధ్యంతర బెయిల్ వచ్చిందని బెయిల్ రాకుండా జైల్‌లోనే ఉంచేందుకు మరో కొత్త కేసు నమోదు చేయడం వెనుక సీఎం జగన్ హస్తం ఉందన్నారు. ఎన్ని చేసిన ప్రజల మద్దతు చంద్రబాబు ఉందని కడిగిన ముత్యంలా బయటకు చంద్రబాబు వస్తారని అన్నారు. అధికారం ఉందని వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. సైకో పాలన అంతం కావాలంటే ప్రజలంతా ఐక్యంగా టీడీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ముల్లు నాయుడు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మాజీ ఎంపిపి కొల్లి రమణ, మూర్తి వివిధ గ్రామాల ఎంపిటిసిలు సర్పంచ్‌లు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజాం పాలకొండ రహదారులు దుస్థితి చూసి

### ఆగమేఘాలపై పనులు చేపట్టిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు తలే రాజేష్

శ్రీకాకుళం, అక్టోబర్ 31, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో రాజం నుండి పాలకొండ వెళ్లే రహదారులు విస్తరణ చేపట్టడంతో సరైన డ్రైనేజీ కాలువలు చాపట్టకపోవడంతో మురికి నీరు రహదారిలో ప్రవహించడం తో బురదమయంగా తయారయ్యాయి. ఈ తరహాలో డోలపేట దగ్గరలో గత రెండు రోజులుగా భారీ వాహనాలు కూరుకు పోవడంతో వాహనదారులు పట్టణవాసులు నానా ఇబ్బందులు పడ్డారు. ఇలా జరుగుతున్న స్థానిక ప్రజా ప్రతినిధులు గాని ప్రభుత్వాధికారులు గాని ఇటువంటి చర్యలు చేపట్టలేదు. ఈ విషయాన్ని తెలుసుకున్న వైఎస్ఆర్సిపి యువనాయకుడు డాక్టర్ తలే రాజేష్ తన హృదయం చలించి మానవతా దృక్పథంతో తన సొంత డబ్బులతో క్రేన్లు తెప్పించి వాహనదారులకు, ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా కురుకు పోయినభారీ వాహనాలను తొలగించి వేశారు. ఈ విధంగా చేపట్టినందుకు పట్టణవాసులు, వాహనదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాలంటీర్లు పోస్టులకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త

మండలం లొద్దపుట్టి, తులసిగాంలో ఖాళీగా ఉన్న వలంటీర్‌పోస్టులకు ధరఖాస్తులు కోరుతున్నట్లు ఎంపీడీఓ కె.ఈశ్వరరావు చెప్పారు. నవంబర్ 2 లోగా ధరఖాస్తు చేసుకోవాలని నవంబర్ 3 నుంచి 4 వరకు ఎంపికలు నిర్వహించి 5న నియామక పత్రాలు అందజేస్తారని చెప్పారు.

**CHANGE OF NAME**

I, Ex- service man No: 15351055X, Hav **Dompaka Srinivasa Rao,** R/at Nadagam (vill. & post), Narasannapeta (mandal), Srikakulam (District), Pin-532425, Andhra Pradesh. My name and My spouse names are wrongly spelt in my Army Discharge records as **DOMPAK SRINIVASA RAO** and **PADMAVATHY** respectively. The correct spelling of My name is **DOMPAKA SRINIVASA RAO** and My spouse name is **DOMPAKA PADMAVATHI** and same has been produced vide affidavit dated: 30.10.2023 and should be considered for all purposes.

1-11Pg10:Layout 1 1/1/02 5:51 AM Page 1



# బంగ్లాదేశ్‌పై పాకిస్థాన్ ఘనవిజయం



## ఏడు వికెట్ల తేడాతో గెలుపు

## వరల్డ్‌కప్‌లో ముగిసిన బంగ్లాదేశ్ పోరాటం

**కోల్‌కత్తా:** వన్డేప్రపంచకప్‌లో వరుసగా నాలుగు ఓటముల తర్వాత ..పాకిస్థాన్‌కు ఓవిజయం దక్కింది. మంగళవారం బంగ్లాదేశ్‌తో ఈడెన్‌గార్డెన్ వేదికగా ముగిసిన మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో రాణించిన బాబ్ అజమ్ సేన ఎట్టకేలకు గెలుపురుచి చూసింది. తొలుత బంగ్లాదేశ్‌ను 204 పరుగలకే కట్టడి చేసిన పాకిస్థాన్ లక్ష్యాన్ని 32.3ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి చేధించింది. ఛేదనలో భాగంగా పాక్ ఓపెనర్లు ఫకర్ జమాన్ (74 బంతుల్లో 81, 3ఫోర్లు, 7సిక్సర్లు), అబ్దుల్లా షఫీక్ (69 బంతులోన్ల 68, 9ఫోర్లు 2సిక్సరున్ల )లు రాణించడంతో పాక్‌ఏడు వికెట్లతేడాతో అలవోక విజయం సాధించింది. ఈవిజయంతో పాయింట్ల పట్టికలో పాకిస్థాన్ అఫ్గానిస్థాన్‌ను వెనక్కినెట్టి ఐదో స్థానానికి దూసుకెళ్ళింది. ప్రపంచకప్‌లో ఆడిన ఏడు మ్యాచలలో పాకిస్థాన్‌కు ఇది మూడో గెలుపు.

**సగంపని పూర్తి చేసిన ఓపెనర్లు...**

స్వల్ప ఛేదనలో పాకిస్థాన్ ఓపెనర్లు తిరుగులేని ఆరంభాన్ని అందించారు. తొలి ఐదుఓవర్లలో కాస్త నెమ్మదిగా ఆడిన జమాన్, షఫీక్‌లు తర్వాత బ్యాట్ ఝులిపించారు. టస్కిన్ అహ్మద్ వేసిన ఐదోఓవర్లో మూడో మంతిని డీప్‌స్క్వేర్ లెగ్ మీదుగా 95మీటర్ల సిక్సర్‌బాదిన ఫకర్ జమాన్ ఇన్నింగ్స్ అసాంతం అదే దూకుడు కొనసాగించాడు. ముస్తాఫికర్ వేసిన 13వ ఓవర్లలో అబ్దుల్లా మూడుఫోర్లు కొట్టాడు. టస్కిన్ వేసి 18వ ఓవర్లో ఐదోబంతిని స్ట్రెయిట్ సిక్సర్ బాది జమాన్ ..51బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో ఈజోడీ వందపరుగుల భాగస్వామ్యం పూర్తి చేసింది. పాకిస్థాన్ విజయం దిశగా నడిపిస్తున్న ఈజోడిని మెహది హసన్ విడదీశాడు. అతడు వేసిన 22వ ఓవర్లో తొలిబంతికే ..షఫీక్ ..వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో 128 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. షఫీక్ నిష్క్రమించినా జమాన్ అదే దూకుడు కొనసాగించాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన బాబర్ అజమ్ (9)ను కూడా మెహిది హసన్ 26వ ఓవర్లో నాలుగో బంతికి పెవిలియన్ పంపాడు. అతడే తన మరుసటి ఓవర్లో ఫకర్ జమాన్‌ను కూడా ఔట్ చేసి అతడిని సెంచరీ నుంచి దూరం చేశాడు.




# సచిన్ టెండూల్కర్‌కు అరుదైన గౌరవం

### ముంబయి వాంఖడే స్టేడియంలో నిలువెత్తు విగ్రహం

### నేడు ఆవిష్కరించన్ను మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

**ముంబై:** భారత క్రికెట్ దిగ్గజం సచిన్‌టెండుల్కర్‌కు మరో అరుదైన గౌరవం దక్కనుంది. తనకు ఎంతోఇష్టమైన, తనకెరీర్‌లో ఎన్నో మధుర జ్ఞాపకాలను ఇచ్చిన ముంబైలోని వాంఖేడ్ స్టేడియంలో మాస్టర్‌బ్లాస్టర్ నిలువెత్తు విగ్రహాన్ని ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రతిష్ఠించింది. ఈ విగ్రహాన్ని బుధవారం (నేడు) ఆవిష్కరించనున్నారు. ఈకార్యక్రమానికి సచిన్‌తోపాటు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్య మంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, బిసిసిఐ సెక్రటరీ జైషా, ట్రెజరర్ షలార్‌తో పాటు ముంబై క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరుకానున్నారు. వాంఖేడే స్టేడియంలో సచిన్ టెండుల్కర్ స్టాండ్‌కు అనుకుని ఉండే ఈవిగ్రహా ఏర్పాటుకు ఈఏడాది మాస్టర్ 50వ పుట్టినరోజు సందర్భంగా పూనుకుంది. సచిన్ 50వ పడిలోకి అడుగుపెట్టిన సందర్భంగా అతడికున్న అనుంబంధానికి తోడు భారత క్రికెట్‌కు ఈదిగ్గజం చేసిన సేవలకు గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంసిఏ గతంలోనే తెలిపింది. అయితే వన్డే వరల్డ్‌కప్‌లో భాగంగా ముంబైలో జరిగిన తొలిమ్యాచ్ నాటికే ఈవిగ్రహాన్ని ఆవిష్కరించాలనుకున్నా పెండింగ్ పనుల కారణంగా అది వాయిదాపడింది. అహ్మద్‌నగర్‌కు చెందిన ప్రమోద్ కాంబ్లీ ఈవిగ్రహాన్ని తీర్చితిద్దినట్లు తెలిపారు. కాగా వన్డే వరల్డ్‌కప్‌లో భాగంగా శ్రీలంకతో మ్యాచ్ ఆడేందుకు ఇదివరకే ముంబై చేరుకుని వాంఖేడ్‌లో ప్రాక్టీస్ చేస్తున్న భారత క్రికెటర్లు కూడా ఈకార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంది.

# హిరోషిమా కంటే 24 రెట్లు శక్తిమంతమైన అణుబాంబు!



**వాషింగ్‌టన్,అక్టోబరు 31:** హిరోషిమాపై ప్రయోగించిన బాంబుతో పోలిస్తే 24 రెట్లు శక్తివంతమైన బాంబును తయారు చేసే యోచనలో ఉన్నట్లుపెంటగాన్ వెల్లడించింది. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్‌లోని హిరోషిమా నగరంపై ప్రయోగించిన శక్తిమంతమైన అణుబాంబుల వేలమందని పొట్టన పెట్టుకోవడమే కాకుండా ఆ ప్రాంతాన్ని దశాబ్దాలపాటు కోలుకోనీయకుండా చేసింది. ప్రపంచ చరిత్రలోనే అత్యంత విధ్వంసకరమైన దాడిగా ఇది నిలిచింది. ఈక్రమంలో అంతకంటే మరింత బలమైన అణుబాంబును తయారు చేసేందుకు అమెరికా సిద్ధమైంది. హిరోషిమాపై ప్రయోగించిన బాంబుతో పోలిస్తే24 రెట్లు శక్తివంతమైన అణుబాంబును తయారుచేసే యోచనలో ఉన్నట్లు పెంటగాన్ ప్రకటించింది. బీ61 కొత్త వేరియంట్ న్యూక్లియర్ గ్రావిటీ బాంబును తయారు చేయనున్నట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. బీ61-13 పేరుతో దీన్ని రూపొందించనుంది. నేషనల్ న్యూక్లియర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఎన్ఎస్ఎ) సహకారంతో ఈ అణ్వాయుధాన్ని తయారు చేయనున్నట్లు పేర్కొంది. దీన్నితయారు చేయాలనే నిర్ణయం ఒక్కసారిగా తీసుకోలేదని.. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా దీని తయారీ అవసరమైందని తెలిపింది. ఇందుకు సంబంధించిన ఆమోదం, కేటాయింపు అంశం చట్టసభ ముందు పెండింగులో ఉన్నట్లు సమాచారం.నిరంతరం మారుతున్న ప్రపంచంలో అమెరికా మరింత శక్తిమంతంగా, సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. ఈ అణుబాంబుతో తమ దేశాన్ని సవాలు చేయాలనుకునేవారికి కష్టతరమై అవుతుందని పేర్కొంది. ఒకవైపు రష్యా దూకుడు, మరోవైపు 2030 నాటికి అణ్వాయుధాల సామర్థ్యాన్ని వెయ్యికిపైగా పెంచేందుకు చైనా సిద్ధమువోందనే వార్తల నేపథ్యంలొ అమెరికా నుంచి ఈ ప్రకటన వెలువడం గమనార్హం.రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్‌లోని హిరోషిమాపై 1945 ఆగస్టులో ప్రయోగించిన బాంబు సుమారు15 కిలోల టన్నుల శక్తి విడుదల చేయగా.. నాగసాకిపై విడిచిన బాంబు సామర్థ్యం 25 కిలోల టన్నులు కానీ ప్రస్తుతం అమెరికా తయారు చేయన్ను ఈ బీ61-13 అణుబాంబు మాత్రం 360 కిలోల టన్నుల శక్తి ఉత్పత్తి చేయనున్నట్లు అంచనా . అంటే హిరోషిమాపై ప్రయోగించిన దానికంపెట 24 రెట్లు ఎక్కువ.

# ధాన్యం కొనుగోళ్లకై నిరీక్షణ

### స్పీడందుకుంటున్న వరి కోతలు

### ఇంకా ప్రారంభించని కేంద్రాలు

### మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు

### తక్కువ ధరలకు అమ్ముకుంటున్న రైతులు

**హైదరాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** తెలంగాణలో వరి చేలు కోతలు స్పీడందుకుంటున్నా ఇంత వరకూ ధాన్య కొనుగోళ్ల ప్రారంభం కాలేదు. వానాకాలం మార్కెటింగ్ సీజను ప్రారంభమై దాదాపు 20 రోజులు అవుతున్నా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతాంగానికి ఆదిలోనే ఆటంకాలు ఎదురవుతున్నాయి. వానాకాలం సీజను ముగిసి, యాసంగి సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయమై పౌరసరఫరాలు, మార్కెటింగ్ శాఖలు తీవ్ర ఉదాశీన వైఖరి అవలంబిస్తున్నాయని రైతుల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో కోతలు కోసిన ధాన్యాన్ని కల్లాలు, రోడ్ల మీదే రాశులుగా పోసి ఎదురు చూపులు చూస్తున్నారు. వానాకాలం సాగుకు సంబంధించి రాష్ట్రం మొత్తం మీద 65 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. దీని ద్వారా దాదాపు 1.50 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేస్తున్నారు. రాష్ట్రంలోని మహబూబ్‌నగర్, ఖమ్మం, కామారెడ్డి, నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్, కరీంనగర్, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ముందస్తుగా వరి సాగు చేయడంతో ఇప్పుడు జోరుగా చేలను కోస్తున్నారు.ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రం మొత్తం మీద దాదాపు 7,000 వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవసరం అవుతాయని అంచనా. ఇందుకు గోనె సంచులు, తేమ కొలిచే పరికరాలు, తూకం తూసే యంత్రాలు తదితర వాటిని సమకూర్చాల్సి ఉంటుంది. ఇవి ఏ మేరకు అవసరం అవుతాయనేదానిపై ఇప్పటి వరకూ అధికారులు ఒక స్పష్టతకు రాకపోవడం విశేషం. గత సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6,800 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఏడాది దిగుబడి రికార్డు స్థాయిలో పెరగడంతో వీటికి అదనంగా దాదాపు మరో 100 కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందనేది వ్యవసాయ శాఖ అధికారులు భావన. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలుకు పౌరసరఫరాల సంస్థతోపాటు, మార్క్‌ఫెడ్ కూడా ముందుకు వస్తోంది. ఇప్పటి వరకూ పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ జరిగేది. అయితే ఇతర రాష్ట్రాల్లో పలు సంస్థలు ధాన్యం, ఇతర పంటల ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నందున, తెలంగాణలో కూడా పౌరసరఫరాల సంస్థతోపాటు, మార్క్‌ఫెడ్ కూడా ధాన్యం సేకరణ చేసేందుకు సుముఖంగా ఉంది. కాగా ధాన్యం మద్దతు ధర ఏ గ్రేడ్‌కు క్వింటాల్‌కు 2,203 రూపాయలు, సాధారణ రకానికి 2,183 రూపాయలు చొప్పున కేంద్ర ధరల నిర్ణయక కమిటీ నిర్ణయించింది. దెబ్బతిన్న, రంగు మారినా, మొలకలు, పురుగు పట్టిన ధాన్యం5 శాతం లోపు, మిశ్రమం 6 శాతం, అపరిపక్వత, కుంచించుకుపోయిన ధాన్యం 3 శాతం, తేమ 13 నుండి 14 శాతం మించకుండా ఉండాలనేది కేంద్రం మార్గదర్శకాల్లో స్పష్టంగా పేర్కొంది. అయితే తెలంగాణలో ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 31:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు రెండు రోజుల విరామం తర్వాత మంగళవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికాలో బుధవారం ఫెడ్ వడ్డీరేట్ల పెంపుపై నిర్ణయం వెలువడనుంది. ఈ నేపథ్యంలోనే ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మరోవైపు బ్యాంకు ఆఫ్ జపాన్ మంగళవారం బాండ్ల రాబడులను ఒకశాతం వద్ద పరిమితం చేసింది. అలాగే ద్రవ్యోల్బణ అంచనాలను పెంచింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఉదయం పాజిటివ్‌గా ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి అమ్మకాల తాకిడి పెరగడంతో సూచీలు మరింత కిందకు దిగజారాయి. ఉదయం సెన్సెక్స్ 64,449.65 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 64,452.32 పాయింట్ల వద్ద గరిష్టాన్ని, 63,812.53 పాయింట్ల వద్ద కనిష్టాన్ని నమోదుచేసింది. చివరికి సెన్సెక్స్ 237.72 పాయింట్లు నష్టపోయి 63,874.93 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19,232.95 పాయింట్ల వద్ద ప్రారంభమై ఇంట్రాడేలో 19,233.70 -19,056.45 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి నిఫ్టీ 61.30 పాయింట్లు నష్టపోయి 19,079.60 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్ కంపెనీ, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, సన్‌ఫార్మా, భారతీఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. స్థిరాస్తి కంపెనీల షేర్లు మంగళవారం ఇంట్రాడేలో నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ సూచి 1.22 శాతం పెరిగింది. మాక్రోటెక్ డెవలపర్స్ షేరు 3.72శాతంపెరిగింది. శోభా,డిఎల్ఎఫ్, ఒబెరాయ్ రియాల్టీ, గోద్రెజ్ ప్రాపర్టీస్ షేర్లు ఒక శాతానికి పైగా పెరిగింది. సెప్టెంబర్ త్రైమాసికంలో అజంతా ఫార్మా లాభం 24.7 శాతం పెరిగి రూ.195.30 కోట్లకు చేరింది. ఆదాయం 9.6శాతం పెరిగి రూ.1,028.44 కోట్లుగా నమోదైంది. కంపెనీ షేరు మంగళవారం 0.61శాతం పెరిగి రూ.1,765 వద్ద నిలిచింది. పశ్చిమాసియాలో ఓ కీలక క్లయింట్ నుంచి తమ హైడ్రోకార్బన్ బిజినెస్‌కు భారీ ప్రాజెక్టు లభించినట్లు ఎల్‌అండ్‌టి వెల్లడించింది. కంపెనీ షేరు 0.11శాతం క్షీణించి రూ.2,923 వద్ద నిలిచింది.



# కమోడిటీ, చమురు మార్కెట్లకు వరల్డ్ బ్యాంకు హెచ్చరిక

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** మిడిల్‌ఈస్ట్ దేశాల్లో కొన సాగుతున్న సంఘర్షణల వల్ల ప్రపంచ కమోడిటీ, ముడి చమురు ధరలు పెరిగే ప్రమాదం ఉందని ప్రపంచ బ్యాంకు హెచ్చరించింది. ఇప్పటివరకు యుద్ధం ప్రభావం చూపుతుందని తెలిపింది. ప్రపంచ బ్యాంకు తాజా కమోడిటీ మార్కెట్లకు సంబంధించి ఔట్‌లుక్‌ను విడుదల చేసింది. అందులోని వివరాల ప్రకారం, ప్రస్తుత త్రైమాసికంలో చమురు ధరలు సగటున బ్యారెల్‌కు 90 యుఎస్ డాలర్లు ఉంటుందని అంచనా. అంతర్జాతీయ ఆర్థిక వృద్ధి మందగించడంతో వచ్చే యేడాది బ్యారెల్‌కు సగటున 81 డాలర్లకు తగ్గుతుంది. ప్రపంచ చమురు సరఫరా రోజుకు 20 లక్షల నుంచి 5 లక్షల బ్యారెళ్లకు తగ్గుతుందని, దాంతో ధరలు 3-13 శాతం పెరుగుతాయని నివేదిక తెలిపింది. వచ్చే యేడాది మొత్తం కమోడిటీ ధరలు 4.1శాతం తగ్గుతాయని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. రానున్న కాలంలో సరఫరా పెరగడంతో వ్యవసాయ వస్తువుల ధరలు తగ్గుముఖం పడతాయి. మూల లోహాల ధరలు 2024లో 5శాతం తగ్గుతాయని తెలిసింది. అయితే 2025లో మాత్రం వస్తువుల ధరలు స్థిరంగా ఉంటాయని సమాచారం. మిడిల్ ఈస్ట్ దేశాల్లో 1970 తర్వాత తాజా యుద్ధ పరిణామాలు పరిమిత ప్రభావం ఉన్నప్పటికీ, ఇంధన మార్కెట్, ఆహార భద్రతపై కూడా ఇజ్రాయెల్- హమాస్ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిందని ప్రపంచ బ్యాంకు చీఫ్ ఎకనామిస్ట్, డెవలప్‌మెంట్ ఎకనామిక్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఇందర్మిత్‌గిల్ అన్నారు. ఈ పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.




# ఆహార ద్రవ్యోల్బణానికి భారత్ ఆజ్యం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** ప్రపంచంలో ఏ దేశమూ స్వయం సమృద్ధితో ఉండదు. కొన్ని రకాల ఉత్పత్తుల కోసం ఇతరులపై ఆధారపడక తప్పదు. అంతర్జాతీయంగా పలు దేశాలకు భారత్ ఆకలి తీరుస్తోంది. అయితే ఇటీవల ఇండియా తీసుకున్న నిర్ణయం ప్రపంచంపై భారీ ప్రభావం చూపిస్తున్నట్లు నివేదిక వెల్లడించింది. అత్యంత పేదదేశాల్లోని ఆహార ధరలకు రెక్కలు వచ్చాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఎల్‌నినో, బియ్యం ఎగుమతులపై భారత్ నిర్ణయాలు వెరసి వివిధ ప్రాంతాల్లో ఆహార సంక్షోభం ఏర్పడింది. ఇండియాలో వచ్చే యేడాది సాధారణ ఎన్నికలు జరుగనుండగా, అస్థిర ధరలకు సంబంధించిన భయాందోళనలతో భారత ప్రభుత్వం బియ్యం సహా గోధుమల ఎగుమతులపై నిషేధం మరియు అధిక పన్నులు విధించింది. ఆహార ద్రవ్యోల్బణం ఏర్పడితే ఓటర్ల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని భావించిన భారత ప్రభుత్వం ఆంక్షలు విధించినట్లు కూడా నివేదిక వెల్లడించింది. గతేడాది గోధుమలు, చక్కెర విషయంలోనూ ఇలాగే ప్రవర్తించినట్లు తెలిపింది. కాగా 12 యేళ్లలో ఎన్నడూ లేని విధంగా చక్కెర రేట్లు పెరిగినట్లు గుర్తుచేసింది. ప్రధాన ఎగుమతిదారు వియత్నాం కూడా ఇదే బాటలో నడుస్తోంది. గోధుమలను ఉత్పత్తి చేసే దేశాల్లో భారత్ చాలా ముఖ్యమైనది. ఇక బియ్యం మార్కెట్లో అయితే ఆధిపత్యం చెలాయించే స్థాయిలో ఉంది. దీంతో ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో 40శాతానికి ఇండియా ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ స్థానంలో ఉన్న దేశం ఒక్కసారిగా ఆంక్షలు విధించే సరికి, గత నెల బియ్యం ధరలు 28శాతం పెరగ్గా, ఈ నెలలో 15 యేళ్ల గరిష్టానికి చేరినట్లు అంచనా వేసింది. గ్లోబల్ సౌత్ లీడర్‌గా కొనసాగుతున్న భారత్ నిర్ణయం వల్ల నష్టపోయేది కేవలం పశ్చిమ దేశాలే కాదు అని గుర్తు చేసుకోవాలని కూడా నివేదిక వెల్లడించింది. ఆఫ్రికాలోని 9 సబ్-సహారా దేశాల్లో ద్రవ్యోల్బణం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధాన ఆహార దిగుమతిదారుల్లో పేదరికం రేటు 3 నుంచి 5 శాతం వరకు చేరుతోందని ప్రపంచ బ్యాంకు ఆర్థికవేత్తలు చెబుతున్నారు.



# 'వీచాట్' యాప్‌ను నిషేధించిన కెనడా!

**చైనా, అక్టోబరు 31:** తమ దేశంలో చైనాసూపర్ యాప్ వీచాట్‌ను ప్రభుత్వ పరికరాల్లో వాడటాన్ని నిషేధిస్తున్నట్లు కెనడా ప్రకటించింది. ఈ యాప్ విషయంలో భద్రతాపరమైన ఆందోళనలు ఉన్నాయని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యధిక మంది వినియోగించే యాప్స్‌లో ఇది కూడా ఒకటి. ముఖ్యంగా దక్షిణాసియా వాసులు దీనిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని కెనడా ప్రభుత్వం తెలిపింది. ఈ యాప్ నుంచి కీలకమైన డేటా లీక్ అవుతున్నట్లు కచ్చితమైన ఆధారాలు లభించకపోయినప్పటికీ, రిస్కను అంచనా వేసి ముందు జాగ్రత్తగా ప్రభుత్వ పరికరాల నుంచి దీనిని తొలగించాలని ఆదేశించినట్లు కెనడా ట్రెజరీ బోర్డు అధ్యక్షురాలు అనితా ఆనంద్ పేర్కొన్నారు. ఈ పరిణామాలపై వీచాట్ యజమాని అయిన టెన్సెంట్ సంస్థ స్పందించ లేదు. మరోవైపు రష్యాకు చెందిన క్యాస్పర్‌స్కీపై కూడా చర్యలు తీసుకొంటున్నట్లు వెల్లడించారు. గతంలో టిక్‌టాక్ యాప్ పై కూడా ఇలానే భద్రతాపరమైన విమర్శలు వెల్లువెత్తాయి. మరోవైపు చాలా మంది సైబర్ నిపుణులు వీచాట్ నుంచి కూడా తీవ్రమైన ముప్పు పొంచిఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాకపోతే టిక్‌టాక్ అంతవిరివిగా దీనిని వాడకపోవడంతో ఎవరి దృష్టి దీనిపై పడలేదు. వాస్తవానికి ట్రంప్ హయాంలోనే అమెరికాలో దీనిని నిషేధించాలని 2020లో ఆదేశాలు జారీచేశారు. కానీ కోర్టు ఈ ఆదేశాలను నిలుపుదల చేసింది.




# వాణిజ్యం

# మూడోసారి అంబానీకి బెదరింపులు..

### ఇప్పుడు ఏకంగా రూ.400 కోట్లు డిమాండ్

**ముంబై, అక్టోబరు 31:** రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ ప్రస్తుతం ముష్కరుల నుంచి భారీగా బెదరింపులు అందుకుంటున్నారు. ఏకంగా వారంరోజుల వ్యవధిలోనే మూడోసారి చంపేస్తామంటూ మెయిల్ రావడం కలకలం రేపుతోంది. పైగా ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే మూడుసార్లు ఒకటే మెయిల్ ఐడి నుంచి అంబానీకి దుండగులు ఇ-మెయిల్స్ పంపారు. అంబానీకి ఎంత కట్టుదిట్టమైన భద్రత ఉన్నప్పటికీ తమకు ఎలాంటి అడ్డంకి కాదని ముఖేష్‌ను మట్టుబెట్టడానికి ఒక్క స్నైపర్ షూటర్ సరిపోతారంటూ దుండగులు అంబానీకి తాజాగా పంపిన మెయిల్‌లో వార్నింగ్ ఇచ్చారు. మొదటి సారి బెదరింపు మెయిల్‌లో రూ.20 కోట్లు డిమాండ్ చేసిన దుండగులు, రెండవసారి ఏకంగా రూ.200 కోట్లు చెల్లించాలని కోరారు. అయితే తాజాగా మూడో సారి అంబానీకి పంపిన మెయిల్‌లో చంపకుండా వదిలేయాలంటే తమకు రూ.400 కోట్లు చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. అయితే ప్రస్తుతం ముంబై పోలీసులు ముఖేష్ అంబానీకి వచ్చిన బెదరింపు మెయిల్ ఫేక్ ఇ-మెయిల్ అడ్రస్ ద్వారా పంపారా లేక నిజమైనదేనా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇ-మెయిల్ అడ్రెస్ సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు మెయిల్ ప్రొవైడర్ కంపెనీని సంప్రదించడానికి కూడా పోలీసులు ప్రయత్నిస్తున్నారు. నాలుగు రోజుల్లో ఒకటే మెయిల్ ఐడి నుంచి హత్య బెదరింపులు వరుసగా రావడం కొంత ఆందోళన కలిగిస్తోంది. తాము అడిగినంత చెల్లించకుంటే చావు తప్పదంటూ వ్యాపారవేత్తకు వరుస బెదిరింపులు పంపే సాహసం ఎవరు చేస్తున్నారనే ఆందోళనలుకొనసాగుతున్నాయి. ముంబై పోలీసులు దీనిపై దర్యాప్తు వేగవంతం చేశారని తెలుస్తోంది.



# బ్లూ స్టార్ నికర లాభం రూ.1,890 కోట్లు

**ముంబై, అక్టోబరు 31:** టాటాలకు చెందిన బ్లూ స్టార్ కంపెనీ తన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. బలమైన లాభాలతో మంగళవారం కంపెనీ షేర్లు 9శాతానికిపైగా లాభపడ్డాయి. జులై-సెప్టెంబరు మధ్య కాలానికి కంపెనీ రూ.1,890 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది గత యేడాది ఇదే కాలంలో నమోదైన రూ.1,582 కోట్ల కంటే దాదాపు రూ.19.5శాతం అధికం. కంపెనీ ఆదాయంలో ఎక్కువ భాగం ఎలక్ట్రో మెకానికల్ ప్రాజెక్ట్స్, కమర్షియల్ ఎయిర్ కండిషనింగ్ సెగ్మెంట్ నుంచి వచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. కంపెనీ మొత్తం ఆదాయంలో ఇది 55శాతానికి సమానమైనదిగా ఉంది. గత యేడాది ఇదే విభాగం నుంచి కంపెనీ రూ.961.22 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. త్రైమాసిక ఫలితాలు విడుదలైన తర్వాత మంగళవారం బిఎస్ఇలో బ్లూ స్టార్ షేర్లు రూ.903.90 వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. అయితే ఇంట్రాడేలో కొద్దిసేపటికే షేర్ ధర గరిష్టంగా రూ.954 కోట్లకు చేరుకుంది. ఇది యేడాది గరిష్టం కావడం విశేషం. అలాగే గడచిన యేడాది కాలంలో స్టాక్ మార్కెట్‌లో బ్లూ స్టార్ పనితీరు అద్భుతంగా కొనసాగుతోంది. యేడాది క్రితం ఈ స్టాక్‌ను కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లు ఇప్పటి వరకు 48శాతానికిపైగా లాభాలను అందుకున్నారు. అలాగే 6 నెలల క్రితం బ్లూ స్టార్ షేర్లను కొనుగోలు చేసి హోల్డ్ చేస్తున్న పెట్టుబడిదారులు 25 శాతం కంటే ఎక్కువ రాబడిని పొందారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.